చక్రవర్తికిని కుమారస్వామికిని ప్రత్యక్షమై తొండరడిప్పొడి మధురకవియాళ్వార్లు తక్క తక్కినయెనమండ్రుగు రాళ్వార్లయొక్కయు ఆండాళుయొక్కయు మంగళాశాసనములతో వేంచేసియున్నవారు.)

శ్లో॥ వైకుంఠేపి నిరుత్కంఠ మకుంఠవిభవం మహః ।
తదత్ర చిత్రచారిత్రం రమతే రమయాసమమ్॥ 272

అ. అకుంఠవిభవం=నిరాటంకమైనవైభవము కలదియు, చిత్రచారిత్రం=విచిత్రమైనచరిత్రము గలదియునైన, తత్ మహః=ఆతేజము, వైకుంఠేపి=పరమపదములోను, నిరుత్కంఠం=ఉత్సాహము లేనిదియై, అత్ర=ఈశేషశైలమునందు, రమయాసమం=లక్ష్మీదేవితోఁగూడ, రమతే=ఆనందమునఁ గ్రీడించుచున్నది.

తా. ఆటంకము లేక, మహావైభవము గలిగి తేజోరూపమైన శ్రీనివాసమూర్తి ఆపరమపదమందును ఉత్సాహము విడిచి ఈశేషాద్రియందు విచిత్రచరిత్రములతో అలమేల్మంగనాచ్చియారుతోఁగూడ క్రీడించుచున్నయతఁడు.

క. కుంఠం బెత్తి వచింతు న
కుంఠం బగువిభవ మెపుడుఁ గొఱలఁగ నిట వై
కుంఠంబున నునికి నిరు
త్కంఠం బయి మహము రమయుఁ గదగ రమ్యంబై

టి. కొఱలఁగన్=ప్రకాశించుచుండఁగా, నిరుత్కంఠంబయి=ఆశలేనిదయి, మహము=తేజోరూపమైనదైవమును, రమయుఁ=లక్ష్మియును.

వైకుంఠము—ఇది ఊర్ధ్వలోకము లేడింటికిని పైన విరజాతీరమున "కుంఠోనాస్తీతి వైకుంఠః" అని పరిణామాదిరహితమై అనశ్వరమైనయాత్రిపాద్విభూతియందు నిరతిశయానందసుఖావహుఁడై పంచోపనిషన్మయవిగ్రహుఁడై శ్రీభూనీళాదేవీసహితుండైన శ్రీమన్నారాయణుఁడు అనంత గరుడ విష్వక్సేనాది నిత్యసూరి ముక్తపరివారములతోఁ గూడ పరత్వమున వాసముచేయుచుండు పరమపదము.

వృ॥ వివిధనిగమసారే విశ్వరక్షైకధీరే
వృషశిఖరివిహారే వక్షసాఽఽశ్లిష్టదారే
భగవతి యదువీరే భక్తబుద్ధేరదూరే
భవతు చిరముదారే భావనా నిర్వికారే॥ 273

అ. వివిధనిగమసారే=అనేకవిధములైనవేదములకు సారాంశమును, విశ్వరక్షా+ఏకధీరే=లోకరక్షణమందు ముఖ్యమైన ధైర్యముకలవాఁడును, ఉదారే=మహోదాతయును, నిర్వికారే=వికారములేమియు లేనివాఁడును, భక్తబుద్ధేః అదూరే=భక్తులయొక్క బుద్ధికిని దూరము కానివాఁడును, వృషశిఖరివిహారే=ఈవృషశైలమందు క్రీడించువాఁడును, వక్షసా ఆశ్లిష్టదారే=వక్షస్థలముతోఁ గౌఁగలింపఁబడినభార్యయైనలక్ష్మీదేవిని గలవాఁడునైన, యదువీరే=శ్రీకృష్ణమూర్తి యయినయీ శ్రీనివాసమూర్తి యగు, భగవతి=భగవంతునియందు, భావనా=నాధ్యానము, చిరం=సర్వదా, భవతు=కలుగుచుండునుగాక.

తా. వేదవేదాంతములందు ప్రతిపాదింపఁబడుచు, సర్వలోకసంరక్షకుఁడై భక్తులందె యాసక్తుఁడై, వికారములు లేక ఔదార్యముకలవాఁడై, వక్షస్థలమున లక్ష్మితోఁ గూడి, ఈతిరుమలయందలి శ్రీనివాసమూర్తి యగు నాభగవంతుని సర్వదా ధ్యానముచేయుచున్నాను.

ఉ. సారెఁ దలంతు నెంతు శ్రుతిసార వృషాద్రివిహార ! విశ్వర
క్షారతిధీర! వక్షమునసంశ్రితదార ! యుదార ! యాశ్రితా
దూర ! వికారదూర ! యదుధూర్వహవీర! యపారసద్గుణా
ధార ! సదాసుధాంధసులధారకపోషకపాదపాథ ! నిన్.

టి. విశ్వరక్షారతిధీర = లోకరక్షణమందాసక్తితోఁ గూడినధీరుఁడా! సదాసుధాంధసులధారకపోషకపాదపాథ = ఎల్లప్పుడును దేవతలకు ధారకమును పోషకమునైనపాదతీర్థము (ఆకాశగంగ) కలవాఁడా!

వృషగిరి=వృషాద్రి—268 వృత్తముమీద చూడు!

గ॥ ఇతి సానందం ధ్యాయతి॥ 274

వ. అని యానందముతో ధ్యానము చేయుచున్నాఁడు.

కృశాను:.—

గ॥ హంత ! వ్యపేత విషయాంతరవ్యాసంగం త్వదం తరంగం
దేవ ఏవాస్మి న్ననుభవతి దృఢసంగమ్॥ 275

అ. హంత=అయ్యో ! వ్యపేతవిషయాంతరవ్యాసంగం=తొలఁగిపోయిన విషయాంతరములయందలిసంసర్గము గల, త్వదంతరంగం=నీమనస్సు, అస్మిన్ దేవే ఏవ=ఈదేవునియందే, దృఢసంగం = దృఢమైనభావనను, అనుభవతి = అనుభవించుచున్నది.

కృశానువు.—

వ. అయ్యో ! అన్యా విషయముల విడిచి నీభావ మీదేవవిష
యముననే భావనానుభవవిభముననున్నయది.

విశ్వావసు:.—

గ॥ సఖే ! సత్యమేవ విదితంభవతా॥ 276

వ. సఖా ! సత్యమే నీవు తెలిసికొంటివి.

వృ॥ దధతీ చిరాయ సుదతీ మురఃస్థలే
తదతీతసీమ దదతీసుఖం సతామ్
రసికస్య చిత్తమిహ కస్య దేవతా
ప్రతిపన్న పన్నగనగా నగాహతే॥ 277

అ. ఉరఃస్థలే=ఱొమ్మున, సుదతీం = స్త్రీని, దధతీ = ధరించునదియై, అతీతసీమ=అతిక్రమించిన అంతిమస్థానము గలదియగు, తత్సుఖం = ఆయానందమును, సతాం=సత్పురుషులకు, దదతీ=ఇచ్చునదై, చిరాయ=చిరకాలమునుండి, ప్రతిపన్న-పన్నగనగా=చేరిన-శేషశైలము కలదైన, దేవతా=దైవము, కస్యరసికస్య=ఏబ్రహ్మరసజ్ఞానికి, చిత్తం=మనస్సును, ఇహ = ఇక్కడ, నగాహతే=చేరదు.

తా. వక్షఃస్థలమున లక్ష్మిఁగలిగి, సత్పురుషులకు, అత్యంతసుఖము నిచ్చుచుండు నిక్కడిదైవము ఎట్టిబ్రహ్మజ్ఞానికైనను చిత్తమునఁ జేరకపోదు.

ఆ. ఉరమునందు తెలివ ♦ నిరవొంద ధరియించి
నిరవధికము సుఖము ♦ నిరత మొసఁగ
నురగధరగమగుచుఁ ♦ బరఁగుపరమదైవ
మేరసికునిమనను ♦ కెక్కదిందు.

టి. నిరవధికము=మితి లేని, ఉరగధరగము = శేషాద్రియందు ఉండునది.

కృశానుః.—

గ॥ కిమరే? కేవల మర్థపర మముం దేవ మనుసంధత్సే॥ 278

కృశానువు.—

వ. ఏమిరా? (యథార్థమున హిరణ్యాహరణుండు కనుక) ఇప్పుడు ను కేవల మర్థపరాయణుండై యయినయీదైవము నను సంధానము చేయుచున్నావు.

వృ॥ ఇష్టప్రాప్తి మనిష్టభంగ మపివా సంప్రార్థ్య భక్త్యాజనై
ర్యద్దాతవ్యమితి ప్రతిశ్రుతమభూ ద్ద్రవ్యం తదాప్తేఫలే
తే దాస్యంతి నచేత్స్వయం భయమసావుత్పాద్య తేషాం పునః
కృత్స్నం సార్థహిరణ్యహృత్ప్రద ఇదం గృహ్ణాతి వృద్ధ్యాసమమ్॥

అ. ఇష్టప్రాప్తిం=ఇష్టసిద్ధియును, అనిష్టభంగమపివా = అనిష్టము సిద్ధింపమియును, సంప్రార్థ్య=కోరి, జనైః=జనులచేత, యత్ = ఏది, భక్త్యా = భక్తితో, దాతవ్యమితి = ఇయ్యఁదగినదియని, ప్రతిశ్రుతం = వినఁబడినది, అభూత్ =ఐనదో, ఫలే=దానిఫలము, ఆప్తే = ప్రాప్తింపఁగా, తద్ద్రవ్యం = ఆద్రవ్యము, తే=వారు, నదాస్యంతిచేత్ =ఇయ్యనివారైరేని, స్వయం=తానే, అసౌ=ఈవేంకటేశ్వరుఁడు, తేషాం=వారికి, భయం=భయమును, ఉత్పాద్య= పుట్టించి, పునః=మఱల, సార్థహిరణ్యహృత్ప్రదః = యథార్థముగ ధనమును

తీసికొనువాఁడు - హిరణ్యకశిపుని సంహరించినవాఁడు అను సంజ్ఞాశబ్దము కలవాఁడై, ఇదం=ఈచెప్పిన ద్రవ్యమును, కృత్స్నం=పూర్ణముగ, వృద్ధ్యాసమం=వడ్డితోఁ గూడ, గృహ్ణాతి=తీసికొనుచున్నాఁడు.

తా. ఇష్టముకలిగి, అనిష్టముకలుగకుండవలెనని భక్తితో వేఁడుకొని లోకులు ఇచ్చెదమని నియమించుకొన్న ద్రవ్యము వారికి ఆయాఫలము ప్రాప్తింపఁగానే, వారాధనము నియ్యనియెడల వారికి భయము కలిగించి,తనహిరణ్యాహారి యను పేరు తోఁచునట్లుగా, వారిధనమును కొఱవడకుండ వడ్డితోఁ గూడ తీసికొనుచున్నాఁడు.

మ. తమయిష్టంబులు కల్గుకై మఱి యనిష్టంబుల్ నివర్తించుకై
తమిఁ బ్రార్థించి జనుల్ తదన్యతరమొందం దోనవి త్తము
ని। త్తము కొమ్మింతని మున్న చెప్పి వెనుకం గదా మింతయుం
దప్పిరేన్। దము భీతిల్లఁగఁ జేసి చేకొను నెట్లైనన్ వడ్డితో
నంతయున్.

టి. తమిన్ = ఆశతో, తదన్యతరము = వానిలో నొకటిని, ఒందన్ = పొందఁగా.

కించ.—

వృ॥ తాతేత్యామంత్ర్య కంచి ద్వనభువి తృషితస్తోయబిందూన్య
యాచే। కస్యాప్యుచ్చైస్తటాకం ఖనత ఇహగిరావాంత! మృ
ద్భారమూహే। దత్తాం కే నాపినూనావలి మధిమకుటం మృ
ణ్మయీమేవ దధ్రే। సోఽయం భూయ శ్శ్రుతిజ్ఞై ర్భువన
పతి రితి స్తూయతే ధ్యాయతే చ॥ 280

అ. యః=ఎవఁడు,వనభువి=వేంకటాచల వనభూమియందు, తృషితః=దప్పిగొన్నవాఁడై, కంచిత్=ఒకానొకని, తాతేతి=తాతాయని, తోయబిందూన్=నీటిబొట్లను, యయాచే=యాచించినాఁడో! ఇహగిరా=ఈపర్వతమందు, త

టాకం=గుంటను, ఖనతః=త్రవ్వుచున్న, కస్యాపి=ఒకానొకనికిఁగూడ, ఉచ్చైః=ఎచ్చుగా, మృద్భారం=మట్టిబరువును, హంత=అయ్యో! ఊహే=మోయుచున్నాఁడో! కేనాపి=ఒకానొకనిచేత, దత్తాం=ఇయ్యఁబడిన, మృణ్మయీమేవ=మట్టిగానే యున్న, సూనావలిం=పూలమాలను, అధిమకుటం=కిరీటమందు, దధ్రే=ధరించినాఁడో! భూయః=మణుల, సోఽయం=అట్టి యీ వేంకటేశ్వరుఁడు, శ్రుతిజ్ఞైః=వేదవేత్తలచేత, భువనపతిరితి=జగత్పతియని, స్తూయతే=స్తోత్రము చేయఁబడుచున్నాఁడు, ధ్యాయతేచ=ధ్యానింపఁబడుచునున్నాఁడు.

తా. ఎవనినోయొకని అప్పా అని పిలిచి దప్పికొంటివని, నీటిబొట్టు లిమ్ము అనియు; ఎవనికోయొకనికి గుంటత్రవ్వువానికి మట్టిమోసెననియు; ఎవఁడోయొకఁడు మంటియుంట లర్పింపఁగా పూలమాలెవలె తాల్చికొనియెననియు, ఈ వేంకటాచలమందు ఆవేంకటేశ్వరుఁడె యిట్లు చేసెనని అతనినే పొగడి అందఱును ధ్యానముచేయుచున్నారు.

సీ. ఒకనాఁడు నీరవ్వట్టి యొకని నట్టడవిని
నీటిబొట్టొకటిని మాటి కడిగె,
ఒకనాఁడు చెత్త్వోత్తునొకనిచేరువ చేరి
మట్టి మోసెను బస్వబిట్టనాక,
ఒకనాఁడు మంటితో నొకఁ డుంట లిచ్చిన
దాఁ బువ్వులుగఁ బట్టి తలను బెట్టె,
ఒకనాఁడు పాలకై యొకవ్రేఁడు వ్రేసిన
గొడ్డఁటివ్రేటున గోడు గుడిచె,

తే. ఇట్టిదీనుని నీయట్టివట్టిఛాంద
సప్రవరు లెప్పు సెప్పుదు రప్రమేయుఁ
డయినజగదీశ్వరుం డని యదియ కాక
తలఁచెదరు కూడనట్టులె తలఁపులందు.

టీ. నీర్వ్యట్టి=దప్పిగొని, అసాక=అనక, వ్రేఁడు=గొల్లఁడు, గోడు=దుఃఖము, ఛాందసప్రవరులు=వేదవేత్తలలో శ్రేష్ఠులు—అవివేకులలో శ్రేష్ఠులు, అప్రమేయుఁడు=ఊహింప శక్యము కానివాఁడు.

విశ్వావసుః.—

గ॥ కిమరే? కరుణానిధరయే వేంకటాచలపతయేఽప్యసూయసి ! శ్రుణు తావత్ ॥ 281

విశ్వావసువు.—

వ. ఏమిరా? కేవలము దయాపయోధి యైన యీ వేంకటాధిపతి యందును నీ వసూయపడుచున్నావు? వినుము.

వృ॥ నియంతా జంతూనాం నిఖిలజగదుత్పత్తివిభవ
ప్రతిక్షేపైః క్రీడన్ పరమపురుషః పన్నగనగే
పరత్వే సౌలభ్యప్రకటనకృతే వేంకటపతిః
కృపాసింధుః కాంకా మిహ మనుజలీలాం నతనుతే॥ 282

అ. వేంకటపతిః=వేంకటేశ్వరుఁడు, జంతూనాం=సకలజంతువులకును, నియంతా=నియామకుఁడై, పరమపురుషః=పురుషోత్తముఁడై, పన్నగనగే=ఈ శేషాచలమందు, నిఖిల...ప్రతిక్షేపైః=సర్వలోకముల సృష్టిస్థితిలయములతో, క్రీడన్=క్రీడించుచును, పరత్వే=పరతత్త్వమందును, సౌలభ్యప్రకటనకృతే = తనసౌలభ్యగుణమును ప్రకటించుటకై, కృపాసింధుః = దయాసముద్రుఁడై, ఇహ=ఇక్కడ, కాంకాం=ఏమేమి, మనుజలీలాం=మనుష్యలీలను, నతనుతే=చేయఁడు!

తా. ఈ వేంకటాచలపతి ఇక్కడ సకలప్రాణులకును, సకలలోకముల సృష్టిస్థితిలయములకును నియామకుఁడై క్రీడించుచును, తనపరత్త్వమందలి సౌలభ్యమును దెలుపుటకై తాను దయాసముద్రుఁడై యేమేమొ లీలలను జేయుచుండువాఁడు.

మ. జగదుత్పత్తి స్థితిలయంబులొనఁగన్ సర్వాంతరాత్ముండు
ప। న్నగశైలంబున నిందుఁ గ్రీడ సలుపున్ నారాయణుం
డెప్డుఁ దా। భగవన్నిత్యపరత్వయుక్తుఁ డయినన్ భావిం
చి సౌలభ్యమున్। నెగడింపన్ నరులీల లెన్నియొనరించెన్
దానఁ దాన్నై దయన్.

టి. దానన్=ఆపర్వతమునందు. ("తమయిష్టంబులు కల్గుకై") అను దూషణము నిరసించుచున్నాఁడు.

కించ.—

వృ॥ కిమ ప్యుపాదాయదిశ న్నభీష్టం
కృత్స్నం జనేభ్యః పతి రంజనాద్రేః।
కృష్ణావతారీయ కుచేల సంప
త్ప్రదానరీతిం వివరీవరీతి॥ 283

అ. అంజనాద్రేఃపతిః=వేంకటేశ్వరుఁడు, కిమపి = కొంచెమునైన, ఉపాదాయ=తీసికొని, జనేభ్యః=జనులకై, అభీష్టం=అపేక్షితమును, కృత్స్నం=విశేషముగా, దిశన్=ఇచ్చుచు, కృష్ణా...రీతిం=కృష్ణావతారమందలి కుచేలునకు సంపద నిచ్చినవిధమును, వివరీవరీతి=మిక్కిలి వివరించుచున్నాఁడు.

తా. ఈవేంకటేశ్వరుఁడు కృష్ణావతారమందు కుచేలునికి అటుకులు కొంచెము దీసికొని అఖిలైశ్వర్యము లిచ్చుటవలె ఇక్కడను జనులయొద్ద నేదేని కొంత తీసికొని వారియభీష్టములన్నియు నిచ్చుచున్నవాఁడు.

క. ఒకకొంచెము తీసికొనుచు
సకలాభీష్టము లొసఁగును జనసమితికి, ము
న్నొకకొంచియ మటుకులకే
సకలైశ్వర్యము కుచేలసంయమి కొసఁగన్.

ఇ. కుచేలుఁడు—162 వ పుట చూడు.

ఇ. కృష్ణుఁడు—155 వ పుట చూడుఁడు.

వృ॥ ప్రియసహచరీ లక్ష్మీః, స్థానం సహస్రవసు స్స్వయం,
కువలయపతి శ్శ్యాలో, రత్నాకర శ్శ్వశురో హరేః ।
తదపి హరతి ద్రవ్యం పూర్ణో జగత్పతి రేష యత్
తదిహ భజతాం కర్తుం నృణా ముదగ్ర మనుగ్రహమ్॥284

అ. హరేః = విష్ణువునకు, ప్రియసహచరీ = భార్య, లక్ష్మీః = లక్ష్మియు; స్థానం=వాసస్థానము, స్వయం=తానే, సహస్రవసుః=సూర్యుఁడును ; శ్యాలః= బావమఱఁది, కువలయపతిః=చంద్రుఁడును ; శ్వశురః=మామ, రత్నాకరః= సముద్రుఁడును ; తదపి=అయినప్పటికిని, యత్=ఎందువలన, భజతాం=తన్ను భజించునట్టి, నృణాం=మనుష్యులకు, ఉదగ్రం=సంపూర్ణమైన, అనుగ్రహం= అనుగ్రహమును, కర్తుం= చేయుటకై, ఇహ= ఈతిరుపతియందు, ఏషః= ఈ, జగత్పతిః=జగదీశ్వరుఁడైన వేంకటేశ్వరుఁడు, పూర్ణః = తాను సర్వసంపన్నుఁడైనను, ద్రవ్యం=ద్రవ్యము కొంచెమైనను, హరతి=తీసికొనుచున్నాఁడు.

తా. సర్వైశ్వర్యసంపన్నురాలగులక్ష్మీదేవి తనకు ప్రియురాలుగాను, భూమండలాధిపతియై-కలువలకేఁడైనచంద్రుఁడు తనకు బావమఱఁదిగాను, సకలరత్నములకును గనియైనసముద్రుఁడు తనకు మామగాను గలయామహా విష్ణువైనవేంకటేశ్వరుఁడు, తాను జగదీశ్వరుఁడై, సర్వసంపన్నుఁడగుచును, తన్ను భజించుచున్నవారికి సంపూర్ణానుగ్రహము చేయుటకే, కొంచెముధనమునైనఁ దీసికొనుచున్నవాఁడు.

చ. ఎవనికి జాయ శ్రీయ, నెలకై వెవ్వనికొండె విభావసుండు, తాఁ
గువలయ బోధనాధికుడు కీగూర్మిని బేర్మిని బావ, మామగా
లెవని కనూత్నరత్ననిధి కై యెజ్జగదుజ్జ్వలుఁడాతఁడీ
యవని భజించునంచితులకై కంతె యునీయ నొకింత దీయుఁగా!

టీ. విభావసుండు=కాంతులును ధనములును గలవాఁడు -సూర్యుఁడు, కువలయ బోధనాధికుఁడు=భూమండలమును - కలువలనుగ్గ ప్రకాశింపఁజేయుట

యం దధికుఁడు-చంద్రుఁడు; అనూత్నరత్ననిధి=ప్రాచీనమైన రత్నములకు స్థానము-సముద్రము, జగదుజ్జ్వలుఁడు = జగత్తును ప్రకాశింపఁజేయువాఁడు-జగదీశ్వరుఁడు, అంచితులు=పూజితులు-భక్తులు.

ఇ. లక్ష్మీదేవి=లోకమాత—2 వ పుట చూడు.

ఇ. సహస్రవసువు=సూర్యుఁడు—9 వ పుట చూడు.

ఇ. కువలయపతి=చంద్రుడు-91 వ పుట చూడు.

ఇ. రత్నాకరము—122, 133 వ పుటలు చూడు.

గ॥ అఖిలహేయప్రత్యనీకానంతకల్యాణగుణైకతానస్య విశ్వనిదానస్య శ్రీనివాసాభిధానస్య పరబ్రహ్మణో గుణార్ణవామృతకణానాం వర్ణనే అనిపుణధిషణా ధిషణాదయోఽపి ॥ 285

అ. అఖిల... తానస్య=సకలమైన హేయవిషయములకు విరుద్ధమైన సకల కల్యాణగుణములకు ముఖ్యస్థితిగలిగినవాఁడును, విశ్వనిదానస్య=జగత్కారణభూతుఁడును, శ్రీనివాసాభిధానస్య = శ్రీనివాసమూర్తి యనుతిరునామము గలవాఁడునైన, పరబ్రహ్మణః=పరబ్రహ్మయొక్క, గుణార్ణవామృతకణానాం=గుణములనెడి సముద్రమందలి యమృతబిందువులయొక్క, వర్ణనే=స్తోత్రమునందు, ధిషణాదయోపి = బృహస్పతి మొదలైనవారునుగూడ, అనిపుణధిషణాః=సమర్థముకానిబుద్ధి గలవారు.

వ. దురంతములైన హేయగుణములం దొకటియైన లేక యనంతములైనకల్యాణగుణములకాస్పదంబై, సమస్తప్రపంచమునకు ముఖ్యకారణంబై, పరబ్రహ్మంబైనయాశ్రీనివాసమూర్తియొక్క గుణగణకలశార్ణవకణవర్ణనమైనను, ఆవాచస్పతిప్రభృతులకును వాచామగోచరమె కాక, వారిమనంబులకు మననీయంబును గాదయ్యె.

ఇ. ధిషణుఁడు=బృహస్పతి—171 వ పుట చూడు.

సః॥ గాంభీర్యైకావలంబే గరిమ నివసతౌ కాంతి కుల్యాలటాకే

కల్యాణాంభోజకల్యే నిరవధి కరుణాసార కల్లోలరాశౌ
చాతుర్యౌదార్యలక్ష్మీవిహరణశరణే సద్గుణౌఘాన్ బభూవే
దేవే శ్రీవేంకటేశే న జిగణయిషతా కేనవా గ్లానవాచా॥ 286

అ. గాంభీర్య+ఏకావలంబే=గంభీరత్వమునకు ముఖ్యాధారుఁడును, గరిమ+నివసతౌ = గౌరవమునకు స్థానమైనవాఁడును, కాంతి+కుల్యా+తటాకే= కాంతియనెడు కాలువతోడి సరస్సువంటివాఁడును, కల్యాణ+అంభోజ+కల్యే =శుభములనెడి తామరలకు ఉదయకాలమువంటివాఁడును, నిరవధి...రాశౌ= అత్యంతమైన దయాసారమునకు సముద్రమువంటివాఁడును, చాతుర్య...శరణే= నేర్పుదానములసమృద్ధి అనులక్ష్మికివిహరించుటకైన గృహమువంటివాఁడునైన, దేవే+శ్రీవేంకటేశే= శ్రీవేంకటేశ్వరదేవునియందు, సద్గుణౌఘాన్ = సద్గుణసమూహములనుగూర్చి, జిగణయిషతా=గణింపఁగోరిన, కేనవా=ఎవనిచేతఁగాని, గ్లానవాచా=తగ్గిపోయినవాక్కుచేత, నబభూవే=కాఁగలదికాదు.

తా. ఈవేంకటేశ్వరునియందలిగాంభీర్యగౌరవకాంతి కల్యాణకారుణ్య చాతుర్య ఔదార్యాది సకలసద్గుణములను గణించువాఁడెవఁడుగాని వాక్కుచాలనివాఁడే యగును.

సీ. గాంభీర్యమునకు ముఖ్యంబైనపట్టును
ఘనగౌరవంబున కునికిపట్టు
కాంతికాలువలకుఁ గలనీటిపట్టును
గల్యాణకమలకుఁ గంటుబొట్టు
కారుణ్యమునకును గల్లోలములపట్టు
నౌదార్యలక్ష్మికి నాటపట్టు
చాతుర్యలక్ష్మి కాచందంబుననె యాట
పట్టగువేంకటేశ్వరునిఁ బట్టు
తే. సుగుణగణములగణనము సుంతయైన
నెట్టిదిట్టని కైనఁ దాఁబెట్టు బెట్టి

దంబు పుట్టింపదె ! వాగ్విడంబ ముడిగి
డస్సి క్రుస్సినకరణి నీశ్వరణితలిని.

కించ.—

శ్లో॥ సమగ్రా హి హరే ర్వేదై
స్సమగ్రాహి గుణావలిః
ప్రత్యక్షేఽపి పరత్వేఽస్య
ప్రత్యక్షేఽపి నసంశయః॥ 287

అ. సమగ్రా=సంపూర్ణమైన, హరేః+గుణావలిః=స్వామియొక్క గుణసమూహము, వేదైః=వేదములచేత, ప్రత్యక్షేఽపి=ప్రత్యక్షమందును, పరత్వే=పరతత్త్వమందును, సమగ్రాహిహి = గ్రహింపఁబడెనుగదా ? అస్య=ఇతనియొక్క, ప్రత్యక్షేపి=ప్రత్యక్షమైనపుడు, నసంశయః = సందేహములేదు.

తా. స్వామిగుణములు వేదవిహితములే యైయున్నను, అతఁడు ప్రత్యక్షమగుచుండినచో పరోక్షమందును సందేహమా ?

మఱియు.—

తే. గుణము లెవనికి వేదాంతగణితము లగు
వాఁడు ప్రత్యక్ష మగుడును వాని దాప
రత్వమున నట్లు సందేహరహిత మగును
బరుఁడో ప్రత్యక్షుఁడో యనఁబడుతలంపు.

గ॥ అహో ! మహోన్నతస్యాప్యస్య సౌలభ్యం కనకకుసుమస్య సౌరభ్యమివ రసికైకభోగ్య ఏవ స్వదతే ! పశ్య ! ॥ 288

వ. అహో ! మహోన్నతుఁడైనను, ఇతనిసౌలభ్యము సొవర్ణపుష్పముసౌరభ్యమునలె, రసికులకే రమణీయమై యున్నయది. చూడు !

టి. సౌలభ్యము=సులభత్వము, సౌరభ్యం=పరిమళమే, కనకకుసుమము=సౌవర్ణపుష్పము—సంపంగిపువ్వు.

వృ॥ ప్రచండవిశ్వకంటకప్రఖండనైకపండితః
పతంగమండలే వస న్యఏష పాండవప్రియః
అకుంఠరీతికః ప్రసన్నపుండరీకలోచనః
స కుండలీంద్రభూధరప్రకాండమండనాయతే॥ 289

అ. యః=ఎవఁడు, ప్రచండ...పండితః= క్రూరులై లోకకంటకులైన వారిని ఖండించుటయందు ముఖ్యమైన నేర్పుగలవాఁడును, పతంగమండలే=సూర్యమండలమున, వసన్=నివసించుచు, అకుంఠరీతికః=సంపూర్ణస్వరూపముగల వాఁడును, ప్రసన్నపుండరీకలోచనః=తేఁటయైన తెల్లఁదామరలవలె కన్నులు గలవాఁడునైన, సః+ఏషః = ఆ+యీ, పాండవప్రియః=పాండవులకు ప్రియుఁడైన శ్రీకృష్ణమూర్తి యగువేంకటేశ్వరుఁడు, కుండలీ. . యతే=ఈశేష శైలమునకు శ్రేష్ఠమైనభూషణ మగుచున్నాఁడు. (పంచచామరము).

తా. శ్రీకృష్ణమూర్తి యైనవేంకటేశ్వరుఁడు, క్రూరులై దుష్టులైనవారిని ఖండించుచు, స్థిరమర్యాదలు గలిగి పుండరీకాక్షుఁడై సూర్యమండలమందు వసించువాఁడైనను, ఈశేషాచలమునకు అలంకారముగా నున్నవాఁడు.

పాండవప్రియుఁడు = శ్రీకృష్ణుఁడు— ఇతఁడు దేవకీవసుదేవులపుత్రుఁడు, నందయశోదల పెంపుడుపుత్రుఁడు, బలరామునితమ్ముఁడు నై సత్యభామాదులష్టభార్యలుగాను, అందు రుక్మిణీదేవి పట్టపుదేవిగాను కలిగియు, షోడశరాజకన్యకలతోను షోడశసహస్ర గోపికలతోను లీలాలోలుఁడై ఇట్లు తనతోడ ఐహికానందములనుకూడ అనుభవించి ఆనందింపఁగోరియున్న అనేకదేవతలను మహర్షులను అందు విదురాక్రూర కుచేల ద్రౌపద్యాదిభక్తులనున్ వారు వారుకోరుకొనున ట్లానందింపఁజేయుచు, కంసకాళియశిశుపాలమురనరకాదిశత్రువులనున్ సంహరించుచు, తాను పంచపాండవుల కత్యంతప్రియుఁడౌటవలన కౌరవయుద్ధమందు అర్జునునకు విశ్వరూపమున తనయందు విశ్వాసము కలిగిం

చుకొని అతఁ డస్వతంత్రుఁ డగునట్లు భగవద్గీతోపదేశముచేసి తాను గీతాచార్యుఁ డనఁబడుచు, దశావతారములలో అష్టమావతార మైనశ్రీమహావిష్ణువు.

పంచచామరము. ఎతండు శత్రుమండలంబు కెన్నెల్లఁ జెండుపండితుం
డెతండు మిత్రుమండలంబు కె నిల్లు చేసికొన్నవాఁ
డెతండు పుండరీకనేత్రుఁ డెడి ట్లఖండరీతివాఁ
డతండెయిందు శేషశైలసీమందుమండనంబునౌన్

గ॥ అవలోకయ ! తావదురగవరధరణీధరశిరోమణే శ్చక్రపాణే
రనితరసుకరవరనికరవితరణకౌశలమతిపేశలమ్॥ 290

వ. చూడుమా ! ఈ శేషశైలశేఖరమణి యైనశ్రీరమణీరమణుని యనితరసాధారణ మైనవరవితరణమునం దతిపేశల మైనకౌశలమును.

టి. వరవితరణము=వరము లిచ్చుట, అతిపేశలము=అతిమృదువు.

వృ॥ మూకారబ్ధం కమపి బధిరాః శ్లోక మాకర్ణయంతి,
శ్రద్ధాళు స్తం విలిఖతి కుణిః, శ్లాఘయా వీక్షతేఽంధః,
అధ్యారోహ త్యహహ ! సహసా పంగుర ప్యద్రిశృంగం,
సాంద్రాలస్యా శిశుభరణతో మందమాయాతి వంధ్యా॥

అ. బధిరాః=చెవిటివాండ్రు, మూకారబ్ధం=మూఁగవాం డ్రారంభించిన, కమపిశ్లోకం=ఒకపద్యమునైనను,ఆకర్ణయంతి=వినుచున్నారు, తం=ఆశ్లోకమును, కుణిః=చేయిమొండివాఁడు, శ్రద్ధాళుః=శ్రద్ధగలవాఁడై,విలిఖతి=వ్రాయుచున్నాఁడు, అంధః=గ్రుడ్డివాఁడు, శ్లాఘయా=శ్లాఘనముతో, వీక్షతే=చూచుచున్నాఁడు, పంగురపి=కాలుమొండివాఁడు కూడ, అద్రిశృంగం=కొండకొనను, సహసా=త్వరగా, అధ్యారోహతి=ఎక్కుచున్నాఁడు, అహహ=ఆహా! వంధ్యా=గొడ్రాలు,శిశుభరణతః=బిడ్డనుమోసికొనుటవలన, సాంద్రాలస్యా=మిక్కిలియలసత గలదై, మందం=మెల్లఁగా, ఆయాతి=వచ్చుచున్నది.

తా. ఈవేంకటాచలమందు ఆవేంకటేశ్వరుఁడు చెవిటివాండ్ర శ్లోకాలు వినిపించుచు, మూఁకవాండ్రచే పలికించుచు, చెయిమొండివాండ్రచేవ్రాయించుచు, గ్రుడ్డివాండ్రకు చూపించుచునే గాక, ఈపర్వతశిఖరమును కాలిమొండివాండ్ర నెక్కించుచు, గొడ్డురాండ్రనుం గర్భమున బిడ్డనుమోసికొని యలసటతోడియాలస్యముతో రప్పించుచున్నవాఁడు.

సీ. ఏనాఁడుఁ బలుకనే ♦ లేనట్టిమూఁగయుఁ
బద్యముల్ హృద్యమై ♦ పలుకు! వాని
నేనాఁడు వినఁగనే ♦ లేనట్టిచెవిటియు
వింతగాఁ జెప్ప లిచ్చి ♦ వినును, వాని
నేనాఁడు వ్రాయనే ♦ లేనట్టిచెయిమొండి
వడిని శ్రద్ధాళుఁడై ♦ వ్రాయు, వాని
నేనాఁడుఁ జూడనే ♦ లేనట్టిగ్రుడ్డియుఁ
జక్కఁగాఁ జూచియే ♦ చదువు, మఱియు.
తే. నడువ లేనట్టికుంటియు ♦ వడిగ నడచి
యిక్కుధరమున శిఖరము ♦ నెక్కు మఱియు
నెక్కవచ్చును గొడ్రాలు ♦ నెక్కసమున
నిండుకడుపున బరువున ♦ బెండువడుచు.

టి. ఇక్కుధరమున=ఈపర్వతమునందు, బెండువడుచు= బలహీనపడుచు.

గ॥ సర్వతః పర్వత మాలోక్య సశ్లాఘమ్॥ 292

వ. పర్వతమును సర్వత్రను నవలోకించి శ్లాఘించి.

వృ॥ సర్వోత్తుంగ శ్రితశుభగుహా స్సాన్వభిఖ్యాతసీతో
ఛ్ఛాస్వాదర్వంశోపచయజనక స్సానుజస్ఫూర్తికోయః
ఏనం నూనం క్షితిభృతమిమం జానతీ జానకీశం
కీశశ్రేణీ కలయ శరణీ కుర్వతీ వర్వరీతి॥ 293

అ. యః=ఏపర్వతము, సర్వోత్తుంగః=అన్నిటికంటె పొడుగై, శ్రితశుభగుహాః=ఆశ్రయించి శుభకరములగుగుహుండును—గుహాలునుగలదై, సాధ్వభిఖ్యాతసీతః=సజ్జనులచేత కొనియాడఁబడినసీతయును-లతభేదమునుగలదై, భాస్వత్+వంశ, ఉపచయ+జనకః=సూర్యవంశమునకును-ప్రకాశించు వెదుళ్లకును అభివృద్ధినికలిగించునదై, సానుజస్ఫూర్తికః=తమ్ములయును - చరియలయును సంపూర్తికలదైనదో, ఏనం= యీ, క్షితిభృతం= రాజును—పర్వతమునుꣳ, జానకీశం = శ్రీరామునిఁగా, జానతీ=తెలియునది యైన, ఇయంకీశశ్రేణీ = ఈవానరపఙ్త్తి, శరణీకుర్వతీ= రక్షకునిఁగాను—నివాసమును గాను చేసికొనునదై,వర్వరీతి=మిగుల చుట్టుకొనుచున్నది, కలయ=చూడు !

తా. ఇక్కడ గుహ అనెడుగుహుండును, సీతాలత యనెడుసీతాదేవియును వేణువృక్ష మనెడిసూర్యవంశమును, సాణువులనెడి భరతాదులైన తమ్ములును గలిగినయీకొండ యనెడిరాజునే శ్రీరామునిఁగాఁ జూచుకొన్న యీవానరశ్రేణి తనకు రక్షకముగాను, వాసస్థానముగాను వరించుకొనుచున్నది.

సూర్యవంశము. సూర్యుఁడు= వివస్వంతుఁడు. అతనివలన వైవస్వతమను, కుక్షి, కకుత్థ్స, కువలయాశ్వ, మాంధాతృ, త్రిశంకు, హరిశ్చంద్ర, సగర, భగీరథ, రఘు, అజ, దశరథ, శ్రీరాములవంశము.

తే సతతసీతాసమేతాంకసహితుఁ డగుట
భరితగుహుఁడును సానుజస్ఫురితమహుఁడు
నగుట క్షితిధరు నితని శ్రీరఘువరుఁ డని
కలయ శరణము కావించెఁ గాంచు ! కపుల

టి. సీతాసమేతాంక=లతావిశేషములతో— సీతాదేవితో, సమేత=కూడిన, అంక=సమీపస్థలముతో—ఒడిభాగముతో, భరితగుహుఁడు=భరింపఁబడిన గుహాలు—గుహుఁడును కలవాఁడు, సానుజస్ఫురిత+మహుఁడు=సానువులందు పుట్టిన—తమ్ములతోఁగూడిన+తేజస్సుగలవాఁడు, క్షితిధరుꣳ= పర్వతుని—రాజును, కలయꣳ=అంతటను, శరణము=వాసస్థానము-రక్షణము.

వృ॥ ప్రకాశబహుపాదవత్యపి ఫణిక్షమాభృత్యతః
ప్రకాశమవలోక్యతే పరమమన్యదత్యద్భుతం
నిజోరసిపయోధర శ్చిర మచంచలాం విద్యుతం
పయోధరమురస్యసావపి బిభర్తి నిత్యం నిజే॥   294

అ. ప్రకాశ బహుపాదవత్యపి=ప్రకాశములై విస్తారములైన పాదములును-తోడితిప్పలును గలదైనను, ఫణిక్షమాభృతి=గూఢపాద సర్పరాజైన ఈశేషాద్రియందు, అతః=అంతకంటె, అన్యత్=మఱియొకటి, పరమం=శ్రేష్ఠమైన, అత్యద్భుతం=అత్యాశ్చర్యము, ప్రకాశం=ప్రసిద్ధముగా, అవలోక్యతే=చూడఁబడుచున్నది; నిజ+ఉరసి= తనఱొమ్మున, పయోధరః=మేఘము, చిరం = చాలాకాలముగా, అచంచలాం=మెఱుముకాని-చలింపని, విద్యుతం=మెఱుమును; బిభర్తి=ధరించుచున్నది. అసావపి = ఇతఁడును, ఉరసి = తనఱొమ్మున, పయోధరం= స్తనమును - మేఘమును, నిత్యం=ఎల్లపుడును, బిభర్తి=భరించుచున్నాఁడు.

తా. తాను గూఢపాదమైనను, బహుపాదములు గలయీశేషపర్వతమునందు, మఱి మహాశ్చర్యమొకటి ప్రకాశముగాఁ గనఁబడుచున్నది. అదేమనఁగా ఈపర్వతమనెడి పయోధరము తనఱొమ్మునఁ గదలనిమెఱుమును ధరించుటయు, ఈవేంకటేశ్వరుఁడు పయోధర మనెడి స్తనముతోడ లక్ష్మిని ఎప్పుడును ఱొమ్ముననే ధరించుటయును కలిగియున్నదనుటయే.

మఱల నానందముతో.—

ఉత్సాహవృత్తము.

కరిను గూఢపాద మగుచుఁ గిగంటె ? గాఢపాదమౌన్
ధర మిదే య టుండ మఱియు గిదానికంటె వింత యిం
దురముపైఁ బయోధరంబె గియొరయుఁ దిరము మెఱుమున
ట్లురముపైఁ బయోధరము నెగిమొరయు మెఱుము నెప్పుడున్

టి. ధరము+ఇదే=ఈపర్వతమే, గాఢపాదము=కనఁబడని పాదముల-

ప్రత్యంతపర్వతములు కలది—సర్పస్వరూపము, గాఢపాదము=దట్టమై—కనపడని పాదములు—ప్రత్యంతపర్వతములు కలది, పయోధరంబె=మేఘమె, మెఱుముల్=మెఱుంపుఁదీగెయు—లక్ష్మియు, పయోధరములె=స్తనములె, (విరోధాభాస శ్లేషరూపకములు.)

వనవర్ణనమ్.

గీ॥ ఇతి విమానం దక్షిణత స్సమానయన్ సానందం, విలోకయ
  సఖే విపినానా మమీషాం పరమం రామణీయకమ్॥ 295

వ. అని దక్షిణపుందిక్కునకున్ విమాన మానయించుకొంచు నానందముతో సఖా ! యీకాననములపరమరమణీయతను గనుఁగొనుమా !

వృ॥ పురఃపురో ఘనం వనం వనేవనే మహాగిరిర్
  మహాగిరౌ మహాగిరౌ విరాజతే గుహాగృహం
  గుహాగృహే గుహాగృహే విహారతత్పరో హరిర్
  హరౌహరౌ నిరంకుశః కృతేభసాధ్వసో ధ్వనిః॥ 296

అ. పురఃపురః=ఎదురెదుట, ఘనంవనం=మహారణ్యము, వనేవనే=ప్రతివనమున, మహాగిరిః=పెద్దకొండ; మహాగిరౌమహాగిరౌ=ఒక్కొక్క పెద్దకొండలోను, గుహాగృహం=గృహమువంటిగుహ; గుహాగృహే గుహాగృహే=ప్రతిగృహమువంటి గుహాలోను, విహారతత్పరః=విహరించుటయందాసక్తి గల, హరిః=సింహము; హరౌహరౌ=ప్రతిసింహమునందును, నిరంకుశః=నిరాటంకమై, కృతేభసాధ్వసః=కలుగఁజేయఁబడినయేనుఁగులకు భయము గలదైన, ధ్వనిః=ఘీంకారశబ్దము, విరాజితే=ప్రకాశించుచున్నది.

తా. ఎదురెదుర మహారణ్యములు అందు మహాపర్వతములు, అందును మహాగుహాలు, అందును విహరించుసింహములు, ఆసింహములయందు ఏనుఁగులు భయపడునట్టి గర్జనధ్వనులును విజృంభించుచుండును.

తే. ఎదురెదురఁ గన ఘనవన ♦ మేఁపు చూపు
వనవనమునన యురుగిరి ♦ యెనయు మొనయు
గిరిగిరినిన గుహాగృహ ♦ మిరులు కొలలు
గుహాగుహాన హరి విహరించుఁ గొంచు మించు
హరి హరియుఁ గరు లదరంగ ♦ నార్భటించు.

కృశానుః.—

గ॥ కిమరే? వర్ణయ స్యచక్షుష్యాణి మనుష్యాంగకబలనచపలచం
డపుండరీకాననాని కాననాని॥ 297

అ. కిమరే=ఏమిరా? మనుష్యాంగ+కబలన+చపల+చండ+పుండరీక+ఆననాని=మనుష్యుల+అంగములను + కబళించుటయందు+ఆసక్తిగల+ తీక్ష్ణములైన+పెద్దపులుల+మొగములుగలవై, అచక్షుష్యాణి=చూడఁగూడనవైన, కాననాని=అడవులను, వర్ణయసి=వర్ణించుచున్నావు.

వ. ఏమిరా? యీచూడనుం గూడనియడవిని గొనియాడుచున్నాఁడవు? అదె చూడు! మనుష్యులయంగములం గబళింపఁ దెంపుఁ జేసి గండము లదరుచుండు నీచండము లగుపుండరీకముల మొగములను.

వృ॥ ఇత స్తావద్గ్రావవ్యతికర ఇత స్సంత్యజగరా
ఇతో లుంటాకానాం సముదయ ఇతః కంటకచయాః
ఇతో వ్యాఘ్రా ఉగ్రా జ్వలనజనకా వేణవ ఇతో
వనం సంలక్ష్యే త్వన్న ఇద మహో మోహ మయతే॥

అ. ఇతస్తావత్=ఇక్కడనో, గ్రావవ్యతికరః = ఱాలసమూహము; ఇతః=ఇక్కడ, అజగరాః=పాముభేదములు, ఇతః=ఇక్కడ, లుంటాకానాంసముదయః=దొంగలసమూహము; ఇతః=ఇక్కడ, కంటకచయాః=ముండ్లగుంపులు; ఇతః=ఇక్కడ, జ్వలనజనకాః=నిప్పులుపుట్టించునట్టి, వేణవః=వెదుళ్లు; ఇతః=

ఇక్కడ, ఉగ్రాః=భయంకరములైన, వ్యాఘ్రాః=బెబ్బులులును, సంతి=ఉన్నవి. ఏతత్ వనం=ఈయడవిని, సంలక్ష్య=చూచి, ఇదంమనః=ఈమనస్సు, మోహం=బుద్ధిమఱుపును, అయతే=పొందుచున్నది.

తా. ఈయడవియందు బండఱాలును, వేలువేలుసర్పాలును, దొంగలును, ముండ్లును, పెద్దపులులును, వెదురులపొదలునున్నవి. ఇట్టియడవిని జూచి నామనస్సు తెలివి తగ్గుచున్నది.

తే. కొండపాములు కొండఱా ళ్లుండు లందు
ముండ్లుబొంగులు దొంగలు మఱియు నెందుఁ
గనిన, బెబ్బులు లబ్బబ్బ కనఁగరాదు
గుండె లదిరెను బెదురున బెంబడుచు.

విశ్వావసుః—

గ॥ సఖే! నిపుణనిరూపణత ఏ తేషాం గుణానపి గృహాణ ॥ 299

వ. సఖా! చక్కఁగ నిరూపణమున, ఇటఁ గొనములు నున్న యది, గయికొనుమా ?

వృ॥ అనాయాసగ్రాహ్యా ణ్యవనిపతిభోగ్యాన్యపి ఫలా
న్యయత్నేన ప్రాప్యా స్త్వపి సుదృగవేక్ష్యా స్సుమనసః
అసూర్యం పశ్యా న్యప్యహహా! సుఃభా న్యశ్మభవనా
న్యరణ్యానీభాజా మతిపతతి భాగ్యం కిల గిరః॥ 300

అ. అవనిపతిభోగ్యాని+అపి=రాజులకు అనుభవింపఁగూడినవైనను, ఫలాని=పండ్లు, అనాయాసగ్రాహ్యాణి=కష్టము లేక గ్రహింపఁదగినవియు, అయత్నేన=యత్నములేకయే, ప్రాప్యాః తు అపి=పొందఁదగినవియైనను, సుమనసః=పుష్పములు, సుదృగవేక్ష్యాః=చక్కనికన్నులతో - స్త్రీలచేతను, చూడఁదగినవియు, అసూర్యంపశ్యాని అపి=సూర్యుని చూడఁదగనివియైనను, అశ్మభవనాని=శిలాగృహములు, సులభాని=సులభములైనవియు, అహహా=ఆహా! అర

ణ్యానీభాజాం=అడవులనుండు వారియొక్క, భాగ్యం=భాగ్యము, గిరః=మాటకు, అతిపతతికిల=మీఱుచున్నదిగదా !

తా. ఇక్కడిమామిడి మొదలగుపండ్లు రాజులే అనుభవింపఁదగినవిగాను, కోనకయే పువ్వులు పువ్వుఁబోణులకును యత్నింపకయే చూడఁదగినవిగాను, గుహలు సూర్యరశ్మియే కనఁబడనివిగా నున్నయవి. ఆహా ! ఈయడవిలోనివారిభాగ్యము చెప్ప శక్యము కానిదిగా నున్నయది గదా !

చ. అలయక చేకొనం దగుచు నక్కజ రాజులకై కొనం దగుం
  ఫలములు పూవులో చెలులు ప్రార్థన చేసికొనందగుం సదా
  చలువల్ త్రావులై మిగులఁ జక్కని తాలగృహాలు నెండకన్
  బొలయువిట్లు వసించుకృతిపుణ్యులభాగ్యము నేమనందగున్

అపి చ.—

వృ॥ గహనగుహావిహారిహరిపాణిరుహాభిహత
  ద్విరదశిర స్తటోద్గలితమౌక్తికసంహతిభిః।
  అహహ ! విభూషితై రిహగిరౌ విహరంతి సుఖం
  సమమబలాజనై రతివిలాసపరా శ్శబరాః॥ 301

అ. రతివిలాసపరాః=మైథునక్రీడలయం దాసక్తులైన, శబరాః=వేఁగులవాండ్రు, గహన...సంహతిభిః=అడవిలోనిగుహాలలో విహరించు సింహముల గోళ్లతోఁ గొట్టఁబడినయేనుఁగుల కుంభస్థలములనుండి రేచినముత్యములసమూహముల చేత, విభూషితైః=అలంకరింపఁబడిన, అబలాజనైస్సమం= స్త్రీలతోఁగూడ, ఇహగిరౌ=ఈవేంకటాచలమందు, సుఖం=సుఖముగా, విహరంతి=విహరించుచున్నారు, అహహ=ఆహా !

తా. ఈతిరుపతికొండయందలి వేఁగులవాండ్రు ఇక్కడిగుహాలలోని సింహములు ఏనుఁగులకుంభస్థలములను గొట్టి నేలఁబడినముత్యాలతో సింగారించుకొన్న స్త్రీలతోడ సురతక్రీడలయందు విహరించుచుందురు.

మఱియు.—

చ. గొబ్బిల విహారము ల్సలుపు ఘోరమృగేంద్రులగోళ్ల దెబ్బలన్
గబగబ రాలు నేనుఁగులగాఢశిరంబులమౌక్తికంబులన్
సొబగునఁ దాల్చి పొల్చుతమజోటులఁ గూడి విలాసలాలసుల్
శబరులు చూడు? వేడుకఁ బచారము చేసెద రిందునందహా!

టీ. జోటులన్ = స్త్రీలను, విలాసలాలసుల్ = క్రీడలయందాసక్తిగలవారు.

గ॥ ఇతి, ప్రేక్ష్యమాణం, దక్షిణతః ప్రాపయన్ పురతో నిర్దిశ్య॥

వ. అని దక్షిణపుదిక్కునకున్ విమాన మానయించుకొంచు నెదుర నిర్దేశించి.

ఘటికాచలవర్ణనమ్.

(ఘటికాచలము=చోళసింగిపురము—ఇది ప్రహ్లాదుని రక్షించుటకై హిరణ్యకశిపుని సంహరించి పోయి క్షీరసాగరమున యోగనిద్రలో నున్న యానరసింహస్వామిని ప్రార్థించి ఈయోగనృసింహస్వరూపముననే ఈపర్వతమునను సేవసాయించుచుండవలెనని ఆప్రహ్లాదుఁ డపేక్షించినదియే కాక; దేవేంద్రుఁడు రాక్షసబాధలకు చిక్కి స్రుక్కుచుండుటను మార్గమున ఇంద్రద్యుమ్నమహారాజు చూచి ఆరాక్షసులను తెలిసికొని నేను పోయి సంహరించెద నని లేచిపోవఁ జూడఁగా, ఆయింద్రుఁడును దిక్పాలకులును కావలసిన ఆయుధములతోడ సేనాసమూహము నిచ్చి ఈనరసింహస్వామిని ప్రార్థించి హనుమంతుని సహాయముగను నిచ్చి ఇందు ధూమ్రాక్షమకరాక్ష కుంభనికుంభాదులను ఈపురమున సంహరించినందున ప్రద్యుమ్నపురము హనుమత్పురము అని పేరొందినదియే కాక అక్కడక్కడ ఎంతో కాలము తపస్సు చేసిచేసి యోగాభ్యాసము చేసినను, ఇక్కడ ఒక్కఘటికలోనె [=గడియలోనె] యోగాభ్యాసము చేయుటచేత ఇందలివారిని తప్పక పరమపదము నొందించుచున్నది యైనయిందు ఆయోగనృసింహస్వామి లక్ష్మీసహితుఁడై హేమకోటివిమానమున పూర్వాభిముఖముగ సేవసాయించునట్లు కలిగియున్నయది.)

వృ॥ కంఠోపరి కంఠీరవరుచి
దంష్ట్రారుచివిచిత్ర చంద్రికయా
స్ఫటికాచలఇవ నయనే
ఘటికాచల ఏష సంప్రతి ధినోతి॥ 303

అ. కంఠోపరి=కంఠముమీఁద, కంఠీ...చంద్రికయా = తనసింహరూపము యొక్క తెల్లనైన కోఱలకాంతియనెడి ఆశ్చర్యకరమైన వెన్నలచేత, స్ఫటికాచల ఇవ = పటికములకొండవలె, ఏషఘటికాచలః = ఈఘటికాచలము, నయనే=కన్నులను, సంప్రతి=ఇప్పుడు, ధినోతి=సంతోషపఱచుచున్నది.

తా. ఈ చోళంగిపురమందు ఆ నృసింహస్వామియొక్క తనసింహరూపము నందలి తెల్లనికోఱలకాంతులనెడి వెన్నెలచేత, పటికాలకొండవలెనుండు ఈ ఘటికాచలము ఇప్పుడు మనకండ్ల కానందము నిచ్చుచున్నది.

క. తటభాగములం గేసరి
పటుదంష్ట్రారుచులజ్యోత్స్న పర్వుచు నెపుడున్
స్ఫటికాచలమున్ వలె నీ
ఘటికాచలమున్ జెలంగెఁ గనుపండుగ యై.

టీ. కేసరి = సింహముయొక్క; జ్యోత్స్న = వెన్నెల, పర్వుచున్ = వ్యాపించుచు.

గ॥ సభక్తిప్రకర్ష మంజలిం బధ్వా.—

శ్రీనరసింహస్వామివర్ణనము.

(శ్రీనరసింహస్వామి — వీరు హిరణ్యకశిపుఁడు నరమృగసురప్రముఖుల చేత తనకు మరణము లేనట్లు బ్రహ్మవలన వరముఁ బొందియున్నందున వానివలన బాధపడు ప్రహ్లాదుని సంరక్షించుటకై దేహము నరస్వరూపముగాను ముఖము సింహముఖరూపముగాను స్తంభమందును ఉద్భవించి,ఆహిరణ్యకశిపుని సంహరించిన యామహావిష్ణువు దశావతారములలో నాలుగవయవతారము.)

శ్లో॥ వరకేతుస్థతార్క్ష్యాయ
స్మరకేళిపుషే శ్రియః।
నరకేక్షణవిఘ్నాయ
నరకేసరిణే నమః॥ 304

అ. వరకేతుస్థతార్క్ష్యాయ=శ్రేష్ఠమైన టెక్కెమందుండు గరుత్మంతుఁడు గలవాఁడును, శ్రియః = లక్ష్మికి, స్మరకేళిపుషే = మన్మథక్రీడను వృద్ధిపఱచువాఁడును, నరకేక్షణవిఘ్నాయ = నరకమును జూచుటకుఁగూడ విఘ్నముగలవాఁడునైన, నరకేసరిణే=నరసింహస్వామికి, నమః=నమస్కారము.

తా. గరుడధ్వజుఁడుగా లక్ష్మీపతిగానున్న యిక్కడి నరసింహస్వామికి మేము నరకమునే చూడకుండఁజేయుటకై నమస్కారము చేయుచున్నాము.

వ. ప్రకృష్టభక్తిచేఁ బ్రబద్ధాంజలినై.

క. పులుఁగులపతికేతన, మల
కలుములజవరాలిమేలి కామితలీలా
కలనము నరకవికలనము
కలనరహరికి న్నమస్సు గావింతు నిదే.

టి. కేతనము=టెక్కెము, కామితలీలాకలనము=కోరఁబడిన విలాసములను గూర్చుటయు, నరకవికలనము=నరకనాశమును.

తార్క్ష్యుఁడు=గరుత్మంతుఁడు—ఇతఁడు వినతాకశ్యపులకు పుత్రుఁడు. సూర్యసారథియైన అనూరువునకు తమ్ముఁడును, సంపాతిజటాయువులకు తండ్రియును పినతల్లిపుత్రులైన కాద్రవేయులకు దేవలోకమున ఇంద్రుని జయించి అమృతము తెచ్చి యిచ్చినవాఁడును, లోకోపకారకులైన పుళిందులను తాము దాయభాగమునకుఁగాను శపించుకొనఁబడి గజకచ్ఛపరూపులైన విభావసు సుప్రతీకులను భక్షించుకొనినవాఁడును, సర్వదా సర్వేశ్వరునికి వాహనమై వేదస్వరూపుఁడునైన పక్షీశ్వరుఁడు.

కించ.—

శ్లో॥ స్థిరశంఖాదిచిహ్నాయ సురసంఘార్చితాంఘ్రయే
పరసంహారదక్షాయ నరసింహాయ మంగళమ్ ॥ 305

అ. స్థిరశంఖాదిచిహ్నాయ=స్థిరమైనశంఖచక్రాదులే చిహ్నములుగాఁగలవాఁడును, సురసంఘార్చితాంఘ్రయే=దేవసమూహముచేత పూజింపఁబడినపాదములు గలవాఁడును, పరసంహారదక్షాయ=శత్రువులను సంహరించుటయందు సమర్థుఁడు నైన, నరసింహాయ=నరసింహస్వామికి, మంగళం=మంగళము.

తా. శంఖచక్రాదులు గలిగి శత్రుసంహారకుఁ డై దేవత లర్చించుపాదములు గలనరసింహస్వామికి మంగళము.

మఱియు.—

క. మంగళ మరిదరధరణా!
మంగళ మమరార్చ్యచరణ! శ్రీ మహనీయగుణా!
మంగళ మరిసంహరణా!
మంగళము నృసింహదేవ! శ్రీమహితసుభావా!

టి. అరిదరధరణా=చక్రమును శంఖమును ధరించుట గలవాఁడా, మహనీయగుణా=గొప్పదయాదిగుణములు గలవాఁడా! మహితసుభావా=మహత్త్వముతో నెంచఁబడినమంచిమనస్సు గలవాఁడా!

జంభాసురుఁడు—కుమారతారకయుద్ధములో దేవేంద్రునిచే చంపఁబడిన యొకరాక్షసుఁడు.

శంభువు=ఈశ్వరుఁడు—ఇతఁడు త్రిమూర్తులలో నొకఁడు, భార్య పార్వతీదేవి, కుమార వినాయక వీరభద్రులు కుమారులు, ఇతనికి నొసట మఱియొక నేత్రమును, చేతులఁ గపాలశూలాయుధములును, మొలను పులిచర్మమును, చెవుల సర్పములును, ఱెక్కమున వృషభమునుగలిగి, సంధ్యానర్తనముతోను వందివాహాసముతోనుండి, ఒకప్పుడు భూమియే రథమై సూర్యచంద్రులు చక్రములై వేదములు గుఱ్ఱములై బ్రహ్మయే సారథియై, మేరువు అమ్ముగాను [illegible]

ద్రము అంపపొదిగాను విష్ణువే బాణాలుగాను ఐ, లోకములను చెఱచుచుండునట్టి త్రిపురాసురులను సంహరించినవాఁడు; మఱి యితఁడు విష్ణువునాజ్ఞచేత దేవరాక్షసులు అమృతము తఱుచునపుడు మేరువును కవ్వముగా వాసుకిని త్రాడునుగాను చేసికొనఁగా, ఆకష్టము సహింపఁజాలక వాసుకి క్రక్కుకొన్న విషము త్రాగి పార్వతిచేత గొంతు పట్టఁబడి కంఠమునందె నిలిచియున్న విషముతోను ఆవిషజ్వాల చల్లఁబడుటకై తలను చంద్రునితోను గంగతోను కూడియున్న జటాజూటముతోను కైలాసమున విలాసముతోను నుండువాఁడు.

ప్రహ్లాదుఁడు—29 వ పుట చూడు.

శ్లో॥ జంభదంభహరక్షేమారంభలంభకమూర్తయే
శంభుసంభావనీయాయ స్తంభడింభాయమంగళమ్॥ 306

అ. జంభ-దంభ-హార-క్షేమ-ఆరంభ-లంభక - మూర్తయే=జంభాసురుని యొక్క - గర్వమును - హరించినట్టి యింద్రునికై - క్షేమములను - ఆరంభించుటలను=లభింపఁజేయునట్టి - శరీరముగలవాఁడును, శంభు - సంభావనీయాయ=శివునిచేత - పూజింపఁదగినవాఁడు నైన, స్తంభ - డింభాయ= స్తంభమునకు బిడ్డఁడుగు నరసింహస్వామికి, మంగళం=మంగళము.

తా. దేవేంద్రుని క్షేమమునకైయును, శివుడు చేయు పూజనమునకయ్యును (హిరణ్యకశిపుని సంహరించుటకైయును ప్రహ్లాదుని రక్షించుటకైయును), ఉక్కుస్తంభమునందుఁ బుట్టిననరసింహస్వామికి మంగళము.

క. జంభాసురదంభాహర
సంభవుకారంభవిహితసంభవసహితా!
శంభూచితసంభావిత!
స్తంభోద్ధితడింభ! నీకు సన్మంగళ మౌన్

టీ. జంభాసురదంభ - ఆహార - సంభవుక - ఆరంభ - విహిత - సంభవ - సహితా=జంభాసురునిగర్వమును పూర్ణముగా హరించునట్టి - క్షేమముల యొక్క - ఆరంభమునకై - విధింపఁబడిన - నృసింహజన్మముతోఁ గూడినవాఁడా!

కృశానుః—

గ॥ కిమరే? క్రోధమయేఽపి నరమృగేంద్రే స్తవవచనం విరచయసి? 307

వ. ఏమిరా? క్రోధస్వరూపమైన నరసింహరూపమందును వినుతివచనములు విరచించుచున్నావు?

శ్లో॥ ప్రహ్లాదమాహ్లాదయితుం తమేకం
సర్వస్యకుర్వన్ భువనస్యభీతిం
సైంహం దధే సంహననం పురా యః
స్తవ స్తవ స్తత్ర కథం ప్రవృత్తః ॥ 308

అ. యః=ఎవఁడు, తం=ఆ, ప్రహ్లాదం=ప్రహ్లాదుని, ఏకం=ఒక్కనిని, ఆహ్లాదయితుం=సంతోషపఱచుటకై, సర్వస్యభువనస్య=సకలలోకములకును, భీతిం=భయమును, కుర్వన్=చేయుచు, సైంహం=సింహస్వరూపమైన, సంహననం=శరీరమును, పురా=మునుపు, దధే=ధరించెనో, తత్ర = ఆనరసింహునియందు, తవ=నీయొక్క, స్తవః=స్తోత్రము, కథం=ఎట్లు, ప్రవృత్తః=ప్రవర్తించినది ?

తా. ఒకప్రహ్లాదుని సంతోషపఱచుటకై లోకమునంత భయపఱచుచు, సింహస్వరూపమును ధరించినవానినిగుఱించి నీ వెట్లు స్తోత్రము చేయుచున్నావు ?

తే. ఒకనిఁ బ్రహ్లాదుఁ బ్రాహ్లాదు నొనరుచుటకు
సకలభువనంబులకు భీతి గలుపు చిటుల
సింహసంహననము ధరించెను నెతండు
అతనిఁ గూని కొనియాడెదవిత మదెటుల!

టి. ప్ర+ఆహ్లాదుక్=ప్రకృష్టమైన సంతోషము గలవానిని గా.

విశ్వావసుః.—

గ॥ వయస్య ! మైవం వాదీః? యతః॥ 309

వ. చెలికాఁడా! యీపగిదిని బలు కాడకుము. ఏల యంటెని?

వృ॥ అపుణ్యధౌరేయహిరణ్యదూన
త్రిలోకశోకక్షపణాయ శౌరిః
కాయాధవాయాసనిరాసదంభాత్
స్తంభాదిహోజ్జృంభత సంభ్రమేణ॥ 310

అ. శౌరిః=విష్ణువు, అపుణ్య-ధౌరేయ-హిరణ్య-దూన-త్రిలోక-శోక-క్షపణాయ=పుణ్యహీనులందు ప్రధానుఁడైన-హిరణ్యకశిపుని చేత- దుఃఖితములైన-త్రిలోకములయొక్క-దుఃఖమును-పోఁగొట్టుటకై, కాయాధవ-ఆయాస-నిరాస-దంభాత్=కయాధు వనెడిలీలావతికి పుత్రుఁడైనప్రహ్లాదునియొక్క+శ్రమమును-పోఁగొట్టుటయందలి- ఉద్రేకమువలన, ఇహ = ఇక్కడ, స్తంభాత్=స్తంభమునుండి, సంభ్రమేణ=అతి వేగముతో, అజృంభత=విజృంభించెను.

తా. హిరణ్యకశిపుని సంహరించి త్రిలోకములకును శోకము లేకుండుటకై లీలావతీకుమారుఁడైనప్రహ్లాదునికష్టములు దీర్చుటకై యావిష్ణువు ఈయుక్క స్తంభమునుండి, ఇక్కడ విజృంభించి ప్రత్యక్షమయ్యెను.

తే. ఖలుఁడు ఘనుఁడు నగుహిరణ్యకశిపువలన
ముజ్జగంబులు పడుపాటు లుడ్జగింప
నతనిసుతునినెపంబున నవతరించె
స్తంభమున సంభ్రమమున విజృంభణమున.

గ॥ ఇదం చావధార్యతాం॥

వృ॥ మనుష్యతిర్యక్త్వ ముపేత్య సద్యో
దేవ స్స్వయం స్థావరతోఽభ్యుదంచన్
విచిత్రశక్త్యన్వయ మత్ర వేదైః
ప్రతాయ్యమానం ప్రకటీకరోతి॥ 311

అ. దేవః=స్వామి, మనుష్యతిర్యక్త్వం=మనుష్యత్వమును, మృగత్వమును, ఉపేత్య=పొంది, స్థావరతః=జడమైన స్తంభమునుండి, సద్యః=అప్పుడే,

స్వయం=తానుగానే, అభ్యుదంచన్ = ఆవిర్భవించుచును, వేదైః=వేదముల చేత, ప్రతాయ్యమానం=ప్రకటింపఁబడుచున్న, విచిత్రశక్త్యన్వయం=ఆశ్చర్యమైన సామర్థ్యముతోడి సంబంధమును, అత్ర=ఇక్కడ, ప్రకటీకరోతి=ప్రసిద్ధపఱచుచున్నాఁడు.

తా. ఇక్కడ భగవంతుఁడు మనుష్యుఁడుగానైనఁ గాక, మృగముగానైనఁ గాక ఉభయరూపము గావించుకొని, తల్లివలన లేక స్తంభమువలననే తొమ్మిదినెలలైనను గాక, అప్పుడే ఆవిర్భవించుచు, వేదవిహితమైన అఘటనఘటనాపటిమను, ఈపామరలోకమందు ప్రకటించుచున్నాఁడు.

వ. ఇదియు వినునదియు.

సీ. మానవాకారము మఱి తిర్యగాకార
 మేకమై తొమ్మిదియేని నెలలు
కాకున్న జననియే కాకున్న జడమున
 నెవఁడుఁ గాకిటు లౌనె యవతరించి
యదియో కాక త్రయీవిద్యలే కూడి
 వెల్లడిచేసెనే విభవవిషయ
మఘటితఘటనాసమర్థత ప్రకటించెఁ
 బామరప్రచుర మాభూమి నిచట

తే. దేవదేవుఁడు దివ్యానుభావుఁ డితఁడు
చరితచాతుర్యఁ డాశ్చర్యచర్యుఁ డెవుఁడుఁ
గంటె? కనులారఁ జెవులార వింటె? నీవు
తొంటిసూర్యులే కనలేక యుంట వింటి.

టి. తిర్యక్కులు=పశుపక్ష్యాదులు, త్రయీవిద్యలు=వేదవిద్యలు, అఘటితఘటనాసమర్థత=ఘటింపనిదానిని నంతయు ఘటింపఁజేయుటందలి సామర్థ్యము, పామరప్రచురము=అజ్ఞులతో విస్తారమైన, దివ్య + అనుభావుఁడు=దివ్య

మైనప్రభావము గలవాఁడు, చరితచాతుర్యుఁడు=నడుముకొన్న చమత్కారము గలవాఁడు.

పునస్సవిస్రంభం=మఱియు నమ్మకమ్మున.

శ్లో॥ ఘటికాచలం వపురవేత్య తత్త్వతో
ఘటికాచలం సమధిరుహ్య భక్తితః।
నరకేసరీంద్రచరణౌ విలోకయన్
నరకే పతిష్యతి నజాతు మానవః॥ 312

అ. మానవః=మనుష్యుఁడు, వపుః=శరీరమును, తత్త్వతః=స్వభావముతో, ఘటికాచలం=గడియలో నశించునదిగా, అవేత్య=తెలిసికొని, ఘటికాచలం=చోళంగివరముకొండను, సమధిరుహ్య=ఎక్కి, భక్తితః=భక్తితో, నరకేసరీంద్రచరణౌ=నరసింహస్వామిపాదములను, విలోకయన్ = దర్శనముచేయుచు, జాతు=ఒకప్పుడును, నరకే=నరకమందు, నపతిష్యతి=జాఱిపడఁడు.

తా. మనుష్యుఁడు తనశరీరము గడియలోనైనను, నశింపకుండునదికాదని తెలిసికొని, భక్తి గలవాఁడై యీఘటికాచలమునకు వచ్చి ఆనరసింహస్వామిపాదములను సందర్శించినయెడల, ఎప్పుడును నరకమున జాఱనేజాఱఁడు.

క. ఘటికాచల మచలము యా
పటుభక్తిని నెక్కి నిక్కకేవము నరసింహున్
ఘటికాచలమేనిన్ మే
నిటు లేనరుఁడూఁ గని నరకకెప్పుడుఁ గనఁడౌన్.

దం. చలనముకానిదే యగు దృఢమైనభక్తితో ఘటికాచలము నెక్కి గడియలో చలించునదియని ఈదేహమును తెలిసికొనునట్టి యేమనుష్యుఁడును ఆనరసింహునిఁ గనుఁగొని నరకము నెపుడును గనఁడు. ఔను ? ఇది నిక్కువము.

వీక్షారణ్యవర్ణనమ్.

గ. ఇతి విమానమనన్వతః స్పంచోదయన్ సహర్షమ్॥ 313

వ. అని విమానమును మఱొక్కప్రక్కకు నడపుచు సంతోషముతో.

వీక్షారణ్యము=తిరువెవ్వుళ్లూరు—ఇది సుందరమైనచందనాదితరులతాదుల చేత వీక్షింపఁదగినది యైనందున వీక్షారణ్య మనియు; వీరరాఘవుఁడే శాలిహోత్రమహాముని నేను నివసించుటకు కింగ్రుహం=ఎవ్వుళ్=ఏయిల్లు అని అడిగినందున కింగ్రుహ మనియు; మఱియు మధుకైటభులు అనురాక్షసులు దేవలోకమున దేవతలనే గాక భూలోకమున మహర్షులయజ్ఞాదికర్మలను చెఱుచుచు వారివారిని బాధించుచుండఁగా దేవతలు క్షీరసాగరమునకు పోయి శ్రీమన్నారాయణునితో మొఱపెట్టి అతనిచేత వారి నందు సంహరింపఁజేసినది కాక; ఇందు తపస్వి యైనశాలిహోత్రమహాముని నిరాహారుఁడై చేసెడువైశ్వదేవము అనుయజ్ఞమున అతని పరీక్షించుటకై బ్రాహ్మణవేషధారియై వచ్చి శ్రీనారాయణుఁడు క్షుధార్తుఁడనై యున్నవాఁడను అని అన్నమును యాచింపఁగా అతఁ డప్పు డన్నము పచనముచేసి పెట్టి భుజింపఁజేసి అతనివలన మోక్షము నపేక్షించి ముక్తుఁ డైనదియే కాక; మఱియు కౌశికచండాలకన్యకాసంగమమున కులాచారకర్మాచరణభ్రష్టుఁ డయ్యును ఇందలి హృత్తాపనాశినీస్నానఫలమున పవిత్రుఁ డైనదియే కాక, ఇందు చేసినస్వల్పపుణ్యము అధికముగా ఆవర్తించుటచేత-మఱలుటచేత పుణ్యావర్త మనియును పేరొందియున్నయది.

శాలిహోత్రుఁడు:—ఇతఁడు తనతపఃప్రభావముచేత ఆఁకలిదప్పు లడఁగిపోయెడినీటితోడితటాకముతోడఁ గూడుకొని యున్నయాశ్రమమున తపస్సు చేయుచున్నయొకమహర్షి.

వృ॥ వీక్షారణ్య మిదం వదంతి సరసీ హృత్తాపనాశి న్యసా
వస్యాం రోధసి వీరరాఘవ ఇతి ప్రఖ్యాతనామా హరిః ।
వ్యక్తం రాజతి వీతిహోత్రఇవ యో విస్తీర్ణహేతిద్యుతిః
క్షేత్రం ప్రాప్తకుశస్థలీ ప్రథజతి శ్రీశాలిహోత్రాంచితమ్ ॥

టీ. ఇదం=ఈక్షేత్రమును, వీక్షారణ్యం=వీక్షారణ్యమని, వదంతి=చెప్పుచున్నారు, అసౌ=ఈ, సరసీ=తీర్థము, హృత్తాపనాశినీ=మనస్తాపముల నశింపఁజే

యనునది, అస్యాః - రోధసి=దీనిగట్టున, వీరరాఘవఇతి=వీరరాఘవులని, ప్రఖ్యాతనామా=ప్రసిద్ధమైననామము గల, యః=ఏ, హరిః=విష్ణువు, వ్యక్తం=స్పష్టముగా, వీతిహోత్ర ఇవ = అగ్నిహోత్రుఁడువలె, రాజతి=ప్రకాశించుచున్నాఁడో, విస్తీర్ణ హేతిద్యుతిః=విశాలములైన చక్రాద్యాయుధములయు-జ్వాలలయు కాంతులుగలవాఁడై, శ్రీశాలిహోత్రాంచితం=శ్రీశాలిహోత్రమహర్షిచేత పూజింపఁబడిన, తత్ క్షేత్రం=ఆవీక్షారణ్యక్షేత్రమును, ప్రాప్తకుశస్థలీ=అంటుచేరిన కుశస్థలి యనునట్టినది, ప్రభజతి=ఆశ్రయించుచున్నది.

తా. ఈక్షేత్రము వీక్షారణ్య మనియు, ఇందలితీర్థము తాపనాశని యనియు, ఇందలివిష్ణువు వీరరాఘవు లనియు ప్రఖ్యాతి చెంది విష్ణువు అగ్నిహోత్రుఁడువలె,జ్వాలలతోను ప్రకాశించుచు, కుశస్థలి యనునదితోఁ గూడి శాలిహోత్రమహర్షిచే పూజింపఁబడినయాక్షేత్రమందు ప్రకాశించుచున్నాఁడు.

సీ. వినుము ! వీక్షారణ్య మనునది యిది యండ్రు
　　　సరసు హృత్తాపనాశని యి దండ్రు,
　ఆసరస్తీరమందు దాహరి శ్రీవీర
　　　రాఘవు లను పేరఁ బ్రబలునండ్రు,
　ఆవీరరాఘవు లావీతిహోత్రుఁడు
　　　వలె హేతిజైత్రుఁడై వెలయు ; నిందు
　శాలిహోత్రుఁడు పూతచారిత్రుఁ డర్చించు
　　　తత్క్షేత్ర మిది కుశస్థలిని గలది

తే. కనుక నే యిందు వీరరాఘవులె యిందు
　శేఖరాదులు తమశిరశ్శేఖరాంఘ్రు
　యుగ్మ్యులను నర్చ లొనఁగించు నడుగులఁ గల
　వాఁడె కింపూరుషుఁడు చూడు వేమకలర.

టీ. హేతిజైత్రుఁడై=జ్వాలలతోను కాంతులతోను జయశాలియై, పూతచారిత్రుఁడు=పవిత్రచరిత్రుఁడు, ఇందుశేఖరాదులు=చంద్రశేఖరుఁడు మొద

లగువారు, అర్చులను=కాంతులతో, కింగృహము=ఏమియిల్లు? స్వల్పగృహము (తిరు ఎవ్వుళ్ ఊరు=తిరువెవ్వుళ్లూరు).

గ॥ ఆకలయతు భవా నత్రేమం చమత్కారమ్॥

వ. నీవీచమత్కార మిందుఁ గనుఁగొందుగాక. 315

శ్రీవీరరాఘవవర్ణనమ్.

వీరరాఘవస్వామి. వీరు—కనకవల్లి తాయారుతో విజయకోటివిమానమున భుజంగశాయియై హృత్తాపనాశినీసర స్తీరమున కుశస్థలిలో శాలిహోత్రమహా మునికి ప్రత్యక్షమై తిరుమఙ్గై తిరుమంగై యాళ్వార్లమంగళాశాసనములతో సేవ సాయించుచున్నవారు.

శ్లో॥ ద్విరేఫవర్ణాం సుమనోరమాం తనుం
బిభర్తి సంజ్ఞా మివ వీరరాఘవ
స్సుపర్వరాజేన యదీయ మంచితం
ముఖం పదద్వంద్వమివోపశోభతే॥ 316

అ. యదీయం=ఏవీర రాఘవునిదియైన, ముఖం=మొగము, సుపర్వరాజేన=మంచి పున్నమచంద్రునిచేత, అంచితం=పూజింపఁబడినది గాను, పదద్వంద్వం=పాదములజంట, సుపర్వరాజేన=దేవతలరాజైన యింద్రునిచేత, అంచిత మివ=పూజింపఁబడినదిగానువలె, ఉపశోభతే=ప్రకాశించుచున్నదో? సవీర రాఘవః=ఆవీరరాఘవులు, తనుం=తనశరీరమును, ద్విరేఫవర్ణాం=తుమ్మెదవర్ణము వంటివర్ణము గలదై, సుమనోరమాం=పుష్పమువలె రమింపఁజేయునదిగాను, సంజ్ఞాం=తనపేరును, ద్విరేఫవర్ణాం=రెండురేఫాక్షరములు కలదై, సుమనోరమామివ=దేవతలను రమింపఁజేయునదిగానువలె, బిభర్తి=ధరించుచున్నవాఁడు.

తా. చంద్రుఁడు ముఖముతో సమానుఁడుగా, ఇంద్రుఁడు పాదముల నర్చించువాఁడుగానుండు వీరరాఘవస్వామి దేవతలకు మనోహరమై పువ్వులవంటిదై, భ్రమరశబ్దార్థకద్విరేఫమను తుమ్మెదవలె నీలవర్ణమైనశరీరమును వీరరాఘవశబ్దస్థద్విరేఫములు గల తనపేరునువలె ధరించుచున్నవాఁడు.

తే. వీరరాఘవుఁడును జమత్కారి యూర !
సంజ్ఞయనువుసఁ దనువును సంగ్రహించె
మొగము సరణిన చరణాబ్జయుగముఁ గాంచె
మఱి ద్విరేఫవర్ణమనోరమమును గాఁగఁ
దగి సువర్ణరాజసమంచితమును గాఁగ.

టి. ద్విరేఫము=రెండురేఫములుగల భ్రమరపదవాచ్యము తుమ్మెదయు, వీర రాఘవపదవాచ్యము స్వామియు (శ్లేషక్రమాలంకారములు.)

కృశానుః.—

గీ॥ వయస్య! కిం సన్నహ్యసి వీరరాఘవ స్తవనే యదస్మిన్నపి
పన్నగనగనాథ ఇవ పరధనగ్రహణపరత్వాదయః ప్రాదు
ష్యంతిదోషాః ॥ 317

వ. సఖా! సన్నాహపడుచున్నా వేమిరా? ఈవీరరాఘవుని వినుతించుటయందు, ఎందు కనిన, నితనియందు నావేంక టాచలపతియందునలె పరధనపరత్వాదిదోషదూషణములు ప్రకర్షముగను గలిగియున్నవి గనుక.

విశ్వావసుః.—

గీ॥ తత్రాస్మదుక్తైన తత్సమాధానేన పునరత్రాపి సంతోష్ట
వ్యమాయుష్మతాభవతా; పామరతే! రమతే నకస్యమనో
వీరరాఘవే దేవే॥ 318

వ. అందు, మావచియించినయాసమాధానవచనముతోనే యిందును ఆయుష్మంతుఁడవైననీవును సంతోషింపవలయును; ఓమందమతీ! ఎవనిమతి యీవీరరాఘవదేవునందు నానందము నొందకయున్నయది!

వృ॥ స్వేక్షాసాధ్యజగజ్జని స్సుతనుపల్లాక్షాంకితోరఃస్థల
స్సాక్షాద్దేవపరఃపుమాన్ కృతనుతి ర్దాక్షాయణీశాదిభిః।
వీక్షారణ్యపతి ర్విరాజతి గతి ర్ద్రాక్షాసదృక్సాహితీ
ధీక్షాంత్యాయురరోగతాధనయశోమోక్షాద్యపేక్షావతాం॥

అ. స్వేక్షా - సాధ్య - జగజ్జనిః = తనచూపుమాత్రముచేతనే - సాధింపఁబడిన - జగత్సృష్టి గలవాఁడును, సుతను - పత్ - లాక్షా - అంకిత-ఉరఃస్థలః= తన స్త్రీయైనలక్ష్మియొక్క - పాదమండలి - లత్తుకచేత - గుర్తింపఁబడిన - వక్షఃస్థలము గలవాఁడును, సాక్షాద్దేవః=సాక్షాత్తుగానే, పరఃపుమాన్=పరమపురుషుఁడును, దాక్షాయణీశాదిభిః=శివుఁడు మొదలైనవారిచేత, కృతనుతిః= చేయఁబడినస్తోత్రము గలవాఁడునైన, వీక్షారణ్యపతిః = ఈవీక్షారణ్యమునకు పతియైన వీరరాఘవుఁడు, ద్రాక్షాసదృక్ - సాహితీ - ధీ - క్షాంతి - ఆయుః- అరోగతా - ధన - యశః - మోక్ష - ఆది - అపేక్షావతాం=ద్రాక్షతో సమానమైన - సాహిత్యము - బుద్ధి - ఓర్పు - ఆయుస్సు - ఆరోగ్యము-ద్రవ్యము-కీర్తి-మోక్షము - మొదలైనవానియందు - అపేక్ష గలవారికి, గతిః=దారియై, విరాజతి=ప్రకాశించుచున్నాఁడు.

తా. కటాక్షమాత్రముచేత జగత్సృష్టి చేయుచు, లక్ష్మీపాదములందలిలాక్షారసము వక్షఃస్థలమున గుర్తించుకొనుచు, రుద్రాదులస్తోత్రము కైకొనుచు, ఈవీక్షారణ్యమున సాక్షాత్తుగా పరమపురుషుఁడైనవీరరాఘవస్వామి పాండిత్యమత్యాయురారోగ్యాదు లపేక్షించువారి కిచ్చుచుఁ బ్రకాశించుచున్నవాఁడు.

సీ. ఎవనిసంకల్ప మాభువనసంఘములకు
జననావనవినాశ జననభూమి,
ఎవని యురంబ యాభువనమాతకు మహా
చారుతలవిశాల చంద్రశాల,
ఎవనిగుణావళి భవభవాన్యాదిదే
వావళివినుతుల కాస్పదంబు,

ఎవనిపరత్వంబు ♦ దివిజశేఖరులలో
శ్రుతిశిరఃప్రకరంబు ♦ శ్రుతముపఱచు.
తే. నతఁడె వీక్షావనాధిపుఁ ♦ డర్థి కర్థి
సుమతి సాహితి ధృతి నీతి ♦ శమము దమము
నాయు వారోగ్య మైశ్వర్య ♦ మనిశ యశము
మొదలుగా నోయ నీయఁగా ♦ ముఖ్యగతియ.

టి. చారుతలు=సొగసైన స్థలములచేత, భవాభవాన్యాది=పరమేశ్వరుఁడు పార్వతి మొదలైన, శ్రుతిశిరఃప్రకరంబు=వేదాంతసమూహము, అర్థికిన్=యాచకునికి, అర్థిన్=కోరికతో, ఓయన్=వరుసగా.

కించ.—

వృ॥ ఉపేక్ష్యవీక్షావన మున్నత స్సదా
సువర్ణవల్ల్యా సుమనః పుషాఽఽశ్రితః।
అహీనసేవ్యో హరిచందన స్తనో
త్యుపాశ్రితానా ముచితాం సువాసనామ్॥ 320

అ. సదా=ఎప్పుడును, సుమనః పుషా = దేవతలను-పుష్పములను-పోషించునట్టి, సువర్ణవల్ల్యా=కనకవల్లియనెడి లక్ష్మితోను-సంపంగితీఁగతో, ఆశ్రితః=ఆశ్రయింపఁబడినదై, ఉన్నతః=పొడవైనదై, అహీనసేవ్యః=సర్పరాజుచేత-పెద్దలైనవారిచేతను సేవింపఁబడునదైన, హరిచందనః=హరి యనెడు హరిచందనవృక్షము, వీక్షావనం=ఈవీక్షారణ్యమును, ఉపేక్ష్య=చేరి, ఉపాశ్రితానాం=తన్నాశ్రయించినవారికి, ఉచితాం=తగినదైన, సువాసనాం=మంచిభావనను-మంచిపరిమళమునున్, తనోతి=చేయుచున్నది.

తా. మంచిపువ్వులు గలసంపంగితీఁగెలతోఁ గూడి, సర్పశ్రేష్ఠములతోను గూడి, పొడవైన హరిచందనవృక్షమువలె, దేవతలను బోషించునట్టి కనకవల్లి తాయారుతోఁ గూడి, మహోన్నతుఁడై, మహోన్నతులైనవారితో ఆదిశే

షులతోను గూడిన యావీరరాఘవస్వామి, ఆవీక్షారణ్యమును జేరి త న్నాశ్ర యించినవారికి మంచివాసనవలె, మంచిభావనను గలుగఁజేయుచుండును.

మఱియు.—

తే. ఇందు వీక్షావనీ హారిచందన మిదె
యెల్ల వేళల సుమనస్సముల్లసితము
స్వర్ణవల్లీసమేతము సహాదహీన
పదము శ్రితశుభవాసనాస్పదము కనుము?

టి. సహదహీనపదము=సహించునట్టి సర్పరాజులకు-ఆదిశేషునకు స్థానము.. (శ్లేషాలంకారము.)

గ॥ ఇత్యన్యత్రో విమానం ప్రేంఖయ న్నగ్రతో వీక్ష్య సంప్రత్య
భిజ్ఞమ్॥ 321

వ. అని మఱొక్కప్రక్కకుఁ విమాన మానయించుకొంచు నె
దురఁ గనుఁగొని జ్ఞప్తిఁ జేసికొని.

శ్రీభూతపురీవర్ణనము.

(భూతపురి—ఇది - అక్కడిచెఱువుకు తూర్పునను మూలమండపమున కుత్తరమునను ఉండు భూతేశ్వరుని దేవస్థానమందలి యాభూతేశ్వరుఁడును తనభక్తులైన భూతరాజములతో దర్శింపఁబడు చుండునది.)

ఈభూతపురియే—శ్రీ యాదికేశవ స్వామిసన్నిధి ముందున్న దానికన్న వెనుకటి ప్రాబల్యారంభమందు గోపురమండప ప్రాకారాదుల నిర్మాణములో ఆస్వామి గర్భగృహమునకు నెదుట ఆస్థానమండపారంభమందు దానికి తగిన చతుస్తంభాలు లభించనందున ఆకైంకర్యనిర్వాహకుం డైన తొండమాన్ చక్రవర్తికి తాను సాయించినస్వప్నప్రకారము ఆచెఱువులో ఆ స్తంభములను కని పెట్టియును దాని ప్రతిమావిశేషములతోడి స్థాల్యాన్నత్యములనుబట్టి యెట్టివారికిని పైకెత్తఁ బట్టువడకపోయి చింతాక్రాంతుఁడై యుండునారాజుస్వప్నములో మఱల ఆభూతేశ్వరుఁడు తానే తెప్పించెదనని తెలిపి,తనభటులైన మ

హాభూతములచేత తెప్పించి, మీరు తెచ్చియిచ్చిన మేలిమికి మీకే అం దావహించి అంపలివైభవములతో యతిరాజులకు ప్రత్యక్షమై యున్న ఆస్వామిని ఆయతిరాజవల్లి తాయారుతో సేవించుకొనుచు నుండుడని నియమించియుండునది యిప్పటికిని కనుఁగొనువారికి ఆనతు స్తంభాలగంభీరాకారము లాశ్చర్యకరములై యున్న సన్నిధివైభవములతోను, మరి శ్రీమద్రామానుజముని వరవరముని కూరనాథ ప్రభృతిసన్నిధుల వైభవములతోను, మరియు మఠసత్రమందిరారామతటాకాములతోను, అంపంపలి యుత్సవానుకూలాంతరాళబంగాళాలతోను విచిత్రతరమై యుండు నీతొండమండలమంపలి శ్రీపెరుంబూదూరై యుండునది.

వృ॥ ఏషా భూతపురీ నిరీక్షితచరీ దోషాపహంత్రీ నృణాం
శ్రీమా న్యత్రగుణాబ్ధి రావిరభవ ద్రామానుజాఖ్యో మునిః
త్రయ్యంతామృతసింధుమంథనభవ ద్ధైయంగవీనాత్మకం
విజ్ఞానం యదుపజ్ఞమేవ విదుషా మద్యాపి విద్యోతతే॥ 322

అ. గుణాబ్ధిః=సకలసద్గుణసముద్రుఁడైన, శ్రీమాన్=ఉభయవిభూత్యైశ్వర్యముగల, రామానుజాఖ్యోమునిః=శ్రీమద్రామానుజులు అను తిరునామముగల మునులు, యత్ర=ఎక్కడ, ఆవిరభవత్=అవిర్భవించిరో? త్రయ్యంత - అమృతసింధు - మంథన - భవత్ - హైయ్యంగవీన - ఆత్మకం=వేదాంతములనెడు - పాలసముద్రముయొక్క - తఱచుటవలన - కలుగుచున్న - వెన్నవిశేషమే - స్వరూపముగాఁ గలదియైన, విజ్ఞానం=విశిష్టాద్వైతజ్ఞానము, విదుషాం=విద్వాంసులలో, యత్ - ఉపజ్ఞమేవ=ఎవరివలన జ్ఞాపకమే యై, అద్యాపి=ఇప్పుడును, విద్యోతతే=ప్రకాశించుచున్నదో? యత్ర=ఎక్కడ, దోషాపహంత్రీ=దోషములను పడఁగొట్టునదియైన, సా=ఆ, ఏషాభూతపురీ=ఈ శ్రీపెరుంబూదూరు, మయా=నాచేత, నిరీక్షితచరీ=చూడఁబడినది.

తా. ఇదో సకలదోషములను పరిహరించు నీ శ్రీపెరుంబూదూరు నేను చూచితిని. ఇది-పాలసముద్రమున తఱచినయమృతమునుబలె వేదాంతములందు తెలి

పించిన విశిష్టాద్వైత విషయమును విద్వాంసులకు ప్రధానజ్ఞాపకమునుగాఁ గలి
గించి సకలసద్గుణసముద్ర మైన శ్రీమద్రామానుజమునులయవతారస్థలము.

శా. శ్రీరాజిల్లుప్రభూతభూతిపురి వీక్షింపంబడెన్ మాకు మున్
శ్రీరామానుజమౌనిమౌళి సుజనశ్రేణ్యార్థి జన్మించె నం
దౌరా! వేదశిరోమృతాబ్ధిమథనశ్రీహైయంగవీనంబుగన్
సారజ్ఞుల్ గనుగొంద్రుముపజ్ఞగను దత్సంబంధివిజ్ఞానమున్.

టి. ప్రభూతి=ప్రసిద్ధమైన, హైయంగవీనము=అప్పుడే దీసిన వెన్న, ఉపజ్ఞగను=ఆద్యజ్ఞానముగాను, తత్సంబంధి=ఆ రామానుజమునిసంబంధియైన, (రూపకాలంకారము.)

శ్రీమద్రామానుజమునీంద్రవర్ణనము.

శ్రీమద్రామానుజమునీంద్రులు—వీరు శ్రీపెరుంబూదూరిలో శ్రీయాదికేశవస్వామిసన్నిధియందు ఆసూరికేశవాచార్యులవలన కాంతిమతీదేవికి తిరువనంతాళ్వానంశమున అవతరించి, ఇళైయాళ్వా రని తిరునామము ధరించి; యాదవప్రకాశులయొద్ద విద్యాభ్యాసముతో శ్రుతిస్మృతు లధికరించి, కప్యాస మను శ్రుతి కపార్థము విని సార్థము సాధించి; చోళరాజుపుత్రికి శ్రీపాదతీర్థముచే బ్రహ్మరక్షస్సును తొలఁగించి; పాండ్యరాజుసభలో సరస్వతిని శ్రీభాష్యముచే మెప్పించి, తిరుక్కోట్టియూర్నంబిగారియొద్ద తాము పదునెనిమిది మార్లు తిరిగి, లభించినచరమశ్లోకార్థము అక్కడిగోపుర మెక్కి అందఱకును ప్రకటించి; తమ ఆచార్యులైన ఆళవందార్లు పరమపదమునకు వేంచేయునపుడు వారి త్రివేలిసంజ్ఞ కనిపెట్టి బ్రహ్మసూత్రభాష్యము రచియించి; శ్రీజగన్నాథమున శ్రీపురుషోత్తముని సేవింపఁబోయి, తమనిదురలో వారిచే మోపికొనఁబడివచ్చి విడిపించినకూర్మాచలముతో సింహాచలమును సేవించి; తిరునారాయణపురమునకుఁ బోయి అందుండి ఢిల్లికిఁ బోయి అందుండి బూబునాచ్చారుతో చెల్వపిళ్లను ఆమేల్కోటకు వేంచేపించి, శేషాకారమున వేయిఫణములతో అక్కడిపండ్రెండువేలజైనులను జయించి; కోవెల పెరుమాళ్కోవెల తిరుమల తిరు

నారాయణపుర పురుషోత్తమ సాలగ్రామ బదరికాశ్రమ నైమిశారణ్యాది దివ్యదేశములను సేవించి మంగళాశాసనము చేసిరి.

(వీరిపంచాచార్యులు—వీరు-పంచసంస్కారతిరుమంత్రద్వయార్థములు సాయించిన పెరియనంబిగారును, చరమశ్లోకార్థమును సాయించిన తిరుకోట్టియూర్నంబిగారును, శ్రీమద్రామాయణ మంత్రరాజమును సాయించిన తిరుమలనంబిగారును, సహస్రశాఖార్థమును సాయించిన తిరుమాలైయాండాన్, అంతిమోపాయమును సాయించిన తిరువరంగప్పెరుమాళరయరును - వీరె పంచాచార్యులు.)

(వీరితిరునామములు—అనంతాళ్వానువలన ఇళైయాళ్వారనియు, ఆళవందార్లవలన మొదల్వనియు, తిరుకోట్టియూర్నంబిగారివలన ఎంబెరుమానారనియు, నంబెరుమాళ్లవలన ఉడయవరు లనియు, తేవప్పెరుమాళ్లవలన రామానుజముని యనియు, మాడికొండుత్తనాచ్చియారువలన కోవెల్లన్నయనియు, పాండ్యరాజుసభలో సరస్వతివలన భాష్యకారు లనియు వీరితిరునామములు.)

(వీరువిరచించినగ్రంథములు—వ్యాససూత్రభాష్య, గీతాభాష్య, తర్కభాష్య, వేదాంతతత్త్వసార, వేదాంతసంగ్రహ, వేదాంతప్రదీప, న్యాయామృత, నారదీయపాంచరాత్ర, రంగనాథస్తవ, గద్యత్రయాద్యనేకస్వరూపగ్రంథములు.)

(వీరిశిష్యులు—కూరత్తాళ్వాన్ మొదలు-అనంత, అకలంక, అరుణప్పుర, ఈయుణ్ణి, ఉక్కల, కరంజి, కోయిల, గోమఠ, తిరుకోట్టియూర్, తిరుమోహూర్, నడాదూర్, నడువిల, నెయ్యుండి, పిళ్లై, మాడిభూషి, మిళగ, వేదాంతి, శొట్టైయూర్ శిరి, అను-ఆళ్వాన్లును; మొదలియాండాన్ మొదలు-పెరియ, శిరియ, కుంజప్పురచ్చి, అరయ, అమ్మంగి, అయ్యర్, ఆళవందార్, ఈయుణ్ణి, ఈశ్వర, మారుతి, మారొన్నిల్లామారుతి, సోమాసి, అను-ఆండాన్లును, కిడాంబియాచ్చాన్ మొదలు-శిరియ, కణియనూర్చిరియ, అచ్చి, ఈచ్చంబాడి, ఎన్న, కొంగిల, అయ్యాపిళ్లై, తూయప్పిళ్లై, అను-ఆచ్చాన్లును; వడుగనంబి మొదలు-కురుంజ, వంగిపుర, చొట్టై, ముడుంబై, మరుదూర్, మళపూర్,

తొండనూర్, కొమాండూర్, తిరుక్కురుగూర్, శ్రీవిల్లిపుత్తూర్, శ్రీపరాంకుశ, అను-నంబులును; శ్రీభట్టర్ మొదలు-శ్రీపరాంకుశ, శ్రీగోవింద, తిరువరంగ, అళగియమణవాళ, తిరుప్పల్లి దేవరాజ, వరందరుం పెరియ పెరుమాళ్, ఉళ్లూర్పెరియ పెరుమాళ్, నంబియూర్, శ్రీరంగరాజ, అను-భట్టర్లును; శ్రీకులశేఖరజియ్యర్ మొదలు-ఆళ్ కొండవల్లి, ఈచ్చంపాడి, గోవింద, సాలగ్రామ, తిరునారాయణపుర, తిరువాయిమొళ్ళి, తిరువెళ్లరె, తిరుమళ్లిశి, తిరుపుళ్ కుళ్లి, తిరుక్కోడందె, తిరుమున్ణం, తిరునిన్రయూర్, తిరుమాలిరుంశోలై, అను-జీయర్లును; తిరునారాయణపురత్తరయర్, మొదలు-పెరుమాళ్ కోయిల్పెరుమాళ్, రాజనారాయణ పెరుమాళ్, రాజమహేంద్రప్పెరుమాళ్, తిరుపరంగమాళిగై, తిరువాయిమొళ్ళి, తిరునగరి, తిరుక్కురుంగుడి, తిరుక్కణ్ణపుర, తిరువనంతపుర, తిరుమాలిరుంశోలె, తిరువేంగడంపిళ్లై, తిరునరైయూర్, అను-అరయర్లును; ఆసూరి పెరుమాళ్, మొదలు-కిడాంబి, అమ్మంగి, ఆర్కాట్టు, పట్టని, ముని, శ్రీకులశేఖర, అను-పెరుమాళ్లును; ఎంబార్, మొదలు-కరాంజిసోమయాజి, పెరియకోవిల్వళ్లల్, అణియరంగత్తముదన్, అను,ఆండాన్ లును; పట్టరఫిరాన్ దాసర్ మొదలు-శ్రీవిల్లిపుత్తూర్, శ్రీనారాయణ, శ్రీగోవర్ధన, శ్రీశఠగోప, శ్రీరామానుజ, యతివర చూడామణి, పళైవిల్లి, పిళ్లైయురంగావిల్లి, తిరువేంగడ, తిరువరంగ, తిరుమాలిరుంశోలై, తిరువాయ్మొళ్లి, పిళ్లైతిరువాయ్మొళ్లి, తిరువళ్లుతివళైనాట్టు, వానమామలై, అళ్లకియమణవాళ, పేరరుళాళ, మకిళలంకార, అను-దాసులును; వీరసుందరబ్రహ్మరాయర్ మొదలు-జగన్నాథ, వీరరాఘవ, అనుబ్రహ్మరాయర్లును; రామానుజంపిళ్లాన్ మొదలు-తిరునగరి, తిరుకురుకైప్పిరాన్, అను-పిళ్లాన్లును, గోమఠత్తియ్యర్ మొదలు-పెరియ, శిరియ, వైత్తమానిధి, అను-అయ్యర్లును; మఱి, అరుళాళప్పెరుమాళెంబెరుమానార్, ఎంబెరుమానార్శెల్వప్పిళ్లై, వంటర్, శుంటర్, అరియవర్, ఆంటవర్, అనువారును; మఱియు, తిరువనంతపురత్తమ్మై, మొదలు-తిరువాట్టార్, తిరువణ్ పరిశారం, తిరునరైయూర్, తిరుప్పతి, తిరుకణ్ణపురత్తు, అత్తుళాయి, అమ్మంగి, ఆండాళ్, అను - అమ్మైయా

ర్లును; నాయకి త్తైవియార్, మొదలు-పెరియ పెరుం, శిరియ పెరుం, తుయ్యాశా రుం, తిరుక్కొడందై తుయ్యావాయిరం, పెరుంబూదూ త్తిరువరంగం, అను-దేవియార్లును; పొన్నాచ్చియార్, మొదలు-కొంగిప్పిరాట్టి, దేవకిప్పిరాట్టి, యతిరాజవల్లి, పంకయచ్చెల్లి, ఇన్నిళవంజి, అనునాచ్చియార్లును; కూరత్తాంటాళ్ చూడిక్కొడుత్తాళ్, మొదలైన అమ్మెయార్లును-వీరిశిష్యులు.)

వీరిలో డెబ్బదినల్గురు సింహాసనస్థులు—వారు-ఆళవందార్ పుత్రపౌత్రులు-చొట్టైనంబి, పిళ్లైయప్ప, ఎన్నాచ్చాన్; పెరియనంబిగారిపుత్రులు - పుండరీకులు; పెరియతిరుమలైనంబిగారిపుత్రులు - తిరుమలైనంబి, రామానుచన్ పిళ్లై; తిరుక్కోట్టియూర్నంబిగారిపుత్రులు-తెర్కాళ్వాన్, కూరత్తాళ్వాన్ పుత్రులు-భట్టర్, శ్రీరామప్పిళ్లై; మొదలియాండాన్ పుత్రులు- కందాడెయాండాన్; మఱి నడువిలాళ్వాన్, గోమఠత్తాళ్వాన్, మొదలైనవార్లు.

వీరిలో ఉత్తమాశ్రమస్థులు ఏఖ్నార్గురు; ఏకాంగులు పండ్రెండువేగురు. ఈయేకాంగులందఱును, నంబులలో కొందఱును, అరయర్లలోకొందఱును, కొత్తెమ్మలలో కొందఱును, దాసులందఱును; మఱి-కూరత్తాండాన్, చూడిక్కొడుత్తాళ్, మొదలైన యమ్మగార్లును, చాత్తాదశ్రీవైష్ణవులు; తక్కిన ఆళ్వార్; ఆండాన్, అచ్చాన్, అరయర్, జీయర్, భట్టర్, మొదలైనవార లందఱును, మఱి-అమ్మెయార్, దేవియార్, నాచ్చియారు లందఱును. చాత్తినశ్రీవైష్ణవులు.

కించ — మఱియు.

వృ॥ కామాదివైరిగణ భీమానవద్యనిజ నామాభిలాపగరిమా
వైమానికార్యసమభూమావనౌనచనసీమాతిలంఘిమహిమా
శ్రీమాననూనకలసోమాననో విమలధామావమానితరవిః
క్షేమాణివిజృంభయతుభూమావముత్రచసరామానుజోయతిపతిః॥

అ. కామాది-వైరిగణ - భీమ-అనవద్య - నిజనామ - అభిలాపగరిమా=కామక్రోధాదులనెడి - శత్రుసమూహమునకు - భయంకరమై - నిర్దోషమైన - తనపేరిని - కీర్తించుటయందలి గౌరవము గలవారును, అవనౌ=భూమియందు

డు, వైమానికార్య - సమభూమా=దేవతలకు గురువైనబృహస్పతికి - సమానమైన వక్తృత్వాతిశయముగలవారును, వచనసీమ - అతిలంఘి - మహిమా = వాక్యాంతములచేత - దాఁటునట్టి - మహిమగలవారును, అనూనకల - సోమాననః=కొఱఁతలేని కళలుగల - చంద్రునివంటిముఖము గలవారును, విమలధామ - అవమానితరవిః=నిర్మలమైనకాంతితో-అవమానింపఁబడిన సూర్యుఁడు గలవారును - నైన, సః=ఆ, శ్రీమాన్ రామానుజః యతిపతిః=శ్రీమద్రామానుజమునులు, భూమా=ఈలోకమందును, అముత్రచ=పైలోకమందును, క్షేమాణి=క్షేమములను, జృంభయతు=వర్ధిల్లఁజేయుదురుగాక.

తా. అరిషడ్వర్గములను పరిహరించెడు తిరునామము గలిగి బృహస్పతివలె వాగ్మిత్వమును గలిగి, తనవాక్యములచేతను అతిమహత్త్వము గలిగి, సూర్యుని మించినకాంతులును గలిగి, చంద్రుని మించినమొగమును గలిగిన యాశ్రీమద్రామానుజమునులు ఇహలోకమందును పరలోకమందును గూడ క్షేమములు వర్ధిల్లఁ జేయుచుందురు గాక.

సీ. కామాదిదోషము లాక్రమించి కావింపఁ
గానీనినామము ల్గల నిధాన
మాదిత్యులకును మహాచార్యకునిమనీ
షను నె మించినమనీషకు నిదాన
మాభారతీపతి వేభారతీతతి
కైన మీఱినమహిమాతిభూమి
యాసోముసామని వేసారి వేమాఱు
నోమనిమోమున గోముగీము
తే. ధామనిధి నగునుద్దామధామనిధియు
నసమమనుమనోభిరామరామానుజముని
యఖిలజనులకు క్షేమము లతులగతుల
నిచ్చు నిచ్చట నిచ్చలు నిచ్చ హెచ్చ.

టి. కామీని=కలుగఁజేయని, నిధానము=నిక్షేపము, మనీష=బుద్ధి, నిదానము=ముఖ్యకారణము, వైభారతీతతి = వేయివిధములవాక్యమూహము, మహిమ+అతిభూమి=మహిమలచేత అతిశయించినవారును, సోమున్ = చంద్రుని, సామని=సగమని, ఓమని=ఇష్టపడని, గోము+గీము=అందమునకు + గృహమైనవారును, ధామనిధినగు=సూర్యునివర్వనట్టి, ఉద్దామధామనిధి=అతిశయించిన కాంతులకు నిక్షేపము, సుమనః = మంచిమనస్సు గలవారికిని - దేవతలకును, నిచ్చలు=ఎల్లపుడు.

అపిచ—మఱియు.

శ్లో॥ స జయతి రామానుజయతి
రజయతి పరవాదినం యదీయోక్తిః
సంజయతి బోధ మనఘం
రంజయతి బుధాన్ వ్యధాంచ భంజయతి॥ 324

అ. యదీయోక్తిః=ఏరామానుజుల భాష్యవచనము, పరవాదినం=ప్రతివాదిని, అజయతి=అవమానపఱచుచున్నదో-గొప్పనువలెఁజేయుచున్నదో, అనఘం=నిర్దోషమైన, బోధం=జ్ఞానమును, సంజయతి=చేర్చుచున్నదో, బుధాన్ = జ్ఞానులను, రంజయతి=సంతోషపఱచుచున్నదో, వ్యధాంచ=వారిబాధనున్, భంజయతి=పడఁగొట్టుచున్నదో, సరామానుజయతిః=ఆరామానుజమునులు, జయతి=సర్వోత్కృష్టులుగా నున్నారు.

తా. ఆరామానుజమునులు తమభాష్యప్రవచనములచేత పరవాదులను జయించుచు, నిర్మలజ్ఞానమును గలిగించుచు, జ్ఞానులను సంతోషపఱచుచు వారి దుఃఖములను పడఁగొట్టుచు, సర్వోత్కృష్టులుగా నున్నారు.

క. ఆరామానుజయతిపతి
క్రూరాత్ములతతి జయించి కోవిదులతతిన్
వే రంజించి వెతలతతి
వారించి.విబోధవితతి వగఁ బూరించెన్.

టి. కోవిదుల=జ్ఞానులయొక్క, విబోధవితతి=జ్ఞానసమృద్ధిని.

అన్యచ్చ—మఱొకటి.

శ్లో॥ తే మీమాంసాశాస్త్ర ప్రమథనపరికలితబుధజనానందా
లక్ష్మణమునేః ప్రబంధా లక్ష్మణపూర్వజశరాఇవ జయంతి॥325

అ. తేమీమాంసాశాస్త్ర - ప్రమథన - పరికలిత - బుధజనానందా=ఆ మీమాంసాశాస్త్రముయొక్క, (అమీ - మాంసాశ-అస్త్ర=ఆయీరాక్షసుల అస్త్రముల చేత) పర్యాలోచనము చేత (నాశపఱచుట చేత) ఏర్పఱుపఁబడిన విద్వజ్జనులయొక్కయు (దేవసమూహముయొక్కయు) ఆనందము కలవియైన, లక్ష్మణమునేః-ప్రబంధాః=ఆ శ్రీరామానుజుల ప్రబంధములు, లక్ష్మణపూర్వజశరా ఇవ=లక్ష్మణాగ్రజుఁడైన శ్రీరాముల బాణములవలె, జయంతి=సర్వోత్కృష్ట మగుచున్నవి.

తా. రాక్షసులను అస్త్రములచేఁ బడఁగొట్టి దేవతల ఆనందముగలిగించు శ్రీరామబాణములువలె మీమాంసాశాస్త్రములను పర్యాలోచించి చేసి విద్వజ్జనానందము గలిగించిన ఈరామానుజప్రబంధములు సర్వోత్కృష్టము లై యున్నవి.

క. ఏమీమాంసాశాస్త్ర
ప్రామాణ్యప్రమథనమునఁ బ్రమదప్రదముల్
రామాశుగములవలె నా
రామానుజసత్ప్రబంధరత్నము లెసఁగున్.

టి. ఏమీమాంసాశాస్త్రమందు ప్రమాణసిద్ధముగ ఆలోచనము చేయుట చేత (ఏమీ? మాంసాశుల అస్త్రముల నియమము వదలమిచే నాశము చేయుట చేత) (శ్లేషోపమలు).

గ॥ అత్రకశ్చిదపశ్చిమో విపశ్చితామిత్థమేన మనుదినం ప్రణమతి॥

వ. ఈవిషయమును ఎదురులేని విద్వద్గేసరుఁ డొకఁడు ఈవిధమున వీనినకూర్చి ప్రతిదినము ప్రణమించుచున్నవాఁడు.

శ్లో॥ రామానుజాయ గురవే నరవేషభాజే
శేషాయ ధూతకలయే కలయే ప్రణామాన్
యో మాదృశానపి కృశాన్ పరిపాతుకామో
భూమావవాతర దుదంచిత బోధభూమా ॥ 327

అ. యః=ఎవఁడు, కృశాన్=దీనులపైన, మాదృశానపి=మావంటివారినిగూడ, పరిపాతుకామః=పరిపాలింపఁ గోరికగలవారై, ఉదంచితబోధభూమా=తగిన జ్ఞానాతిశయము గలవారై, భూమౌ=ఈభూమియందు, అవాతరత్=అవతరించిరో? నరవేషభాజే=మనుష్యస్వరూపమును బొందినవారై, ధూతకలయే=ఎగురఁగొట్టఁబడినపాపములు గలవారై, శేషాయ=ఆదిశేషులైన, రామానుజాయగురవే=ఆరామానుజులు అనుగురువులకు, ప్రణామాన్=నమస్కారములను, కలయే=చేయుచున్నాను.

తా. దీనులైనమమ్మును గూడ పరిపాలించువారై జ్ఞానమును బోధించుచు సకలదోషములను పరిహరించుచు, ఈ నరస్వరూపములో ఆదిశేషావతారులైన ఆరామానుజగురువులకు ప్రణామములు చేయుచున్నాను.

క. రామానుజగురు నరవే
షామోదవిశేషు శేషు నాహతదోషున్
వేమాఱును ప్రణమించెద
వే మాదృశుఁ బ్రోవ బోధవిశదవిభూషున్.

టి. వే=వేగముగా, బోధ-విశద-విభూషున్=జ్ఞానమనెడు నిర్మలమైన భూషణములు గల.

గ॥ ఇతి ఏతచ్ఛ్రాకర్ణ్యతాం॥ 328

వ. అని యిదియును వినుదువుగాక.

శ్లో॥ రామానుజౌ యామునతీర్థసేవా
పరౌ వుదీతౌ నరకం నిరోద్ధుం

తయోః పురాణః ప్రణినాయగీతాం
తస్యా నవీనస్తు తతాన టీకాం॥ 329

అ. యామునతీర్థ - సేవాపరౌ=యమునానదీసంబంధమైన తీర్థముయొక్క-యామునాచార్యులయొక్క- సేవయందాసక్తిగలవారైన, రామానుజౌ=బలరాములతమ్ముఁడు శ్రీకృష్ణుఁడును యతిరాజులును, నరకం=నరకాసురుని-నరకమునన్, నిరోద్ధుం=నిరోధించుటకు, ఉదితౌ=అవతరించిరి, తయోః=వారిద్దరిలో, పురాణః=ముందటివాఁడైన శ్రీకృష్ణుఁడు, గీతాః=భగవద్గీతను, ప్రణినాయ=నిర్మించెను; తస్యాః=ఆభగవద్గీతకు, టీకాం=వ్యాఖ్యానమును, నవీనస్తు=ఈవలివారైన యీరామానుజులో, తతాన=చేసిరి.

తా. యమునాతీర్థమును సేవించెడు శ్రీకృష్ణుఁడు, నరకాసురాదులను సంహరించుటకై యవతరించి భగవద్గీతను రచియించినట్లు, ఈరామానుజమునులు ఆయమునాచార్యులసేవాపరతంత్రులై నరకమును నాశపఱచుటకై యుదయించి యాభగవద్గీతకు వ్యాఖ్యానమును విరచించిరి.

చ. అరయుచు రామసోదరులు యామునతీర్థసమంజసాదరుల్
నరకనిరోధనార్థమదనన్ జనియించినయందు కందు నొ
క్కరుఁడు పురాణపూరుషుఁడు గాథగగీతఘటించె మించివే
ఱొరుఁడు నవీనుఁడౌనతఁ డనూనగ దానిక టీకవాకొనెన్.

టి. సమంజసాదరుల్=చక్కనియాదరము గలవారైన, అదనన్=ఆకాలమున, గాథగా=శ్లోకరూపముగా, అనూనగ=తక్కువ లేనిదిగా.

కృశానుః.—

గ॥ సత్యమేవం తథాపి తత్పథానుధావినాం మేధావినా మపి
పరావమంతృత్వాదయోదోషాః ప్రసిద్ధాః॥ 330

కృశానుఁడు.—

వ. ఇట్లిది నిజంబయిన నితనిమార్గంబున నతిమేధాసమృద్ధులకైనను, పరావమాననాది ప్రకృష్టదోషంబులు ప్రసిద్ధంబులె.

తథాహి—అదేకదా?

వృ॥ శ్రీరామానుజదర్శనైకరసికైః శిష్టైః ప్రకృష్టైర్గుణైః
పూర్ణానాంవిదుషాంమతాంతరజుషాంపంక్తౌనభుంక్తేక్వచిత్
అహాంతౌదన మంతతశ్శుచితమం తద్దృష్టమాశు త్యజ
త్యాస్తాంతత్స్వమతస్థితైరపి సమంప్రాయేణనాశ్నాత్యసౌ॥

అ. శ్రీరామానుజదర్శన - ఏక-రసికైః=శ్రీరామానుజుల విశిష్టాద్వైత దర్శనమందు - కేవలము రసికులైన, శిష్టైః=పెద్దలు, ప్రకృష్టైర్గుణైః=అతిశయములైనగుణములతో, పూర్ణానాం విదుషాం=నిండినవిద్వాంసులైన, మతాంతరజుషాం=వేఱువేఱుమతముల ననుసరించినవారియొక్క, పంక్తౌ=పంక్తియందు, క్వచిత్=ఎక్కడనైన, నభుంక్తే=భుజించరు, అంతతః=లోఁగ, తద్దృష్టం=వారిచే చూడఁబడిన, ఓదనం=అన్నము, శుచితమం=పరిశుద్ధమయ్యును, అసౌ=ఈపెద్దలు, ఆశు=తోడనే, త్యజతి=విడుచుచున్నారు, తత్ - ఆస్తాం=అది అట్లుండనీ; స్వమతస్థితైరపి=తమదర్శనములో నుండువారితోను, సమం=సమానముగా, ప్రాయేణ=బహుగా, న-అశ్నాతి=భుజింపరు, అహాంత=అయ్యో!

తా. ఈరామానుజుల దర్శనమం దుండువారు మహాసద్గుణులైనను, మతాంతరులగోష్ఠిలో భుజించరు. వారు చూచినయన్నము ఎంతశుచియైనను, విడిచిపెట్టుదురు; అదియె కాక, తమమతములోనివారితో నైన కూడ భుజింపరు! అయ్యో!

శా. శ్రీరామానుజదర్శనప్రవణులేరేరీ గుణశ్రేష్ఠులా
చారశ్రేష్ఠులె యామతాంతరులతోఁ సాపాటు పాటింపర
వ్వారే రేఁగనిరఁ భుజింపరు మతోర్వారేని నయ్యారె! మా
వారంచుఁ స్వమతస్థులందొకరిఁ జేర్వం జేర్పరవ్వేళలోన్.

కించ—మఱియు.

వృ॥ నైషాంన్యాయ్య ఇహా ద్విజాన్వయజుషాం భాషాప్రబంధ
క్రమో। వేదే విశ్వపుమర్థసాధనవిధా బద్ధాదరే జాగ్రతి

తీరం క్షీరపయోనిధే రుపగతో దైత్యారి దీప్త్యావృతం
కోవా ధావతి దుగ్ధలబ్ధిచపలో గోపాలకస్యాలయమ్॥ 332

అ. ద్విజాన్వయజుషాం=బ్రాహ్మణకులజన్ములైన, ఏషాం=ఈరామానుజమతస్థులయొక్క, విశ్వపుమర్థసాధనవిధౌ=సకలపురుషార్థములను సాధించుకార్యమునందు, బద్ధాదరే=నిర్ణయింపఁబడినయాదరము గల, వేదే=వేదము, జాగ్రతి సతి=సిద్ధముగా నుండియు, భాషాప్రబంధశ్రమః=ద్రవిడభాషాప్రబంధములయందు పాటుపడుట, ఇహ=ఈలోకమందు, నన్యాయ్యః=న్యాయోక్తము కాదు, దైత్యారిదీప్త్యా-ఆవృతం=విష్ణుప్రకాశముచేత కప్పుకొనఁబడిన, క్షీరపయోనిధేఃతీరం=పాలసముద్రముగట్టును, ఉపగతః=చేరినవాఁడు, కోవా=ఎవఁడుగాని, దుగ్ధలబ్ధిచపలః=పాలు లభించుటయందు చాపల్యముగలవాఁడు, గోపాలకస్య ఆలయం=గొల్లవానియింటినిగూర్చి, ధావతి=పరుగిడుచున్నాఁడు.

తా. ఈరామానుజమతబ్రాహ్మణులు సకలపురుషార్థసాధనమైన వేద ముండియు ద్రవిడప్రబంధమందు పాటుఁబడుట పాలు కోరి పాలసముద్రముగట్టునందుండియు, సాధారణమైనగొల్లనియింటికి పరుగిడుటవలె న్యాయమెట్లగును?

ఉ. వీరలు వారలుంబలె భుగేవిం ద్విజవంశజులైనవారలుఁ
సారపుమర్థసాధనము సంస్కృతవేదము సిద్ధమయ్యుఁ న
వ్వారిగ ద్రావిడాత్మకప్రబంధపరిశ్రమసేయఁగోరు టా
క్షీరపయోధితీరగుఁడె క్షీరము కల్లన గొల్లఁ గోరుటే!

టి. తీరగుఁడె=తీరముచేరినవాఁడె, అల్లనన్=మెల్లఁగా.

కించ—మఱియు.

గ॥ ఏతన్మతానువర్తినాం కేషాంచి దేషా చేష్టా నేష్టా వైదికానాం పశ్య! 333

వ. ఈమతమందు కొందఱియాచార మీయది యావేదవిహితకర్మకర్మఠులకు సమ్మతము కాదు చూడు!

ముంచంతః పంచయజ్ఞాన్ ద్రవిడఫణితిభిర్మోహయంతో౽నభిజ్ఞాన్

నిందంతో హంత! యజ్ఞా నసకృదపి హరేర్వందనం వారయంతః
లుంపంత శ్శ్రాద్ధచర్యాం యతిమపి గృహిణాం వందనం కారయంతః
సద్ద్వేషం ధారయంతః కతిచిదవిహితైస్సంక్షిపంత్యేవ కాలమ్ ॥

అ. పంచయజ్ఞాన్ = పంచయజ్ఞములను, ముంచంతః = విడుచువారై, ద్రవిడఫణితిభిః = ద్రావిడవాక్కులచేత, అనభిజ్ఞాన్ = అజ్ఞులను, మోహయంతః = భ్రమింపఁజేయువారై, యజ్ఞాన్ = ఇతరములైన జ్యోతిష్టోమాదియజ్ఞములను, నిందంతః = నిందించువారై, హరేరపి = విష్ణువునకును, అసకృత్ = పలుమాఱు, వందనం = నమస్కారమును, వారయంతః = విడిపించువారై, సద్ద్వేషం = సత్పురుషులతోడిద్వేషమును, ధారయంతః = అవలంబించువారై, యతిం + అపి = సన్న్యాసినైనను, గృహిణాం = గృహస్థులకు, వందనం = నమస్కారమును, కారయంతః = చేయించువారై, శ్రాద్ధచర్యాం = శ్రాద్ధకర్మానుష్ఠానమును, లుంపంతః = విడుచువారై, కతిచిత్ = కొందఱు, అవిహితైరేవ = విధివిహితములుకాని కర్మలతోనే, కాలం = సర్వకాలమును, సంక్షిపంతి = కడుపుచున్నారు.

తా. ఈరామానుజమతస్థులు కొందఱు బ్రహ్మయజ్ఞాదిపంచయజ్ఞములు విడిచి, అజ్ఞానులను ద్రవిడవేదములతో భ్రమింపఁజేసి కామ్యకర్మలని జ్యోతిష్టోమాదియజ్ఞములన్ దూషించి, హరినైనను పలుమాఱు నమస్కరింపక, సత్పురుషులతోనైనను జేరక సన్న్యాసినైనను గృహస్థులకు వందనము చేయించుచు శ్రాద్ధకర్మలను విడిచి, వేదోక్తముకాని కర్మలతోనె కాలము కడపుచుందురు.

సీ. బ్రహ్మయజ్ఞాదిక | పంచయజ్ఞంబుల
విడిచి వీఱిఁడికి ద్రావిడము నొడివి
తేరింపఁ జేసి జ్యోతిష్టోముముఖమఖ
ముల దూఱి పలుమాఱు | చెలఁగి చేయు
హరి నమస్కారంబు | లవలికిఁ బోఁద్రోచి
యువ్వారితో ద్వేష | మావహించి
స్వమతస్థు సంసారి | సన్న్యాసినైన న
మస్కరింపఁగఁ జేసి | మఱియు శ్రాద్ధ

తే. మునన యైనను వేదోక్తకర్మమును జరించు
టుడిగి శ్రుతి నైన స్మృతి నైన నెనుడువ కున్న
కొన్ని కర్మలచేతనే కొయున్న కాల
మంతయును బుచ్చుచున్నారు చింత లేక.

టి. బ్రహ్మయజ్ఞాదికము=బ్రహ్మయజ్ఞ దేవయజ్ఞ భూతయజ్ఞ అతిథియజ్ఞములు.

కించ—మఱియు.

వృ॥ ఘంటాఘోషం త్యజంతో హరిపరిచరణే సర్వలోకావిగీతం
ఖ్యాతం త్రైలోక్యమాతుశ్శ్రుతిభిరభిహితం వైభవం ఖండయంతః
సంకేతశ్రద్ధయైవ స్వచరణసలిలం స్వీయగోష్ఠ్యాం పిబంతః
కేచిద్విప్లావయంతే జగదభిదధతః కేశవం దోషభోగ్యమ్॥335

అ. కేచిత్=కొందఱు, సర్వలోక+అవిగీతం=సర్వలోకమందును ప్రశస్తమయిన, ఘంటాఘోషం=ఘంటావాదనధ్వనిని, హరిపరిచరణే=విష్ణ్వారాధనయందు త్యజంతః=విడుచువారై, శ్రుతిభిః=శ్రుతులచేత, అభిహితం=ప్రకటింపఁబడినదై, ఖ్యాతం=లోకప్రసిద్ధమైన, త్రైలోక్యమాతుః=త్రిలోకమాతయైన శ్రీమహాలక్ష్మి యొక్క, వైభవం=స్వాతంత్ర్యరూపమైన వైభవమును, ఖండయంతః=ఖండించువారై, స్వీయగోష్ఠ్యాం=తమమతస్థుల గోష్ఠిలో, సంకేతశ్రద్ధయా=తమసంకేతమందలి అభినివేశముతో, స్వచరణసలిలం ఏవ=తమపాదతీర్థమునే, పిబంతః=పానముచేయువారై, కేశవం=సర్వేశ్వరుని, దోషభోగ్యం=సకలదోషములను భోగ్యములుగా కైకొనువానినిగా, అభిదధతః=చెప్పెడువారునై, జగత్=లోకమును, విప్లావయంతే=విపర్యాసపఱచుచున్నారు.

తా. ఈతెంగలవారు తిరువారాధనయపుడు ఘంట వాయించుట మానుటయే కాక, త్రిలోకమాతయైన శ్రీదేవికిఁగూడ స్వాతంత్ర్యము లేదనుటయు, మఱి తమగోష్ఠిలో తామే సంకేతించుకొన్న తమపాదతీర్థమునే తాము స్వీకరించుటయే కాక, తాము చేసికొన్న దోషములన్నియు నాసర్వేశ్వరుఁడే అనుభవించువాఁడనుటయుఁ జూడ లోకమును తాఱుమాఱు చేయుటయే.

సీ. హరిపరిచరణావ సరమున ఘణఘణా
రవరణద్ఘంటను రమణఁ గొనరు
శ్రుతిశతకథితవిశ్రుత మైనశ్రీజగ
జ్జనయిత్రివిభుతనే సరణిఁ గొనరు
స్వస్వగోష్ఠిని స్వస్వ సంకేతశ్రద్ధచే
స్వపదాంబుపానంబు సలుపుచుంద్రు
కాదని యనకయ కలదోషములఁ జేసి
హరికి దోషము లెభోగ్యము లటంద్రు
తే. ఇటులఁ గుటిలత జగములఁ జటులగతుల
మోసపుచ్చుచు మెచ్చుచు వీసవ్రాక
యిందు నుందురు కొందఱు మందమతుల
మందమదులును నగువారు మహిని రహిని.

కించ—మఱియు.

వృ॥ యజ్ఞాః పంచమహత్వదేనసహితా యేచాపరే విశ్రుతాః
యత్కర్మ గ్రహసంక్రమాదిసమయే సర్వేబుధాః కుర్వతే।
తత్సర్వం విసృజంతి కామ్యమితి యే త్రయ్యధ్వవిధ్వంసకా
స్తైర్ద్వేనిత్యతయా౽౽శ్రితే యదశనం యాచవ్యవాయక్రియా॥

అ. యే=ఏవి, పంచయజ్ఞాః=బ్రహ్మయజ్ఞాదు లైదు, మహత్వదేనసహితాః=మహాయజ్ఞములని మహత్వదముతోఁ గూడినవో? యే=ఏవి, అపరేచ=ఇతరజ్యోతిష్టోమాది యజ్ఞములును, విశ్రుతాః=ప్రసిద్ధములో? యత్=ఏది, గ్రహసంక్రమ-ఆదిసమయే = గ్రహణము+సంక్రమణము మొదలైనకాలములో, కర్మ=పితృకర్మగా, సర్వేబుధాః=జ్ఞానులందఱు కుర్వతే=చేయుచున్నారో, యే=ఎవరు, త్రయీఅధ్వవిధ్వంసకాః=వేద ంసము చేయువారై, తత్ సర్వం=అదియంతయును, కామ్యమితి హేతుకర్మ యని, విసృజంతి=విడుచుచున్నారో? యత్=ఏది, అశనం=భక్షణమో, యాచ=ఏది,

వ్యవాయక్రియా=మైథునక్రియయో ? ద్వే=ఈరెండుమాత్రమే, తైః = వారి చేత, నిత్యతయా=నిత్యకర్మగా, ఆశ్రితే=అంగీకరింపఁబడుచున్నవి.

తా. వీరు పంచమహాయజ్ఞములును, జ్యోతిష్టోమాదులును, గ్రహణసంక్రమణాదులును వేదోక్తములని పెద్దలు చేయుచుండునవియే యైనను, అవి కామహేతుకర్మలని యన్నియువదలి, భక్షణమైథునములుమాత్రము చేయుచున్నారు.

సీ. బ్రహ్మయజ్ఞాదిక పంచమహాయజ్ఞ
ములును జ్యోతిష్టోమ ముఖమఖములు
గ్రహణసంక్రమణాదికాలకృత్యము లైన
పైతృకప్రభృతిక ప్రచురకర్మ
లుద్ధృతవైదిక విద్వదగ్రేసరు
లాచరించెడునవి యైనవానిఁ
గామ్యంబు లని యవి కావింప రైనను
గావించువారితోఁ గలిసి భోజ
తే. నమును గావించుటయు వ్యవాయమును నెపుడు
మెండు కావించుటయు నను రెండు నివియె
నిత్యమును గృత్యమును గాఁగ నియతిఁ దలఁచు
చుందు రివ్వారు శ్రుతిదూరు లిందు నెందు.

టి. ఉద్ధృత=విజృంభించిన, కామ్యంబులు = కామహేతువులు, వ్యవాయము=సంగమము.

శ్లో॥ విదుషామపి మోహ మావహంతో
వితథైతిహ్య సహస్రవర్ణనేన
వినయాభినయాత్తలాఃకిలామీ
విజయంతే కపటాలయా జగంతి॥ 337

అ. వితథ+ఐతిహ్య+సహస్రవర్ణనేన=అబద్ధములైన+సంప్రదాయములను-

వేయివిధముగ వర్ణించుటచేత, విదుషామపి=ప్రాజ్ఞులకుఁగూడ, మోహం=స్వమతమందు మోహమును, ఆవహంతః=కలుగఁజేయుచు, ఖలాః=దుష్టులై, కపటాలయాః=కపటమునకు స్థానమైన, అమీ=వీరు, వినయాభినయాత్=అణఁకువను అభినయించుటచేత, జగంతి=లోకములను, విజయంతేకిల = జయించుచున్నారుకదా?

తా. ఈ తెంగలవారు లేనిపోనియైతిహ్యములు చెప్పి ప్రాజ్ఞులకుఁగూడ స్వమతాభినివేశమును గలుగఁజేయుచు, డంభమునకై తమయందు లేని అణఁకువనే కనఁబఱచుచు ఈజగత్తునే జయించుకొనుచున్నారు.

(ఔపచ్ఛందసికం వృత్తం.)

క. కన ఖలులును ఘన కపటులుఁ
గని వినయము నభినయించి ఘనులను గూడన్
క్షణమున స్వవశము సేయుదు
రనుపదమును లేనిపోనియైతిహ్యములన్.

కించ—మఱియు.

వృ. యస్యాం నాస్తి పురస్కృతి ర్నయవిదాం యజ్వాతు హాసాస్పదమ్। పూజ్యంతేచ నిరక్షరాః పునరమీ సాంకేతికాచార్యకాః। వేదానామవహేలనం వ్యతిహతా వర్ణాశ్రమప్రక్రియా। గోష్ఠ్యై దుష్కలిపుష్కలీకృతిపుషే కస్యైచిదస్యై నమః॥ 338

అ. యస్యాం=ఏగోష్ఠియందు, నయవిదాం=నీతిశాస్త్రవేత్తలకును, పురస్కృతిః=గౌరవపఱచుటయు, నాస్తి = లేదో? యజ్వాతు = యాజకుఁడో, హాసాస్పదం=నవ్వులాటకే స్థానమో? నిరక్షరాః=వేదాద్యక్షరములే తెలియని, అమీ=ఈ, సాంకేతిక+ఆచార్యకాః=సంకేతించుకొన్న-ఆచార్యపురుషులు అను నామమాత్రమే కలవారును, పునః=మఱలమఱల, పూజ్యంతే=పూజింపఁబడుచున్నారో? వేదానాం=వేదములకును, అవహేలనం=అవమానముకల

దో? వర్ణాశ్రమ-ప్రక్రియా=బ్రాహ్మణాది వర్ణాశ్రమములయొక్క-ఆచారము, వ్యవహితా=తొలఁగఁద్రోయఁబడినదో? దుష్కలి పుష్కలీకృతిపుషే=దుష్పాపములను వృద్ధి పఱచుటనే వర్ధిల్లఁజేయుచున్న, అస్యై=అట్టియీ, కస్యైచిత్=ఒకానొక, గోష్ఠ్యై=తెంగలవారిగోష్ఠికై, నమః=నమస్కారము.

సీ. ఏగోష్ఠి నేశాస్త్రి భోగీశు లైనను
సత్కార మింపార నలుపఁబడరు
ఏగోష్ఠి నేయాగ వాగీశు లైనను
బరిహాసమే సేయఁ బాత్రు లగుదు
రేగోష్ఠి నాచార్య వాగార్యు లంచన
తురకుక్కు లైన నర్చనకుఁ దగుదు
రేగోష్ఠి నేవేద మేఁ గామ్యమే యంచు
నవహేళనము సేయ నాస్పదంబె

తే. యగును మఱివర్ణములకును నాశ్రమంబు
లకును విధ్వంసకము మహాసకలకలుష
ములకు సంవర్ధకము నగు నలఘురీతి
నట్టియీగోష్ఠికె నమస్సహస్ర మిడుదు.

టి. భోగీశులు=ఆదిశేషులు, వాగీశులు=బ్రహ్మలు, వాగార్యులు =బృహస్పతులు, కామ్యము=కామహేతువు.

కిం బహునా—విశేష మేల?

వృ॥ ప్రాయో యేషాం సకృదకరణే ప్రత్యవాయో స్తి భూయాన్
యజ్ఞాదీం స్తానిహ విజహాతి స్పష్టవేదోపదిష్టాన్।
కర్తైవామీ విదధతి జడాః కింతు సంకేతసిద్ధమ్
కష్టంకష్టం బత హత కలేః కశ్చిదున్మేష ఏషః॥ 389

అ. ప్రాయః=బహుగా, యేషాం=ఏయజ్ఞములయొక్క, సకృత్ =ఒకసారి

రైన, అకరణే=చేయమివిషయమై, భూయాన్ ప్రత్యవాయః=గొప్పపాపము, అస్తి=కలుగుచున్నదో? తాన్=అట్టి, స్పష్టవేద ఉపదిష్టాన్ = స్పష్టముగా వేదములచేత తెలుపఁబడిన, యజ్ఞాదీన్=బ్రహ్మయజ్ఞాదులను, ఇహ=ఈలోకములో, విజహతి=విడుచుచున్నారు. కింతు=మఱియు, అమీ-జడాః=ఈమూఢులు, సంకేతసిద్ధం=తమ సంకేతమందె సిద్ధమైయుండు, కర్మ+ఏవ=కర్మనే, విదధతి=చేయుచున్నారు. కష్టంకష్టం=మఱిమఱి యన్యాయ్యము! బత = అయ్యో! ఏషః=ఇది, హాతకలేః=పాడుకలిపురుషునియొక్క, కశ్చిత్=ఒకానొక-చెప్పఁగూడిని, ఉన్మేషః=ప్రభావము.

తా. వేదోక్తములయ్యును, యజ్ఞాదులొకడైనఁ జేయకపోవుట పాపమనుకొనక, వానిని విడిచిరైనను; ఈమూఢులు తమ సంకేతించుకొనిన కర్మనొకటినైన విడువకయే చేయుచున్నారు. అయ్యో! ఏమి? ఈ కలిపురుషుని ప్రభావము!

చ. అనయము నాచరించునవె యైన నొకప్పుడు తప్పుడుం దో
సం, గన విహితంబులే యగు మఖాదుల నేమియు నాచ
రింప రీ, యనయులు స్వస్వకల్పితములైనవె కొన్ని స
మాచరింతు రే, మన నగు నిన్నియుం దలఁప నక్కటా
యిక్కలిదుర్విజృంభమే!

టి. తప్పుడున్=తప్పినతోడనే, దోసంగు అనన్=దోషము అనునప్పుడు.

కించ—మఱియు.

వృ॥ నగాహంతే గంగామపి నటజటాసార ఇతి యే
నము జ్జం త్యంభోధా లవణరసవేశంతక ఇతి
నపంచైవం గవ్యాన్యపి పశుశకృత్సార ఇతిహా!
పిబంత్యేషాం దోషాన్ కఇహనిపుణస్స్యాద్గణయితుమ్॥ 340

అ. యే=ఎవరు, గంగామపి=గంగనుకూడ, నటజటా+ఆసార ఇతి=నటరాజైన శివునియొక్క జటలలోని+వర్షము అని, నగాహంతే=మునుఁగరో; అం

ఖోదధౌ=సముద్రమందు, లవణరసవేశంతక ఇతి=ఉప్పునీళ్లు గల పడియ అని, నమజ్జంతి=మునుఁగరో; ఏషాం=ఇట్లు, పంచగవ్యాని అపి=పంచగవ్యముల నైన ను, పశుశకృత్ సారఇతి=పసువుయొక్క పేఁడసారమని, నపిబంతి=పానము చేయరో; హా=అయ్యో! ఏషాం=అట్టి యీ తెంగలవారియొక్క, దోషాన్=దోషములను, గణయితుం=లెక్కించుటకు, ఇహ=ఇక్కడ, కః=ఎవఁడు, నిపుణః=సమర్థుఁడు, స్యాత్=అగును.

తా. ఎవరు గంగలోనుగూడ శివునిజడలలోని సారమని మునుకవేయ రో? సముద్రములోఁగూడ ఉప్పునీటిగుట్టయని మునకవేయరో? అట్లే పంచగవ్యములనుగూడ పసుల పేఁడతోడఁజేరినది అని త్రాగరో? అట్టివీరిదోషములను లెక్కించుటకు ఎవఁడు గట్టివాఁడుగానుండును?

మ. అలగంగాజల మల్లధూర్జటిజటౌఘాసార మంచున్, మఱీ
జలరాశిన్ లవణప్రసార మనుచున్ స్నానానికిం బోరు; పం
చ లసద్గవ్యములుం బశూజ్ఝితశకృత్సారంబులంచానరీ;
రల యీ దుర్గుణము ల్గణింపఁగ సమర్థప్రాణి యెవ్వాఁడిలన్.

విశ్వావసుః —

టి. ధూర్జటి-జటా-ఓఘ-ఆసారము=శివుని-జడల-సమూహములోని-వర్షము.

గ॥ కిమరే? కలంకలేశరహితేషు శ్రీమద్రామానుజదర్శనైకనిష్ఠేషు గరిష్ఠేష్వపి సన్నహ్యాసి? అథవా భవాదృశానాం కృశవివేకానాం కానామ మర్యాదా॥ 341

విశ్వావసువు.—

వ. ఏమిరా? ఏమియు దోషమే లేనియీ శ్రీమద్రామానుజదర్శనైకనిష్ఠులు గరిష్ఠులైయున్నను, వీరిపై సన్నాహపడుచున్నాఁడవు? నీయట్టియల్పవివేకము కలయట్టివారలమరియాద యిట్టిదియ.

ఉక్తగ్రాహి—చెప్పఁబడిన దేకదా!

శ్లో॥ అనల్పకం ధరాయాం హి సర్వజ్ఞస్యాపి దారుణాః
ఆరోపయంతి మాలిన్యం కాకోలాఇవ తే ఖలాః. 342

అ. ధరాయాం=భూమియందు, తేఖలాః=అట్టిదుష్టులు, దారుణాః=భయంకరములైన, కాకోలాఇవ=మాలకాకులవలె— 'కాలకూటవిషమువలెను, అనల్పకం=అత్యంతమైన, మాలిన్యం = దోషమును—అశుద్ధిని—నీలవర్ణమునకు, సర్వజ్ఞస్యఅపి=అంతయు తెలిసినవానికైనను—శివునకైనను, అనల్పకంధరాయాం=గొప్పకంఠమందు, ఆరోపయంతి = పైఁబెట్టుచున్నవారు. (శ్లేషోపమలు—అలంకారములు.)

తా. శివునికంఠమందు కాలకూటవిషము నీలవర్ణము నిచ్చినట్లును, అక్కడక్కడ మాలకాకులు అశుద్ధినిగలిగించునట్లును, ఎంతటిసర్వజ్ఞునకైనను దుష్టులు లేనిపోనిదోషమును పైఁబెట్టుదురు.

ఆ. ఖలుఁడు గలుగఁజేయుఁ గాకోలమేపోలె
లేనిమలినమేని పూని యిలను
జాలఁ గూళ యగుట సర్వజ్ఞునకుఁ గాని
తదుపకంఠతలమె తడవి తడవి.

దం. ఇలలోఖలుఁడు తాను చాలా కూళయగుటచేత ఎంతటిసర్వజ్ఞునకును—శివునికిని, పూనకొని వెదకివెదకి వాని ఉపకంఠతలమున=సమీపమున-కంఠముదగ్గఱ, కాకోలమేపోలె= మాలకాకియువలె, లేనిమలినమేని=లేనట్టిదోషమునైన-అశుద్ధినైన - నీలవర్ణమునైనను, కాలకూటవిషమువలెను గలుగఁజేయుచుండును.

గ. పశ్యతావదేతేషాం పవిత్రతమంచరిత్రమ్॥ 343

వ. చూడు. వీరిచరిత్రము అతిమాత్రము పవిత్రము.

వృ॥ ఉచ్ఛిష్టాన్యపిదూరతః పరిహరన్ త్యజ్య న్యసత్సంగతిం
ప్రాణాపత్స్వపిబాంధవేతరగృహే ప్రాశ్నంతినాపోక్ష్యమీ

కామ్యం నిర్మిమతే నకర్మ భగవత్కైంకర్యఏవ స్థితాః
సత్వస్థైః స్పృహణీయఏషజయతి శ్రీవైష్ణవానాంక్రమః॥344

అ. అమీ=వీరు, ఉచ్ఛిష్టాని=ఎంగిలిగ్గాయైనవి, అతిదూరతః = బహుదూరముగా, పరిహరంతి=త్రోసివేయుచున్నారు, అసద్భిః=అసత్పురుషులతో, సంగతిం=సహభోజనాదులతోడి సంగతిని, ఉజ్ఝంతి=విడిచిపెట్టుచున్నారు, ప్రాణాపత్సుఅపి=ప్రాణాపదలలోకూడ, బాంధవేతరగృహే=బంధువులుకానివారియింట, అపోపి=నీటినైన, నప్రాశ్నంతి=ఆనరు, కామ్యం=స్వర్గాదికామహేతువైన, కర్మ=కర్మను, ననిర్మిమతే=చేయరు, భగవత్కైంకర్యఏవ=భగవత్కైంకర్యమందే, స్థితాః=ఉన్నవారు; ఏషః=ఈ, శ్రీవైష్ణవానాంక్రమః=శ్రీవైష్ణవులరీతి, సత్వస్థైః = సాత్వికులచేతనే, స్పృహణీయః=కోరఁదగినదై, జయతి=సర్వోత్కృష్ట మగుచున్నది.

తా. ఈరామానుజమతస్థులు ఎంగిలి యైనయన్నాదులను అంటనివారై యేయున్నను అసత్పురుషులతో సహభోజనాదులును చేయకయు, ప్రాణాపత్తులలోకూడ బంధువులు కానివారినీటినైనను అంటకయు, స్వర్గాదిహేతుకర్మలను జేయకయు నుండెడివారు; ఇట్టి యీ శ్రీవైష్ణవులరీతి అతిసత్త్వసంపన్నులకే కోరదగినదిగానున్నది (శిష్టపంక్తిలో భుజింపకుండుట దోషమనునది యిది.)

సీ. అన్యు లంటిన దని - యాత్మీయమతిఁ దోఁప
దూరంబునన దానిఁ - ద్రోలఁగఁద్రోతు
రసమంజసు లటంచు - నసదతోఁచిన వారి
తోడ సాపడుటయు - తొడరిత్రోతు
రనువిపత్తుల నైన - నన్యులగృహముల
నీరు నేనియుఁ ద్రావ - నోరు దెఱవ
రే కర్మ నేనియు - నాకామ్య మైనది
చేయున చేయరు - చెలఁగి మఱియు

తే. నిరతభగవన్ముఖోల్లాస ॥ పరత నుండు
నుచితకైంకర్యములె చేయు ॥ చుర్వి నుందు
రట్టిశ్రీవైష్ణవులక్రమం ॥ బెట్టిసాత్త్వి
కులకు నైన మనోజ్ఞతా॥కలన నెసఁగు.

టి. అసమంజసులు=మంచియోగ్యతలేనివారు, అసువిపత్తులన్=ప్రాణాపదలయందును, ఉర్విన్=భూమియందు, మనోజ్ఞతాకలనన్=మనోహరత్వమును కూర్చుటచేత, అసదు-అ=కొంచెమే.

కించ—మఱియు.—

వృ॥ ఫాలే శుద్ధమృదూర్ధ్వపుండ్రతిలకః పద్మాక్షమాలా గళే
దివ్యం శంఖరథాంగచిహ్నమనిశం దీప్తం భుజామూలయోః
వక్త్రే శౌరిగుణైకవర్ణనపరా వాచస్తదేనోముచా
మే తేషాం హరిభక్తితుందిలహృదాం వీక్షాపి మోక్షావహా॥

అ. ఫాలే=ఎవరినొసట, శుద్ధమృత్-ఊర్ధ్వపుండ్రతిలకః=శుద్ధమృత్తుతోడి నిలువుబొట్టో, గళే=కంఠమందు, పద్మాక్షమాలా = తామరపూసమాలయో, భుజామూలయోః=బాహుమూలములందు, అనిశం=ఎల్లప్పుడును, దీప్తం=ప్రకాశింపబడునదై, దివ్యం=అసాధారణమైన, శంఖరథాంగచిహ్నం=శంఖచక్రములచిహ్నమునో, వక్త్రే=మొగమున, శౌరిగుణ-ఏకవర్ణనపరాః = భగవద్గుణములను—ముఖ్యముగా వర్ణించుటయందు పట్టుగల, వాచః=వాక్కులునో, తత్=అందువలన, ఏనః+ముచాం=పాపములను పరిహరించువారై, హరిభక్తి+తుందిల హృదాం=భగవద్భక్తియందు పూర్ణమైనహృదయము గలవారైన, ఏతేషాం=అట్టి యీరామానుజయతీశ్వులయొక్క, వీక్షాపి=దర్శనమైనను, మోక్ష+ఆవహా=మోక్షమును గలిగించునదే.

తా. నొసట నూర్ధ్వపుండ్రముతోను, కంఠమున తామరపూసలదండలతోను, భుజాగ్రములందు శంఖచక్రాంకనములతోను, వాక్కున శ్రీమన్నారా

యణగుణానుసంధానములతోను సకలదోషవిముక్తులై యుండు నీరామానుజీయభగవద్భక్తులను సేవించినమాత్రముననే మోక్షప్రాప్తికి సిద్ధులైయుందురు.

సీ. నిజనిటాలములను | నిర్మలమృదులోర్ధ్వ
పుండ్రరేఖలు కళ | పొసఁగఁ దీర్చి
నిజగళస్థలముల | నిస్తులజలజాక్ష
మాలికల్ మెలిక్రొమరఁ జేర్చి
నిజభుజాతలముల | నిశ్చలతరశంఖ
చక్రచిహ్నములఁ బుష్కలతఁ దాల్చి
నిజవచోరచనల | నిరవధిహరిగుణా
వళి వర్ణనోక్తుల | వరుసఁ గూర్చి
తే. యలఘు లగునఘములయోఘముల నమోఘ
గరిమ హరియించు హరిభక్తిభరితహృదుల
భాగవతుల మదీయుల | భాగధేయ
ముల నిరీక్షయు మోక్షద | మిల నిజంబు.

టి. నిజనిటాలములను=తమఫాలప్రదేశములలో, నిస్తుల=విస్తారమైన, నిజవచోరచనలన్=తమ వాగ్విరచనలయందు, నిరవధి=సంపూర్ణమైన, ఓఘములన్=సమూహములను, అమోఘగరిమన్=నిరాటంకమైన గురుత్వముతో, మదీయుల=మాసంబంధమైన, భాగధేయములన్=భాగ్యయుతులను, నిరీక్షయు=చూచుటకూడ, మోక్షదము=మోక్షమునిచ్చునది.

గ॥ దోషారోపణం చైతేషు త్వదీయ మపహాస్యమ్. 346

వ. (ఇటుల నీనిర్దోషులైన) లక్ష్మణపతు విలక్షణార్యులయెడలను నీనెఱపు దోషారోపణంబు నపహాసనిరూపణంబ యగు.

తథాహి—అశ్లేకదా !

వృ॥ ఇష్టాత్మబాంధవజనాదితరై రదృష్టం
యద్భుంజతేఽన్నమిహా లక్ష్మణపతనిష్ఠాః

దోషః కిమేష దురితాపహరో గుణో వే
త్యేవం వివిచ్య పరిపృచ్ఛ గుణాగుణజ్ఞాన్ ॥ 347

అ. ఇహ=ఇక్కడ, లక్ష్మణపక్షనిష్ఠాః=రామానుజమతమందు నిష్ఠగలవారు, ఇష్టాత్=తమకిష్టమైన, స్వబాంధవజనాత్=తమబంధువులకంటె, ఇతరైః=వేఱైనవారిచేత, అస్పృష్టం=చూడఁబడని, అన్నం=అన్నమును, భుంజతే=భుజించుచున్నారు, యత్=అనుటయేదో, ఏషః=ఇది, దోషఃకిం=దోషమా? దురితాపహారః=దోషపరిహారకమైన, గుణోవా=గుణమా, ఇతి=అని, ఏవం=ఇట్లు, వివిచ్య=వివేచించి, గుణ+అగుణజ్ఞాన్=గుణము అగుణము అని తెలిసినవారిని, పరిపృచ్ఛ=అడుగుము.

తా. తమబంధువులు కానివారు చూచినయన్నము నీరామానుజమతమువారంట రనుట దోషమా? గుణమా? యని గుణదోషజ్ఞుల నడిగిఁ దెలిసికొనుము.

తే. ఇష్టు లగుబంధుగులె కాని । శ్రేష్ఠు లేని
కన్న యన్నము భుజియింప । రన్న చెన్ను
గుణమొ యగుణమొ విభజించి । గుణులగణము
నడుగు మడఁకువ నడఁకువ । నగపడంగ.

కించ — మఱియు. —

వృ॥ దృష్టం బాంధ్వేతరై స్సతామనదతాం దోషో య ఏషోపరైః
శిష్టైః స్పృష్టమనశ్నతా మిహ మహారాష్ట్రాదికానాం సమః
ఏషాం దూషయితా నకోఽపి నియతాహారః పరంతు ద్విజ
స్సర్వోఽపి నతు దూషణం హితభుజాం తేషామిదం భూషణమ్॥

అ. బంధ్వితరైః=బంధువులు కానివారిచేత, దృష్టం=చూడఁబడినదానిని, అనదతాం=భుజింపని, సతాం=సత్పురుషులకు, యః-ఏషః- దోషః=ఏ యిది దోషమో అది, అపరైః-శిష్టైః=శిష్టులైన ఇతరులచేత, స్పృష్టం=అంటఁబడినదానిని, అనశ్నతాం=భుజింపని, మహారాష్ట్రాదికానాం=మహారాష్ట్రులు మొదలైనవారికిని, సమః=సమానుఁడై, నియత+ఆహారః=ఆహారనియమము గ

లవాఁడైన, కోఽపి=ఒకానొకఁడు, ఏషాం=ఈవైష్ణవులకు, దూషయితా=దూషకుఁడు, న=కాఁడు, పరంతు=మఱియు, సర్వాశీ=సర్వముభుజించువాఁడైన, ద్విజః=బ్రాహ్మణుఁడె దూషకుఁడు, ఇదం=ఇది, హితభుజాం=విధివిహితముగ భుజించువారైన, తేషాం=ఆవైష్ణవులకు, భూషణం=భూషణము, న తుదూషణం=దూషణమె కాదు.

తా. ఈరామానుజపక్షమువారు ఇతరులు చూచినదైనను దాని నంటకపోవుట ఆమహారాష్ట్రాదులు పెద్దలంటినదైనను తామంటకపోవుటవలెనున్నది. ఇట్టి ఆహారనియమము గలవాఁడు దూష్యుఁడుగాఁడు. ఇట్లు చేయుట అట్టి నియతాహారులకు భూషణమేగాని దూషణము గాదు. (ఇది శ్రోత్రియులయన్నము దూషిత మనువానిపరిహారము.)

సీ. బంధుల కాక నిర్బంధులు గనుఁగొన్న
యన్నము భుజియింప । కున్నశిష్టు
లను గుఱించినదూషణము గన మఱి శిష్టు
లును నంటినన్నము । దినక యున్న
యలమహారాష్ట్రాదికుల గుఱించినదూష
ణము గన నివి రెండు । నెనయ నెనయె
యాహారనియమము । ననయము గలవారు
వారికిం దూషకు । లేరుఁ గారు

తే. దూషకుఁడె యగు సర్వాశి । దోషి యగుట
ద్విజుఁడు తానయ్యునయ్యది । తేఱి చూడ
దూషణము కాదు తమ కది । భూషణంబె
యగును నాహారనియతుల । కతుల మగుచు.

టి. ఎనయక=చేరఁగా, ఎన-ఎ=సమానమా ? అనయము=ఎల్లప్పుడు.

శ్లో॥ యశ్చైతాని ప్రభృతి ముని విరచితదివ్యప్రబంధాధ్యయనే

దోషఉద్భావిత స్సోఽయమితిహాసపురాణాదిభి ర్వేద ముప
బృంహయద్భ్యో విద్వద్భ్యో నరోచతే. 348

వ. ఏది శఠకోపార్యాదిమునివినిర్మితదివ్యప్రబంధాధ్యయనంబునం దును దోష ముద్ఘోషింపఁబడినదియో అది యితిహాసపురాణాదిప్రబంధములచేత నుపబృంహితము లగు వేదములందు ను నతివేదిత్వము గలవైదికవిద్వత్ప్రచయ ములకుఁ గారుచి యించునదియు కాదు.

టి. ఉపబృంహితములు=తెలుపఁబడినవి. అతివేదిత్వము=అధికజ్ఞానము.

వకుళభూషణులు.

వృ॥ వకుళవిభూషణేన గురుణా కరుణానిధినా
శ్రుతిముకుటాభిసంధి మవధార్య పరం గహనం
రచిత మిహ ప్రబంధ మనుసందధతాం కథితం
సమమపి దూషణం స్మృతిపురాణ మధీతవతామ్. 349

అ. కరుణానిధినా=దయాసముద్రుఁడైన-వకుళభూషణేన=శఠగోపులనియెడి, గురుణా=గురువులచేత, శ్రుతిముకుట=వేదాంతములయొక్క, అభిసంధిం=అభిప్రాయమును, పరం=అత్యంతమైన, గహనం=కానఁబడనిదిగా, అవధార్య=నిశ్చయించి, రచితం=విరచింపఁబడిన, ప్రబంధం=ద్రవిడ ప్రబంధమును, అనుసందధతాం=అనుసంధించువారికి, ఇహ=ఇక్కడ, కథితం=చెప్పఁబడిన, దూషణం-అపి=దూషణమును, స్మృతిపురాణం=మన్వాదిస్మృతులను వైష్ణవాదిపురాణములను, అధీతవతాం=చదువువారికిని, సమం=సమానము. (ఇది ద్రవిడప్రబంధ సమాధానము.)

తా. ఈశఠగోపులు పరమదయాళువులై దురవగాహములైన ఉపనిషదర్థములను, ద్రవిడప్రబంధములుగా విరచించుట మన్వాదివైష్ణవాది స్మృతిపురాణములను పఠించుటవలె దూషణము కాదు.

ఇ. వకుళవిభూషణులు=శఠగోపమునులు.—వీరు పాండ్యదేశమందు

తామ్రపర్ణీనదీతీరమున కురుకాపురియందు విష్వక్సేనాంశమున పదుగురాళ్వారులు తమ కవయవములుగాను పెరుమాళ్లకు తా మవయవిగాను అగుటకై కారి అనువారికుమారులై బాల్యమంతయు మౌనవ్రతముతోనే యుండి వెనుక తిరునగరియందు దేవనాయకస్వామిసన్నిధియందు తింత్రిణీవృక్షకోటరమున నిలిచి సామవేదము నుత్తరభాగమంతయును ద్రావిడవేదముగా విరచించి, మధురకవియాళ్వారుల కాచార్యులై యనేక దివ్యదేశసన్నిధులకు మంగళాశాసనములు చేయుచు, శఠులకు శత్రువులౌటచే శఠగోపులనియు, పరమతస్థులకు అంకుశమువంటివారగుటచే పరాంకుశులనియు, వకుళమాలికలే ఆభరణముగాఁ గలవారగుటచే వకుళాభరణులనియు, కారి యనువారికుమారులగుటచే కారిమారన్ అనుతిరునామములచే ప్రకాశించుచు, పరమవిలక్షణుల నందఱ నుజ్జీవింపఁజేయుచున్నవారు.

మ. సకలామ్నాయశిరస్సహస్రకథితశ్లాఘ్యార్థసార్థంబె శ్రీ
వకుళాలంకరణార్యవర్యకృతదీవ్యద్దివ్యభవ్యప్రబం
ధకలాపంబు స్మృతుల్ పురాణములు తత్తత్సన్మునీంద్రప్రణీ
తకథాగాథలు నౌటఁ దత్పరసనేతత్ప్రాజ్ఞులుం దూష్యలో.

టి. దీవ్యత్-దివ్య-భవ్య-ప్రబంధకలాపంబు=ప్రకాశించునట్టి - అసామాన్యమై-మంగళకరమైన ప్రబంధసమూహము.

కించ — మఱియు —

వృ॥ ఉపాదేయం ప్రాజ్ఞై రుచితవిషయః ద్రావిడవచో
ప్యయుక్తార్థం హేయం భవతి వచనం సంస్కృతమపి
వారిం బిభ్ర చ్ఛైత స్యనతిసుభగోఽపి స్తుతిపదం
నసద్రూపోఽప్యంతఃకరణధృతనారీ స్తనభరః॥ 350

అ. ఉచితవిషయం = తగినవిషయములు గల, ద్రావిడవచోపి = ద్రవిడవాక్యమైనను, ప్రాజ్ఞైః=ప్రాజ్ఞులచేత, ఉపాదేయం=గ్రహింపఁదగినది, అయుక్తార్థం=తగనివిషయములుగల, సంస్కృతం వచనమపి=సంస్కృతవాక్యమైనను,

హేయం=త్యాజ్యము, భవతి=అగుచున్నది. అనతి సుభగోపి = రూపవంతుఁడు కాకున్నను, హారం=హారిని, చేతసి=మనస్సున, బిభ్రత్=ధరించువాఁడు, స్తుతి పదం=స్తోత్రమునకు స్థానము; సద్రూపోపి=రూపవంతుఁడే యయ్యును, అంతఃకరణ+ధృత+నారీ స్తన+భరః=మనస్సున+ధరించిన+స్త్రీ స్తనభారముగలవాఁడు, నభవతి= స్తుతిపాత్రుఁడుగాఁడు.

తా. కురూపియైనను హారిపద్మనాభహృదయుఁడైనవాఁడు స్తోత్రపాత్రుఁడౌను గాని, రూపవంతుఁడైనను, మనస్సున మాత్రమె నారీస్తనభారవాహియైనవాఁడు స్తుతిపాత్రుఁడు కానియట్లె తగినవిషయములు గల ద్రవిడవాక్యములను ప్రాజ్ఞులను గ్రహింపఁదగినదే గాని,తగనివిషయములుగల సంస్కృతవాక్యములను, ప్రాజ్ఞులకు గ్రహింపఁదగినదే కాదు. (వేదార్థప్రతిపాదక మయ్యును, దేశభాషయగుటచేత చదువ ననుచితముకా దనుదానికి పరిహారము ఇది.)

ఉత్సాహ. ఉచితవిషయము లున్నద్రవిడవచనము గ్రాహ్యమే
యుచితవిషయరహితసంస్కృతోక్తము గ్రాహ్యమా
యచిరశౌరిచరణహృదయుఁడరుచిరుండు నర్హుఁడే
రుచిరుఁడయ్యు నచిరతరుణిరూఢహృదయుఁ డర్హుఁడా?

టి. అచిర=కొద్దికాలమునుండే, అరుచిరుండు=సుందరుఁడు కానివాఁడు, అచిర-తరుణి-రూఢహృదయుఁడు=కొంతసేపైనను స్త్రీచేత నెక్కొంచుకొనఁబడినహృదయము గలవాఁడు.

గ॥ వస్తుతస్త్వగస్త్యవ్యాకరణానుశిష్టానా మనవద్యశిష్టపరిగ్రహావిశేషప్రకృష్టానాం ద్రవిడశబ్దానాం కో నామ సంస్కృతాదపకర్షః॥ 351

వ. వాస్తవముగ నగస్త్యమహామునిప్రణీతవ్యాకరణానుసరణనిర్ణీతసిద్ధాంతంబును, నిర్దుష్టశిష్టజనపరిగ్రహణపరికల్పితప్రకర్షంబును గలయీద్రావిడశబ్దంబుల కాసంస్కృతశబ్దంబుల వలన నపకర్షం బెట్టు లగు?

పశ్య—చూడు.—

వృ॥ స యాసాం వ్యాకర్తా చులుకితసముద్రో మునివరః
ప్రబంధారః ప్రౌఢాః శ్శఠమథనముఖ్యాః శ్శమధనాః
ప్రవక్తార శ్శుద్ధాః ప్రథితయశసః పూర్వగురవో
గిరాం పారే తాసాం జయతి గరిమా ద్రావిడగిరామ్॥

అ. చులుకితసముద్రః=పుక్కిలించినసముద్రము కల, సః మునివరః=ఆమునిశ్రేష్ఠుఁడైన అగస్త్యమహాముని, యాసాం=ఏద్రవిడవాక్కులకు, వ్యాకర్తా=వ్యాకరణముచేసెనో; ప్రౌఢాః=ప్రగల్భులైన, శఠమథనముఖ్యాః = శఠగోపులు మొదలైనవారు, ప్రబంధారః=ప్రబంధములుచేసిరో; శుద్ధాః = పరిశుద్ధులై, శమధనాః=శాంతియే ధనముగాఁగలవారై, ప్రథితయశసః=ప్రసిద్ధమైన కీర్తి కలవారునైన, పూర్వగురవః=పూర్వాచార్యులు, ప్రవక్తారః = అధ్యయనము చేయువారో; తాసాంద్రావిడగిరాం=అట్టి ద్రావిడవాక్కులయొక్క, గరిమా=గౌరవము, గిరాంపారే=వాక్కులకట్టకడన, జయతి=సర్వోత్కృష్టముగ నున్నయది.

తా. ఈద్రావిడభాషకు సముద్రమునే పానముచేసిన ఆయగస్త్యమహామునియే వ్యాకరణకర్తగాను, మహాసమర్థులైన శఠగోపమహాముని ప్రముఖులే ప్రబంధకర్తలుగాను, మహాకీర్తిసంపన్నులైన రామానుజమహామునిప్రభృతులే అధ్యేత లధ్యాపకులుగాను నున్నపుడు అట్టియీద్రావిడవాక్కుల ప్రాగల్భ్యమెవ్వరికిఁ గాని వాక్కులకు విషయమే కాకయున్నదా?

ఉత్సాహ. తగ నగస్త్యమునివిరచితంబ లక్షణంబు విం
తగ శఠారిముఖ్యపకల్పితంబ లక్ష్య మొదుఁ బూ
ర్వగురువు ల్పలుగురు నందె వ్యాఖ్య లెన్నొ చేసి రిం
తగఁ దనర్చుతాదృశంబె ద్రవిడ మొప్పుమఁ బేర్చెడున్.

పాఠాంతరము.

సీ. జలరాశిసకలంబు చులుకంబులో నిడి

పుక్కిలించినమానిశేపుంగవుండు
శమదమధను లైనశేశఠమథనాదులు
ప్రతిభ మైఁ బ్రబలినశ్రౌఢతములు
నిఖిలపూర్వాచార్య శెలఖిలవేదాంతప్ర
వర్తకాచార్యులశేవార్యయశులు
సువిలక్షణులు నిలశె శుభలక్షణులు నల
వరముముక్షువు లార్యశేవైష్ణవులును.

తే. వసుధ సీభాష నభిలాషశే నరుస నౌర!
లక్షణము లక్ష్యములు నందు శె లక్షలక్ష
వ్యాఖ్యలును జేసి తత్తదశేధ్యయన మిపుడుఁ
జేసి వాసిం బ్రకాశింపఁ శె జేయుచుందుౠ.

శఠమథనులు=శఠగోపులు 332-వ వృత్తముక్రింద చూడుు.

తా. ఈద్రవిడభాష కాయగస్త్యులు లక్షణమును, ఆళ్వార్లు లక్ష్యము లను, పూర్వాచార్యులు వ్యాఖ్యానములును జేసినవి కాక, తక్కినముముక్షువులై శ్రీమహావైష్ణవులిప్పటికిని అధ్యయన అధ్యాపనములను జేయుచున్నారు. క్రమాలంకారము.

గ॥ యత్త్వేకదేశే విషయమాషణోపన్యాస స్తత్రాపి వ్యాకర్ణనీ తామ్॥ 353

వ. ఆం దేకదేశమందుఁ గొండఆవిషయమై నీయుపన్యసించు దూషణోపన్యాసము విషయమునందును వినుమయిది.

టి. ఏకదేశవిషయ=కొండఆవిషయమై - తెంగలవిషయమై.

కించ—మఱియు.—

వృ॥ యజ్ఞాః పంచవనంచితాత్మధిషణామాన్యానధాన్యాధ్వరాః
తత్తద్దేవశరీరమాధవముఖోల్లాసావహానవ్యమీ-

**సంత్యజ్యాప్యవధానతః ప్రభుతమం స్వారాధనైస్తోష యం
త్యేషాం సచ్చరితం యశాంసి భజతాం సూతే పునీతే జగత్ ॥**

అ. సంచిత-ఆత్మధిషణాః = నిశ్చయము చేయఁబడిన-ఆత్మజ్ఞానము గలవారైన, అమీ=వీరు, యజ్ఞాన్ పంచ=బ్రహ్మయజ్ఞాది పంచయజ్ఞములను, అథ=ఆ వెనుక, మాన్యాన్ =పూజ్యములైన, అన్యాధ్వరాన్ చ = ఇతరజ్యోతిష్టోమాది యజ్ఞములనున్, తత్రత్యదేవ-శరీర-మాధవ-ముఖ-ఉల్లాస-ఆవహాన్ -అపి = ఆయా యజ్ఞాధిదేవతలే- శరీరముగాఁగల-విష్ణువుయొక్క-ముఖమునకు - అగ్ని యనుముఖమునకు-తృప్తిని-కలిగించునవైయైనను; సంత్యజ్యఅపి=విడిచియు, అవధానతః= అవకాశముతో, ప్రభుతమం=సర్వదేవప్రభువైన విష్ణువును, స్వ-ఆరాధనైః= తమ ఆరాధనలచేత, తోషయంతి=సంతోషింపఁజేయుచున్నారు. భజతాం= ఆవిష్ణువునే భజించువారైన, ఏషాం=వీరియొక్క, సత్ చరితం = సత్ప్రవర్తనము, యశాంసి=కీర్తులను, సూతే=పుట్టించుచున్నది, జగత్ = లోకమునున్, పునీతే=పవిత్రపఱచుచున్నది.

తా. బ్రహ్మయజ్ఞ దేవయజ్ఞ భూతయజ్ఞ పితృయజ్ఞ మనుష్యయజ్ఞములు అను పంచమహాయజ్ఞములు, ఇతర జ్యోతిష్టోమాది యజ్ఞములును జేయక విడిచిపెట్టియు, ఈతెంగలవారు ఆసకల యజ్ఞాదిదేవతలై అగ్నిముఖులైన యఖిల దేవతలును తనకు శరీరభూతులై దేవాదిదేవుఁడై యున్నయీమహావిష్ణువునే ఆత్మజ్ఞానసాక్షాత్కారులై ఆరాధించుకొనుచుందురు. కాఁబట్టి అట్టివీరిఆచరణము జగత్పావనకారణమె యగును.

సీ. బ్రహ్మయజ్ఞాదిక ♦ పంచయజ్ఞములును
 మఱి యన్యయజ్ఞము ♦ లాన్యములును
తద్దేవదేహుఁ డే ♦ తద్దేవదేవున
 కవె తదుల్లాసక ♦ మైన, వాని
మానిరి నూననీ ♦ మానుగ నామాధ
 వారాధనమె పరా ♦ యణత నెపుడు

నవధానమునఁ జేయుఁ గనట్టియాత్మజ్ఞానుఁ
డేమహాత్ముఁడు వానిఁ గియిద్ధమహిమ
తే. చరిత మెప్పుడు నొప్పెడుఁ జతురకీర్తి
నిచ్చుచుండును మఱి యెందుఁ ముచ్చటులును
ముచ్చటను బావనము చేయుఁ గెచ్చు పెరిఁగి
పరమపురుషముఖోల్లాసఁ బరుఁడె పరుఁడు.

టి. తద్దేవదేహుఁడు=ఆయజ్ఞాధిదేవతలే దేహముగాఁ గలవాఁడైన, ఏతద్దేవదేవునకుక్ =ఈదేవదేవునకు, ముచ్చటులును=ముల్లోకములును, ముచ్చటను=మనోజ్ఞత్వముతో, పరుఁడు=శ్రేష్ఠుఁడు, "అగ్నిముఖావై దేవాః" అని శ్రుతి.

వృ॥ సర్వాభ్యర్హితవైష్ణవాంఘ్రిపయసాం పానేనపూతాత్మభిర్
బహ్వాయాసనిషేవ్యపావనజటా గంగాఽపి నాంగీకృతా
సామీప్యేపి పయోనిధిః పరిహృతః పశ్వాదికామ్యాద్విధే
స్సారాసారవివేచనే సముచితా సందృశ్యతే చాతురీ. 355

అ. సర్వ-అభ్యర్హిత - వైష్ణవ-అంఘ్రిపయసాం = సకలమైనవారిచేతను పూజింపఁబడిన-శ్రీవైష్ణవుల - పాదతీర్థములయొక్క, పానేన=పానముచేత, పూత-ఆత్మభిః=పవిత్రమైన ఆత్మగలవీరిచేత, బహు - ఆయాస - నిషేవ్య-పావనజటా=అధికమైన- శ్రమచేత - సేవింపఁదగిన-పవిత్రమైన - మూలభాగములుగల, గంగాపి=గంగాజలముకూడ, న-అంగీకృతా = అంగీకరింపఁబడినది కాదు. సామీప్యేపి=సమీపమందైనను, పయోనిధిః=సముద్రము, పరిహృతః=పరిహరింపఁబడినదియై, పశు-ఆది - కామ్యాత్ = పశుబంధము-మొదలైన- కామ్యకర్మమైన, విధేః = నియమముయొక్క, సార-అసార-వివేచనే=యుక్త-అయుక్తములను - విభాగించుటయందు, సముచితా = తగిన, చాతురీ=చాతుర్యము, సందృశ్యతే=కనఁబడుచున్నది.

తా. అందఱును ఆచరింపఁదగిన శ్రీవైష్ణవుల పాదతీర్థమును పానముచేసి చేసి తాము పావనమైయున్నందున,ఎంతో కష్టపడి దొరకెడిగంగాజలమునుకూడ

అంగీకరింపకయు, దగ్గరనుండునదియైనను స్నానాదులకు సముద్రజలమును గూడఁ ద్రోసివేసియు, పశుబంధము అజబంధము మొదలైన కామ్యకర్మలను గూడఁ జేయకయు నుండు నీతెంగలవారల యొక్క "ఇది సరి అది సరికాదు" అని వివేచించెడిచాతుర్యము మన కిప్పటికిని గనఁబడుచున్నదియె.

జటా=మూలభాగము - "మూలే లగ్నకచేజటా" అని అమరము.

తే. వైష్ణవాంఘ్రిపయఃపూతశేవరులు నళులు
గంగ నేనియు నిధి నేని కే గానఁబోరు
గానఁబడెఁ బశుబంధాదికామ్యవిధి న
సారసారవివేచనచాతురి యిదె.

టి. వళులుగంగ నేనియుఁ = ప్రకాశించు గంగనైనను, కామ్యవిధిఁ = కామ్యహేతుక క్రియా విషయమందు.

గ॥ హంత ! ఏతేష్వేవ సాంసిద్ధికామచ్యుతభక్తి మపేక్ష్య విజ
యతే తద్భక్తభక్తి రనితరసాధారణీ॥ 356

వ. ఆహా ! వీరిలో భగవద్భక్తి జన్మాంతరకృతసుకృతసంసిద్ధ మయ్యెను, దానికన్నఁ దద్భక్తభక్తియే యనన్యసామాన్యమై జయావహ మైనయది.

శ్లో॥ దృష్టే ఘటిత్యఖిలలోకనిదానభక్తే
సాష్టాంగ మత్రప మపాకృతసర్వగర్వం
అస్పృష్టదేశసమయం ప్రణమంతి తేషాం
ధన్యాత్మనాం వద కి మన్యదుపాస్య మస్తి. 357

అ. అఖిలలోకనిదానభక్తే = సకల లోకములకును ఆదికారణ మైన శ్రీమన్నారాయణునియొక్క భక్తుఁడు, దృష్టే=చూడఁబడినయెడల, ఝటితి=శీఘ్రముగా, అత్రపం=లజ్జారహితముగాను, అపాకృత సర్వగర్వం=తొలఁగఁద్రోయఁబడిన సకలవిధగర్వములు గలదిగాను, అస్పృష్టదేశ మయం = దేశ

కాలములను అనుసరించనిదియుఁగాను, సాష్టాంగం=సాష్టాంగముగా, ప్రణమంతి=ఎవరు నమస్కరించుచున్నారో, తేషాం=అట్టి, ధన్యాత్మనాం = ధన్యాత్ములకు, అన్యత్ =మఱియొక, ఉపాస్యం=ఉపాసింపఁదగినది, కిం అస్తి=ఏమియున్నది, వద=చెప్పుమా?

తా. భగవానుఁడైన శ్రీమన్నారాయణునికి భక్తుఁడు కనఁబడినయెడల, తోడనే సిగ్గుగాని గర్వముగాని లేక, కాలదేశములను జూడక సాష్టాంగప్రణామము సేయు నీధన్యాత్ములైన తెంగలవారికి వేఱేమియు సేవింపఁదగినది లేదు.

మ. భగవద్భక్తులఁ గానఁగానె భువి సంభావించి సాష్టాంగ మి
వ్వగఁ గావింతురు వింతగా గఱువమ్ముం బరివర్జించి లజ్జింపకే
తగుచోటుం దగువేళ నాక తముకుం దా ధన్యాత్మతం గోరి వీ
రొగిఁ గావింపఁగ దీనికన్న నొకటేఁ దా యోజింప వేఱున్నదే.

టీ. నాక=అనక, ఒగిన్=వరుసగా, సాష్టాంగము=కం. కరయుగచరణయుగంబులు, నురము లలాటస్థలంబు నున్నతభుజముల్, సరిధరణిమోపి మ్రొక్కినఁ, బరువడి సాష్టాంగమండ్రు పరమమునీంద్రుల్.

గ॥ యచ్చ యతివందనవిషయే వ్యవహితోఽసి తత్రాప్యాకర్ణ్యతామ్॥ 358

వ. ఎది యతివందనవిషయమందును నీ కనుగొలిపినదియో? అదియును వినుదియే.

వృ॥ ఉత్కర్షం చరమాశ్రమీ జడమతిః స్వేనైవ జానాతి చేత్
నేదిష్టేష్వపి సర్వలోకగమితుర్భక్తేషు భిత్తీయతే।
అన్యేఽమీ యతయః ప్రబోధనతయా సర్వస్య చోత్కర్షదా
భక్తిర్భాగవతీతి సస్పృహమమూనర్చంతి నృత్యంతి చ॥ 359

అ. జడమతిః=మందబుద్ధిగలవాఁడైన, చరమాశ్రమీ=సన్న్యాసి, స్వేనైవ=తానుగానే, ఉత్కర్షం=శ్రేష్ఠత్వమును, జానాతి చేత్ = తెలిసికొనుచున్నాఁ

జేని, సర్వలోకగమితుః=సకలలోకములందును వ్యాపకుఁడైన భగవంతునియొక్క, భక్తేషు=భక్తులు, నేదిష్ఠేషు-అపి= సమీపించినవారయ్యును, భిత్తియతే=గోడయగుచున్నాఁడు, అన్యే=ఇతరులైన, అమీ-యతయః=ఈసన్యాసులు, ప్రబోధమతయః=జ్ఞానముతోడిబుద్ధి గలవారై, సర్వస్య=అందఱికిని, ఉత్కర్షదా=మహాత్త్వమును ఇచ్చునట్టిది, భాగవతీ = భగవత్సంబంధియైన, భక్తిః=భక్తియే, ఇతి=అని, సస్పృహం=కోరికతో, అమూన్ = ఈగృహస్థాదివైష్ణవులను, అర్చంతి = పూజించుచున్నారు; నృత్యంతిచ=నటించుచున్నారు.

తా. సన్న్యాసాశ్రమము గలిగియు మందబుద్ధియైనవాఁడు ఉత్కృష్టతను దెలిసియు భగవద్భక్తులు సమీపించినప్పుడును తాను గోడవలె ప్రతినమస్కారమైనఁ జేయకయుండును. తక్కిన ఇతరసన్న్యాసులు ఉత్కృష్టజ్ఞానముకలిగి భగవద్భక్తియే సర్వోత్కృష్టమని తద్భక్తభక్తుల నెవరినైనను బూజించుచు నానందముతో వర్తించుచుందురు.

చ. యతి మతిమందుఁడై తనదు నాశ్రమమందున శ్రేష్ఠతాభిసం
హతి నతి సేయఁడా హరిపదాశ్రితసంహతికాడ గోడ యై,
యతి మతిమంతుఁడో హరిపదాశ్రితకోటికి మాటికి న్మహో
న్నతినతి సేయుశ్రేయమని నర్తనయున్నతిసేయు స్థేయుఁడై

టి. శ్రేష్ఠతాభిసంహతిన్ =శ్రేష్ఠత్వమందలి తలంపుచేత, సంహతికాడన్ =సమూహమునొద్ద, స్థేయుఁడై=మిక్కిలిస్థిరుఁడై.

ఇదంచావధేయం——ఇదియుఁ దెలియునదియు.

వృ॥ చతుర్వేదాధ్యాయీ సకలవిహితాచారనిపుణో
నిషిద్ధాచారాన ప్యథపరిహరన్ శాస్త్రపదవీమ్।
యతిర్వా ప్యన్యోవా హరిచరణభక్తా న్యది జనాన్
ఉపేక్షేత తూంతే ర్నభవతి పదం విశ్వగమితుః॥ 360

అ. చతుర్వేదాధ్యాయీ=నాలుగు వేదముల నధ్యయనము చేయువాఁడు,

సకలవిహితాచారనిపుణః=సమస్త వేదవిహితము లయిన అనుష్ఠానములందు సమర్థుఁడైనను, నిషిద్ధాచారాన్=వేదనిషిద్ధాచారములను, పరిహరన్ అపి=విడుచువాఁడైనను, శాస్త్రపదవీం=శాస్త్రవిహితమార్గమును (చరించుచున్న) యతిర్వా=యతియైనను, అన్యోపివా=గృహస్థుఁడైనను, హరిచరణభక్తాన్=హరిపాదభక్తులయిన, జనాన్=వైష్ణవజనులను, యది ఉపేక్షేత=ఉపేక్షించినవాఁడైనయెడల, విశ్వగమిశః=జగదధిపతియైన భగవంతునియొక్క, క్షాంతేః=క్షమకు, పదం=స్థానము, నభవతి=కాఁడు.

తా. చతుర్వేదము లధ్యయనము చేయుచు, వేదవిహిత శాస్త్రవిహితాచారములలో సమర్థుఁడయ్యును; వర్ణాశ్రమములందు నిషిద్ధాచారములను విడిచియు, యతీశ్వరుఁడుగాని గృహస్థుఁడుగాని వైష్ణవులను ఉపేక్షించినయెడల, అతఁడు భగవత్క్షమకు ఆస్పదము కాఁడు.

తే. వేదవేదియు నాచారవేదియు నయి
యతియు నేనియుఁ దదితరుఁ డైతఁడు నేని
హరిపదాప్త జనాచారపరుని నేని
యుజ్ఝనివాఁడైన హరికి నుతియుజ్ఝనివాఁడె.

గ॥ తదనతిక్రాంతలోకమర్యాద మాశ్రమత్రయస్యైవ న కేవలం నిఖిలాశ్రమినామపి పరస్పరభక్తిప్రకర్ష ప్రకటితదాస్య ముక్తి ప్రత్యుద్గమాభివాదనాదిక మవశ్యానుష్ఠేయమేవేతి సాధు జానీహి॥ 361

అ. తత్=అందువలన, అనతిక్రాంతలోకమర్యాదం=లోకమర్యాదను మీఱనిదైన, ఆశ్రమత్రయస్యైవ=బ్రహ్మచర్యాద్యాశ్రమముల మూఁటికే, న కేవలం=కాదుగాని, నిఖిలాశ్రమినామపి=చతురాశ్రమములవారికిని, పరస్పరభక్తి ప్రకర్ష ప్రకటిత దాస్యం=ఒకొక్కరియొక్క భక్త్యతిశయముచేత ప్రచురపడిన దాస్యవృత్తిగాని, ఉక్తిప్రత్యుద్గమాభివాదనాదికం=మాటకెదుటిమాట అభివాదనము మొదలైనదిగాని, అవశ్యానుష్ఠేయమేవ=అవశ్యము అనుష్ఠింపఁదగినదే, ఇతి=అని, సాధు=చక్కఁగా, జానీహి=తెలిసికొనుము.

వ. ఆలోకమర్యాద యతిక్రమింపక, యీతుర్యాశ్రములకే కాదు; ఆసర్వాశ్రములకుం బరస్పరభక్తిప్రకర్షంబునం జేయుదాస్య ప్రకటనంబును, ప్రశ్రయకథనంబును, ప్రత్యుద్గమనంబును, అభివాదనంబును, ఆదిగాఁ గలయవి యవశ్యంబు నమష్ఠేయంబులే యని యనువునం దెలిసికొనుము.

గీ॥ యదపి ప్రపన్నజనజీవన ప్రధాననిదాన పావనపాదావనేజనా
వలంబిదూషణం తదపితన్మహిమా౽ పరిజ్ఞాన విజృంభితం
బుద్ధేః పిశునయతి దౌర్భాగ్యం ॥ 362

అ. యదపి = ఏదైతే, ప్రపన్నజనజీవన ప్రధాననిదాన పావన పాదావనేజన అవలంబిదూషణం=ప్రపన్నులు జీవించుటకు ప్రధానమై యాదికారణమై పవిత్రమైన శ్రీపాదతీర్థము నవలంబించుటయందలి దూషణమో, తదపి=అదియు, తన్మహిమా అపరిజ్ఞాన విజృంభితం=వారిమహిమను తెలియమిచేత విజృంభించిన, దౌర్భాగ్యం=దుర్భాగ్యత, బుద్ధేః=నీబుద్ధికి, పిశునయతి=కనంబఱచుచున్నది. (ఇట్లు యతివందనమును గురించినదూషణమును పరిహరించి, శ్రీవైష్ణవపాదోదకసేవనమును గురించిన దూషణమును పరిహరించుచున్నాఁడు.)

వ. మఱియుఁ బ్రపన్నులుజ్జీవించుటకుం బ్రధానకారణంబునం బరమపావనం బయినయీపాదతీర్థమువిషయమునను నీచేయుదూషణము దానిమహిమను దెలియమింబట్టియ, యిట్టు లేఁగిననీబుద్ధి దౌర్భాగ్యమునకే సూచకమగుచున్నయది.

తథాహి—అశ్లోకదాః

వృ॥ స్వాతంత్ర్యం పరివర్జయన్నిజగురోరంఘ్రిద్వయాంశీ భవన్
ప్రీత్యై స్వాభిజనస్య నిస్పృహతయా తస్యేత తీర్థాన్వయం
గోష్ఠీభూయ సమార్జితం నిపుణధీః శ్రీపాదతీర్థం స్వయం
స్వీకుర్యాద్యది పాంచరాత్రపదవీభాజాం నతద్దూషణమ్॥ 363

అ. స్వాతంత్ర్యం=స్వతంత్రతను, పరివర్జయన్=విడుచుచు, నిజగురోః = తమయాచార్యునియొక్క, అంఘ్రిద్వయ+అంశీభవన్ = పాదద్వంద్వముయొక్క అంశభూతుఁడుగా అగుచు, స్వాభిజనస్య=తమవారలయొక్క, ప్రీత్యై= సంతోషముకొఱకై, నిస్పృహతయా=ఇతరేచ్ఛలేకుండ, తీర్థాన్వయం=తీర్థానుసరణమును, తన్వీత=చేయుచున్నాఁడు ; గోష్ఠీభూయ = గోష్ఠియై, సమార్జితం=చేర్చుకొన్న, శ్రీపాదతీర్థం=శ్రీపాదతీర్థమును, నిపుణధీః = నేర్పుతోడి బుద్ధిగలవాఁడై, స్వయం=తానే, స్వీకుర్యాత్ యది = స్వీకరించినవాఁడయ్యేనేని, పాంచరాత్రపదవీభాజాం = పాంచరాత్రమార్గమును ప్రమాణముగా గ్రహించువారికి, తత్+దూషణం=అది+దూషణముగా, న=కాదు.

తా. స్వాతంత్ర్యమును విడిచి తాము స్వాచార్యుల పాదాంశభూతులు అనుకొనుచు, తమవారి సంతోషమునకై వేఱుగోరక తీర్థమునపేక్షించి గోష్ఠిలో ఆశ్రీపాదతీర్థమును తాము స్వీకరించుటయందు పాంచరాత్రాగమమే ప్రమాణముగాఁగల రామానుజమతస్థులకు అది దూషణము గాదు.

శా॥ స్వాతంత్ర్యంబు త్యజించి తాగురుపదాంశాంశంబై స్వకీయాభిజా
తాతిప్రీతిఁ గొనుం గతస్పృహతఁ దీర్థానీక పాత్రత్వముౙ
పూతాత్మత్వముఁ గోరి గోష్ఠిని గనుంౘ బూజ్యుండు శ్రీపాదతీ
ర్థాతిప్రీతిని సేవణంబిదెసుమా ౘ యాపాంచరాత్రీయమున్.

వం. తాను స్వతంత్రతను విడిచి, ఆచార్యులపాదాంశ మనుకొనువాఁడై తనయాభిజాత్యమందు ప్రీతి విడిచి, ఆశలు దిగనాడినవాఁడగుటచేత తీర్థసమూహమునపాత్రత లభించును. మఱియు నిట్లు తాను పవిత్రాత్మను గలవాఁడగుటనుం గోరి పూజ్యుండైనవాఁడు గోష్ఠియందు శ్రీపాదతీర్థము నతిప్రీతితోడ సేవించుటను లభించును. ఆపాంచరాత్రవిహితముకూడ ఇదే సుమా?

వృ॥ వద ? రహసి పదాంబు స్వీయ మాపీయతేవా
విగతనిజపదాంభో నార్థ్యతే వాఽంఘ్రితీర్థం
అపితు తదభిలాషా స్వామినాం స్వాంఘ్రిసంగే
ష్వధికతరపవిత్రం సేవ్యతే పాదతీర్థమ్॥ 364

అ. రహసి=ఏకాంతమందు, స్వీయం=తనదైన, పదాంబు = పాదతీర్థము, ఆపీయతే వా = పానముచేయఁబడుచున్నదా ? వద=చెప్పుము. విగతనిజపదాంభః = విడిచిపెట్టిన స్వపాదపు జలము గల, అంఘ్రితీర్థం = పాద తీర్థము, అర్థ్యతే వా=ప్రార్థింపఁబడలేదా ? వద=చెపుమ? అపితు=మఱియు, తత్+అభిలాషా=ఆపాదతీర్థమందలి అభిలాష, స్వామినాం=సర్వేశ్వరునికి స్వాంఘ్రిసంగే-అపి=తనపాదముతో సంబంధముండియు, అధికతరపవిత్రం= మిక్కిలి పావనమైన, పాదతీర్థం = గంగోదకము, సేవ్యతే = సేవింపఁబడు చున్నదియే.

తా. తమగోష్ఠియందు పెద్దలు తమపాదతీర్థమును తీసికొందురు గాని, యథాస్థానమున లేని ఏపాదతీర్థములైనను గోరరు; స్వామియైనవిష్ణువు తనపాదతీర్థమై అతిపవిత్రమై విష్ణుపది యని పేరొకన్నగంగోదకమును తాను స్వీకరించుచుండలేదా.

తే. స్వీయపాదాంబుపానంబె ? చేయు టనుటె
స్వాత్మపాదాంబు వన్యపాదాంబుపాన
మర్థిఁ జేయుట యది చూడ ? నార్యునకును
విష్ణునకు విష్ణుపదివారి ? విధము వినుమ.

గ॥ తదవధేహి? ఉపేక్షణీయ నిజపదపయస్సంగే ఉప్యంగీకరణ
మధికతరపవిత్ర బహుళతర హరిచరణ సంతతాంతరంగ జన
చరణావనేజనస్య సముచిత మేవేతి॥ 365

అ. ఉపేక్షణీయ-నిజపదపయః-సంగేపి = ఉపేక్షింపదగిన-తమపాదతీర్థముయొక్క-సంబంధముండియు, అధికతరపవిత్ర-బహుళతర-హరిచరణ-సంతతాంతరంగజన-చరణావనేజనస్య=మిక్కిలి పవిత్రమై-మిగుల-భగవత్పాదము లందు-సర్వదా హృదయముగలవారియొక్క-పాదప్రక్షాళన జలముయొక్క, అంగీకరణం=అంగీకరించుట, సముచితమేవ=తగినదే, ఇతి=అని, తత్=అది, అవధేహి=తెలిసికొనుమా.

వ. అది తమపదపయస్సంగము కలదియె యైనను; ఉపేక్షింపక
దాని నంగీకరింప నపేక్షించుట_పరమభాగవతులపదపయః
కణము మాత్రమేయైనను, అతిమాత్రపవిత్ర మైనదే; కాన,
దాని నవధానమునఁ గనుఁగొనుము ?

వృ॥ మజ్జన్ జన స్స్వచరణద్వయసంగభాజి
గంగాఝరే నిజకలంకనిరాసహేతోః ।
పూర్ణోపమాన మవధేహి నిజాంఘ్రిసంగి
భక్తాగ్రగణ్యపదపద్మపయః పిపాసోః॥ 366

అ. స్వచరణద్వయసంగభాజి = తనపాదయుగ్మసాంగత్యమును పొంది
యుండు, గంగాఝరే=గంగాప్రవాహమందు, నిజకలంకనిరాసహేతోః = తన
పాపములు నిరాకరించుకొనుకొఱకు, మజ్జన్ = స్నానముచేయుచున్న, జనః=
జనుఁడు, నిజాంఘ్రిసంగి-భక్తాగ్రగణ్య-పదపద్మ-పయఃపిపాసోః = తనపాదము
లతోడిసంబంధము గలదియై-భగవద్భక్తులలో ప్రధానులైనవారి-పాదపద్మము
లయొక్క--తీర్థమును పానముచేయఁగోరినవానికి, పూర్ణ+ఉపమానం=పూర్ణోప
మానముగా, అవధేహి=తెలిసికొనుము.

తా. ఎట్టిగంగాదిజలమందైనను తనపాదముల నుంచుకొనియు, తనసకల
పాపములను పరిహరించుకొనుకొఱకు స్నానముచేయఁబడునో; అట్లే తనపాద
తీర్థముతోఁ జేర్పఁబడినదైనను, భగవద్భక్తినిష్ఠులైనప్రపన్నులలో ప్రధానులై
నవారిపాదతీర్థమును స్వీకరించుటయును రామానుజీయ మతానుసారి సదను
ష్ఠానమే.

తే. గాంగవారి యవారి నిజాంఘ్రిసంగి
జాణ స్నానాన నఘనిరాకసానఁ, దాన
స్వాంఘ్రిసంగిభాగవతాంఘ్రిసార్థతీర్థ
పానమే యగుఁ దగు నుపమాన మెపుడు.

గ॥ అస్తామిదంవాచనికే వితండాయమానా స్సాంధ్యాను విహిత

మాత్మప్రదక్షిణ మప్యధిక్షిపంతు హ న్తైవ తేషా మనపాయ
సత్సంప్రదాయప్రవర్తక స్సకలగురుతిలక లోకగురు హృద
యానుసారీ సహిష విజయతే సౌమ్యోపయంత్రాదీనాం దేశి
క సార్వభౌమః॥ 367

అ. ఇదం=ఇది, ఆస్తాం=ఉండనీ ; వాచనికే=ఈమాటలో, వితండాయ
మానాః = వితండముచేయువారు, సంధ్యాసు = సంధ్యావందనకాలములలో,
విహితం=విధింపఁబడిన, ఆత్మప్రదక్షిణమపి = తనప్రదక్షిణమును జేయుటను
గూడ, అధిక్షిపంతు = తొలఁగఁద్రోయుదురుగాక, హంత=అయ్యో! ఏతే
షాం=వీరియొక్క, అనపాయసంప్రదాయప్రవర్తకః=నిరపాయమైన సంప్రదా
యమును ప్రవర్తింపఁజేయువారై, సకలగురుతిలక = సకలాచార్యులకు శిరో
భూషణమై, లోకగురుహృదయానుసారీ = లోకాచార్యులైన శ్రీమన్నారా
యణునియొక్క అభిప్రాయము ననుసరించువారైన దేశికులలో, సహిషః =
ఆయీ, దేశికసార్వభౌమః = ఆచార్యచక్రవర్తియైన శ్రీరామానుజులు, విజయ
తే=జయశీలురుగా నున్నారు.

వ. అది యటుండనీ. ఇట వితండాయమానులు ప్రతిసంధ్యాసమ
యములందును విధివిహితమైన తనుచేయుప్రదక్షిణము నధి
క్షేపింపకే యున్నారుకారు? మహాశ్చర్యము! ఈమహాత్ము
లలో నిరపాయసంప్రదాయప్రవర్తకులును, సకలాచార్యుల
కును ప్రథమాచార్యుఁడైన సర్వేశ్వరుహృదయానుసరణసర
ణికె సంస్థాపకులును, సకలశరణాగతరక్షకులకును దేశికసా
ర్వభౌములు నయినయీరామానుజులును సర్వోత్కృష్టులై
యున్నారు కారు?

శ్లో॥ పుణ్యశ్లోకః పరమభిమతః స్వస్థలేషాఽస్థయాఽసౌ
యస్య శ్లోకప్రథమపఠనశ్లాఘునాకంపమానైః

చూడాసూనైః స్నపయతి మధుస్యందిభి శ్చంచరీకై
ర్దత్తస్వస్తి ప్రవచన మురోనిత్యభూషాం స్వయోషామ్॥368

అ. పుణ్యశ్లోకః = పవిత్రమైన యశస్సుకలిగిన, అసౌ = ఈలక్ష్మీపతి, పరం=మిక్కిలి, అభిమతః=సమ్మతించినవాఁడై, స్వస్థలేషు = తనచోటులలో, ఆస్థయా=పట్టుతో, యస్య = ఏరామానుజులయొక్క, శ్లోకప్రథమపఠనశ్లాఘాకంపమానైః = శ్లోకముయొక్క మొదటిసారి చదువుటతో-కొనియాడుటచేత కదలుచున్న, మధుస్యందిభిః=తేనెను కార్చుచున్న, చూడాసూనైః= తలలోని పూవులచేతను, చంచరీకైః = వానిలోని తుమ్మెదలచేతను, దత్తస్వస్తిప్రవచనం=ఇయ్యఁబడిన స్వస్తివచనములు కలుగునట్లుగా, ఉరోనిత్యభూషాం= వక్షఃస్థలమందు సదాభూషణప్రాయమైన, స్వయోషాం=తనభార్యయైన లక్ష్మీదేవిని, స్నపయతి=స్నానముచేయుచున్నాఁడు.

తా. ఈరామానుజులు సాయించినశ్లోకము నొకసారి చదివి కొనియాడుకొనుచు తనతలలో కదలుచున్నపూలతోను తేనెతోను భృంగములతోను, తన స్వస్తివచనములతోను తనవక్షఃస్థలమందలితనభార్య యైనలక్ష్మీదేవిని ఏలక్ష్మీపతి స్నానముచేయించెనో? అట్టిరామానుజులు వీరు అనుట.

ఉ. ఆకమలాక్షుఁ డేతఱిని నాదృతి నేకృతి యాలకించి శ్లా
ఘాకలనంబునన్ శిరము కంపిల, నందులఁ బూవుఁదెల్లులన్
జోక ఘటించి, వక్షమున జోటిని దేఁటిగమిన్ శుభాంగగీ
తాకలనంబువాడునొగి నాకృతియాకృతి దేమగున్ దగున్.

టి. ఏతఱినిన్=ఎప్పుడును, ఆదృతిన్=ఆదరముతో, ఏకృతి=ఏరామానుజులశ్లోకమును, శ్లాఘాకలనంబునన్ = శ్లాఘించుటచేత, జోకన్=వేడుకతో, జోటిని=తనస్త్రీయైనలక్ష్మిని, దేఁటిగమిన్=తుమ్మెదలసమూహముతో, శుభాంగగీతాకలనంబు=శుభలక్షణములు గలగానముచేయుటగా, పాడున్=పాడునో, ఆకృతి=ఆశ్లోకము, ఈకృతిదే=ఈపుణ్యస్వరూపునిదే.

వృ॥ ఖలకృతపరిభాషాకర్ణనోద్యజ్జిగీషా

వితతనిజమనీషా విస్తృతబ్రహ్మఘోషా
జయతి దలితదోషా దత్తతత్త్వాభిలాషా
వరవరమునివేషా క్వాపి వైకుంఠభూషా॥ 369

అ. ఖల...గీషా—ఖల=దుష్టులచేత, కృత = చేయఁబడిన, పరిభాషా=నిందావాక్యములను, ఆకర్ణన=వినుటచేత, ఉద్యత్=విజృంభించుచున్న, జిగీషా=జయేచ్ఛగలదియు ; వితతనిజమనీషా=విస్తారమైన స్వబుద్ధివిశేషము కలదియు; విస్తృతబ్రహ్మఘోషా = విస్తరింపఁజేయఁబడిన సరస్వతీరూపమైన వాక్కులు గలదియు; దలితదోషా = ఖండింపఁబడిన సకలదోషములు కలదియు; దత్తతత్త్వ—అభిలాషా = ఈయఁబడిన పరతత్త్వమందలి అభిలాష కలదియు; వర-వరముని-వేషా=శ్రేష్ఠమైన మునిశ్రేష్ఠునియొక్క వేషముకలదియునైన, వైకుంఠభూషా = పరమపదమునకు భూషణమైన శ్రీరామానుజులు (శ్రీవిష్ణుమూర్తి), క్వాపి=ఎక్కడను, జయతి=సర్వోత్కృష్టులుగా నున్నారు.

తా. మతాంతరులను జయింపఁగలిగిన స్వబుద్ధివిశేషముచేత సరస్వతిని సంతసపఱచుచు, సర్వదోషములను పరిహరించి పరతత్త్వమందె యభిలాష గలిగి పరమపదమునకు పరమభూషణమువలె నున్న యారామానుజమునులు—లేక యా పరమపదనాథుఁడు ఎప్పటికిని సర్వోత్కృష్టులుగా నున్నవారు.

మ. ఖలగాథల్విని వానిగెల్వ నవనిం గాంక్షించి యక్షీణవా
క్కులవాగ్దేవియు మోదమొందఁ దిశలన్ ఘోషించి దోషచ్ఛటల్
తొలఁగంజేసి, పరత్వతత్త్వముల సంతోషించు రామానుజ
చ్ఛలవైకుంఠుఁ డకుంఠతేజుఁ డితఁ డుర్విన్ సామాన్యసన్మాన్యుఁడే?

టీ. గాథలు=పురాణములు, అవనిన్=భూమియందు, కాంక్షించి = కోరి, వాగ్దేవి=సరస్వతి, దోషచ్ఛటల్ = దోషసమూహములను, పరత్వతత్త్వములన్=పరత్వవిషయమైన తత్త్వములచేత, రామానుజచ్ఛలవైకుంఠుఁడు = శ్రీరామానుజులనెడి వ్యాజముతోడి శ్రీవైకుంఠనాథుఁడు, అకుంఠతేజుఁడు=సంపూర్ణప్రభావుఁడు.

గ॥ ఆకర్ణయ తావదేతదీయానాం పవిత్రతమం చరిత్రం॥ 370

అ. ఏతదీయానాం = వీరిసంబంధులయొక్క, పవిత్రతమం = అతిపవిత్రమైన, చరిత్రం=చారిత్రమును, ఆకర్ణయ తావత్=వినుమా?

వ. మఱియు నితనిమతావలంబులపవిత్రతమం బగుచరిత్రంబును వినుమ?

శ్రీమద్రామానుజీయులవర్ణనము.

వృ॥ కతిచి దలసాః కర్మాయాసాద్విహాయ వినిశ్చలా
స్తదపి భగవద్భక్తి స్తేషాం ధునోతి భవవ్యథాం
శ్రమసహజనైకార్తైర్మృగాణాం వినైవహిలంఘనై
ర్జ్వరనిరసనాయాలం వీర్యోత్తరం పరమౌషధమ్. 371

అ. అలసాః=మందబుద్ధులు, కతిచిత్ = కొందరు, ఆయాసాత్=ఆయాసమువల్ల, కర్మ=నిత్యనైమిత్తికరూపకర్మను, విహాయ=విడిచి, వినిశ్చలాః = చలింపనివారైరి, తదపి=అయినను, తేషాం=వారికి, భగవద్భక్తిః=భగవంతుని విషయమైనభక్తి, భవవ్యథాం=సంసారదుఃఖమును, ధునోతి=పోఁగొట్టుచున్నది; శ్రమసహ-జన-ఏకార్తైః = క్షుధాదిశ్రమలోర్చువారైన - జనులయొక్క ముఖ్యార్హములయిన, లంఘనైః=లంకణములతో, వినైవ=లేకయే, నృణాం=మనుష్యులకు, జ్వరనిరసనాయ = జ్వరమునుపోఁగొట్టుటకై, వీర్యోత్తరం=బలిమికిప్రధానమైన, పరమౌషధం=మంచిఔషధము, అలంహి=సమర్థమేకదా?

తా. తనవ్యాధిశ్రమలను పోఁగొట్టుకొనుటకై లంకణాదులు చేయకపోయినను, ఆవ్యాధులు పోఁగొట్టుకొనుటకై గొప్పయౌషధమును తీసికొనునట్లుగా, కొందఱు బుద్ధిహీనులు తమనిత్యనైమిత్తికకర్మలను చేయకమానుకొన్నను, తాము చేయు భగవద్విషయికభక్తివలననే భవరోగములు దొలఁగించుకొనుచున్నారు.

తే. నిత్యనైమిత్తికక్రియ ల్విడిచి పతుల
భక్తిభరమది హరి యది పాఁచువెతల

లంకణముచేయకయ చేయుఁ లగువు ప్రజకు
జ్వరభరంబు నమోఘ మౌషధవరంబు.

కించ—మఱియు:—

వృ॥ రహస్యవ్యాఖ్యానై ర్రఘువరచరిత్రానుకథనై
స్త్రయీసధ్రీచీనాం వకుళధరవాచాం ప్రవచనైః
అమీ భాష్యాఖ్యానై ర్హరిచరణకైంకర్యవిధిభిః
ప్రణామైశ్చార్యాణాం క్షణమివ నయంత్యత్ర దివసాన్ ॥372

అ. రహస్యవ్యాఖ్యానైః=రహస్యత్రయాదివ్యాఖ్యానములతోను, రఘువర చరిత్రానుకథనైః=రామాయణాదిపఠనములతోను, త్రయీసధ్రీచీనాం=వేద సమానములయిన, వకులధరవాచాం=ప్రబంధవాక్యములయొక్క, ప్రవచనైః=అనుసంధానములతోను, భాష్య-ఆఖ్యానైః = భాష్యమును ప్రవచించుటలచేతను, హరిచరణకైంకర్యవిధిభిః= భగవత్పాదకైంకర్యకార్యములతోను, ఆర్యాణాం ప్రణామైశ్చ= పెద్దలకు చేయు ప్రణామములతోను, అమీ = ఈరామానుజమతస్థులు, అత్ర= ఈలోకమందు, దివసాన్ =దినములను, క్షణం+ఇవ=నిమిషమాత్రమువలె, నయంతి=కడపుచున్నారు.

తా. ఈలోకమందు ఈరామానుజమతస్థులు భగవద్విషయికప్రణవనమః పదనారాయణపదరహస్యత్రయాదులతోను ద్వయార్థప్రతిపాదక శ్రీమద్రామాయణాదులతోను వేదతుల్యములయిన ఆళ్వారులప్రబంధములతోను శ్రీమద్రామానుజభాష్యాదులతోను, మఱి భగవత్కైంకర్యములతోను ఈమతస్థులలో పెద్దలకు చేయుప్రణామములతోను ఎంతకాలమునైన ఒకక్షణమువలె జరుపుకొనుచున్నారు.

సీ. అష్టాదశరహస్యశిష్టానుమతముఖ్య
సద్వ్యాఖ్య లెప్పుడుఁ జదువు తమకు
సద్వయద్వయబోధకామేయరామాయ
ణమె యెప్డుఁ బారాయణంబు తమకు

వేదవేదాంతని వేదకవకుళభృ
ద్వచనప్రవచనంబె వరము తమకు
రామానుజీయంబె పారమార్థికం బని
భాష్యంబె వేమాఱుఁ బఠన తమకు

తే. హరిచరణసరసీరుహ పరిచరణము
నార్యవర్యాగ్రగణ్యప్రపన్న మాచరణము
నిత్యమును కృత్యములు తమ కత్యవశ్య
మిట్లు దిన మొకక్షణముగ నెపుడుఁ గాంత్రు.

టీ. అష్టాదశరహస్యములు = ముముక్షుపడి యాదృచ్ఛికపడి మొదలైనవి; అద్వయద్వయబోధకఅమేయ=అసమానమైన ద్వయార్థమును బోధించెడిదురూహమైన, పరిచరణము=పరిచర్య.

గ॥ (పునఃక్షణమనుధ్యాయన్ శ్లాఘం) అన్యదాస్తాంనామ, తామేవకామమన్యోన్యం కలహాయమానానాం నానావిధానాం శ్రుతీనా మవిరోధసాధనేన సాధుభావం ప్రకటయంతీ మఖిల గుణాభిరామాం రామానుజసరస్వతీ మభినందామి-ప్రసిద్ధంహి " సంధి మిచ్ఛంతి సాధవః " ఇతి॥ 373

వ. (క్షణ మనుధ్యానించి శ్లాఘించియు) మఱియుండనీయుండది యెందుకుఁ దా మొండొండును గలహించుచుండు వివిధవేదతండంబులకు నవిరోధంబున సాధనంబునను " సంధిమిచ్ఛంతిసాధవః=సాధువులు సంధిని గోరుచున్నారు". అని సాధుభావంబె ప్రకటించుచు సకలసద్గుణాభిరామ మయినయారామానుజసూక్తిధోరణి యసాధారణియనియభినందించుచున్నాను.

పశ్య—చూడు:—

వృ॥నిత్యంహేయగుణావధూననపరా నైర్గుణ్యవాదా శ్రుతౌ

ముఖ్యార్థా స్సగుణోక్తయ శ్శుభగుణప్రఖ్యాపనాద్బ్రహ్మణః
అద్వైతశ్రుతయో విశిష్టవిషయా నిష్కృష్టరూపాశ్రయా
భేదోక్తి స్తదిహాఖిల శ్రుతిహితం రామానుజీయం మతమ్॥

అ. శ్రుతౌ=వేదమందు, నిత్యం=ఎప్పటికిని, బ్రహ్మణః = బ్రహ్మయొక్క, నైర్గుణ్యవాదాః = నిర్గుణత్వమును గురించిన వాదములు, హేయగుణఅపఘాతన పరాః=విడిచిపెట్టఁదగిన గుణములను ఎగురఁగొట్టుటయందు ఆసక్తిగలదియు; సగుణోక్తయః=సగుణత్వమును గురించిన వచనములు, బ్రహ్మణః=బ్రహ్మయొక్క, శుభగుణప్రఖ్యాపనాత్ =సుగుణములను ప్రబలపఱచుటవలన, ముఖ్యార్థాః=ముఖ్యమైన అర్థముగలవియు; అద్వైతశ్రుతయః=అద్వైతవిషయవేదములు, విశిష్టవిషయాః=విశేషించినవిషయము గలవియు; భేదోక్తిః=భేదమును తెలుపుమాట, తత్ =అది, ఇహ=ఇక్కడ, నిష్కృష్టరూపాశ్రయా = నిష్కర్ష చేయఁబడిన స్వరూపమునకు స్థానమైనదియు, అఖిలశ్రుతిహితం=సకలవేదవిహితమైనదియౌ, రామానుజీయం=ఈరామానుజసంబంధమైన, మతం=మతము.

తా. ఎప్పటికిని పరబ్రహ్మవిషయమై "అనాదిమధ్యాంతవిహీనమేకమజరం।వీతశోకమజరంబ్రహ్మ" ఇత్యాదిశ్రుతులచేత హేయగుణరహితముఅని నిర్గుణవాదములును, "సర్వతఃపాణిపాదంతత్ । సహస్రశీర్షాపురుషః" ఇత్యాది శ్రుతులచేత సద్గుణసహితము అని సగుణవాదములును, "తత్వమసి । అహం బ్రహ్మాస్మి" ఇత్యాదిశ్రుతులచేత జీవబ్రహ్మలయైక్యవాదములును, ఈశ్వరుఁడు సూక్ష్మచిదచిద్విశిష్టుఁడనియు, జీవుఁడు స్థూలచిదచిద్విశిష్టుఁడనియు అభేదవాదములును, ఈజీవేశ్వరులు ఇట్లుకాక అరూపులేఅని భేదవాదములునుండియు, ఈరామానుజీయమైన విశిష్టాద్వైతమతము విరుద్ధముకాక సకలశ్రుతివిహితమై యున్నయది.

సీ. శ్రుతిపథంబునను విశ్రుతవిధంబుగను ని
ర్గుణవాద మగు హేయగుణపరంబు
సగుణవాదము బ్రహ్మసుగుణబోధపరంబు
ముఖ్యార్థమనియు నభిఖ్య యగును

వివిధవిధాద్వైతకవిశ్రుతశ్రుతు లవ్వి
యవిశిష్టవిషయకమాస్థ నగును
భేదోక్తి యెవ్వానికిమీఁదఁ దన్నిష్కృష్ట
రూపాశ్రయంబు నికరూఢి నగును

తే. కనుక సకలశ్రుతిహితముకగను నవికల
మతుల, రామానుజీయమే కమహిని మహిత
మతము నిఖిలార్యసమ్మత కమగుట దీని
కన్న సన్నుతమతమే జకగానఁ గాన.

దం. వేదమార్గములోను ప్రసిద్ధవిధముగాను బ్రహ్మ గుణరహితుఁడు అనువాదము హేయగుణములకు విషయుఁడగును. సుగుణసహితుఁడు అనువాదము ప్రఖ్యాతితో ముఖ్యార్థకమై సద్గుణవిషయుఁడు అగును. జీవేశ్వరులకు అభేదమును జెప్పెడి అనేకవిధములైన అద్వైతమంపలి ప్రసిద్ధములగు ఆవేదములు పుట్టుదలతో (చిదచిద్విశిష్టజీవేశ్వరులుఅని) అవిశిష్టాద్వైతవిషయము లగును. వానివిషయమై అట్లు భేదముచెప్పుటపైఁగ విశేషణశూన్యముగా నిష్కర్షింపఁబడిన స్వరూపమునకు జీవేశ్వరులు ప్రసిద్ధిగా ఆశ్రయులగుదురు. కాఁబట్టి ఆ రామానుజీయమతమే సమస్తవేదవిహితముగాను, చెడిపోవని మతముగాను, భూలోకములో పూజ్యమైనదిగాను, సరిలేనిదిగాను, సకలసజ్జనులకు సమ్మతమైనదిగాను అగుటచేత దీనికంటె కొనియాడఁదగినమతమును ఏజగానను గానను.

కృశానుః:—

గ॥ అవితథ మేత దథాపి య ఇమే సంచరంత్యాచార్యపురుషస
మాఖ్యాతా ఏతన్మతాభినివిష్టా శ్శిష్టాస్తేషా మేషారీతి ర్నరో
చతేవివేచకేభ్యః॥ 375

కృశానుఁడు:—

వ. అది యథార్థమెయయిన, నితనిమతాభినివిష్టులు శిష్టులని కొం

ద ఆచార్యపురుషు లనుపేర నూరఁదిరుగుచున్నారు. వారి యీరీతి యేవివేచకులకును అరోచకము కాకపోదు.

పశ్యతావత్ — చూడుమది:—

స్ర॥ హత్వామార్గే ద్విజాదీ నఖిల మపి ధనం హంత? హృత్వాఽ
తిదృప్తాః। దుర్వృత్తా స్తస్కరా యే వనగిరినిలయా యేచనీ
చా ఇహాన్యే। కృత్వా చక్రాంక మేషాం ఝటితి విదధతః కించ
మంత్రోపదేశం। తద్దత్తైరేవ విత్తైర్దధతి తనుమమీ వంశ
పారంపరీతః॥ 376

అ. వనగిరినిలయాః = అరణ్యపర్వతములు స్థానముగాఁగలు, యేతస్కరాః= ఏదొంగలు, ద్విజాదీన్ =బ్రాహ్మణాదులను, మార్గే=త్రోవలో, హత్వా=కొట్టి, అఖిలమపిధనం=సకలధనమునున్, హృత్వా=అపహరించి, అతిదృప్తాః=మిక్కిలి గర్వించినవారై, దుర్వృత్తాః=చెడునడవడికలుగలవారో, యేఅన్యేచ=ఏఇతరులును, నీచాః=కులహీనులో, ఇహ=ఇక్కడ, హంత=అయ్యో! ఏషాం=వీరికి, ఝటితి=త్వరగా, చక్రాంకం=చక్రాంకనమును, కృత్వా = చేసి, కించ=మఱియు, మంత్రోపదేశం=మంత్రోపదేశమును, విదధతః=చేయువారైన, అమీ= ఈరామానుజమతాచార్యపురుషులు, తద్దత్తైః=ఆదొంగలచేత నీయఁబడిన, విత్తైరేవ=ధనములచేతనే; తనుం=తమశరీరమును, వంశపారంపరీతః = వంశపారంపర్యముతో, దధతి=ధరించుచున్నారు.

తా. అడవులలోను కొండలలోను వసియించు దొంగకిరాతులు మార్గములో బ్రాహ్మణాదులనుకొట్టి వారివలన సకలధనము నపహరించి గర్వించి దుర్వర్తను లయినను, వారికి యోచింపక చక్రాంకనముచేసి మంత్ర ముపదేశించెడి యీ రామానుజమతస్థులయిన యాచార్యపురుషులు వారిచేనె యీయఁబడినధనములు దీసికొని తమపారంపర్యముగా శరీరపోషణము జరిపించుకొనుచున్నారు.

ఉ. దారులు కాచి దోఁచి పలుకోదారులఁ జోరుల తెచ్చియిచ్చునా
పాతులసొమ్ము లమ్మియి నకోపారముతీయుచుఁబొట్టపోసికో

వారికిఁ జక్రదానము నొవారికి మంత్రముఖోపదేశముఁ
జేరిచి చేయుచుంద్రు మదిఁ జేడ్పడిశోడ్పడి వీరువారునై

కించ — మఱియు:—

వృ॥ జారాన్ చోరాన్ కిరాతాన్ జనపదమథనాన్ రాజపాశాన్
మహీశాన్ । శిష్యాన్ కృత్వాతిమత్తాః శ్రుతినయవిధురా
శ్శ్రోత్రియై ర్బ్రహ్మనిష్ఠైః । సాకం నో భుంజతేఽమీ నసకృ
దపివినతిం కుర్వతేఽగ్రే న తేషాం । సంకేతేనైవ సిద్ధం తదిద
మవిదుషాం శ్లాఘ్య మాచార్యపుంస్త్వమ్॥ 377

అ. అమీ=ఈఆచార్యపురుషులు, జారాన్=విటులను, చోరాన్=దొంగలను, కిరాతాన్=వేఁటవాండ్రను, జనపదమథనాన్=దేశనాశకులై, రాజపాశాన్=రాజాధము లయిన, మహీశాన్ చ=రాజులనున్, శిష్యాన్=శిష్యులనుగా, కృత్వా=చేసి, అతిమత్తాః = మిక్కిలి గర్వించినవారై, శ్రుతినయవిధురాః=వేదనీతులకు దూరులై, బ్రహ్మనిష్ఠైః = బ్రహ్మజ్ఞాననిష్ఠులయిన, శ్రోత్రియైస్సాకం=వైదికులతోఁ గూడ, నో భుంజతే = భుజింపరు. తేషాం=వారియొక్క, అగ్రే=ఎదుట, వినతిం=ప్రణామమును, సకృదపి=ఒకప్పుడైన, న కుర్వతే=చేయరు. తత్-ఇదం=ఆయిది, అవిదుషాం = అపండితులయిన వీరియొక్క, శ్లాఘ్యం=శ్లాఘ్యనీయమయిన, ఆచార్యపుంస్త్వం=ఆచార్యపురుషత్వము, సంకేతేనైవ=తమసంకేతముచేతనే, సిద్ధం=సిద్ధమయినది.

తా. ఈరామానుజీయమతస్థులైనయాచార్యపురుషులును ఆజారచోరకిరాతులనున్ దేశధ్వంసకులైన అధమరాజులనున్ శిష్యులనుగాఁ జేసికొని, గర్వితులై వేదమార్గములను విడిచి, బ్రహ్మజ్ఞానులయిన వైదికులతోఁ గూడనైన భుజింపరుగాని; నమస్కారమునైనఁ జేయరు. ఇట్టియాచార్యపురుషత్వము అజ్ఞులైనవీరిసంకేతసిద్ధమే కాని శ్లాఘ్యము కాదు.

తే. జారచోరకిరాతులఁ జనపదఘ్న
రాజపాశమహీశులఁ దరహిని శిష్యు

లనుగఁ జేకొంచు శ్రోత్రియులకు సముడు
మునను నొకసారియైనను శ్రద్ధతోఁ జేసి
భోజనము చేయ రాచార్యపురుషు లఁట !

గ॥ అహో! మహానయ మభిజనవిద్యావృత్తిసంపన్నా నామస్యే
షా మప్యనిర్గ్రస్య వ్యామోహః॥ 378

వ. ఆహా! ఈమహావ్యామోహము! అభిజనాభిరతియు, అనవద్య
విద్యయు సమృద్ధములుగాఁ గలవారికినహితమనివారితము.

వృ॥ ఆచారస్య దవీయసాం ధనతృషా మజ్ఞాతవేదాధ్వనాం
కామాతంకకలంకపంకిలహృదాం కేషాంచి దేషా మమీ
శుద్ధాచారజుషో జితేంద్రియతయా శ్రేష్ఠాస్స్వయంసూరయ
శ్శిష్యత్వం యదుశంతి తత్కిలకలేస్సామ్రాజ్యమత్రోర్జితమ్॥

అ. స్వయం=తాము, శుద్ధాచారజుషః = శుద్ధమైనయాచారమును జెందిన
వారై, జితేంద్రియతయా = జితేంద్రియులగుటచేత, శ్రేష్ఠాః=శ్రేష్ఠులయిన,
అమీ=ఈ, సూరయః=పండితులు, ఆచారస్య=ఆచారమునకు, దవీయసాం=
అతిదూరులై, ధనతృషాం = ద్రవ్యాశగలవారై, కామ-ఆతంక-కలంక-పం
కిల-హృదాం = మన్మథునివలని - విరోధమనెడు-మాలిన్యముచేత-కలుషమైన-
మనస్సుగలవారై, అజ్ఞాత-వేద-అధ్వనాం = తెలిసికొనని-వేదములయొక్క-
మార్గముగలవారైన, ఏషాం=ఈ, కేషాంచిత్ = కొందఱియొక్క, శిష్యత్వం
యత్=ఏశిష్యత్వమును, ఉశంతి=కోరుచున్నారో, తత్=అది, అత్ర=ఇక్క
డ, కలేః=కలిపురుషునియొక్క, ఊర్జితం=బలిష్ఠమైన, సామ్రాజ్యంకిల = ప్రభు
త్వముకదా?

తా. సదాచారసంపన్నులై జితేంద్రియులైన జ్ఞానులు కూడ ఆచారదూరు
లయి అర్థాశగలిగి వేదవిహితమార్గము తెలియక మన్మథవికారములచేత కలు
షితమనస్కులయిన ఈయాచార్యపురుషులకు శిష్యులగుట కలిపురుషునిప్రభు
త్వమే కదా?

సీ. ఆచారసాంద్రులు నగుజితేంద్రియులును
నఖిలాగమజ్ఞులు నయినవార
లాచారదూరు లర్థాశావిహారులు
నవిదితాగమసారు లగుచు మఱియు
మారవికారము ల్లారక మది తాఱు
మాఱైనవారి కేమఱియు మఱియు
వారె తాఱైనను దారుగా శిష్యత్వ
మూరఁగా సారికే కోరికొనుచు

ఆ. నడుగు నడుఁగు లొత్తి యడఁకువ గాన్పింతు
రగుట నిచట నకట! యకటవికట
మయిన కలికిఁ గలుగు నలఘుసామ్రాజ్యంబు
పగటు వెగటు నగుచుఁ బ్రకట మయ్యె.

అపిచ—మఱియు:—

వృ॥ స్వయంతరితు మక్షమః కి మపరా నసౌ తారయేత్
ఇతి స్వయ మచింతయ న్నగణయన్ ధనానాం వ్యయమ్
జడం గురు రితిభ్రమన్ శ్రయతి పుస్తకాడంబరై
ర్బహూపకరణాన్వితై ర్బహుల దేవతావిగ్రహైః॥ 380

ఆ. అసౌ=ఈయాచార్యపురుషుఁడు, స్వయం=తాను, తరితుం=ఉత్తరించుటకు, అక్షమః=అశక్తుఁడు, అపరాన్=ఇతరులను, తారయేత్కిం=తరింపఁజేయుచున్నాఁడా? ఇతి=అని, స్వయం=తాను, అచింతయన్=ఆలోచింపనివాఁడై, ధనానాంవ్యయం=ద్రవ్యములవెచ్చమున్, అగణయన్=ఎంచనివాఁడై, జడం=అజ్ఞాని, పుస్తకాడంబరైః=పుస్తకముల ఆటోపముచేతను, బహు-ఉపకరణ-అన్వితైః = అనేకములైన-సాధనములతో-కూడుకొన్న, బహులదేవతావిగ్రహైః=అనేకములైన దేవతాప్రతిమలచేతను, గురురితి = ఆచార్యుఁడని, భ్రమన్=భ్రమించువాఁడై, శ్రయతి=ఆశ్రయించుచున్నాఁడు.

తా. ఈయాచార్యపురుషుఁడు తాను తన్నుతరింపఁజేసికొనలేనివాఁడైనను, ఇతరులనెట్లు తరింపఁజేయువాఁడగును ? అని యితరుఁడు నెంచక, ధనవ్యయము నుం దలంపక, వేదాంతాదిగ్రంథాములయు, అర్ఘ్యపాద్యాది పాత్రాదులయు, రామకృష్ణాది దేవతావిగ్రహములయు నాడంబరములను జూచి మహాచార్యపురుషుఁడని భ్రమించుకొంచునే ఆశ్రయించుచున్నాఁడు.

పృథ్వి. తరించుకొనలేఁడుతన్నెటులు ? తాఁ దరించుం బరుల్
వరించుజనుఁ డుల్ జనుల్ గురుని ? వచ్యుఁడంచుం జెడుల్
మఱీధనముపోవిడుల్ మది భ్రమల్ వఱీపుస్తకో
త్కరంబు బహువిగ్రహంబులు సతంబు వీక్షింపుచున్.

టి. వరించుల్=కోరును, ఉత్కరంబు=సమూహము, సతంబు=సంతతము.

అపిచ—మఱియు:—

వృ॥ అమలమతిషు లోకే జాగరూకే ష్వనేకే
ష్వపి నిజగురువంశోత్పత్తి మేవావలోక్య
విగతశుభచరిత్రం వేదశాస్త్రానభిజ్ఞం
కమపి గురు రితీమే కష్ట మారాధయంతి॥ 381

అ. ఇమే=వీరు, అమలమతిషు = నిర్మలచిత్తులు, అనేకేషు = అనేకులు, లోకే=లోకమందు, జాగరూకేష్వపి = జాగ్రత్తగలవారైయుండియు, నిజ-గురు-వంశ-ఉత్పత్తిం-ఏవ = తమవారి-గురువుల - వంశమందలి-జన్మమునే, అవలోక్య=చూచి, విగతశుభచరిత్రం=విడిచివేసిన మంచినడవడి కలవాఁడును, వేదశాస్త్రిఅనభిజ్ఞం=వేదశాస్త్రిములు తెలియనివాఁడునైన, కం-అపి=ఒకానొకని, గురుః-ఇతి=ఆచార్యుఁడు అని, ఆరాధయంతి=పూజించుచున్నారు. కష్టం=అయ్యో!

తా. లోకములో పరిశుద్ధబుద్ధులై అనేకులుండఁగా, తమపూర్వులకును ఆచార్యులైన వారివంశమందే జన్మించినవారు అని వేదశాస్త్రిములు దెలియక మంచి నడవడికయే లేక యుండునెవనినైన నొకని తమ కాచార్యునిఁగాఁ జేసికొని పూజించుకొందురే? ఏమిది యన్యాయ్యము ?

తే. లోకమున మనగురువు లనేకు లుండఁ
దనగురుపరంపరను జాతుకొని ననధీతు
నైనఁ జేకొని కొనియాడుఁ గాని యనయ
మితరు నొకనాఁడు నేని సత్కృతిన గొనఁడు.

గ॥ అపరమపి కలే రాకర్ణయ చమత్కారమ్॥ 382

వ. మఱొకటి కలికిఁ గలుగుచమత్కారకారితను వినుము.

వృ॥ సమ్యక్శిష్యజనం పరీక్ష్య బహుభి స్సంవత్సరై రుత్సుకం
శుశ్రూషాభి రుపాదిశన్ ప్రముదితాః పూర్వే భువీతి శ్రుతమ్
ఆరాధ్యేష్టసమర్పణై రవినతా నాచార్య ఏవాదరాత్
అబ్దై ర్భూరితమైః ప్రసహ్య లభతే శిష్యాన్ క్రమేణాధునా॥

అ. పూర్వే=పూర్వికులు, భువి=ఈభూమియందు, ఉత్సుకం=ఉత్సాహపడుచున్న, శిష్యజనం=శిష్యసమూహమును, బహుభిస్సంవత్సరైః=అనేక సంవత్సరములతో, శుశ్రూషాభిః=శుశ్రూషలచేత, సమ్యక్=చక్కఁగా, పరీక్ష్య=పరీక్షించి, ప్రముదితాః=సంతోషించినవారై, ఉపాదిశన్ = ఉపదేశించిరి ; ఇతి=అని, శ్రుతం=వినఁబడినది. అధునా=ఇప్పుడు, ఆచార్య ఏవ=ఆచార్యుఁడే, అవినతాన్=వినయమే లేనివారిని, భూరితమైః అబ్దైః=బహుసంవత్సరములతో, ఆదరాత్=ఆదరముతో, ఇష్టసమర్పణైః = ఇష్టపదార్థము లిచ్చుటలతో, ఆరాధ్య=తృప్తిపఱచి, క్రమేణ=క్రమక్రమముతో, ప్రసహ్య=బలాత్కరించి, శిష్యాన్=శిష్యులనఁగా; లభతే=పొందుచున్నాఁడు.

తా. ముందటి యాచార్యపురుషులు తమప్రయత్నముతో కనిపెట్టుకొని చాలాకాలము శుశ్రూషలుచేయుచుండువారిని పరీక్షించి శిష్యులనుగాఁ జేసికొని యుపదేశము చేయుచుందురు అని వినుచున్నాముగాని, ఇప్పు డిప్పటి యాచార్యపురుషులు వినయమైనఁ గనుపఱచనివారిని చాలఁగాలము ఆదరము కనఁబఱచి, వారికిష్టమైన భోజనపదార్థము లిచ్చియిచ్చి తృప్తిపఱచి బలాత్కారముగ శిష్యులనుగాఁ జేసికొనుచున్నవారు.

చ. ఛలమున నేండ్లకొద్దిఁ గని కొ చర్యలఁ దత్పరిచర్యలన్ గురుల్
తొలుతను శిష్యకోటికిఁ బృథుప్రథతో నుపదేష్ట లౌదు, రిం
దుల నిపుడిప్పు డీగురులు కొదుప్పటి నిప్పటియప్పడంబు నేఁ
డులకొలఁదిచ్చి నచ్చికలకొదూష్యులశిష్యులఁ జేసికొం(దుసూ?

టి. ఛలమునన్ = వ్యాజముతో, చర్యలన్ = ప్రచారములతో, పృథుప్రథతో = అతిప్రశస్తితో.

విశ్వావసుః—విశ్వావసువు:—

క॥ మందమనీష! మహాపురుషా నేవం మాదుదుషః॥ 384

వ. ఓమందబుద్ధీ! మహాపురుషుల నిటుల దూషింపకుము?

వృ॥ భవ జలధి నిమజ్జత్సజ్జనోజ్జీవనార్థం
జగతి మహతి వంశే జాతవంతో మహాంతః
ప్రపదన ధన కృష్టాః పంచసంస్కారదానాత్
కతి న కృతిన ఏతే జ్ఞానహీనాన్ పునంతి॥ 385

అ. భవజలధి-నిమజ్జత్-సజ్జన-ఉజ్జీవనార్థం = సంసారసముద్రమందు-మునుఁగుచున్నవారిని సజ్జనులనుగా ఉజ్జీవింపఁజేయుటకై, జగతి = లోకములో, మహతివంశే = గొప్పకులమందు, జాతవంతః = పుట్టినవారై, మహాంతః = గొప్పవారై, కృతినః = సుకృతాత్ములైన, ఏతే = ఈయాచార్యపురుషులు, ప్రపదన-ధన-కృష్టాః = ప్రపత్తియనెడి-ధనముచేత-ఆకర్షింపఁబడినవారై, కతి = ఎందఱను, జ్ఞానహీనాన్ = జ్ఞానహీనులైనవారిని, పంచసంస్కారదానాత్ = పంచసంస్కారములు కలుగనిచ్చుటచేత, నపునంతి = పావనపఱుపరు?

తా. సంసారములో పడి చెడువారిని సత్పురుషులనుగా ఉత్తరింపఁజేయుటకై ఉత్తమవంశోద్భవులైన యీయాచార్యపురుషులు వారివారి శరణాగతిని తమవాత్సల్యముతో అంగీకరించి వారిని పంచసంస్కారములచేత పవిత్రపఱచుచున్నారు.(తాపః పుండ్ర స్తథానామ మంత్రో యాగశ్చ పంచమః॥ అనిపంచసంస్కారములు) (ఇది 354 మొదలైన శ్లోకాల దూషణమునకు ఉద్ధారకము.)

సీ. సంసృతిసంద్రంబు సంతరింపఁగ లేక
క్రిందుమీఁదుగఁ బడి యుండె ద్రుందు
నజ్ఞజనమును నుజ్జీవనము చేయ
నిజ్జగంబున దంభ ముజ్జగించి
యభిజనంబును గల్గి యనుభావమును గల్గి
ధన్యాత్ము లగుచు సన్మాన్యు లగుచు
ననివార్యులై నట్టి యాచార్యులే యిట్టి
పుట్టంధువులయట్లు పుణ్యహీను

ఆ. లౌచు జ్ఞానహీను లైనవారలఁ గొని
వారిచేయుశరణ భూరిధన ను
టంచు నెంచుకొంచుఁ బంచసంస్కారంబుఁ
జేసి వారి శుచులఁ జేయుచుంద్రు.

టి. ద్రుందు=నశించునట్టి, అజ్ఞజనమును = అట్టి జనసమూహమును, ఉజ్జగించి=విడిచి, అభిజనంబును=ఆభిజాత్యము, అనుభావము=ప్రభావము, అనివార్యులు=వారింపశక్యము కానివారు, పుట్టంధువులు=పుట్టు గ్రుడ్డివారు.

కించ—మఱియు:—

వృ॥ ఆచార్యాః పురుషా మహత్తరకులే ష్వబ్జాక్షదాస్యోజ్జ్వలా
నావ స్సంసృతి వారిధేః పరమమీ నావాతరిష్యన్యది
అప్రాప్తాచ్యుతదాస్యవృత్తయ ఇహావిజ్ఞాతమంత్రోత్తమా
స్సర్వే తర్హి కలౌ వత ప్తేనవ్రా హంతాపతిష్య న్నధః॥386

అ. సంసృతివారిధేః=సంసారసముద్రమునకు, నావః = ఓడలవంటివారై, పరం=మిక్కిలి. అబ్జాక్ష-దాస్య-ఉజ్జ్వలాః = ఆవిష్ణువుయొక్క-దాసకృత్యములచేత-ప్రకాశించువారైన, అమీ=ఈ, ఆచార్యాః = ఆచార్యపురుషులు, మహత్తరకులేషు=మిక్కిలి గొప్పవంశములందు, న అవతరిష్యన్ యది=అవతరిం

పకపోయిరయిరేని, ఇహ=ఈలోకమందు, కలౌ=ఈకలియుగములో, సర్వే=అందఱును, అప్రాప్తాచ్యుతదాస్యవృత్తయః=పొందఁబడని విష్ణువిషయకదాస్యమే వృత్తిగాఁగలవారుగాను, అవిజ్ఞాతమంత్రోత్తమాః=తెలియఁబడని ఉత్తమమంత్రము కలవారుగాను, అతప్తతనవశ్చ=పంచసంస్కారములేని శరీరము కలవారుగాను అగుచు, అధః=అధోలోకమున, అపతిష్యన్=పడఁగలరు, హంత=అయ్యో!

తా. సంసారసముద్రము దాఁటి, విష్ణుపరిచర్యాపరతంత్రులైన యీయాచార్యపురుషులు మహోత్తమవంశోద్భవులు కానియెడల, ఈకలియుగములో స్వామికైంకర్యములేక, మంత్రానుసంధానములేక, పంచసంస్కారమైన లేక అధోలోకప్రాప్తులగుదురు.

శా. వీరాచార్యులు నుత్తమాన్వయులు నకోవిష్ణ్వాజ్ఞవలద్దాస్యమే
ధారాసారముగాఁ గలారు మఱియుం గ్రదారే భవాంభోధికిం
పారంబౌరము చేర్చువారు, మహి నాకోహా! వీరె లేరేన్నరుల్
గారే? నారకు లీకలిం గలితచక్రప్రాంకణంబుల్ మఱీ
సారం బౌమనురాజముల్ హరిసమర్చాతేజముల్ గానకే.

టి. నారకులు=నరకలోకసంబంధము కలవారు, కలిత చక్రప్రాంకణంబు=కూడుకొన్న చక్రాంకనము, మనురాజము=మంత్రరాజము, సమర్చాతేజము=అర్చనప్రభావము. (పంచపాదిశార్దూలము)

వృ॥ తాపాదిభి స్సపాపాం జనతాం పునతాం మహాత్మనా మేషామ్
దోష శ్చేదేవ సమో దుష్టాః పునతోపి గంగాపూరస్య॥387

అ. సపాపాం=పాపసహితమైన, జనతాం=జనసమూహమును, తాపాదిభిః=తాపాది పంచసంస్కారములచేత, పునతాం=పవిత్రపఱుచుచున్న, మహాత్మనాం=మహాత్ములగు, ఏషాం=ఈయాచార్యపురుషులకు, దోషశ్చేత్=దోషముయ్యేని, ఏషః=ఇది, దుష్టాః అపి=దోషయుక్తులనుగూడ, పునతః=పావనముచేయుచున్న, గంగాపూరస్య=గంగానదీ ప్రవాహమునకు, సమః=సాటి.

తా. పాపకృత్యములే ప్రధానమైయుండు కిరాతతస్కరులకుఁ గూడ, పంచసంస్కారము చేయు నీయాచార్యపురుషులదోషము ఎట్టిదోషములనైన నెంచక పావనము చేయు గంగాప్రవాహముదోషమువంటిది.

ఉ. తాపముఖంబు నెంది పరితాపము నొంది సపాపమా ప్రజకా
దాపముఖంబె పూన్చి పరితాపము మాన్చి యపాపమానటుల్
బాపురె! చేయు నీగురులు సేయనిదోషము గాంగమాపమా
పాపు లపాపు లౌనటుల సేయక చేసెడిదోషమే యగున్.

టీ. గాంగమాపము=గంగాసంబంధమైన జలసమూహము, తాపముఖంబు= తాపత్రయాదిని-తాపాదిపంచసంస్కారమును.

శ్లో|| ఇదం చావబోద్ధవ్యం || 388

వ. ఇదియుఁ దెలియవలయునదియు.

వృ|| సద్వంశప్రభవశ్చరిత్రరహితోపి స్యాదృత్యఏవోత్తమై
స్సాధ్వాచారయుతోపి దుష్కులభవస్సభ్యేషు నాభ్యర్చితః
శాలగ్రామమకృత్రిమం పటుమతిస్సల్లక్షణాయుక్తమ
ప్యాదత్తేనతు లక్షణాఢ్యమపి తంచక్రోజ్జ్వలం కృత్రిమమ్||

అ. చరిత్రరహితోపి = మంచినడవడిలేనివాఁడయ్యును, సద్వంశప్రభవః= మంచివంశమందు పుట్టినవాఁడు, ఉత్తమైః = ఉత్తములచేత, ఆదృత్యఏవ= ఆదరింపఁదగినవాఁడే; సాధ్వాచారయుతోపి=మంచినడవడితోఁ గూడినవాఁడయ్యును, దుష్కులభవః=చెడువంశమందు పుట్టినవాఁడు, సభ్యేషు=సభార్హులలో, న అభ్యర్చితః=పూజింపఁదగినవాఁడు కాఁడు. సల్లక్షణ-అయుక్తమపి=మంచిలక్షణములతోఁ గూడనిదియైనను, అకృత్రిమం = కల్పింపఁబడనిదియైన, శాలగ్రామం=సాలగ్రామశిలను, పటుమతిః=సమర్థమైనబుద్ధిగలవాఁడు, ఆదత్తే=తీసికొనుచున్నాఁడు. లక్షణాఢ్యం = మంచిలక్షణములతోఁ గూడినదై, చక్రోజ్జ్వలమపి = చక్రముతోఁ బ్రకాశించునదియైనను, కృత్రిమంతు= కల్పింపఁబడినదియైన సాలగ్రామమునైన, నఆదత్తే=తీసికొనఁడు.

తా. మంచినడవడిక లేకున్నను, మంచివంశమందుఁ బుట్టినవాఁడు ఉత్తములను ఆసరింపఁదగినవాఁడే. మంచినడవడిక కలవాఁడైనను నీచవంశమందుఁ బుట్టినవాఁడు ఆదరింపఁ దగినవాఁడుకాఁడు. మంచిగుఱుతులు లేకున్నను కల్పింపని సాలగ్రామమును గుణాగుణములను కనిపెట్టునట్టి బుద్ధిశాలి తీసికొనును, అట్టిగుఱుతులు కలిగినను, చక్రము గుఱుతు గలుగ కల్పింపఁబడిన సాలగ్రామమును తీసికొనఁడు.

ఉ. వంశముశ్రేష్ఠమైయశుభశీవర్తనుఁడయ్యు సమాదృతుండెడు
ర్వంశముగల్గువాఁడుశుభశీవర్తనుఁడయ్యుసమాదృతుండొయా
ప్రాంశు సుదర్శనాఖ్య ముగుశీనద్యుతసాలశిలా విఖండ మే
యంశమునందుఁగృత్రిమముశీనాదరణీయమెయన్యమన్య మేగి

టీ. ఆప్రాంశుసుదర్శనాఖ్యము=ఆగొప్పసుదర్శనరేఖతోఁగూడినది, సాలశిలావిఖండము = సాలగ్రామశిలాఖండము, ఏయంశమునందుక్ = ఏభాగమునందును, అన్యము=అట్లు కల్పితముకానిది, అన్యమే=ఆదరణీయమే.

గ॥ సవినయ మంజలిం బద్ధ్వా॥ 390

వ. వినయంబున విరచితాంజలి యై.

వృ॥ శిష్యార్పితేన శుచినా ద్రవిణేన తుష్టా
శ్శిష్టా ముకుందశరణాగతిధర్మనిష్ఠాః
సత్సంప్రదాయనియమప్రయతా స్సదా యే
తేభ్యో నమాంసి కరవై వరవైష్ణవేభ్యః॥ 391

అ. శుచినా=నిర్మలమై, శిష్యార్పితేన=శిష్యులచే నీయఁబడిన, ద్రవిణేన=ధనముచేత, తుష్టాః=సంతోషించినవారై, ముకుంద-శరణాగతిధర్మ-నిష్ఠాః=విష్ణుదేవునివిషయమై ప్రపత్తిధర్మమునందు ఆసక్తిగలవారైన, సదా=ఎప్పుడును, సత్సంప్రదాయ-నియమ-ప్రయతాః=సద్విషయసంప్రదాయమందలి విధులయందు ప్రయత్నపడువారు,యేశిష్టాః=ఏపెద్దలో? తేభ్యః=ఆ,వరవైష్ణవేభ్యః=వైష్ణవశ్రేష్ఠులకు, నమాంసి = నమస్కారములను, కరవై = చేయుచున్నాను.

తా. న్యాయ్యముగా శిష్యు లిచ్చిన ద్రవ్యమునకు సంతోషించి స్వామివిష యమై ప్రపత్తినిష్ఠులై సత్సంప్రదాయనియమములయందు ప్రయత్నపడుచుండు శ్రీవైష్ణవులకు ప్రణామములు చేయుచున్నాఁడను.

క. పరిశుద్ధులు శిష్యు లొసఁగి
పరితుష్టులు శిష్టులు హరిశ్రీపదశరణాయుల్
పరమహితసంప్రదాయు, లె
వరొ ? యవ్వరవైష్ణవులకె శ్రీ వందనశతముల్.

టి. హరిపద-శరణ-అయులు = శ్రీహరిపాదములే-రక్షణము నెడు-శుభావహమైనవిధిగాఁ గలవారు, సంప్రదాయము=సదాచారము.

గ॥ ఇతి విమాన మన్యతః ప్రస్థాపయన్నగ్రతో దృష్ట్వా॥ 392

వ. అని విమానమును మఱియొక్క ప్రక్క కానయించుకొంచు నెదురను గనుఁగొంచు.

తిరువల్లిక్కేణి పార్థసారథి వర్ణనము.

తిరువల్లిక్కేణి- ఇది పాండవకౌరవయుద్ధములో పార్థునకు=అర్జునునకు సారథ్యము చేసి పార్థసారథి అనుపేర శ్రీకృష్ణుఁడు రుక్మిణీదేవితోను ప్రద్యుమ్నానిరుద్ధసాత్యకిబలరాములతోను ఆనందవిమానమునందు వేదవ్యాసమహామునిచే ప్రతిష్ఠింపఁబడి, అర్జునునకును తొండమాన్ చక్రవర్తికిని సుమతిరాజునకును ప్రత్యక్షమై అత్ర్యాదిమహర్షులచే అర్చింపఁబడుచు, తెల్లియసింగరు తేవప్పెరుమాళ్లు మన్నాథులు శ్రీరాములు అనువారిసన్నిధులతోను గూడి, తిరుమళిశై తిరుమంగై పేయాళ్వారులమంగళాశాసనములు కలిగి, ఇంద్రాదితీర్థము లైదింటినడుమ కైరవిణీసరస్సు=అల్లికేణి తీరమున సేవసాయించు దక్షిణబృందారణ్య మనఁబడియెడి క్షేత్రము కలదు.

వృ॥ఏషా కైరవిణీ విశల్యకరణీ దోషాకుగార్తాత్మనాం
ఏతత్రోధసి పార్థసారథిరితి ఖ్యాతస్సమింధే హరిః

యత్పాదాంబుజచుంబినాం సురపతేః కోటీరగారుత్మత
స్తోమానాం తులసీదలప్రకరతో నో వేద భేదం జనః॥ 393

అ. యత్ పాదాంబుజచుంబినాం = ఏపార్థసారథియొక్క పాదపద్మములను అంటుచున్నవైన, సురపతేః = దేవేంద్రునియొక్క, కోటీరగారుత్మతస్తోమానాం = కిరీటమందలి గరుడపచ్చల సమూహములకు, తులసీదళప్రకరతః = తులసీపత్రముల సమూహముతో, భేదం = భేదమును, జనః = జనుఁడు, నో వేద = తెలిసికొనఁడో? సా = అట్టి, ఏషా = ఈ, కైరవిణీ = అల్లికేణి, దోష-ఆశుగ-ఆర్త-ఆత్మనాం = సకలదోషములనెడి-బాణములచేత-బాధింపఁబడిన-మనస్సుగలవారికి, విశల్యకరణీ = బాణపుముక్కలను తీయుమూలికవంటిది; ఏతత్-రోధసి = ఈ-యల్లిక్కేణిగట్టున, పార్థసారథిః ఇతి = పార్థసారథియనెడి, హరిః = విష్ణువు, ఖ్యాతః = ప్రఖ్యాతిగలవాఁడై, సమింధే = ప్రకాశించుచున్నయతఁడు.

తా. ఎతని పాదాంబుజములయందు ప్రణామముఁ జేయుదేవేంద్రుని కిరీటములోని గరుడపచ్చలు ఆపార్థసారథి పాదములందలి తులసీదళము లని సేవించుజను లెంచుకొందురో? అట్టి ఈ అల్లిక్కేణితీరమందు పార్థసారథి అని ప్రసిద్ధమైనవిష్ణువు ప్రకాశించుచున్నతఁడు. కనుక ఈతిరువల్లిక్కేణి బాణముల ములుకులు తీసివేయు మూలికావిశేషమువలె సకలదోషములను పరిహరించునదియైనది.

ఉ. (హీరమణీఘృణిప్రచురహేమతటీకటిఁ) బాపరోపధూ
త్కారవిశల్యసత్కరణిఁ గాంచితె? కైరవిణీ సురేంద్రకో
టీరహరిన్మణిద్యుతి యిదే తులసీదలపుంజరంజితం
బౌ రహి నంచు నెంచుదురు పార్థునిసారథిపాదపద్మమున్.

దం. (రవలకాంతులతో వ్యాపించియున్న బంగారుగట్లు నడుముగాఁ గలదియు) పాపములనెడి బాణాల నెగరఁగొట్టుటయందు విశల్యకరణి యనెడి యౌషధీవిశేషమైనదియునైన యీకైరవిణియనెడితిరువల్లిక్కేణియందు పార్థసారథియొక్క పాదపద్మము ఇదో! దేవేంద్రుని కిరీటమందలి పచ్చలకాంతి

తులసీదళసమూహమువలె మనోహరమైనది అగును అనుచు కోరికతో సేవించు జనము ఎంచుచుండుట చూచితివా? (అలం=ఉత్ప్రేక్షలు).

వృ॥ అత్ర వసంత స్సంతశ్చిరంత నోక్త్యంతచింతనాశ్రాంతాః
ఆతన్వంతం సుచరితమాతన్వంతో విభాంతి శాంతధనాః॥394

అ. అత్ర=ఇక్కడ, వసంతః = వాసముచేయువారైన, సంతః=సత్పురుషులు, చిరంతనోక్త్యంత-చింతనా-అశ్రాంతాః = అనాదివాగంతములయిన వేదాంతములయొక్క-చింతనమందు-బడలికపడనివారై, శాంతధనాః=శాంతరసమేధనముగాగలవారై, ఆతన్వంతం=శరీరాంతమువఱకు, సుచరితం=సత్ప్రవర్తనమును, ఆతన్వంతః=జరుపువారునై, విభాంతి=ప్రకాశించుచున్నారు.

తా. ఈతిరువల్లిక్కేణియందు వసియించువారు వేదాంతములు పరిశ్రమచేయుటయందు శ్రమనుదెలియనివారై పరమశాంతులై తమయావజ్జీవము సత్ప్రవర్తనములోనే యుండువారు.

క. ఇచట వసించెడుసజ్జన
నిచయము నిగమాంతచింత నిరతిన్ నిరతం
బుచితక్రియ బాల్యము నుత
రచియించును దనువుదనుక రమ్యశమంబై

టి. నిచయము=సమూహము, నిగమాంత-చింతన్ = వేదాంతచింతనమందు, నిరతిన్=ఆసక్తితో, ఉచితక్రియన్ = ఉచితముగా, రమ్యశమంబై=మనోహరమైన శాంతిగుణముగలదై.

కృశానుః—కృశానువు:—

గ॥ అస్తు తథాపి పరికలిత గుణప్రహాణహానాణ ప్రాయహేయ
జన నిబిడ నగరవిశేషసన్నికర్ష ఏవాత్రమహాన్ దోషః, దుర్లభాః ఖలు హానాశేభ్యః కుత్సితతమా లోకే॥ 395

అ. అస్తు=అవుగాక, తథాపి = అట్లయినను, పరికలిత-గుణ-ప్రహాణ-హానాణప్రాయ-హేయజన-నిబిడ-నగరవిశేష - సన్నికర్ష ఏవ=కూడుకొన్న-సు-

గుణములయొక్క-విసర్జనముగల-శ్వేతజనులతో సమానులై-త్యాజ్యులైన జనుల చేత-పట్టమైన-పట్టణవిశేషమునకు-దాపుగానుంటయే, అత్ర=ఇక్కడ, మహాన్ దోషః=గొప్పదోషము; లోకే=ఈలోకమందు, హూణేభ్యః=ఈశ్వేతజనుల కంటె, కుత్సితతమాః=కేవలకుత్సితులు, దుర్లభాః ఖలు=దొరకువారు కారు కద?

వ. ఉండనీ. ఉండినను, సుగుణగణము విడిచి విరివిగ నిరవుకొను నీములుచజనులు వెలువగనున్న చెన్నపట్టణము సన్నికర్షమే యీకైరవిణీక్షేత్రము దోషప్రకర్షము. ఈజగత్సంకరమునం గుత్సితతము లీహూణప్రాణులకంటె వేఱేవారును దొరకుటరిదికద?

శ్లో॥ హూణాః కరుణాహీనా స్తృణవద్బ్రాహ్మణగణం నగణయంతి
తేషాం దోషాః వారేవాచాం యేనాచరంతి శౌచమపి॥

అ. కరుణాహీనాః=దయాశూన్యులైన, హూణాః=ఈహూణులు, బ్రాహ్మణగణం = బ్రాహ్మణసమూహమును, తృణవత్ = గడ్డిపోచనువలె, నగణయంతి = నిరాకరించుచున్నారు; యే=ఏహూణులు, శౌచమపి = శౌచమునుగూడ, న-ఆచరంతి=చేయరో? తేషాం = అట్టివారియొక్క, దోషాః=దోషములు, వాచాంపారే=చెప్పమించియుండునవి.

తా. ఈహూణులు తాము శౌచమునైనం జేయరుగాని, కనికర మనునదే లేక, ఆచారవంతులైన బ్రాహ్మణులనుగూడ లక్ష్యముచేయరు; వీరిదోషములు చెప్ప నలవికానివి.

తే. హీనకరుణు లీధరణి నీహూణజనులు
తృణముగానైన బ్రాహ్మణగణము గొనరు
చెప్పఁదీఱునె వీరలచొప్పు మనకు
నాచరింపరు వెంపటిశౌచ మయిన.

గ॥ పునస్సనిర్వేదం విధి ముద్దిశ్య॥ 397

వ. మఱల నిర్వేదంబున దైవంబు నుద్దేశించి.

వృ॥ శౌచత్యాగిషు హూణకాదిషు ధనం, శిష్టేషుచ క్లిష్టతాం,
దుర్మేధస్సు ధరాధిపత్య మతులం, దక్షేషు భిక్షాటనమ్,
లావణ్యం లలనాసుదుష్కులభవా, స్వగ్ర్యాసునీరూపతాం,
కష్టం సృష్టవతా త్వయా హాతవిధే కిన్నామలబ్ధం ఫలమ్॥

అ. శౌచత్యాగిషు=శౌచమునే వదలినట్టి, హూణకాదిషు = హూణతురుష్కాదులందు, ధనం=ధనమును; శిష్టేషు=సదాచారసంపన్నులందు, క్లిష్టతాంచ=దారిద్ర్యమును; దుర్మేధస్సు=దుర్బుద్ధిగలవారియందు, అతులం=సాటిలేని, ధరాధిపత్యం = రాజఱికమును; దక్షేషు = బుద్ధిసామర్థ్యము కలవారియందు, భిక్షాటనం=బిచ్చమునకై తిరుగుటయు; దుష్కులభవాసు= హీనకులజలైన, లలనాసు=స్త్రీలయందు, లావణ్యం=సౌందర్యమును; అగ్ర్యాసు = అగ్రకులజలైన స్త్రీలయందు, నీరూపతాంచ=రూపహీనతయును; కష్టం=అయ్యో! హాతవిధే=ఓపాడుబ్రహ్మ! సృష్టవతా = ఇట్లు సృష్టించుచున్న, త్వయా=నీచేత, కింనామ=ఏమి? ఫలం=ఫలము, లబ్ధం=లభింపఁబడినది?

తా. శౌచమేచేయని యాశ్వేతముఖాదులను సంపన్నులనుగాను, సదాచారసంపన్నులైనవారిని దరిద్రులనుగాను, బుద్ధిసమర్థులు కానివారిని రాజ్యాధిపతులుగాను, బుద్ధిసమర్థులైనవారిని బిచ్చకులనుగాను, దుష్కులజలైన స్త్రీలను సుందరులనుగాను, సత్కులజలైన స్త్రీలను కురూపిణులనుగాను సృజించితివే? ఓబ్రహ్మ! నీసృష్టి కిట్టిదేనా ప్రయోజనము?

సీ. ఆచారహీనుల కాహూణకాదుల
కర్థ మిచ్ఛావిహా రార్థ మిచ్చి
యాచారపరులకు నాభూమిసురులకుఁ
దఱి కనర్థకము వేఁదఱిక మిచ్చి
మందబుద్ధులకు నమందగర్వులకును
జడము రాజిలఁగ రాజఱిక మిచ్చి
బుద్ధిమంతులకుఁ బ్రబుద్ధమంత్రులకును

దిరముగాఁ దిరియఁగాఁ దిరిప మిచ్చి
తే. వనితలకు దుష్కులలకు లావణ్య మిచ్చి
రూఢిగను గులజలకుఁ గురూప మిచ్చి
యవుర ! దేవర ! ఫలమేమి జవురుకొంటి
విట్టి నీసృష్టి నొకష్ట మిష్టమయ్యె?

విశ్వావసుః—విశ్వావసువు:—

గ॥ అవేహి? త్వ మేతేష్వపి గుణగ్రాహిత్వమ్॥ 399

వ. కృశానూ! నీ వీహూణుల యెడలను గుణగ్రాహితనుగనుము.

వృ॥ ప్రసహ్య నహరంత్యమీ పరధనౌఘ మన్యాయతో
వదంతి నమృషావచో, విరచయంతి వస్త్వద్భుతమ్
యథావిధి కృతాగసాం విదధతి స్వయం దండనమ్
గుణా నవగుణాకరేష్వపి గృహాణ హూణేష్వమూన్॥ 400

అ. అమీ=ఈహూణులు, పరధన-ఓఘం = పరులసొత్తుల-సమూహమును, అన్యాయతః=అన్యాయముగ, ప్రసహ్య=బలాత్కరించి, నహరంతి=హరించరు; మృషావచః = అబద్ధపుమాటను, నవదంతి=మాటాడరు ; అద్భుతం = ఆశ్చర్యమైన, వస్తు=గ్లాసుపాత్రాదిపదార్థమును, విరచయంతి = చేయుచున్నారు ; కృత-ఆగసాం=చేయఁబడిన-అపరాధము కలవారికి, యథావిధి=విధిప్రకారము, దండనం=శిక్షను, స్వయం=తాముగా, విదధతి = చేయుచున్నారు ; అవగుణ+ఆకరేషు = దుర్గుణములకు+స్థానమైన, హూణేషు = ఈశ్వేతముఖులందు, అమూన్ గుణాన్ అపి=ఈగుణములనున్, గృహాణ=గ్రహింపుమా.

తా. ఈహూణులు పరులసొత్తులు కోరక, అబద్ధములాడక, చిత్రములైన గ్లాసులు సులోచనములు మొదలైనవి చేసికొనుచు, తమప్రభువులవలన తప్పుచేసినవారికి తగినశిక్షను జేయించుకొనుచునుండువారు. ఇట్టివీరియందు ఏదుర్గుణములుండినను, ఇట్టియసాధారణగుణములను మనము గ్రహింపవలెను.

పృథ్వి. బలాత్కృతి హరింపరాఁ బరులస్వమ్ము లన్యాయ్యులై

తలంపరు మృషోక్తు, లంతలనకే తార్తు రత్యద్భుతాల్,
వలంతు లయినన్ విధు ల్వాదిలికే వర్తిల ర్నిచ్చ, లి
ట్లలంతిగుణము ల్గలా రయినకే నద్భుతా లీగుణాల్.

టి. తార్తురు=కలిగింతురు, వలంతులు=సమర్థులు, అలంతి=అల్పులైన.

గ॥ ఇతి విమాన మితః ప్రతీచ్యాం దిశి యోజనపంచక మతిక్రా
మత్ పురతో దృష్ట్వా సామోదం॥ 401

వ. అని విమాన మక్కడకుఁ బ్రత్యక్కుదిక్కునకై యామడ లైదిటిం గడపి యెదుటం గని యామోదమునుం గొని.

కాంచీపట్టణవర్ణనము.

(ఈకాంచీపట్టణము=క+అంచీ—బ్రహ్మ-పూజింపఁబడినది అని ప్రఖ్యాతి పడిన దివ్యదేశము. ఇది బ్రహ్మ విష్ణువును ప్రత్యక్షము చేసికొనుటకై యజ్ఞము చేయుచు అలస్యమైనందున సరస్వతి ఆయజ్ఞమును చెఱచుటకై ప్రవహించుచు వచ్చినవేగవతీనదితోను, గోపుర ముఖమండప ప్రాకారాదులతోను, ఉత్తరవేదియొద్ద చరి దరులతోడి కరిగిరి యందలి కరివరదరాజులపుణ్యకోటివిమానములతోను, వారిదేవియైన పెరుందేవి తాయార్ల కల్యాణకోటివిమానముతోను, మఱి పదునెనిమిది విష్ణ్వాలయములతోను, ఇదియే కాక, పంచలింగములలో పృథివీలింగమై యేకామ్రనాథుఁడనెడి పేరితోడి పరమశివునాలయముతోను, ఆయనదేవియైన కామాక్షీదేవియాలయముతోను, మఱి నూటనాలుగు శివాలయములతోను అతిరమణీయమై "అయోధ్యా మథురా మాయా కాశీ కాంచీ అవంతికా పురీ ద్వారవతీచైవ సప్తైతా మోక్షదాయికాః" అని మోక్షప్రదాయకపట్టణము లేడింటిలో నొకటియై సత్యవ్రతక్షేత్రము, వరాహక్షేత్రము, నృసింహక్షేత్రము అనియు ప్రఖ్యాతమైనయది.)

వృ॥ ఇయం కాంచీ, కాంచీ కరిశిఖరిణః, కాపినగరీ
గరీయస్యాం యస్యాం విహరణజుషాం వత్సలదృశామ్

ముఖం దర్శందర్శం రజనికర మాదర్శ మమల
స్వరూపం కే పంకేరుహమపి ననిందంతి రసికాః. 402

అ. గరీయస్యాం=గొప్పదైన, యస్యాం=ఏపట్టణమందు, విహరణజుషాం=విహారముకలిగియున్న, పక్ష్మలదృశాం= స్త్రీలయొక్క, ముఖం=మొగమును, దర్శందర్శం=చూచిచూచి, తస్యాం=ఆపట్టణమందు, కే రసికాః=ఏరసికులు, అమలస్వరూపం=నిర్మలస్వరూపము కల, రజనికరం=చంద్రుని, ఆదర్శం=అద్దమును, పంకేరుహమపి=తామరనున్, న నిందంతి= నిందింపరు. కరిశిఖరిణః=హస్తగిరికి, కాంచీ=ఒడ్డాణమువంటిదైన, కాంచీ=కంచి యనెడి, కాపి=ఒకానొకమనోజ్ఞమైన, నగరీ=పట్టణము, ఇయం=ఇది.

తా. ఈకంచి కరిశైలమునకు మొలనూలువలె చుట్టును గలిగియున్నది. ఇందలి స్త్రీల మొగమును జూచి, రసికులందఱును చంద్రుని గాని, అద్దమును గాని, పద్మమునుగాని ఆమొగముకంటె అందముకానివి యని, వాని నేమియుం దను అని నిందించుచుందురు.

శా. ఈకాంచిం గరిశైలకాంచి విహరత్కృష్ణాహివేణ్యాస్యముల్
జోకం గాంచి మనోహరంబులనుచున్ శోషిల్లుఫుల్లాబ్జముల్
గోకారిన్ సకళంకునిన్ గఠిన మాశ్రిమ్మించుటద్దమ్మునున్
నూకే కాదు,కనుంగొనన్ రసికతన్ సామాన్యులిక్ గాదుగా.

టి. విహరత్-కృష్ణాహివేణీ-ఆస్యముల్=విహరించుచుండెడి (కృష్ణసర్పము వలె జడలుగల=) స్త్రీల మొగములను, జోకన్=సంతోషముతో.

కించ.—మఱియు:—

వృ॥సుమనోజనవాదరణస్థానం స్థానే సద్రూపశోభినీ, సీయమ్
సురతాభ్యుదయవిధాత్రీ శుభకాంచీ సాధు రంజయతి చేతః॥

అ. సు-మనోజ - నవ-ఆదరణ - స్థానం = మన్మథుని-క్రొత్త్రొత్త - ఆదరమునకు- మంచిస్థానమై— సుమనోజన - వాద-రణ-స్థానం = పండితజనుల - శాస్త్రచర్చయనెడి - యుద్ధమునకు - స్థానమై, స్థానే = తగినదే; సత్ - ద్రు-

ఉపశోభినీ = మంచివైన-వృక్షముల చేత-ప్రకాశింపఁజేయునదై — సద్రూప-శోభినీ=మంచియాకారముతో-శోభిల్లఁజేయునదై, సురత—సురతా - అభ్యుదయ-విధాత్రీ = సురతముయొక్క - దేవత్వముయొక్క-అభివృద్ధిని - చేయునదై; సా+ఇయం=ఆయీ, శుభ కాంచీ=శుభకరమగు ఒడ్డాణము—కాంచీపట్టణము, చేతః=మనస్సును, సాధు=చక్కఁగా, రంజయతి=రంజిల్లఁజేయుచున్నది.

తా. ఈకాంచీపట్టణము ఒడ్డాణమువలె మన్మథక్రీడలకు మంచిస్థానమై, మామిడి మొదలైనమంచివృక్షములు కలిగి, సురతక్రీడ నభివృద్ధి చేయునదై యుండునదేకాక; పండితుల శాస్త్రీయచర్చలతోను, మంచిమణిమంటపాదులతోను, మనోహరమై యక్కడఁ జేరువారికి పరమందు దేవత్వమును గలుగఁజేయునదియై రాజిల్లుచున్నది. (అలంకారము—శ్లేష.)

తే. వసుధ నా సుమనోజన వాదరణము
స్థలము, సుమనోజ్ఞ సద్రూప సంస్థితంబ
నిరతమును సురతోదయ పరత నుంటఁ
గాంచి గాంచినఁ గాంచనై కాంచితంబ.

టి. కాంచి=ఒడ్డాణము—కంచి, కాంచన-ఏక-అంచితంబు - అ = బంగారమువలె-ముఖ్యమై-అంచితంబ=మనోజ్ఞమయినదియే.

గ॥ నగరీమేనాం దక్షిణేన కరుణార్ఝరీవ భగవతో వేగవతీనామ
ప్రవహతి పావనీ శైవలినీ॥ 404

వ. ఈనగరికి దక్షిణమున భాగవతియయిన కరుణానదివలె వేగవతి యనెడి ద్వీపవతి యతిపావనియై ప్రవహించుచున్నది.

టి. భాగవతి=భగవత్సంబంధిని, ద్వీపవతి=నది.

ఇ॥ వేగాపగ=వేగవతీనది—ఇది యిక్కడిప్రాంతములలోని అశ్వా, మంజుళా, కంపా, హారిద్రా, విరజా, క్షీరా, వేగవతీ—అనుసప్తనదులలో నొకటియైనది. మఱియు సరస్వతీదేవి బ్రహ్మచేసెడి అశ్వమేధయాగమపుడు తన భర్తృవియోగమునకు చాలాకాలము తాళఁజాలక, ఆయాగమునకు విఘ్నము చేయఁగోరి అతివేగముతో ఈనదీరూపమున ప్రవహించుచు వచ్చినది.

వృ॥ మాధుర్యాధ్యయనోపపన్నమధునిష్యందాని, మందానిల
వ్యాలోలత్తటచారుభూరుహశిఖానిష్పాతిపుష్పాధికైః
డిండీరైస్స్మితవంతి పాంతు, దురితాద్వేగాపగాయాస్స్ఫుర
ద్వేగోద్వేజితవాజిమేధమఖకృద్వేధాంసి, పాథాంసి, నః॥ 405

అ. మాధు...ష్యందాని—మాధుర్య = తీయఁదనము, అధ్యయన = చేర్చుటకై, ఉపపన్న = కూడుకొన్న, మధునిష్యందాని = తేనెసోనలుగలవై; మందా... ధికైః = మందానిల - సన్నగాలిచేత, వ్యాలోలత్ = చలించుచున్న, తట = గట్లయందలి, చారు = సొగసైన, భూరుహశిఖా = చెట్లకొనలనుండి, నిష్పాతి = పడుచున్న, పుష్ప = పూవులచేత, అధికైః = అత్యంతములైన, డిండీరైః = నుఱుగులచేత, స్మితవంతి = నవ్వుచున్నవై; స్ఫుర... ధాంసి—స్ఫురత్ = అధికపడుచున్న, వేగ = ప్రవాహవేగమునకై, ఉద్వేజిత = భయపడిన, వాజిమేధమఖకృత్ = అశ్వమేధయాగము చేయుచుండు, వేధాంసి = బ్రహ్మదేవుఁడుగలవైన, వేగాపగాయాః = వేగవతీనదియొక్క, పాథాంసి = జలములు, నః = మమ్మును, దురితాత్ = పాపమునుండి, పాంతు = రక్షించునుగాక?

తా. సన్ననిగాలికిఁ గదలి గట్లలోని చెట్లకొనలనుండి తీయనితేనెబొట్లతో జాఱి పడుచుండు పూవులచేత నిండుకొనియుండు నుఱుగులచేత నవ్వుచుండునట్లుండి, బ్రహ్మ తాను జేయునశ్వమేధయాగ మేమి చెడిపోవునో యని భయపడునంతటి ప్రవాహవేగము గల యీ వేగవతీజలము మమ్ముఁ గాచుచుండుఁగాత?

సీ. మధురిమ కలుగుకై ఽ మకరందనిష్యంద
ములు తీరభూరుహాఽములను గురిసి
యలతీరభూరుహాఽముల మందమారుత
ములఁ బతత్సుమవారఽములను గలసి
చిఱునవ్వు నవ్వినఽ తెఱఁగునఁ దరఁగల
నూాయాలలూఁగెడు ఽ నురువు లాఁగి
యలనాఁటియశ్వమేఽధాధ్వరంబునయందు

విధియె సాధ్వస మందు వ్యథకు లోఁగి
తే. కలిత కల్హార కైరవకలితవిమల
సలిల సలలితవీచీవిచలితచకిత
శకున కులకలనాదమోదకజనౌఘ
మైనయీ వేగవతియె మా కఘవిఘాతి.

టీ. పతత్సుమవారములను = జాఱిపడుచున్న పుష్పసమూహములను, తరఁగలన్ = అలలలో, ఆఁగి = పట్టుకొని, అధ్వరంబునయందు = యజ్ఞమందు, విధియె = బ్రహ్మయె, సాధ్వసము-అందు = భయమును పొందునట్టి, మోదకజన-ఓఘము = సంతోషపడుజనసమూహముకలది, అఘవిఘాతి = పాపహారి.

ఇ. మఖకృద్వేధ = యజ్ఞకర్తబ్రహ్మ—(బ్రహ్మయాగము)చుందు కాలమందు ఈబ్రహ్మ ఆమహావిష్ణువును ప్రత్యక్షము చేసికొనుటకై యీకాంచీపట్టణమందు చేయుచుండిన యశ్వమేధయాగము.

గ॥ ఇతశ్చ సఖే! చక్షుర్నిరూప్యతామ్॥ 406

వ. చెలికాఁడ! యీడను నీచూపు నిరూపింపుము?

హస్తిగిరివర్ణనము.

ఇ. గజభూభృత్ = కరిగిరి. ఇది-గంధర్వులిర్వురు దాయభాగమునకై యొక్కరొక్కరు శపించుకొని కరిమకరములుగా పుట్టి కనిపెట్టుకొనియున్నమకరిచేత కరి చిక్కుకొని చాలాకాలము విడువఁబడక కృశించి యెందఱినో వేఁడుకొని యెవరివలనను ఉపయోగము లేక తుదకు ముక్తినపేక్షించి శ్రీమన్నారాయణుని ప్రార్థింపఁగా, శ్రీనారాయణుఁడు వచ్చి కటాక్షించి ఆగజేంద్రుని విముక్తునిఁ జేయఁగా, ఆయనదయాళుత్వమున కధికానందపడి అదిమొదలు నారాయణునాజ్ఞచేతనే ఆగజేంద్రుఁడీకాంచీపురమున వరదరాజస్వామిగానున్న యీనారాయణునకే వాసస్థానమైనపర్వతము.

వృ॥ య ఏష రాజత్కటక స్సదాలిభి
స్సమాశ్రిత శ్శోభన దానసంపదా

స నిత్యశుద్ధం వరదం త ముద్వహ
న్యథార్థనామా గజభూభృ దీక్ష్యతే॥ 407

అ. యః ఏషః=ఏయిది, రాజత్-కటకః = ప్రకాశించు-సానుప్రదేశములు-కుంభస్థలములుకలదియు; సత్-ఆలిభిః—సదా - అలిభిః = సత్పురుషుల-సమూహముల చేత—ఎప్పుడును-భృంగముల చేత, సమాశ్రితః=ఆశ్రయింపఁబడినదియు; శోభనదాన-సంపదా= శుభములనిచ్చుటయందలి - శుభకరమైనమదజలములందలి-సమృద్ధి చేత, నిత్యశుద్ధం=ఎల్లప్పుడును నిర్మలమైన, వరదంతం=ఆవరదరాజులను—శ్రేష్ఠమైనదంతమునున్, ఉద్వహన్=వహించుచు, యథార్థనామా=నిజమైన పేరుగల, సః=ఆ, గజభూభృత్ = కరిశైలము—కరిరాజము, ఈక్ష్యతే= చూడఁబడుచున్నది.

తా. ఈకరిశైలము తనచరియలలో సత్పురుషులకు శుభప్రదమగుచు, సర్వదా పరిశుద్ధస్వరూపుఁడైన వరదరాజులను తాను శిరసా వహించుచుండియు; కరిరాజువలె కుంభస్థలములును, మదజలమును, అందు భృంగములును గలిగి, గొప్పదంతములును వహించునదిగా నున్నయది.

తే. కటకమకుట మెయ్యది శుభప్రకటదాన
ముత్కటసదాళినికటముదుత్కటేభ
ధరణిభృన్మణివరదదుద్వహనఘటిత
పటుతఁ గన్పడె నన్వర్థపదము గాఁగ.

దం. ఏహస్తిగిరి—ఏహస్తిరాజము మకుటమువలె ఉన్నతనితంబములు గొప్పకుంభస్థలములె కిరీటముగా కలదో, మంగళములకు ప్రసిద్ధమైనదానము—మంగళకరమై ప్రసిద్ధమైన మదజలముకలదో, విశేషించిన సత్పురుషసమూహము-ఎల్లప్పుడు తుమ్మెదలును సమీపమున కలదో, ఆ, విజృంభించిన హస్తిపర్వతశ్రేష్ఠము - హస్తిరాజశ్రేష్ఠము (వరద-దత్—వర-దదత్ = కోరికలుకలుగనిచ్చుదంతములను - వరములిచ్చు వరదరాజును) వహించుటచేత కూర్పఁబడిన పటిమచేత సార్థమైననామముకలదిగా కనఁబడెను. (శ్లేషలు)

గ॥ సభక్తిప్రకర్ష మంజలిం బధ్వా॥ 408
వ. భక్తి యతిశయించి యంజలియే బంధించి.

శ్రీవరదరాజస్వామివర్ణనము.

(వీరు—ఈకాంచీపురమున కరిగిరిలోఁడి సత్యవ్రతక్షేత్రమందు అగ్నితీర్థము మొదలు పంచతీర్థములతోఁడి అనంతసరసీతటమందు భృగు నారదమహర్షులకును అనంతగజేంద్రులకును బ్రహ్మదేవునకును ప్రత్యక్షమగుటకై ఆబ్రహ్మ చేసెడి యశ్వమేధయాగమందు అగ్నిఁడిచ్చు హవ్యకవ్యాదులందు తా నంగీకరించిన వపతో పరిమళించు నధరపల్లవముతోలేచి సాక్షాత్కరించి కృతయుగమున ఆ బ్రహ్మచేత నే పూజింపఁబడినట్లు త్రేతాయుగమున గజేంద్రునిచేతను, ద్వాపరయుగమును బృహస్పతిచేతను, కలియుగమున ఆదిశేషునిచేతను పూజింపఁబడి యిప్పటికిని భక్తులకెల్లరకును కోరినవరము లిచ్చుచు,అళగసింగప్పెరుమాళ్లతోను తనదేవియైన పెరుందేవి తాయారుతోను గూడి పూదత్తయాళ్వారియొక్కయు తిరుమంగైయాళ్వారియొక్కయు మంగళాశాసనములు కలిగి సేవసాయించుచున్న శ్రీదేవరాజపెరుమాళ్లు.)

వృ॥ ద్విపాచల ముపాశ్రితం త్రిదశపాదపస్వర్గవీ
త్రపాకర ముపాస్మహే దిగధిపావనం పావనమ్
కృపాశిశిరలోచనం కృతభవవ్యథామోచనమ్
వపాసురభిలాధరం వరదనామ ధామ స్థిరమ్॥ 409

అ. ద్విపఅచలం=హస్తిశైలమును, ఉపాశ్రితం=ఆశ్రయించినదియు, త్రిదశపాదప- స్వర్గవీ-త్రపాకరం = కల్పవృక్షమునకును - కామధేనువునకును-సిగ్గును గలుగఁజేయునదియు, దిగధిప-అవనం = ఇంద్రాదిదిక్పాలకులను-రక్షించునదియు, పావనం=పవిత్రమైనదియు, కృపా శిశిర-లోచనం = దయచేత-చల్లని-చూపులుకలదియు, కృత-భవవ్యథా - మోచనం = చేయఁబడిన - సంసారదుఃఖములను-విడిపించునదియున ; వపా-సురభిల-అధరం = మేదస్సుచేత - పరిమళిం

ఫఁబడిన+పెనవికలదియును,వరద నామ=వరద రాజులుఅను పేరుకలదియునైన, స్థిరం=శాశ్వతమైన, ధామ=తేజమును, ఉపాస్మహే=ఉపాసించుచున్నాము.

తా. ఈహస్తిశైలమందు దానమువలన కల్పవృక్ష కామధేనువులనుగూడ మించుచు, ఇంద్రాదులను రక్షించుచు, కనికరముతోడి చూపులతో సమస్త దుఃఖులనుఁ బోఁగొట్టుచు, బ్రహ్మాశ్వమేధయాగమందు హోమద్రవ్యముగా నోష్ఠమందె పరిమళించుచున్న వపతోడఁగూడ ఆవిర్భవించియున్న యీవరద రాజస్వామిని సేవించుచున్నవారము.

సీ. కరిశైలమును జేరి సురసాలమును మీఱి
　　　కోరినకోరికల్ కోరి యొసఁగ
　దిక్పాలురకుఁ దానె దిక్కుగా నేర్పడి
　　　పరమపావనతకే పాలుపడఁగఁ
　గెందామరలఁ బోలు కందోయి దోఁపించు
　　　పరమకారుణికతఁ బరిఢవిల్ల
　సంసారసాగర సమ్మగ్నులను దేల్చు
　　　దురితదూరకతమైఁ బరఁగుచుండ

తే. వేధయే చేయునాయశ్వ మేధమందుఁ
　దానుగానే వపారస పానమొందు
　వాంఛ నవతరించినతన వరదనామ
　ధామ మీయదే మాకు నుత్తారకంబు.

గ॥ కృశాను మామంత్ర్య॥

వ. కృశానునిం బిలిచి. 410

శ్లో॥వరదం భో! భజ సతతం శరదంభోరుహవిలోచనం దేవమ్
　పరదంభోపహతికరంహారదంభోళిధరముఖమఖాశనుతమ్॥411

అ. భో=ఓీకృశానూ! శరత్-అంభోరుహ - విలోచనం = శరత్కాలమందలి తామరలవలె - కన్నులుగలవాఁడును, పరదంభ - ఉపహతికరం = శత్రు

వులయొక్క-గర్వమును-నాశముచేయువాఁడును, హర - దంభోలిధర - ముఖ-మఖాశ-నుతం = శివుఁడును-ఇంద్రుఁడును - మొదలైన-దేవతలచేత - స్తోత్రము చేయఁబడినవాఁడునైన, వరదం-దేవం = వరదరాజులనెడి-స్వామిని, సతతం= ఎల్లప్పుడును, భజ=భజింపుమా? (వృత్త్యనుప్రాసాలంకారము)

తా. ఓకృశానూ! శరత్కాలపుఁదామరలవలె కనులు కలిగి, రుద్రేంద్రాదులస్తోత్రములకు పాత్రుఁడై, శత్రులగర్వము నడఁచుచుండునట్టియీవరదరాజస్వామిని భజించుచుండుము?

క. వరదుని గని శర ణనుమా
    శర దురు సరసీజపత్త్రసమ నేత్రు మహో
    ద్ధురతర రిపు దంభ హరుఁ
    హరహరిహయజయవిజృంభ ణాదరణపరున్.

టి. హర ... పరుఁ = శివునకును, ఇంద్రునకును, జయాతిశయమందలి యాదరమందు, ఆసక్తిగలవాఁడునైన.

గ॥ పున స్సానుస్మరణ రోమాంచమ్॥ 412

వ. మఱల ననుస్మరించి యవయవంబులుం బులకరించి.

వృ॥ తాపత్రయప్రశమనా దమృతం గ్రహీతుమ్
    తామేన వైధహయమేధవపా ముపాసే
    అంభోధిజాధర సుధారస వాసితేన
    యాచుంబితా వరదరాజ ముఖాంబుజేన॥ 413

అ. అంభోధిజా-అధర-సుధారస-వాసితేన = క్షీరసాగరపుత్త్రియైన లక్ష్మీదేవియొక్క-మోవియందలి - అమృతరసముచేత - పరిమళించుచున్న, వరదరాజ-ముఖాంబుజేన=వరదరాజస్వామియొక్క-మోముదామరచేత, యా=ఏవప, చుంబితా = చప్పరింపఁబడినదో? తాం=ఆ, వైధ-హయమేధ - వపాంఏవ= బ్రహ్మసంబంధియైన అశ్వమేధమందలి - వపనే, తాపత్రయ - ప్రశమనాత్ =

తాపత్రయమును+నశింపఁజేయుటనుండి, అమృతం=మోక్షమును, గ్రహీతుం=గ్రహించుటకై, ఉపాసే=భజించుచున్నాను.

తా. ఈవరదరాజస్వామి తనముఖారవిందమున ఆలక్ష్మీదేవియధరామృతరస పరిమళము సదా యుండియు, ఆబ్రహ్మాశ్వమేధయాగమందలివపాపరిమళము ను గోరి, తనయధరమున ధరించియుండునట్టి యావపనే నేను ఈతాపత్రయాలు పోఁగొట్టుకొని యామోక్షమును సిద్ధింపఁజేసికొనుటకై భజించుకొను చున్నవాఁడను.

తే. తాపములతిగ తెగమాపి తదమృతమును
గాంచఁ గాంచనగర్భు యాగమున వపను
పాసచేసెద నెద నున్న పత్మలాక్షి
యధరసుధ గ్రోలు వరదు ముఖాబ్జప్రపను.

టి. తత్-అమృతమును = ఆ-మోక్షమును, ముఖాబ్జప్రపను = ముఖకమలమనెడి పానీయశాలయందు, కాంచనగర్భు=బ్రహ్మయొక్క, తిగ = మూఁడు. (తాపత్రయము—ఆధ్యాత్మిక, అధిభౌతిక, ఆధిదైవికములు.)

గ॥ పునస్సానందమ్॥ 414

వ. మఱలఁ బరమానందభరమున.

వృ॥ భువనవహనశీలా సింధురాగం భజంతీ
జయతి వరదమూర్తి స్సాధు వేగాపగాచ
దమయితు మవతీర్ణా ధాత్రుయజ్ఞం ద్వితీయా
సఫలయితు మిహాద్యా సాదరా ప్రాదురాసీత్॥ 415

అ. భువన-వహన-శీలా = లోకములను-జలములను-ఉద్వహించుటే—ప్రవహించుటే-స్వభావముగాఁగల, వరదమూర్తిః=వరదరాజస్వామి, వేగాపగాచ=వేగవతియు, సింధుర-అగం—సింధు-రాగం = హస్తి-శైలమును—సముద్రమునందలి-ప్రేమను, భజంతీ=అవలంబించునదై, సాధు=చక్కఁగా, జయతి=సర్వోత్కర్షముగానున్నది. ఇహ=ఇక్కడ, ఆద్యా=మొదటిది, ధాత్రుయజ్ఞం=బ్ర

హ్మయజ్ఞమును, సఫలయితుం=సఫలపఱచుటకు, సాదరా= ఆదరముతోఁగూడినదియై, ప్రాదురాసీత్ =ప్రాదుర్భవించెను; ద్వితీయా=రెండవది, దమయితుం =చెడఁగొట్టుటకు, అవతీర్ణా=పుట్టినది.

తా. జగద్రక్షణమే స్వభావముగాఁగల యాదవరదరాజస్వామి యీహస్తిశైలము చేరి బ్రహ్మయజ్ఞము సఫలపఱచుటకును, జలప్రవాహమే స్వభావముగాఁగల ఆ వేగవతీనది సముద్రసంగమాపేక్షను పొంది బ్రహ్మయజ్ఞమును జెఱుపుటకును ఆర్భవించిరి.

ఆ. భువనవహనజయము ♦ భువి సింధురాగము
వరగమూర్తి వేగ ♦ వతియుఁ బడయు
ద్రుహిణసవన మపుడు ♦ దులిపింప రెండవ
దవధరింప మొదటి ♦ దవతరించె.

టి. జయము=ఉత్కర్షమును, ద్రుహిణసవనము=బ్రహ్మయజ్ఞమును, దులిపింపన్ =నశింపఁజేయుటకును, అవధరింపన్ = ఉద్ధరింపఁజేయుటకును, అవతరించెన్ =అవతారమెత్తెను. (శ్లేషయథాసంఖ్యాలంకారములు.)

కృశానుః—కృశానుఁడు.—

గ॥ వయస్య ! తవేయం జయానభిజ్ఞే తస్మిన్ జయతీత్యుక్తిరయుక్తా । సవనసఫలీకరణ ఫణితిరపి తత్ప్రాతికూల్యభాజిని నోచితా॥

వ. సుహృదయా ! యిటు జయానభిజ్ఞుఁ డౌనితనియందు జయోక్తి యయుక్తమగుటయుకాక, సవనము నవధరించుటకై యవతరించెననుటయు, దాని ప్రతికూలునం దనుకూలమగుటయు కలదా ?

తథాహి.—అటులె కదా?—

శ్లో॥ అజయజ్ఞోద్భవే తస్మిన్ కథంనామ జయజ్ఞతా
సవనాశానుకూలే కా సవసాఫల్యకారితా॥ 417
(పైఁజెప్పినదానినే విభాగభేదముచేత ఇటు శ్లేషగాఁ జెప్పుచున్నాఁడు.)

అ. అ-జయజ్ఞ-ఉద్భవే=జయజ్ఞుఁడు కానివాఁడుగా-జన్మముగల, తస్మిన్=ఆపరదరాజులయందు, జయజ్ఞతా=జయజ్ఞుఁడగుట, కథంనామ=ఎట్లు? సవ-నాశ-అనుకూలే=యజ్ఞము-చెఱుపుటకునుఅనుకూలుఁడైనవానియందు, సవ-సాఫల్య-కారితా=యజ్ఞములకు-సఫలత-చేయుట, కా=ఎట్టిది? (అర్థాంతరము) హేఅవ=ఓభాగ్యరహిత! కృశానూ! అజయజ్ఞఉద్భవేతస్మిన్=బ్రహ్మయజ్ఞమున జన్మముగలవానియందు, జయజ్ఞతా=జయజ్ఞత్వము, కథంన=ఎట్లు కలుగదు? సవనాశ-అనుకూలేతస్మిన్ = దేవతలకు అనుకూలుఁడైనయతనియందు, అసవసాఫల్యకారితా=యజ్ఞసాఫల్యము చేయకుండుట, కా=ఎట్టిది?

తా. అజయజ్ఞజన్ముఁడై జయజ్ఞుఁడుగా జన్మించుటయు, సవనాశుల కనుకూలుఁడై సవసాఫల్యము కలుగుటయు నెట్లు? అనియు, బ్రహ్మయజ్ఞజన్ముఁడై జయజ్ఞతయు సవనభుక్కుల కనుకూలుఁడై సవసాఫల్యము లేకపోవుటయు నెట్లు అనియు విభాగవివేచనము.

తే. అజని యజయజ్ఞజని యెతఁ డతనియందు
నటజయజ్ఞత యెటు గల్గు నదియ కాక
యవున? సవనాశపాశము నతనియందె
కలదు, కలదంట సవనసఫలత వెంట.

టి. అజని=జన్మరహితుఁడో, అజయజ్ఞజని = జయజ్ఞుఁడు కానివాఁడుగా (బ్రహ్మయజ్ఞమందు) జన్మముకలవాఁడో, జయజ్ఞత=జయజ్ఞుఁడగుట, సవనాశపాశమును=యజ్ఞధ్వంసముచేయుట అనెడుబంధముకూడ- యజ్ఞభుక్కులైన దేవతలందు ప్రేమబంధముకూడ, వెంటన్=తోడనే, కలదంటసవనసఫలత=సవనసాఫల్యము-అసవనసాఫల్యము కలదంట?

విశ్వావసుః—విశ్వావసువు.—

గ॥ సఖే! శ్లేషభంగ్యైవ దోషముద్భావయతా భవతా సకల
హేయప్రత్యనీకతైవాస్మిన్నావిష్కృతా యుక్తం చైతత్॥

వ. నీవీశ్లేషముఖాననే దోషముద్ఘోషించుచును సకలహేయప్ర

త్యనీకతయే యితనియందు నావిష్కరించుచున్నావు. ఇది యును యుక్తము.

టి. శ్లేషముఖాన నే=నానార్థవాచకశబ్దద్వారా, హేయప్రత్యనీకత=దోషప్రతికూలత.

వృ॥ పద్మోల్లాసవిధాయిని సత్పథదీప్తికృతి చక్రభవ్యకరే
భాస్వతి వరదే భవితా నజాతు దోషానుషంగవార్తాపి॥ 419

అ. పద్మ-పద్మా-ఉల్లాసవిధాయిని = తామరలకు - లక్ష్మికి - సంతోషమును జేయునతఁడును, సత్పథ-దీప్తికృతి = ఆకాశమార్గమునకు—సన్మార్గమునకు-కాంతిని జేయునతఁడును, చక్ర-భవ్యకరే=చక్రవాకములకు—చక్రాయుధముచేత-శుభకరమైన-కిరణములు—హస్తముకలయతఁడునైన, భాస్వతి=సూర్యునియందును, వరదే=వరదరాజస్వామియందును, దోషా—దోష-అనుషంగవార్తాఽపి=రాత్రితోడి—సకలదోషములతోడి - సంబంధపుమాటయైన, జాతు = ఒకప్పుడైనను, నభవితా=కలుగఁజాలదు. (శ్లేషయథాసంఖ్యాలంకారములు.)

తా. తామరలకు వికాసమును, ఆకాశమునకు ప్రకాశమును, జక్కవలకు ఉల్లాసమును గలిగించు సూర్యునియందు రాత్రితోడిసంబంధ మనుమాటయే లేనట్లు; లక్ష్మిదేవికుల్లాసమును, సన్మార్గమునకు ప్రకాశమును, చక్రహస్తమును గలిగియుండు నావరదరాజస్వామియందు ఏదోషముతోడిసంబంధ మనుమాటనే లేకయుండును.

ఆ. సత్పథప్రకాశ । సతతపద్మోల్లాస
చక్రభరణము లను । సద్గుణములె
భూషలుగను వెలుఁగ । దోషానుషంగ మఱి
వార్త గలుగు నెటుల । వరదహరికి.

టి. వరదహరికి=వరదరాజస్వామియనెడి సూర్యునికి. (శ్లేషరూపకములు)

గ॥ సమంతా దవలోకయ న్నంజలిం బద్ధ్వా॥ 420

వ. కలయుం గాంచి యంజలియుం గావించి.

వృ॥ సేవేఽనంతసర, శ్శ్రయే కరిగిరిం, శ్రీపుణ్యకోట్యాసమమ్
ధ్యాయామ్యుత్తరవేది, మత్ర మహితం దేవాధిరాజం భజే
కల్యాణీం కలయామి కంజనిలయాం కల్యాణకోటిస్థితాం
ఈడే రాఘవయాదవాదిమకిటీన్, వందే ముకుందాశ్రితాన్॥

అ. అనంతసరః=అనంతసరస్సును, సేవే=అనుసరించుచున్నాను; కరిగిరిం=హస్తిశైలమును, శ్రయే = ఆశ్రయించుచున్నాను; ఉత్తరవేదిం=ఉత్తరవేదికను, శ్రీపుణ్యకోట్యాసమం=పుణ్యకోటివిమానముతోఁ గూడ, ధ్యాయామి = ధ్యానముచేయుచున్నాను; అత్ర=ఈయుత్తరవేదియందు, మహితం=పూజితుఁడైన, దేవాధిరాజం=వరదరాజస్వామిని, భజే=సేవించుచున్నాను; కల్యాణకోటిస్థితాం=కల్యాణకోటివిమానమందుండునట్టి, కల్యాణీం=మంగళస్వరూపురాలైన, కంజనిలయాం=పద్మాలయయైనలక్ష్మిని, కలయామి=సేవించుచున్నాను; రాఘవ-యాదవ-ఆదిమకిటీన్ = శ్రీరాముని-శ్రీకృష్ణుని-ఆదివరాహస్వామిని, ఈడే=స్తుతించుచున్నాను; ముకుందాశ్రితాన్= హరిసమాశ్రితులైన సనకాదులను, వందే=నమస్కరించుచున్నాను.

తా. అనంతసరస్సున స్నానముచేసి, హస్తిశైలమెక్కి, పుణ్యకోటివిమానముతో ఉత్తరవేదిని స్మరించుకొని, అందు ఆదేవరాజస్వామిని సేవించి, కల్యాణకోటివిమానమున ఆపెరుందేవి తాయారును సేవించి, మఱియు నందు శ్రీరాముని శ్రీకృష్ణుని ఆదివరాహస్వామిని ప్రణుతించుచు, అందు అందఱను సేవించుచుండు సనకాదులను నమస్కరించుచున్నాను.

సీ. ననసంతసర సెంతొ సదమలస్వాంతమై
సేవింతు నిదె చెంతఁ జింత లణఁగఁ
గరిరాజు గిరిరాజు నురవగు తేజుతో
నాశ్రయింతును సాజమైనయోజఁ
బుణ్యకోటిని గోటి పుణ్యముల్గలుగుకై
పాటింతు ధుతపాపఘోటికోటి

వేధోశ్వమేధీయ వీధి యుత్తరవేది
ధ్యానింతు నిదె సదాధ్యయనవేది
తే. ద్విరదవరదుని వరదునిఁ దద్వర వరింతుఁ
గలయఁ గలయింతుఁ గమలను గమలనిలయ
రాము రామసోదరుఁ గిరిఁ బ్రణతిఁ గాంతుఁ
జనకసనకాదులకును వందనము లెంతు.

టి. కరిరాజగిరిరాజుల్=హస్తిశైలమును, ఓజన్=వరుసతో, ధుత+పాప—ఘోటీకోటి=తొలఁగఁగొట్టఁబడిన-పాపములనెడు - అశ్వసమూహముకలదియైన, వేధః-అశ్వమేధీయ-వీథి=బ్రహ్మయొక్క-అశ్వమేధయజ్ఞసంబంధియైన-మండపపంక్తి కలదియై, కిరిన్=వరాహస్వామిని, చనక=విడిచిపోవక.

గ॥ ఇతి ప్రతీచ్యాం దిశి కించిదంతర మతిక్రమ్య సవిస్మయానందమ్॥

వ. అని పశ్చిమంబునకుం గొంతయంతరం బతిక్రమించి సవిస్మయం బగు సంతోషభరంబున.

అత్రహి-ఇక్కడఁ గదా:—

వృ॥ స్వావజ్ఞానసమున్మిషద్రుషి సరస్వత్యాం విరించ్యధ్వర
ప్రత్యూహాయ నదీప్రవాహవిధయా పర్యాపతంత్యామహో
దూనే తద్ద్రుహిణే గణేచ మరుతాం దీనే మఖం విఘ్నతః
పాతుం సేతుకృదేవ సేతురభవత్పక్షీంద్రకేతుస్స్వయమ్॥

అ. స్వ-అవజ్ఞాన-సమున్మిషత్ - రుషి=తనయొక్క-అవమానముచేత-రేఁగుచున్న-కోపముగల, సరస్వత్యాం=సరస్వతి, విరించి-అధ్వర-ప్రత్యూహాయ=బ్రహ్మయొక్క-యజ్ఞముయొక్క-విఘ్నముకై, నదీప్రవాహవిధయా = వేగవతీనదీప్రవాహరీతితో, పర్యాపతంత్యాంసత్యాం = వచ్చుచుండఁగా; తత్ ద్రుహిణే=ఆబ్రహ్మ, దూనేసతి=దుఃఖించుచుండఁగా; మరుతాంగణేచ=దేవతలయొక్కసమూహమును, దీనేసతి = సొలిపోవుచుండఁగా; మఖం=యజ్ఞమును, విఘ్నతః=విఘ్నమునుండి, పాతుం=రక్షించుటకై, పక్షీంద్రకేతుః=గరుడధ్వ

జుఁడైన, సేతుకృత్ = శ్రీరాముఁడు, స్వయమేవ = తానే, సేతుః = సేతువుగా, అభవత్ = అయ్యెను.

తా. సరస్వతి తన్ను బ్రహ్మ అవమానించినందుకై కోపపడి ఆబ్రహ్మయజ్ఞము ను జెఱుపుటకే తాను వేగవతీనదిగా వేగపడి వచ్చి వెల్లువయై యుండుకోఁగా; బ్రహ్మయేకాక, యందఱుదేవతలును దుఃఖితు లగుచుండఁ జూచి, ఆయజ్ఞమును గాపాడుటకై యాదేవరాజస్వామియే తాను సేతువుగా అడ్డపడెను.

సీ. తన పరాభవమున కెనసిన కినుక రేఁ
గిన దైనభారతి తనదుపతియొ
చేసెడునది యైనఁ జెఱుపఁ గ్రతువును
గాసిచేసెడుకొఱకు వెనుకలేక
పైఁబడి పాఱెడి పగిదికి బ్రహ్మయు
మానమందు భయమందుచున కృశింప
సురసిద్ధసాధ్యకిన్నరులును మునివరు
లెల్ల రుల్లోలురై డిల్లపడఁగఁ

తే. గాంచి కరుణించి మఖము విఘ్నము దలంచి
మున్ను మున్నీట సేతువ యెన్ని చేసి
నట్టి పక్షీంద్రకేతువె యాక్షణమున
సేతు వయ్యెను గాదె రక్షింప దాని.

టి. భారతి = సరస్వతి, వెనుకలేక = వెనుకతీయక, పక్షీంద్రకేతువె = గరుడ ధ్వజుఁడె.

కించ. — మఱియు. —

శ్లో॥ పరం వేగం సరస్వత్యా ఉద్వేగమపి తత్పతేః
స ఏవ సేతూద్ధరణోఽప్యరుణ ద్యుగప త్ప్రభుః॥ 424

అ. సేతూద్ధరణః = సేతువునుద్ధరించినట్టి, సఏవః ప్రభుః = ఆయీప్రభువైన శ్రీరాముఁడు, సరస్వత్యాః = వేగవతీనామధేయమైనయాసరస్వతియొక్క, పరం =

అధికమైన, వేగం=వేగమును, తత్పతేః=ఆసరస్వతీపతియైన బ్రహ్మయొక్క, పరం=అధికమైన ఉద్వేగమపి=భయమునుక్, యుగపత్=ఒకప్పుడే, అరుణత్=అడ్డిపఱచెను.

తా. అప్పుడు సేతూద్ధరణముచేసి ఆశ్రీరాముఁడు ఇప్పు డీ వేగవతిగా పాఱిన సరస్వతీప్రవాహవేగమునే గాక, ఆసరస్వతీపతియైన యాబ్రహ్మయొక్క భయానిని గూడ నొక్కప్పుడె పడఁగొట్టెను.

తే. వేగవతి యగువాగ్దేవి వేగభరము
వాగధీశుఁ డగుమఖి యుద్వేగభరము
నొక్కసారియ సేతువు నుద్ధరించి
నట్టిఁ డగుప్రభుఁ డటు బిట్టు నుట్టువఱిచె.

టి. మఖి=యాజకుఁడైనబ్రహ్మయొక్క, ఉద్ధరణము=తొలఁగించుటయు-చెలఁగించుటయు,(శ్లేషభిత్తికోడిఅభేదాధ్యవసాయముచేవిరోధాభాసాలం).

పరిమళరంగనాయకవర్ణనము.

పరిమళరంగనాయకులు—(వీరు సత్యలోకమున తన్నారాధించుకొనుచున్న బ్రహ్మయందలి తనవాత్సల్యముచేత ఆబ్రహ్మ యీసత్యవ్రతక్షేత్రమున చేయునశ్వమేధయజ్ఞమునకు విఘ్నముచేయ వేగవతిగా వచ్చినసరస్వతి నాటంకపఱచుటకై ఆమెకంటె భాషావిశేషమున అధికశాబ్దికుఁడై తనశాబ్దికభాష్యపరిమళముతో విశేషించిన అర్థాదిశేషునే శయ్యగాఁజేసికొని పరిమళించుకొనుచున్న యాశ్రీరంగనాయకులుగానె సేవసాయించువారు.

అపిచ.—మఱియు:—

వృ॥ఆశా మీశానబంధోశ్చరణనఖరుచాం ధారయా స్మేరయంతీ
కుంభీడింభస్యకాష్ఠామపిమణిముకుటన్యస్తముక్తామయూఖైః
పర్యంకే శబ్దవిద్యాపరిమళసరళే పంకజస్పర్ధినేత్రా
వ్యక్తిశ్రేగాపగాయాం స్వపితి భగవతీ కాపికాపింఛవర్ణా॥

అ. ఈశానబంధోః=శివునిచుట్టమైన కుబేరునియొక్క, ఆశాం=దిక్కును, చరణనఖరుచాం=కాలిగోళ్ల కాంతులయొక్క, ధారయా=పంక్తిచేత; కుంభీడింభస్య = కుంభసంభవుఁడైన అగస్త్యునియొక్క, కాష్ఠామపి = దిక్కును గూడ, మణిమకుట న్యస్తముక్తామయూఖైః=రత్నపుఁగిరీటమం దుంచఁబడిన ముత్యపుఁగాంతులచేత, స్మేరయంతీ=నవ్వించునది యై, పంకజస్పర్ధి నేత్రా=తామరతో నెలపెట్టుచున్న కనులు కలదియై, తాపింఛవర్ణా=కానుఁగువన్నెకలదియై, కాపి=ఒకానొక, భగవతీ=భగవత్సంబంధియైన, వ్యక్తిః=స్వరూపము, వేగాపగాయాం=వేగవతీ నదీతీరమందు, శబ్దవిద్యాపరిమళసరళే=శాబ్దిక భాష్యముయొక్క వాసనావిశేషముచేత మృదులమైన, పర్యంకే = శేషశయనమందు, స్వపితి=శయనించుచున్నయది.

తా. పద్మనేత్రములతోను, తమాలవర్ణముతోను, దక్షిణదిక్కున శిరస్సుతోను, ఉత్తరదిక్కున పాదములతోను ఆభగవానుఁడైనరంగనాయకులు, ఆదిశేషశయ్యయందు శయనించుచున్నాఁడు.

కుంభీడింభుఁడు=కుంభడింభకుఁడు అగస్త్యమహాముని-147 వృత్తముచూడుము.

తే. చరణనఖరుచిరుచిర కిన్నరపదిశయు
మకుటమౌక్తిక మంజుకుంభజనిదిశయుఁ
బసఁగఁ బవళించుఁ బరిమళరసికరంగ
నాయకుఁడని తోయజాయతనయనుఁ డితఁడు.

టి. కిన్నరపదిశయు=కిన్నరాధిపతియైన కుబేరునిదిక్కును, కుంభజనిదిశయు=కుంభసంభవుఁడైన అగస్త్యునిదిక్కును, పసఁగన్=మనోహరముగ.

సప్రత్యభిజ్ఞం. —

వృ॥ ప్రాజాపత్యమఖాంతరాయుతటినీపాథోనిరోధోద్యతః
ప్రాప్తః పావనహేమతామరసినీతీరం కృపారమ్యధీః
క్షేమం కోమలవల్లికాసహచరః పుష్ణాతు కృష్ణాంబుద
చ్ఛాయస్సోయమవాతరన్మహతి యో రంగే భుజంగేశయః॥

అ. యః=ఎవఁడు, మహతి=గొప్పదైన, రంగే = శ్రీరంగమందు, భుజంగశయః=శేషశాయియై, అవాతరత్ =అవతరించెనో, ప్రాజాపత్యమఖ-అంతరాయతటినీ - పాథోనిరోధ-ఉద్యతః = బ్రహ్మసంబంధియైన యజ్ఞమునకు-విఘ్నమైనవేగవతియొక్క-జలమును అడ్డగించుటకై - ఉదయించినవాఁడును, కృపారస్యధీః=దయారసముచేతమనోహరమైన బుద్ధిగలయతఁడును, కోమలవల్లీకాసహచరః=కోమలవల్లి తాయారుకు భర్తయును, కృష్ణాంబుదచ్ఛాయః=నీల మేఘవర్ణుఁడును, పావన హేమ తామరసినీతీరం=పవిత్రమైన బంగారు తామరతటాకముగట్టున, ప్రాప్తః=చేరినవాఁడునైన, సోఽయం=అయితఁడు, క్షేమం=క్షేమమును, పుష్ణాతు-వృద్ధిబొందించును గాక.

తా. శ్రీరంగమందలి యారంగనాథుఁడు ఈ తామరతటాకతీరమందు చేరి ఆబ్రహ్మయజ్ఞమునకు విఘ్నముగా పాఱిన వేగవతీజలము నడ్డగించుటకై కృపకలిగి కోమలవల్లి తాయారుతోఁ గూడి, యుండువాఁడై మాకు క్షేమమును వర్ధిల్లఁ జేయుచుండునుగాక.

వ. జ్ఞప్తిచేసికొని విజ్ఞప్తియుం జేసికొనియె.

ఉ. తామరచూలిసుధ్వరము \ తారెడి తత్తటినీ నిరోధియై
హేమసరోజినీతటిని \ నేమఱ కుండు కృపాకరుండు శ్రీ
కోమలవల్లితో నసిత \ కోమలతోల్లసితాంబుదాభుఁడా
శ్రీమహనీయరంగపతి \ సేమ మొసంగుత శేషశాయియై.

టీ. తారెడి = చేరెడి, తటినీ = నదికి, అసిత+కోమలతా+ఉల్లసితాంబుద, ఆభుఁడు=నల్లనై +మృదుత్వముతో+ప్రకాశించెడి మేఘమువలె+కాంతులు గలయతఁడు.

యథోక్తకారివర్ణనము.

యథోక్తకారి—(వీరు ఆబ్రహ్మయజ్ఞవిఘ్నకారిణియైనయాసరస్వతి నడ్డగించుటకే శేషశయనుఁడై యక్కడ నున్నయన్నారాయణుని గని ఆమె వెనుదీయక, స్వామీ! నే నిట్లు రాను.పాతాళమార్గమునను చని యాబ్రహ్మదేవుయజ్ఞ

కుండమునసె యుండెద, తా మక్కడ నాకు సేవసాయించునట్లు నన్ననుగ్రహిం చవలెనని వేఁడుకొని పాతాళముగుండఁ బోయి ఆబ్రహ్మగుండమునకు వచ్చి నిల్వ ఆమె ప్రార్థించినట్లుగానె తా మనుగ్రహించి సాయించిననేవ లభించి యానం దించె. ఇట్లు యథా+ఉక్త+కారి = చెప్పినట్లు చేసినవారు అని తిరునామము కలిగిన యాభగవానుఁడు.)

గ॥ పున రనుధ్యాయఙ్ సానందమ్॥ 427

వ. మఱల ననుసరించి ధ్యానించి యానందించి.

వృ॥ శతమఖమణిస్తోమశ్యామం శయానమహీశ్వరే
శశిసఖముఖం రాజీవాక్షం సమున్నతనాసికమ్
మహితచరణం ధాతుఃపత్న్యా మహ స్తమసఃపరమ్
హృది లగతుమే బింబోష్ఠం తద్యథోక్తకృదాహ్వయమ్॥ 428

అ. శతమఖమణిస్తోమశ్యామం = ఇంద్రనీలరత్నముల సమూహమువలె శ్యామలవర్ణము కలదియు, శశిసఖముఖం = చంద్రునితో సఖ్యముగల మొగము గలదియు, రాజీవాక్షం = తామరలవలె నేత్రములుకలదియు, సమున్నతనాసి కం=పొడవైన ముక్కుకలదియు, ధాతుఃపత్న్యా=బ్రహ్మభార్యయైన సరస్వతీ దేవిచేత, మహితచరణం=పూజింపఁబడిన పాదములు కలదియు, బింబోష్ఠం= దొండపండువంటి పెదవి కలదియు, అహీశ్వరే=సర్పరాజైన ఆదిశేషునిమీఁద, శయానం=శయనించునదియు, యథోక్తకృదాహ్వయం=యథోక్తకారి యను నామముకలదియునై, తమసఃపరమ్=అజ్ఞానాంధకారమునుండి మీఱినదియు నైన, తత్ మహః=ఆవిష్ణుతేజము, మేహృది=నాయొక్కహృదయమందు, లగ తు=చేరియుండుఁగాక!

తా. ఇంద్రనీలమువలె మేని వర్ణమును, చంద్రునివలె మొగమును, తామర లవలె కనులును, దొండపండువలె పెదవియును, పొడుగైనముక్కును, సర స్వతి పూజించుపాదములును గలిగి; యథోక్తకారి యనెడియాతేజము నామ నస్సున చేరియుండునుగాక!

ఉ. శ్యామలకోమలాంగు శశికైసన్ముఖు నున్ముఖనాను భానురా
బ్జామలనేత్రు విద్రుమసకైమాధరుఁ దామరసోద్భవాంగనా
ప్రేమను తాంఘ్రి తామరసుఁకైబ్రజేంఖదహీనశయాను నామనో
ధామవిహారిఁ జేయుదు సుకైధామసుహారి యథోక్తకారినిన్.

టీ. సుధామసుహారిన్=చక్కని తేజముచేత మిక్కిలి మనోహరుఁడైన, నామనోధామవిహారిన్=నామనోమందిరమున విహరించువానినిగా.

వృ॥ వేగవతి సేతుతయా ప్రాగవతీర్ణాఽఽదిదేవతా వినతాన్
ద్రాగవతీయం దురితాద్రాగవతీ కలశజలధికన్యాయామ్॥ 429

అ. వేగవతీసేతుతయా=వేగవతీనదీప్రవాహమునకు అడ్డగించుటకే సేతువగుటతో, ప్రాక్ అవతీర్ణా = ముందు బ్రహ్మకై అవతరించినదై, కలశజలధికన్యాయాం=క్షీరసాగరకన్యయైన లక్ష్మియందు, రాగవతీ=ప్రేమకలదైన, ఇయం ఆదిదేవతా=ఈరంగనాయకమూర్తి, వినతాన్=భక్తులను, దురితాత్ = పాపమునుండి, ద్రాక్=త్వరగ, అవతి=రక్షించుచున్నది.

తా. లక్ష్మీప్రియుఁడైన శ్రీరంగనాథుఁడు బ్రహ్మయజ్ఞముచెఱుపు వేగవతి నడ్డగించుటకై యిట్లవతరించి, అఖిలాశ్రితులకు న్నిఖిలదోషములనుం దొలఁగించి కాచుచుండును.

ఆ. వేగవతికి నదికి కై వేగ సేతువు గాఁగ
నవతరించి మున్ను కై నవనతాళిఁ
బ్రోచె దురితపాళిఁ కై ద్రోఁచి దేవాద్యుఁడు
కలశజలధికన్యకై కాంతుఁ డితఁడు.

కృశానుః:—కృశానువు.—

గ॥ అహో! కథమాశుకవిస్స న్నపి భవానముం దేవ మభినందతి॥

వ. ఆహా! ఆశుకవి వైయైనను, నీవీ దేవునెట్టభినందించుచున్నావు?

తథాహి:—అట్లెకదా.—

వృ॥ అధః కరోమ్యాదిమశాబ్దికోరగం

కలానిధిం ధిక్కురుతే ముఖేన యః
కృతాంతరాయస్య సరస్వతీజవే
స్తవే రుచిస్తస్య కథం భవేత్కవేః॥ 431

అ. యః=ఎవ్వఁడు, ఆదిమశాబ్దికఉరగం = ఆద్యుఁడైశబ్దశాస్త్రవేత్తయైన యాదిశేషుని, అధఃకరోతి=క్రిందుపఱచుచున్నాఁడో, కలానిధిం=సకలకళాసముద్రుఁడైనవానిని—చంద్రుని, ముఖేన=మొగముచేత, ధిక్కురుతే=ధిక్కరించుచున్నాఁడో, సరస్వతీజవే = వాగ్రీతివిజృంభణమందును—వేగవతీవేగమందును, కృతాంతరాయస్య=చేసినవిఘ్నము కలవాఁడైన, తస్య=ఆరఁగనాథునియొక్క, స్తవే=స్తోత్రవిషయమై, కవేః=కవికి, రుచిః=ఆసక్తి, కథం = ఎట్లు? భవేత్=కలుగును?

తా. ఈరంగనాథుఁడు ఆదిశబ్దశాస్త్రవేత్తయైనయాదిశేషుని అధఃకరించుట గాక (శయనము చేసికొనుటయే గాక) ముఖముతో కళావంతుఁడైనవానిని (చంద్రుని) మించుచున్నాఁడు; మఱియు సరస్వతీ (వేగవతీనది) వేగమునకు ఆటంకము చేసెను. అట్టి ఇతనిగుఱించిన స్తోత్రమును ఏకవి కోరును?

తే. అడరునాదిమశాబ్దికు నడుగువఱిచి
ముఖమునన కళానిధిని విముఖునిఁ జేసి
తగ సరస్వతిజవము నెంతగనొ నిల్పి
నతని స్తవమును రుచియించు నతఁడుఁ గవియొ?

టీ. ఆదిమశాబ్దికుని=శబ్దశాస్త్రవేత్తలలో ప్రథముఁడైనవానిని (ఆదిశేషుని), అడుగువఱిచి=అలక్ష్యముచేసి (పడకచేసికొని), కళానిధిని = విద్యాసముద్రుని (చంద్రుని), ముఖమునన=మాటచేతనే (ముఖముచేతనే) విముఖునిఁ జేసి=ముఖముచూపనివానిఁగాఁ జేసి (అవమానపఱచి).

విశ్వావసుః.—విశ్వావసువు—

గ॥ కి మేభిః శ్లేషైకావలంబనైర్దోషైరముం దేవ మాశ్రితేషు
జనేషు ఖల్వప్రత్యూహా స్సరస్వతీప్రవాహో విజయతే॥ 432

టీ. శ్లేషఏక అవలంబనైః=శ్లేషయందే ముఖ్యమైనపట్టుగలవియగు, అప్రత్యూహాః=నిరాటంకమైన.

వ. ఈ శ్లేషాశ్లేషమైన దోషోద్ఘోషము చేతనే తద్దేవత నాశ్రయించిన జనసముదయ విషయమున సయిత మాసరస్వతీప్రవాహము ప్రత్యూహరహితమైజయావహమై యున్నయదియకదా?

పశ్య.—చూడు.—

వృ॥ కల్పంతే కామరామాస్ఫురదధరసుధాగర్వసర్వస్వమోషో
ద్యుక్తాన్యుక్తాన్యమీషాంరసికజనముదేధాతృయోషాహియేషాం
శ్లాఘావేలాసు దోలాయితనిజముకుటాకల్పకల్పద్రుసూనో
డ్డీనాలిధ్వానతానాకలనపరికనచ్చారువీణాభిగానా॥ 483

అ. ధాతృయోషా=సరస్వతీదేవి, యేషాం=ఎవరియొక్క, శ్లాఘావేలాసు=కొనియాటవేళలందు, దోలాయిత నిజముకుట-అకల్ప కల్పద్రుసూన ఉడ్డీనాలి ధ్వానతాన ఆకలన పరికనత్ చారువీణా అభిగానా= చలించుచున్న తనకిరీటమందలి భూషణములైన కల్పవృక్షపుష్పములనుండి ఎగురుచున్న తుమ్మెదలయొక్క ధ్వనియనెడి శ్రుతివిశేషముతోడి కూడికచేత వృద్ధియగుచు సొగసైన వీణాగానము గలదో; తేషాం=అట్టి, అమీషాం=ఈరంగేశ్వరాశ్రితులయొక్క, కామరామాస్ఫుర దధరసుధా గర్వసర్వస్వమోష ఉద్యుక్తాని=మన్మథభార్యయైనరతీదేవియొక్క ప్రకాశించునట్టి పెదవియందలి అమృతరసముయొక్క గర్వమనెడి సర్వధనముయొక్క దొంగిలించుటయందు సిద్ధమైనవియైన, ఉక్తాని=వచనములు, రసికజనముదే=రసికుల సమూహముయొక్క సంతోషమువకై, కల్పంతేహి=కల్పించుచున్నవి కదా?

తా. సరస్వతీదేవి తన్ను కొనియాడునపుడు తనకిరీటములోని కల్పవృక్షపుష్పములలోనుండి ఎగిరెడి భృంగములతానధ్వనితోఁ గూడినవీణాగానముఁ గలదిగానుండునో; అట్టి ఈరంగేశ్వరునియాశ్రితులైనవారి వాక్కులు రసికులకుసంతోషముగా రతీదేవియధరామృతమును అపహరించునవిగా నున్నయవి.

తే. అమృతమధురము లీదేవకాత్రితోక్త
ములు సదా సదావళికిఁ బ్రకామోదప్రదము
లగును వాణీ సువేణీ సుమన గతమధుప
గానతానప్రవీణ వీణానుగములు.

టి. వాణీసువేణీ సుమగత మధుపగానతాన ప్రవీణవీణా-అనుగములు= సరస్వతీదేవియొక్క చక్కనిజడయందలి పూలలోనుండు తుమ్మెదలగానశ్రుతుల యందు సమర్థమైనవీణెతోఁ గూడినవి.

గ॥ కించి దుత్తరతో దృష్టిమాధాయ సాంజలి బంధమ్॥ 434

వ. కొంచెము దక్కు దిక్కునకుదృష్టి మఱలించి యంజలిబంధించి.

వృ॥క్షేమారమ్భనిదాన మాప్లవజుషాం హేమాభిరామామ్బుజ
స్తోమాయాత మరన్దతున్దిలపయోభూమా స్వభూమానితా
సహ్యాద్రిప్రభవాసమానవిభవా మామహ్యంమమహ్యార్తిహృత్
పుహ్యాద్యోగివరేణ్యాపుణ్యసరసీ ద్రుహ్యాదసహ్యంహసే॥ 435

అ. ఆప్లవజుషాం=నీటమునుఁగఁ గోరినవారికి, క్షేమారంభనిదానం=క్షేమములను మొదలుపెట్టుటలో ముఖ్యకారణమును, హేమ-అభిరామాంబుజస్తోమ ఆయాతమరంద తుందిల-పయోభూమా = బంగారువలె-సుందరమైన-తామరలసమూహమునుండి-జారిన తేనియలచేత-నిండిన - జలాతిశయముగలదియును, స్వభూ-మానితా = బ్రహ్మచేత-సన్మానింపఁబడినదియును, సహ్యాద్రిప్రభవా-సమానవిభవా=కావేరినదితో-సమానమైనమహిమ గలదియును, మహ్యాం=భూమియందు, ఆర్తిహృత్=దుఃఖములను వారించునదియునై, పుహ్యాత్=పుహ్యాఅనెడి, యోగివరేణ్య పుణ్యసరసీ=యోగులకు వరింపఁదగిన పావనమగు సరస్సు, మమ=నాయొక్క, అసహ్యా-అంహసే = సహింపశక్యముకాని-పాపమునకై, ద్రుహ్యాత్ హి=ద్రోహపఱచునుగదా ?

తా. స్నానముచేయువారికి సేమముగా బంగారుతామరలతేనెలతో జలము గలిగి, బ్రహ్మచే పూజింపఁబడుచు కావేరివలె సకలదోషములను వారిం

చుచు, సకలయోగులకును గోరందగిన యీపుష్యాసరస్సు నాసర్వదోషము లనుగ్ అపహరించునుగదా?

తే. స్నాతలకు సేమ మలరించు శాతకుంభ
కమల కమనీయపానీయ గణ్యపుణ్య
సరసి యరసిన సహ్యాజ సరి ? యనహ్య
దురితహాతి గ్రాహ్య పుష్య యా ద్రుహిణప్రణుత.

టి. శాతకుంభకమల=బంగారు తామరలచేత, ద్రుహిణ=బ్రహ్మచేత.

శ్లో॥ ఇతివిమానం దక్షిణాతః ప్రస్థాప్య సాదగమక్షి నిక్షిప్య ప్రాంజలి ర్భూత్వా॥ 436

వ. అని విమానంబును దక్కినపుదిక్కునకుం బఱపి సాదరపుం దృష్టిని సారించి సాంజలిబద్ధుఁడనై.

అష్టభుజస్వామివర్ణనము

అష్టభుజస్వామి.-(వీరు, రాక్షసులప్రార్థనచే ఈశ్వరుఁడు అష్టపాదములతో శరభమూర్తియై యిక్కడి హస్తిగిరిబిలమందలి నృసింహస్వామిపై రాఁగా, తాము అష్టభుజములతో శంఖచక్రగదాఖడ్గధనుర్బాణపాశములు ధరించి అతనితో యుద్ధముచేసి జయించి అతనిని అక్కడనే బ్రహ్మయాగసంరక్షణార్థమై నిలిపి తాము నక్కడనే నివసించియున్నవారు.

వృ॥ విశ్వాహ్లాదకరీం కరీంద్రసరసీ కల్హారపారంపరీ
భవ్యామోదధురంధరానిలజడే దవ్యాలయే జాగ్రతీం
కష్టాపద్వినివర్తినీం ఘనతపః క్లిష్టాత్మనాం యోగినా
మిష్టా మష్టభుజాం భజామి విబుధై రాసేవితాం దేవతామ్॥

అ. విశ్వ-అహ్లాదకరీం = ప్రపంచమునకు-సంతోషమునుజేయునదియు, కరీంద్రసరసీ కల్హారపారంపరీ-భవ్యామోద-ధురంధర - అనిల-జడే = గజసరస్సునందలి-చెంగలువల పంక్తియొక్క-మనోహరమైన పరిమళముయొక్క-భార

వాహియైన-గాలిచేత-చల్లనైన, దివ్యాలయే = దేవాలయమందు, జాగ్రతీం= ప్రకాశించునదియును, కష్ట-ఆపత్-వినివర్తినీం = కష్టములైన-ఆపదలను-పోఁగొట్టునదియును, ఘనతపః-క్లిష్ట-ఆత్మనాం = గొప్పతపస్సుచేత -కష్టపడెడు-మనస్సుగలవారైన, యోగినాం=యోగీశ్వరులకు, ఇష్టం=కోరఁబడినదియు, విబుధైః=దేవతలచేత, ఆసేవితాం= సేవింపఁబడునట్టిదియునైన, అష్టభుజాం= అష్టభుజస్వామియనెడు, దేవతాం= దేవుని, భజామి= సేవించుచున్నాను.

తా. లోకమునకు సంతోషమునిచ్చుచు, కష్టములను దీర్చుచు, యోగీశ్వరులకు కోరఁబడునతఁడై అక్కడిసరస్సున చెంగల్వలపరిమళముగల దేవాలయమందు దేవతలారాధించునతఁడైన అష్టభుజస్వామిని సేవించుచున్నాఁడను.

మ. జగదాహ్లాదకరుఁ గరీంద్రదసరిఁ శ్రీ జాగ్రత్సరోజాతజా
తగతామోదధురంధరుఁ జిరతపశ్శ్రాంతాత్మ త్రాణరుఁ
బ్రగతక్లేశసమూహమోహితబుధప్రత్యక్షరక్షాకరుఁ
భగవంతుఁ భజియింతు నష్టభుజగీర్వాణేశ్వరుఁ దాత్త్వధ్వజున్.

టి. ప్రగత-క్లేశసమూహ-మోహిత-బుధ-ప్రత్యక్ష-రక్షాకరుఁ = మిక్కిలికలిగిన- కష్టసమూహములచేత - మైమఱచిన-జ్ఞానులకు - ఎదుటనె - రక్షణను చేయువాఁడును, గీర్వాణ-ఈశ్వరుఁ = దేవతలచే-కనందగిన.

గ॥ అథప్రతీచ్యాందిశి కించిదంతరంవిమానమానీయ సహర్షమ్॥

వ. అటుపిమ్మటఁ బడమటఁ గొంతయంతరము విమాన మానయించి హర్షించి.

దీపప్రకాశస్వామివర్ణనము.

దీపప్రకాశస్వామి—(వీరు బ్రహ్మదేవునియజ్ఞకుండమునుండి ఆశార్ఙ్గపాణిస్వామిచేఁ దఱుమఁబడివచ్చి యిక్కడి హస్తిగిరిబిలమందు డాఁగఁబోయి అందలి నరసింహస్వామిచేతను తఱుమఁబడిపోయి శ్రీశైలమునమల్లికార్జునేశ్వరునివేఁడుకొనఁగా, అతఁడష్టపాదశరభావతారముతో ఇక్కడికి వచ్చితనతమోగుణమాయాంధకారముతో ఆయజ్ఞగుండమును ముంచుకోఁగా, అప్పుడా బ్రహ్మచేఁ బ్రార్థిం

పఁబడిన నారాయణమూర్తి తనతేజోతిశయముతో దీపజ్యోతివలె ప్రకాశించుచు ఆయంధకారమును బోఁగొట్టినవారు.)

శ్లో॥ త్రిదశాకలితస్నేహా స్ఫూర్తిమాన్ శమయం స్తమః
భాతి దీపప్రకాశోఽత్ర శరణాగత బోధకృత్ ॥ 439

అ. త్రిదశాకలితస్నేహస్ఫూర్తిమాన్-త్రిదశా=మూఁడువత్తులతో, కలిత=కూడుకొన్న, స్నేహ=నూనెచేత, స్ఫూర్తిమాన్=నిండికగలదియు; (త్రిదశ=దేవతలయందు, ఆకలిత=కూడుకొన్న, స్నేహ=ప్రేమయొక్క, స్ఫూర్తిమాన్=నిండికగలవాఁడును) తమః=చీఁకటిని (అజ్ఞానమును), శమయన్=పోఁగొట్టుచు, శరణాగతబోధకృత్—శరణ=ఇంటికి, ఆగత=వచ్చినవారికి, బోధకృత్=ప్రకాశమును చేయునదియునైన; (శరణ=రక్షణమునకై, ఆగత=వచ్చినవారికి, బోధకృత్=జ్ఞానమునిచ్చువాఁడునైన;) దీపప్రకాశః = దీపముయొక్క ప్రకాశము (దీపప్రకాశస్వామి) అత్ర=ఇక్కడ, భాతి=ప్రసిద్ధపడుచున్నది (ప్రసిద్ధపడుచున్నవాఁడు).

తా. మూఁడువత్తులతో నిండునూనెతోను ప్రకాశించుచు, చీఁకటిని తొలఁగించి, యింటికివచ్చినవారికి తెలియఁబఱచు దీపప్రకాశమువలె, దేవతలయందు ప్రేమకలిగి, అజ్ఞానము తొలఁగి శరణాగతులైనవారికి జ్ఞానము కలిగించు దీపప్రకాశస్వామి ప్రసిద్ధపడుచున్నయతఁడు.

క. త్రిదశాకలితస్నేహము
సదృశాఽవలితభువనాంధకసంతమసహారం
బధిగమితాశ్రితబోధము
మునమున దీపప్రకాశకమూర్తి రహించున్.

టి. అసదృశ-ఆవలిత-భువన-అంధతమసహారంబు = సాటిలేనిదై-చుట్టుకొఁబడిన-లోకమండలి-కటికచీఁకటిని హరించునది.

కృశానుః.—కృశానుఁడు.—

శ్లో॥ దీపప్రకాశసంజ్ఞా దేవేఽస్మి న్నుత్తమస్ఫురణే

రాత్రిచరప్రతికూలే నదీపజాతోల్లసద్రుచౌ నార్హా॥ 440

అ. ఉత్తమ-స్ఫురణే= పైకిలేచిన అంధకారముయొక్క (లేచిపోయిన అజ్ఞానముయొక్క మేలైన) - విజృంభణము కలవాఁడును, రాత్రిచర-ప్రతికూలే=రాత్రిలోతిరుగు వారికి - (రాక్షసులకు) - ప్రతికూలుఁడును, న-దీప-జాత-ఉల్లసత్-రుచౌ = దీపమునుండి-పుట్టిన-ప్రకాశించు-కాంతులు కలవాఁడు కానివాఁడు-(నదీపజాతా-ఉల్లసద్రుచౌ = నదీపతియైన సముద్రుపుత్రియగు లక్ష్మీదేవియందు-అతిశయించు ప్రేమగలవాఁడునైన), అస్మిన్ దేవే=ఈదేవునియందు, దీపప్రకాశసంజ్ఞా=దీపప్రకాశకసంజ్ఞ, నఅర్హా=తగినదికాదు, (నార్హా?=తగినదికాదా?)

తా. ఉత్తమప్రకాశముకలిగియు, అంధకారమతిశయించి; రాత్రిలోతిరుగువారికిని ప్రతిగోపురద్వారమువంటివాఁడయ్యు రాక్షసులకు ప్రతికూలుఁడై; సర్వైశ్వర్యసంపన్నురాలైనలక్ష్మికి ప్రియుఁడయ్యు, దీపమువలన నైనప్రకాశములేని యీతనియందు దీపప్రకాశులనెడిపే రెట్లుతగును?(తగదా?)

తే. చనునె? దీపప్రకాశసంజ్ఞను దలంప
నీదృశోత్తముఁడై యన న్యాదృశోక్త
గుణత రాత్రిచరప్రతికూలుఁడైన
దీపజోచితరుచి యైన దేవునందు.

టి. నదీపజోచితరుచి=దీపమువలన కలిగినవై యుక్తములైన కాంతులు కలవాఁడు కానివాఁడు—నదీపతిజాతయైన లక్ష్మియందు యుక్తాపేక్ష కలవాఁడు.

విశ్వావసుః.— విశ్వావసువు.—

గ॥ మందమతే మైవంభాణీః॥ 441

వ. ఓమందమతీ! నీ వీచంద మనువదింపకుము ?

వృ॥ ప్రకటితదశావతారే ప్రచురాజ్యాకలనభావితస్ఫురణే
దీపప్రకాశనామ క్షమం విభావర్యుదితభీతిహారే॥ 442

అ. ప్రకటిత-దశా-అవతారే = ప్రసిద్ధపఱుపఁబడిన-వత్తికలుగుట—దశ-

అవతారే=దశావతారములుకలవాఁడై, ప్రచుర-ఆజ్య-ఆకలన-భావిత-స్ఫురణే=ప్రబలమైన-నేతియొక్క—(ఆజి=యుద్ధముయొక్క) కూడికచేత - నిశ్చయింపఁబడిన - ప్రశస్తికలవాఁడై-విభావరి-ఉదిత-భీతిహారే = రాత్రివలన — (విభా) అరి=శత్రులవలన-పుట్టిన-భయమునుపోఁగొట్టువాఁడైన, విభౌ=స్వామియందు, దీపప్రకాశనామ=దీపప్రకాశుఁడనుపేరు, క్షమం=సమర్థము.

తా. దశావతారములందును రాక్షసయుద్ధములందును ప్రసిద్ధపడి, శత్రుభయ మనునదియే లేక చేయుమను, మంచినేతితోను మిక్కిలి నేతితోను ప్రకాశించి చీఁకటిభయమే లేక చేయు నీస్వామియందు ఆదీపప్రకాశులనెడి పేరు సమర్థమైనదే.

క. సుదశావతరణకరణము
విదితాజ్యావిష్కరణసువిస్ఫురణము రా
త్ర్యుదితభయోద్ధరణ మగుట
సదమలదీపప్రకాశ సంజ్ఞయుఁ జనదో?

టి. సుదశావతరణకరణము=మంచిదశలు కలిగియుండుటకు కారణమును-మంచి దశావతారములు చేయుటయును, విదితాజ్యావిష్కరణ సువిస్ఫురణము=ప్రసిద్ధమైన నేయికలుగుటచేత ప్రకాశించుటయు-యుద్ధములు కలుగుటయందు ప్రతాపించుటయు, రాత్ర్యుదితభయోద్ధరణము=రాత్రులయందు కలిగిన—శాత్రులందు తిరుగఁ బుట్టిన రాక్షసులవలని భయమును పోఁగొట్టుటయును, అగుటన్=కలుగుటచేత.

వేదాంతదేశికవర్ణనము.

వేదాంతదేశికులు—వీరు కాంచీపురంబున తూప్పిల్కుడియందు నడమకులంబున పుండరీకదీక్షితపౌత్రుండును, తోతారాంబానంతార్యవర్యపుత్రుండును, శ్రీమద్వేంకటేశఘంటాంశసంభూతుండునై నందున వేంకటేశాభిధానుండునై, స్వమాతులుండైన కిడాంబిఅప్పిళ్ళగార్లవలన పంచసంస్కారము లభించి, వారివలననే కాణాదపాణినీయపాతంజల్యాది శాస్త్రములును, చతుస్సహస్ర

ద్రావిడప్రబంధ తద్వ్యాఖ్యానములును, వేదాంతరహస్య వైశ్వదేవక్రమాది వేదాంతవిద్యలునుఁ లభించి; శ్రీహయగ్రీవ శ్రీరంగరాజ శ్రీపాణిరాయోగీంద్రులే తిరువారాధనమై, ఆహయగ్రీవోపాసనముతోను వైనతేయసాక్షాత్కారముతోను ఘటికాసహస్రకవనోన్ముఖుండై, తూప్పిల్పిళ్లె, వేంకటాచార్య, వేంకటనాథ, వేదాంతాచార్య, వేదాంతదేశికులు అనునామాంతరములును, కవితార్కికకంఠీరవ, కవివాదిగజకంఠీరవ, భగవద్రామానుజసిద్ధాంతనిర్ధారణసార్వభౌములు అనుబిరుదనామములును గలిగి, కోవిల, పెరుమాళ్ కోవిల, తిరుమల, తిరునారాయణపుర, పురుషోత్తమాది దివ్యదేశములను సేవించుచు, స్వసేవనోపేతచేతనోజ్జీవనచేతసుండునై యుండిరి.

వీరిస్వమతస్థశిష్యులు—కుమారానయనాచార్య, కిడాంబినయనాచార్య, బ్రహ్మతంత్రజీయర్, ప్రభాకరజీయర్, వేదాంతాచార్యభట్టారక, ఎళయభట్టారక, కందాడ ఎంబార్, తిరుమలనల్లాన్లు మొదలైనవార్లు. మఱి అన్యమతస్థులుగానుండి స్వమతస్థులైన శిష్యులు—అద్వైతసార్వభౌమ, విద్వజ్జనసార్వభౌమ, కాశీవాగీశ్వరభట్టారక, సోమేశ్వరభట్టారకులు మొదలైనవార్లు.

వీరు విరచించినగ్రంథములు—గీతాప్రబంధ, అభయప్రదాన, రహస్యత్రయ, ద్రవిడోపనిషత్సారములును; అధికరణసారావళియు; తత్త్వత్రయ, కంతుక, ఘటికా, పరిహాసగాథలును; స్తోత్ర, చతుశ్శ్లోకీ, గద్యత్రయ, మీమాంసాభాష్యములును; తత్త్వ, రహస్యములపదవి, మాతృకలును; తత్త్వదీపికా, విషయవాక్యదీపికలును; మణితత్త్వ, రహస్యముల నవనీత, రత్నావళులును; రత్నావళీహృదయమును; తత్త్వత్రయ, రహస్యత్రయచులుకములును; న్యాయ, పాదుక తిలకములును; గీతార్థసంగ్రహ, సచ్చరిత్రసంగ్రహ, పాంచరాత్ర, రహస్యరక్షలును; ప్రణవాకృతి, పుణ్యకోటి, ఆనందనిలయ విమానవైభవములును; అంజలివైభవమును; ఆదినాథ, జగన్నాథ, వేంకటేశ, దీపప్రకాశ, లక్ష్మీనృసింహ, శ్రీరంగరాజస్తవములును, అభీతి, మతి స్తవములును; పరమార్థ, దేహళీశ, గోదా, శ్రీస్తుతులును; వేంకటేశప్రపత్తియు; దశావతార హయగ్రీవస్తోత్రములును; అష్టభుజ, నృసింహ, సుదర్శనాష్టకములును; అచ్యు

త, దయా, శరణాగతి, సంప్రదానశతకములును; వ్యూహపంచక, న్యాసదశక ములును; న్యాస, గోపాలవింశతులును; వరదరాజ, గరుడపంచాశతులును; యతిరాజసప్తతియు, పాదుకాసహస్ర, మీమాంసాపాదుకలును; న్యాయ, సంప్రదాయ పరిశుద్ధులును; సర్వార్థసిద్ధియు; భగవద్ధ్యానసోపాన, పరమపదసోపానములును; వాక్యత్రయవివరణ, నిగమ పరిమళ, ఉపకారసంగ్రహ, విరోధిపరిహార, సారాసార, సారసంక్షేపరహస్య, న్యాయసిద్ధాంజనములును; మఱి కణ్ణినుణ్ శిరుత్తాంబువ్యాఖ్యాన, వేదార్థసారసంగ్రహవ్యాఖ్యానములును; మఱియు దృష్టినిరసన, పరమతభంజన అద్వైతఖండనములును; మఱియు ననేకములును చేసి, అందఱను పఠనపాఠనముల చే ప్రహర్షపఱచుచుండినవారు.

గ॥ నిరూప్యసానందమ్॥ 443

వ. అటు నిరూపించి యానందించి.

వృ॥ శ్రీరంగేశ్వరశాసనా దధిగత శ్రుత్యంచలాచార్యకమ్
దాంతం యం కవివాదిదంతిహరి రిత్యార్యా వదంతి క్షితౌ
సర్వస్యామపి హంత తర్కసరణౌ స్వాతంత్ర్యమాసేదుషామ్
సుత్రామా సహి వేంకటేశకవిరా డత్రావిరాసీ ద్గురుః॥444

అ. శ్రీరంగేశ్వర శాసనాత్ = శ్రీరంగనాథునియాజ్ఞవలన, అధిగత-శ్రుత్యంచల-ఆచార్యకం=అవలంబించిన-వేదాంత ఆచార్యులనెడి పేరుగలవారును, దాంతం=దాంతియనెడి జితేంద్రియత్వగుణము గలవారును, సర్వస్యాం=సకలమైన, తర్కసరణౌ=తర్కశాస్త్రమార్గమందు, స్వాంతంత్ర్యం=స్వతంత్రతను, ఆసేదుషామపి=పొందినవారికిఁగూడ, సుత్రామా=ఇంద్రునివంటివారును, యం=ఎవరిని, ఆర్యాః=పెద్దలు, కవివాదిదంతిహరిః=కవులును ప్రతివాదులు ననెడి ఏనుఁగులకు సింహము, ఇతి=అని, క్షితౌ=భూమియందు, వదంతి=చెప్పుచున్నారో, సః=అట్టి, గురుః=గురువులైన, వేంకటేశకవిరాట్ = వేంకటేశులనెడి కవిరాజు, అత్ర=ఇక్కడ, ఆవిరాసీద్ధి=పుట్టిరికదా? హంత=ఆహా!

తా. శ్రీరంగనాథులవలన వేదాంతాచార్యులనియు, శిష్టులచేత తర్కశా

స్తవేత్తలలో ప్రధానులనియు కవివాదులనెడి గజములకు సింహమనియు, పేరు పొంది, ఆచార్యులైన యీ వేంకటేశులనెడి కవిరాజు ఈ కాంచీపట్టణమందు అవతరించినవారు.

శా. దాంతుండుద్భవమైయుటన్ సకలసత్తంత్రస్వతంత్రుండు, శ్రీ
కాంతుండున్ దను నర్థిఁ డంచుజగతిన్ గాంతిం పరతింపవే
దాంతాచార్యతయీన్ వహించెఁ గవిరాట్ జై తార్కికుల్ వాదులన్
దంతీంద్రంబులకున్ మృగేంద్రమగుటన్ దాన్ వేంకటేశ ప్రథన్.

గ॥ జనా నుద్దిశ్య॥ 445

వ. జనుల నుద్దేశించి.

వృ॥ భేదాభిదా విషయవాదాపత ద్దురుపపాదార్థసాధకమదో
త్సాదావహోద్భుతమఖాదాపగా స్యదవినోదాభిజాతభణితిః
పాదారవిందనతభేదాపనోద చతురోదారమాధవగుణా
స్వాదాభితుష్ట ఇహ మోదాయ వో భవతు వేదాంతదేశికమణిః॥

అ. భేద...భణితిః—భేదఅభిదా=భేదాభేదములైన ద్వైతాద్వైతముల యొక్క, వాద=వాదమునకై, ఆపతత్=వచ్చుచున్న, దురుపపాదఅర్థ=చెప్పఁ గూడనియర్థములను, సాధక=సాధించువారియొక్క, మదఉత్సాద=గర్వము ను నివారించుటకే, ఆవహ=ప్రవహించుటచేత, అద్భుత=ఆశ్చర్యమైన, మఖాద ఆపగా=దేవనదియైన గంగానదియొక్క, స్యద=వేగమువలె, వినోద = విలాస ముతో, అభిజాత=పైకిలేచిన, భణితిః = వాక్యములుగలవారై, పాదా...తు ష్టః-పాదారవింద = తనపాదపద్మములను, నత = ఆశ్రయించినవారియొక్క, భేద=కష్టములను, అపనోద=పోఁగొట్టుటయందు, చతుర=సమర్థమై, ఉదార= అతిశయించిన, మాధవగుణ ఆస్వాద=భగవద్గుణానుభవమందు, అభితుష్టః= సంతోషించినవారైన, వేదాంతదేశికమణిః = వేదాంతాచార్యులు, ఇహ = ఇ క్కాంచీపట్టణమందు, వః=మీకు, మోదాయ=సంతోషమునకై, భవతు = అగుదురుగాక.

తా. ద్వైతాద్వైతవిషయవాదములలో దురుక్తార్థములు సాధించువారి గర్వమణంచుకై గంగావేగము గలవాక్కులతోను, స్వాశ్రితులకష్టములను తొలఁచుకై సమర్థములైన భగవద్గుణముల యనుసంధానములతోను సంతోషించుచుండు ఆవేదాంతాచార్యులు మనలనుకూడ సంతోషింపఁజేయుదురుగాక.

సీ. ద్వైత మద్వైత మా । పాదించువిషయమై
    నిందార్థములె యెప్డు । నిర్ణయించు
వారలగర్వము । ల్వారింప నద్భుతా
    వహ మయి గంగా ప్ర । వాహమువిధము
వేగమై మధురమై । విమల మహా వాగ్ధారఁ
    బరఁగి, పాదాంబుజ । ప్రణతిఁ జేయు
వారలదుఃఖము । ల్వారింపఁగాఁ దాని
    చాతుర్యమును గాంచి । సంభ్రమించు

తే. మాధవాద్భుతగుణగణా । స్వాదజనిత
మోదభూయిష్ఠమానస । మునఁ జెలంగి
దేవమణిఁ బోని వేదాంత । దేశికమణి
మీకు మాకును మోదంబు । మీఱ నొసఁగు.

అపిచ.—మఱియు.—

వృ॥ నానామ్నాయపరిశ్రమం కలయతాంనాస్త్యేవశాస్త్రేషుధీః
సత్యోరప్యనయో స్తయో ర్నసులభా సాహ్యాకృతా సాహితీ
అప్యేతాసు సతీషు నాస్తి వినయో నాచారభ క్తిక్షమా
చాతుర్యస్సచ సాచ సాచ సచ తా శ్చాలంబ్యఖేలంత్యముమ్॥

అ. నానా ఆమ్నాయపరిశ్రమం = నానావిధములైన వేదములయందు అధ్యయనాదికష్టమును, కలయతాం=కలిగించుకొనుచున్నవారికి, శాస్త్రేషు = శాస్త్రములందు, ధీః=జ్ఞానము, నాస్త్యేవ=లేనేలేదు; తయోః=ఆ, అనయోః= ఈవేదశాస్త్రాభ్యాసములయందలి ధీవిశేషములు, సత్యోఃఅపి = ఉండియున్న

సా=ఆ, అక్షతా=చెడనిదైన, సాహితీ=సాహిత్యము,నసులభాహి=లభించునది కాదుకదా? ఏతాసు=ఇవి, సతీష్వపి=ఉండియు; వినయః=అణఁకువ,నాస్తి=లేదు; ఆచార-భక్తి-క్షమా-చాతుర్యాః=సత్ప్రవర్తనము-భక్తి-శాంతి-చతురత్వమును,న=లేవు;సచసాచసాచసచతాః=అది అది అది ఆదియుఅదియును,అముం=ఈవేదాంతాచార్యులను, అలంబ్య=అవలంబించి, ఖేలంతి=క్రీడించుచున్నవి.

తా. అనేకులు వేదవేత్తలయ్యును శాస్త్రిజ్ఞులుకాకయు,వేదశాస్త్రిఉభయజ్ఞులయ్యును సాహిత్యపరులు కాకయు, సాహిత్యముతోడను వేదశాస్త్రిజ్ఞులయ్యును వినయాచార భక్తిశాంతి చాతురీగుణములు లేకయున్నారు. వీరో ఆగుణములన్నియుఁ గలిగి లోకోత్తరులై యున్నవారు.

అపిచ:—మఱియు.—

ఉ. జానుగ వేదవేదులకు శాస్త్రపరిశ్రమ యుండ, దుండినన్
గాన సమీహ సాహితియుఁగల్గదు, కల్గిన సద్వినీతియో ?
మానుగ నుండ, దుండ వసమానసమాచరణానురాగభా
గా,నుపమక్షమా,క్షమతలన్నియు,నాగురునందుఁగందమా
దానిని దాని దాని మఱిదానిని దానిని దాని దానినే.

టి. జానుగన్=మనోజ్ఞముగ, సమీహన్=మంచికోర్కెతో, సమాచరణము=సదాచారము, అనురాగభాగము=ప్రేమతోడిభక్తి, అనుపమక్షమ=సాటిలేనియోర్పు, క్షమత=సమర్థత. (పంచపాదియుత్పలమాలావృత్తము.)

హయగ్రీవవర్ణనము.

తురగముఖదేవుఁడు—హయగ్రీవుఁడు-మధుకైటభ రాక్షసులు వేదములను అపహరించికొనిపోయి పాతాళమున అణఁచివేయఁగా, యోగనిద్రలోనుండిన విష్ణుమూర్తి బ్రహ్మప్రార్థనచే మేలుకొని మనుష్యశరీరముతో హయగ్రీవముతోను (గుఱ్ఱపుమొగముతోను) వచ్చి ఆవేదములను దెచ్చియిచ్చెను. మఱియొకప్పుడు ఈవేదముల నపహరించుకొనిపోయి సముద్రములో దాఁచివేసిన సోమకాసురుని మత్స్యావతారమై సంహరించి ఆవేదములుదెచ్చి బ్రహ్మకిచ్చెను.

కిం బహునా.—విశేషమేల?—

వృ॥ అర్వాంత మాస్యే త ముపాస్య దేవం
గర్వం తమోజం కుదృశాం ప్రశాంతమ్
కుర్వంత మేకం గురు మంతరేణ
గుర్వంతరం కోఽత్ర గుణీ వృణీతే॥ 448

అ. ఆస్యే=ముఖమందు, అర్వాంతం=అశ్వరూపుఁడైన, తం దేవం=ఆ హయగ్రీవస్వామిని, ఉపాస్య = సేవించి, కుదృశాం=కుదృష్టులైన దుర్వాదులయొక్క, తమోజం=అజ్ఞానమువలనఁ గలిగిన, గర్వం=గర్వమును, ప్రశాంతం=అణఁగినదానిఁగా, కుర్వంతం=చేయుచున్న, గురుం=వేదాంతాచార్యులను, ఏకం అంతరేణ=ఒకరినితప్ప, గురు అంతరం=వేఱు ఆచార్యుని, గుణీ=గుణవంతుఁడు, కః=ఎవఁడు, అత్ర=ఇక్కడ, వృణీతే=అంగీకరించుచున్నాఁడు?

తా. హయగ్రీవోపాసకులై దుర్వాదుల గర్వ మణఁచుచుండు నీవేదాంతాచార్యుల నేగాక, మఱి వేఱొకని గుణవంతుఁ డంగీకరింపఁడు.

తే. తురగముఖదేవు సముపాసకేఁ బరఁగఁ జేసి
కుత్సితుల తమోజపుగర్వకే ముత్సహించి
తెరలిచిన గురు విడిచి వేకే ఱొరుని గురుని
గుణియు నగువాఁడు నేవాఁడు కొని వరించు.

కృశానుః.—కృశానువు.—

గ॥ వయస్య మాస్తైవం వద? య దేతత్పక్షావలంబనతః పక్షాంతర స్వీకార ఏవ వర ఇతి మే ప్రతిభాతి॥ 449

వ. చెలిమికాఁడా! పలుకకుమిట్లు? అట్లు వేఱొరుని గురుని వరియింపఁ గాదను మర్కటకిశోరన్యాయసిద్ధమైనపక్షం బవలంబించుటకంటె "కష్టంకర్మ" అని మార్జాలకిశోరన్యాయ సిద్ధమైన పక్షంబు నవలంబించుటయే మేలని తోఁచుచున్నయది.

టి. కోఁతి యొక్కడ ఎగురుచున్నను, దానిఁబట్టుకొని దానిపిల్లయే పాలు త్రాఁగును. పిల్లి తనపిల్లను నాకుచునుండియే దానికిపాలిచ్చి పెంచుచుండును. ఇట్లు తల్లియే పిల్లకు పాలుత్రాగించునట్లు మనము భగవచ్ఛేషభూతులమై తద్రక్షణయుననే యుండువారము.

తథాహి.—అది సరే.—

వృ॥ యస్మిన్పక్షేఽస్తిమోక్షో గురుణి లఘునివా సాధనేఽప్యప్రయుక్తే। శ్లాఘాహేతుశ్శ్రమార్థ వ్యయకరయజనాద్యగ్ర్యకర్మప్రహాణమ్ । తంహాంతో పేక్ష్యపక్షం శ్రయతి జగతి కః కామ్యవేదోక్తకర్మా। నుష్ఠానావశ్యకత్వప్రకటనకఠినం వేదచూడార్యమార్గమ్॥ 450

అ. యస్మిన్ పక్షే=ఏపక్షమందు, గురుణి=మహత్తైనది గాని, లఘునివా=అల్పమైనదిగాని, సాధనే=ఉపకరణమైనకర్మ, అప్రయుక్తేపి=ప్రయోగింపఁబడనిదైనను; శ్లాఘాహేతుః=శ్లాఘించుటకు కారణమైన, మోక్షః=మోక్షము, అస్తి=కలదో; శ్రమ-అర్థవ్యయ-కర-యజనాది-అగ్ర్యకర్మ-ప్రహాణం = ఆయాసమును - ద్రవ్యనాశమును - చేయునట్టి - యజ్ఞాదులైన - బ్రాహ్మణకర్మల యొక్క - పరిత్యాగముగలదైన, తం పక్షం=అట్టి తెంగలవారిపక్షమును, ఉపేక్ష్య=విడిచి, కామ్య-వేదోక్త-కర్మ-అనుష్ఠాన - ఆవశ్యకత్వ-ప్రకటన-కఠినం=కామ్యములై, వేదోక్తములైన-యజ్ఞాదికర్మలను - అనుష్ఠించుటయే - ఆవశ్యకమగుటను - ప్రకటించుటయందు - దుష్కరమైన, వేదచూడార్య - మార్గం=వేదాంతాచార్యులయొక్క-పక్షమును, జగతి=లోకమందు, కః=ఎవఁడు, శ్రయతి=ఆశ్రయించుచున్నాఁడు? హంత=అయ్యో!

తా. తాను తెంగలపక్షమున ముముక్షులై అల్పానల్పములైన మోక్షసాధనములలో నేదియైనఁ జేయకయే, యజ్ఞాదికర్మలను గూడ విడిచి; కామ్యకర్మల ననుష్ఠించుటే ఆవశ్యకమని ప్రకటించు వీరివడగలపక్షమవలంబించువాఁ డెవఁడు?

శా. ఏ దానిం గొని మోక్ష మొందుఁ బురుషుం డేసాధనం బేసి యా

పాదింపంబడ కట్టిపథమునకుం గైబళ్లాంతరం బెక్కుడే?
వేదోక్తంబదియైనఁ గామ్యమగుటన్ వేదాంతవర్యాగ్ర్యమా
ర్గాధీనం బగుకష్టకర్మమెవఁ డీహం జేయు,నూహింపుమా?

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ నిరూపణనిపుణోఽపిభవాన్ కథమేవం కథయతి॥ 451

వ. కృశానూ ! నీవు నిరూపించు నిమిత్తమున నిపుణుఁడవే యైనను ; ఎటుల నీ వీవేదాంతదేశికుల గుఱించి నుతించుచున్నావు?

వృ॥ వేదాంతాగ్రవిశోధితం హితపథం వ్యాధూయసాధూచితమ్
చాపల్యాదనురుంధతే తదితరం పంథానమంధానరాః
ఇష్టం భక్షయ కాంతయాచవిహరే త్యేవం ప్రియాలాపినమ్
రోగార్తాశ్చపలాస్తువంతి నతు తం యఃపథ్యవాదీభిషక్॥

అ. అంధాః=తెలివిలేక గ్రుడ్డివారైన, నరాః=మనుష్యులు, సాధూచితం=సత్పురుషులకు యోగ్యమై, వేదాంతాగ్రవిశోధితం=వేదాంతార్థములందు పరిశోధింపఁబడిన, హితపథం = హితమైనమార్గమును, వ్యాధూయ = విడిచి, చాపల్యాత్ =చపలగుణముచేత, తత్ ఇతరం=దానికంటె వేఱైన, పంథానం=మార్గమును, అనురుంధతే=అనుసరించుచున్నారు. చపలాః=చంచలగుణముగలవారై, రోగార్తాః=వ్యాధిచేత పీడితులైనవారు, ఇష్టం=ఇష్టమైనదానిని, భక్షయ=భక్షించుము? కాంతయాచ=స్త్రీతోఁగూడ, విహర=విహరించుము? ఇతిఏవం=అనియిట్లు, ప్రియఆలాపినం=ప్రియములాడువానిని, స్తువంతి=పొగడుచున్నారు. యః=ఎవఁడు, పథ్యవాదీ=పథ్యమునే చెప్పునట్టివాఁడైన, భిషక్=వైద్యుఁడో? తంతు=వానినో, నస్తువంతి=పొగడరు.

తా. వ్యాధిగ్రస్తులు చపలగుణముఁగలిగి, కావలసినది తిను? కాంతతోవిహరించు? అని చెప్పెడువానిని పొగడుకొనుచు, అదివద్దు ఇదివద్దు అని పథ్యముంచుమని చెప్పెడు వైద్యునైన, పొగడుకొనరు. అట్లే తెలివిలేనివారు వేదాం

తార్థములం దేర్పఱుపఁబడిన సన్మార్గము వదిలి, చపలగుణములో వేఱుమార్గము నవలంబించుచున్నారు.

తే. వేదచూడార్థశోధితా వితథపథము
విడిచి పరకీయపథము నె పడయువారు
కోరినవె కొను? మొనయుము దార ననెడు
వైద్యునకె కూర్తు, కూర్తురె? వైద్యు నితరు.

కించ.— మఱియు.—

వృ॥ ఆమ్నాయమౌళిగురుణా కరుణాకరేణ
నావాతరిష్యత యదీహ భవాబ్ధినావా
అజ్ఞాతభక్తి జగదశ్రుతసచ్చరిత్రమ్
అజ్ఞాతశాస్త్ర మభవిష్య దవైదికంచ॥ 453

అ. భవాబ్ధినావా=సంసారసముద్రమునకు ఓడవంటివారై, కరుణాకరేణ=దయానిధియైన, ఆమ్నాయమౌళిగురుణా=వేదాంతాచార్యులచేత, ఇహ=ఈలోకమందు, నఅవాతరిష్యతయది=అవతరింపఁబడఁగలది యైనయెడల; జగత్=ఈలోకము, అజ్ఞాతభక్తి=తెలియఁబడనిభక్తిగలదియును, అశ్రుతసచ్చరిత్రం=వినఁబడని మంచినడవడిగలదియు, అజ్ఞాతశాస్త్రం=తెలియఁబడని శాస్త్రము కలదియు, అవైదికంచ=వైదిక కర్మాచరణము లేనిదియునుగా, అభవిష్యత్=కాఁగలదు.

తా. కరుణానిధియై సంసారసముద్రమును తరింపఁజేయు నీవేదాంతాచార్యులే యీలోకమం దవతరింపకపోయిరేని, యీలోకమే భక్తిహీనమై సత్ప్రవర్తనము శాస్త్రజ్ఞానము వైదికచింతయును లేనిదై పోవును.

తే. అవని శ్రుతిశిరోగురుఁ డిటు లవతరింపఁ
డాయెనేని శ్రుతి శ్రుతసంప్రదాయభక్తు
లలవరించుట జగమున కకట యెటు? భ
వాంబుధి తరించుట యెటు? లే కతనికరుణ.

పునరాలోచ్య.—మఱల నాలోచించి.—

గ॥ అస్త్వఖలు నిగమమౌళిగురో రశేషవిద్యాసముద్ర తల స్పర్శి
త్వా దధునాతనవిబుధవ్యూహాసమభివ్యాహారో నోచితః॥ 454

వ. ఈ వేదాంతదేశికు లను వీరికిఁ గల యశేషవిద్యా విశేష
సముద్రమందలి తలస్పర్శిత్వమువలన నిప్పటిశిష్టసమష్టితో
సమముగఁ జేర్చి చెప్పుట యొప్పియుండదు కదా ?

కించ.—మఱియు.—

శ్లో॥ నిశమయతి యః కిల దృశా
నిశామయత్యంఘ్రిణా చ యో విశ్వమ్
గజతురగౌ చ ముఖే యౌ తై
స్సహ వేదాంతదేశికో గణ్యః॥ 455

అ. యః=ఎవఁడు, దృశా=కంటి చేత, విశ్వం=ప్రపంచమును, నిశమయతి=వినుచున్నాఁడో; యః=ఎవఁడు, అంఘ్రిణా చ=కాలితోను, నిశామయతి=చూచుచున్నాఁడో; యౌ=ఎవరు, ముఖే=మొగమందు, గజతురగౌ చ = ఏనుఁగు గుఱ్ఱములునున్నవో; తైస్సహ=వారితోఁగూడ, వేదాంతదేశికః=వేదాంతాచార్యులు, గణ్యః=ఎంచఁదగినవారు.

తా. కన్నులే చెవులుగాఁగల ఆదిశేషునితోను, కాలను గన్నుగల గౌతమునితోను, ఏనుఁగుమొగమె తనమొగముగాఁ గల విఘ్నేశ్వరునితోను, గుఱ్ఱముమొగమె తనమొగముగాఁ గల హయగ్రీవునితోను సమముగా ఈ వేదాంతాచార్యు లెన్నఁదగియున్నవారు.

క. కనుఁగొనలను వినునతఁ డడు
గునఁ గనుఁగొనెడునతఁడును గుఱ్ఱపుమొగముం
గన నేనుఁగుమొగముం గలి
గినవారును బోల నితఁడు గేవలుఁ డగునే?

టి. ఇట వీరితో పోలెడివారు వరుసగ శేషగౌతమహయగ్రీవగజాననులు.

దృశా నిశమయతి=కంటితో వినుచున్నవాఁడు.—

ఆదిశేషుఁడు— ఇతఁడు కద్రూకశ్యప బ్రహ్మల ప్రథమపుత్రుఁడై అనేక దివ్యక్షేత్రములందు తపస్సుచేసి బ్రహ్మను ప్రార్థించి అతనిచే అతిశక్తినిపొంది వేయిపడిగలతో భూభారమును వహించుచు గరుడునిస్నేహించుచు విష్ణువునకు శయనాసనాది రూపములతో పరిషద్గణప్రధానుఁడై చతుశ్శ్రీవసులైన సకల విధసర్పములకును రాజాధిరాజై యుండునతఁడు.

అంఘ్రిణా నిశామయతి=కాలితో చూచుచున్నవాఁడు.—

గౌతమర్షి — 52 వృత్తముక్రింద చూడుము?

ముఖేగజః=మొగమందు ఏనుఁగుమొగమురూపము కలవాఁడు.—

విఘ్నేశ్వరుఁడు— ఇతఁడు పార్వతీశ్వరుల ప్రథమపుత్రుఁడై తన్నుఁ గొలుచువారికి విఘ్నములు కలుగకుండఁజేయుచు, దక్షయజ్ఞధ్వంసమున తనతమ్ముఁడైన వీరభద్రునిచేత తనతల నఱకఁబడి, ఈశ్వరునియాజ్ఞచేత ఏనుఁగుతల నంటించి బ్రతికింపఁబడి ; గజముఖుఁడు, ఏకదంతుఁడు, విఘ్నేశ్వరుఁడు, వినాయకుఁడు, లంబోదరుఁడు, హేరంబుఁడు, మోదకహస్తుఁడు, మూషకవాహనుఁడు అను నిట్టిపేళ్ళతో ప్రచురపడుచు; కుమారస్వామికి అన్నయై తండ్రికి ప్రమథగణప్రధానుఁడై యున్నయతఁడు.

ముఖేతురగః— మొగమందు గుఱ్ఱముమొగమురూపము కలవాఁడు.—

హయగ్రీవుఁడు— 405 వృత్తముక్రిందఁ జూడు?

విచింత్య.—ఆలోచించి.—

వృ॥ గంభీరశబ్దేన విశాలమోహ
దశాపిశాచ గ్రహమోచనేన
ఘంటా హరే ర్వేంకటనాథరూపా
కల్యాణ ముల్లాసయతి శ్రుతీనామ్॥ 456

అ. హరేః=వేంకటేశ్వరునియొక్క, వేంకటనాథరూపా=వేదాంతాచార్య రూపమైన, ఘంటా=గంట, విశాల-మోహదశా-పిశాచగ్రహ-మోచనేన = విశే

షమైన-అజ్ఞానపక అనెడు-పిశాచము పట్టుటను - విహసించునదియైన, గంభీర శబ్దేన=గంభీరమైన శబ్దముతో-వ్యాఖ్యారూపవాక్కుతో, శ్రుతీనాం = చెవులకు-వేదములకు, కల్యాణం=శుభమును-శుభార్థమును, ఉల్లాసయతి=ఉల్లసింపఁ జేయుచున్నది.

తా. ఈవేదాంతాచార్యరూపమైన వేంకటనాథుని ఘంటాఘోషము పిశాచమునువలె అజ్ఞానమును బోఁగొట్టి, తన గంభీరమైనధ్వనిచేతవలె వ్యాఖ్యావాక్కుచేత చెవులకువలె వేదములకుఁ ఉల్లాసము కలిగించుచున్నయది.

క. వేంకటనాథునిఘంటయె
వేంకటనాథార్యరూప వివరిణతం బై
కొంకక మోహపిశాచభ
యంకరగంభీరశబ్దమై తగుశ్రుతులన్.

పునశ్చమత్కారమ్.—మఱల చమత్కారముతో

శ్లో॥ వేదాంతాచార్యశబ్దోఽస్మిన్ వేదాంతస్థాపనేక్షమః
ఇమం వివేకం కుర్వంతో దాంతాచార్యంచ తం విదుః॥ 457

అ. అస్మిన్=ఈలోకమందు, వేదాంతాచార్యశబ్దః=వేదాంతాచార్య లను నామపదము, వేదాంతస్థాపనే = వేదాంతార్థములను స్థాపించుటయందు, క్షమః=సమర్థమైనది; ఇమం=ఈ, వివేకం=విచారమును (ఈపదమును, వివేకం=విడిచినవే అక్షరముకలదానిఁగా) కుర్వంతః=చేయువారు, తం=ఆవేదాంతాచార్యులను, దాంత ఆచార్యంచ - దాంత = ఇంద్రియ నిగ్రహము గల వారికి, ఆచార్యం=ఆచార్యునిగాను, విదుః=తెలిసికొనుచున్నారు.

తా. ఈవేదాంతాచార్య లనుతిరునామము వేదాంతార్థస్థాపకులని తెలిపించియు, వే అక్షరమును విడిపించునసెడి వివేకపదార్థమును దెలిసికొన్నవారు వారికిఁగల దాంతాచార్య లనుతిరునామమునుగూడ తెలిసికొనుచున్నారు.

క. వేదాంతాచార్య లనన్
వేదాంతస్థాపనన్ వివేకము నిజమే

యీడానగ వింత యవును
వేదాంతాచార్యులన వివేకముఁ దగుటన్.

టి. వివేకము=వివేచనాశక్తి-విశేషమైన 'వే' యనునక్షరముకలది యగుట, (2) విగతమైన 'వే' యనునక్షరము కలదియగుటయు.

కృశానుః.—కృశానువు.—

గ॥ కథంనామ ద్రుహిణ గృహిణీ చికురనికురంబచుంబి చంపక కుసుమసుకుమారతరాః కవికథకకంఠీరవ గురోర్గిరోఽపి దుస్తరప్రస్తరోదర నిష్ఠురబహిష్ఠ సాసూయహృదయనిర్భేదాయ జాయంతే॥ 458

వ. సరస్వతీసతీ చికుర నికరాంచత్కాంచనకుసుమ సుకుమారతరంబులగు నీకవి కథక కంఠీరవగురువు భాషణంబు లాభీషణపాషాణోపమేయ సాసూయదుర్హృదయ హృదయనిర్భేద నిర్భరప్రభవంబులు నగును.

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ సఖే! శృణుతావత్॥

వ. చెలికాఁడా! వినుమా?

వృ॥ వేదాంతార్యగిరః ప్రసూనమృదవో మోదందధానాస్సతామ్
ప్రౌఢగ్రావకఠోరకాణ్యపి పరం భిందంతి హృంది ద్విషామ్।
నందాద్యార్యజనాభినందితమృదుస్పర్శోఽపి పాదో హరే
ర్దుర్భేదే శకటాసురేతు శతకోట్యాకారమాగాన్న కిమ్॥ 459

అ. ప్రసూనమృదవః=పూవులవలె మెత్తనివై, మోదం=సంతోషమును, సతాం=సత్పురుషులకు, దధానాః=చేయునవియైన, వేదాంతార్యగిరః=వేదాంతాచార్యవాక్కులు, ప్రౌఢగ్రావ-కఠోరకాణ్యపి=గొప్పరాలవలె-కఠినములైనవియును, ద్విషాం=విరుద్ధులయొక్క, హృంది=హృదయములను, పరం=మిక్కిలి,

భిందంతి=భేదించుచున్నవి; నందాది-ఆర్యజన-అభినందిత-మృదుస్పర్శః అపి=నందగోపులు మొదలైన-పూజ్యులైనవారిచేత-సంతోషింపఁబడినదై-మెత్తనైన సంస్పర్శముకలదియైనను, హరేః పాదః=ఆశ్రీకృష్ణునిపాదము, దుర్భిదే=భేదింప శక్యముకాని, శకటాసురేశు=శకటాసురునియందో, శతకోటి-ఆకారం=వజ్రాయుధముయొక్క-స్వరూపమును, నఅగాత్ కిం=పొందలేదా?

తా. నందగోపాదుల కానందకరమై అతిమృదువైన శ్రీబాలకృష్ణుని పాదము శకటాసురునివిషయమై వజ్రాయుధమువలె నైనట్లు; ఈవేదాంతాచార్యుల శ్రీసూక్తులు అతిమృదువులైనను, అతికఠినములైన గుండ్రాలవలె పరమతస్థులహృదయములను భేదించుచున్నవికదా?

మ. కవికంఠీరవగీర్వరాలు, మృదులశ్లాఘ్యాతప్రసూనోత్కరా
లవనిఁ దుష్టికరాలు, నిష్ఠురతరాలైనఁ ద్విషద్ధృద్గిరి
న్నివహోద్యద్భిదురాలురాజిలవె?యిట్లీఁ బాలకృష్ణాంఘ్రిప
ల్లవముల్ శైశవమందె తచ్ఛకటభృద్దక్షోద్రిభిద్వజ్రమై.

టి. ద్విషత్-హృత్-ద్రుమత్ - నివహ-ఉద్యత్ - భిదురాలు=శత్రులయొక్క-హృదయములనెడి - గుండ్రాలయొక్క - సమూహమునకై - లేచుచున్న-వజ్రాయుధములైన.

గ॥ ఏవ స్సప్రార్థన మంజలిం బద్ధ్వా॥ 460

వ. మఱిలఁ బ్రార్థనాపూర్వకముగఁ బ్రాంజలియు బంధించి.

వృ॥ దర్పావిష్టకుదృష్టి దుష్టసమయోత్సాదాయ భేదాంకురో
ద్భేదాయ ప్రబలే కలావపి జయోత్పాదాయ వేదాధ్వనః
శ్రీమల్లక్ష్మణ పక్ష రక్షక బుధామోదాయ పాపాటవీ
చ్ఛేదాయార్థిమను త్తరుర్విజయతే వేదాంతవిద్యాగురుః॥461

అ. దర్ప-ఆవిష్ట-కుదృష్టి-దుష్ట-సమయ - ఉత్సాదాయ=గర్వముచేత-ఆవేశింపఁబడినవారైన - దురభిప్రాయములయొక్క - దుష్టమైన-నిష్కర్షసిద్ధాంతమును-తొలఁగించుటకును, భేద-అంకుర-ఉద్భేదాయ=ద్వైతవాదముయొక్క-

ఆరంభమును-ఎత్తివేయుటకును, కలౌ=కలియుగము, ప్రబలేపి=ప్రబలమైయుం డియు; వేదాధ్వనః=వేదమార్గమునకు, జయ-ఉత్పాదాయ=జయమును-కలిగిం చుటకును, శ్రీమత్-లక్ష్మణపక్ష-రక్షక-బుధ-ఆమోదాయ=సంపద్యుక్తమైన-రా మానుజీయమతమునకు - స్థాపకులైన-సత్పురుషులను - సంతోషపఱచుటకును, పాప-అటవీ - ఛేదాయ=పాపములనెడి - అడవిని-ఛేదించుటకును, అర్థి-మరు త్తరుః=కోరువారికి-కల్పవృక్షమైన, వేదాంతవిద్యాగురుః=వేదాంతవిద్యాచా ర్యులు, విజయతే=జయోత్కృష్టు లగుచున్నారు.

తా. గర్వితులైన మతాంతరుల సిద్ధాంతములను, ద్వైతమతవాదములను, సకలదోషములనుఁ వారించుచు; వేదమార్గములకు విజయమును, విశిష్టాద్వైత రామానుజ మతస్థాపకులకు సంతోషమునుఁ కల్పవృక్షమువలె కలిగించుచు; ఈవేదాంతాచార్యులు సర్వోత్కృష్టులుగా నున్నవారు.

సీ. దర్ప మావేశించు । దన్యనేతరులయు
 సముదయసమయము । సమయఁ జేయ
భేద మాతద్ద్వయ । వాదివాదము సము
 ద్భేద మద్వయముగఁ । బృథివిఁ జేయఁ
గలియుగమందును । గలయాగ నామ్నాయ
 పథమునకు జయంబు । పదిలపఱుప
రామానుజీయమై । రమణీయమైనట్టి
 సత్సంప్రదాయము । సఫలపఱుప

తే. ధర దురాపపాప వనులఁ । ద్వర దహింప
 వినతజనతాభిలాష లా । విష్కరింప
 సారరాజమహీజము । సరణి ధరణిఁ
 దేజరిల్లెను వేదాంత । దేశికమణి.

ఇ. శ్రీమల్లక్ష్మణ పక్షము = శ్రీ రామానుజీయమతము — ఇది ద్వైతా ద్వైతమతములకంటె విశిష్టమై విశిష్టాద్వైతమత మనఁబడును. (అనఁగా)

ఈలక్షణమునిపక్షమున తెంగలవైష్ణవమతము-జాతిభేదము లేక, వీతరాగులై భగవద్విషయమున ప్రపత్తినిష్ఠులైన ప్రపన్నులు తమతమ ఆత్మయాత్ర ఈశ్వరాధీనమే, దేహయాత్ర కర్మాధీనమె అనియు నిశ్చయించుకొని, ఉపాయాంతరమువిడిచి, ఉపేయమైన భగవత్కైంకర్యములోనే అన్వయించుచు, బ్రహ్మసంహిత యైన ద్రావిడ వేదాధ్యయనముతోను ధ్యానానుసంధానముతోను ఆచార్య నియమన ప్రకారము సదాచారముననే కాలక్షేపము చేయఁబడుచుండెడి విశిష్టాద్వైతమతము.

ఈవిశిష్టాద్వైతము.—నిత్యనిరవద్య నిరవయవ నిర్వికార అజడానందాణురూప జ్ఞానాశ్రయమై ఈశ్వరునకె శేషమై యుండునట్టి నిత్యముక్తబద్ధాత్మకమై ఆత్మవాచ్యమైనచిత్తును, సత్వసంపన్నమై నిత్యమై జ్ఞానానందమయమై కేవలము భగవదిచ్ఛామాత్రప్రకారమై యుండియు జడమై ప్రకృత్యాదిచతుర్వింశతితత్వమయమై మహదాదివికారములఁ గలిగించుచు శరీరరూపమునై యుండునట్టి పంచభూతాత్మకమై అనాత్మవాచ్యమైన అచిత్తును, నిఖిలహేయప్రత్యనీకానంతజ్ఞానానందైక స్వరూపుఁడై కల్యాణగుణపరిపూర్ణుఁడై సృష్టిస్థితిలయకర్తయు భర్తయు భోక్తయు శ్రీభూనీళాధిపతియు పరవ్యూహవిభవాంతర్యామ్యర్చావతారుఁడునై పరమాత్మవాచ్యమైనఈశ్వరుఁడును అనెడు త్రివిధములతో విశిష్టమైన అద్వైతము. ఇదియె-ఆళ్వారులు రామానుజులు మొదలైన పూర్వాచార్యుల సమ్మతమైన మతము.

నృసింహస్వామివర్ణనము.

(నరహరిః=నరసింహస్వామి.—30౹ వ వృత్తమునుపైగ ఇతిహాసము.)

గీ॥ ఇత్యన్యత్రో దృష్టిం విన్యస్య ప్రాంజలిస్సన్॥ 462

వ. అని యన్యాశ్రకుం దృష్టివిన్యాసముం జేసి యంజలియుం జేసి.

వృ॥ శ్రీమాన్ గభీరతర వేగవతీప్రతీర

భూమా వఘద్రుహి నురద్రు రివావతీర్ణః

కామాదివైరిగణ ముల్బణ మస్మదీయం
నామాసినా నరహరిః కబలీకరోతు॥ 463

అ. అఘద్రుహి=పాపనాశకమైన, గభీరతరవేగవతీ ప్రతీరభూమౌ = అతి గంభీరమైన వేగవతీనదియొక్క గట్టుభూమియందు, శ్రీమాన్=సంపద్యుక్తుఁడై లక్ష్మీసహితుఁడై, సురద్రుః ఇవ=కల్పవృక్షమువలె, అవతీర్ణః = అవతరించిన, నరహరిః=నరసింహస్వామి, నామఅసినా=తనతిరునామ మనుఖడ్గముచేత, ఉల్బణం=మీఱియున్న, అస్మదీయం=నాదియైన, కామ ఆదివైరిగణం=కామము మొదలైన శత్రుసమూహమును, కబలీకరోతు=మ్రింగివేయును గాక.

తా. సకలపాపనాశని యైన యావేగవతీ తీరమందు కల్పవృక్షమువలె అవతరించి యుండు నాశ్రీనరసింహస్వామి నాకామక్రోధాది యరిషడ్వర్గమును తన నామస్మరణమాత్రముననే మ్రింగివేయునుగాక.

తే. వేగవతితీరధారుణి ♦ విబుధధారు
ణీరుహామురీతి నవతీర్ణుఁ ♦ డై రహించు
నాదుకామాదిరిపుల నీ♦నారసింహుఁ
డాత్మనామాసిఁ గామాసి ♦ నంటఁగొట్టు.

టి. ఆత్మనామ-అసిన్=తననామ మనుఖడ్గముచేత, కామాసిన్ = ఈకామాసి గ్రామమందు.

గ॥ తతోన్యత శ్చక్షు ర్నిక్షిప్య ప్రాంజలి స్సన్॥ 464

వ. దానికన్న నన్యదిశను దనదృశను నిలిపి యంజలియు నలిపి.

వైకుంఠప్పెరుమాళ్వర్ణనము.

(పూర్వకాలమున ధర్మప్రవర్తనుఁడైన విరోచనమహారాజు తనకు పుత్రోత్పత్తి నిమిత్తమై కైలాసనాథు నారాధించి యతనియనుజ్ఞచేత ఈకాంచీపురమున విష్ణువునుధ్యానించి యందావిష్ణుప్రీతిగ అశ్వమేధయజ్ఞముచేసి ఆవిష్ణు

వును ప్రార్థింపఁగా, వా రా వైకుంఠమునుండి వచ్చి ప్రత్యక్షమై తమద్వారపాలకులైన జయవిజయులే నీకు పల్లవ ఫల్లవులని పుత్రులుగా కలుగుదురని యనుగ్రహించి యతని ప్రార్థనామూలమున అట్లే ఇక్కడను సేవసాయించుచున్నవారు.)

వృ॥ భయార్తజీవాతు దయామహిమ్నే
వైకుంఠధామ్నే తనవై నమాంసి
ఆమ్నాయ ఉక్తః పరమేశితేతి
నామ్నా య ఉక్తః పరమత్ర చిత్రమ్॥ 465

అ. పరమ-ఈశితా=పరమేశ్వరుఁడు, ఇతి=అని, ఆమ్నాయే ఉక్తః=వేదమందు చెప్పఁబడినవాఁడు; అత్ర=ఇక్కడ, నామ్నాయ ఉక్తః = వేదమందు చెప్పఁబడనివాఁడు అనుట, పరంచిత్రం=మిక్కిలి ఆశ్చర్యము! (యః=ఎవఁడు, నామ్నా=పేరుమాత్రముచేత పరమేశ్వరుఁడని, ఉక్తః=చెప్పఁబడినవాఁడో; తస్మై=అట్టి) భయ-ఆర్త-జీవాతు-దయామహిమ్నే=సంసారభయమువలన-బాధింపఁబడువారికి-జీవనౌషధమైన-కృపామహత్త్వముగల, వైకుంఠధామ్నే=వైకుంఠప్పెరుమాళ్లకు, నమాంసి=నమస్కారములు, తనవై=చేయుచున్నాను.

తా. పరమేశ్వరుఁడని వేదోక్తుఁడై (నామ్నాయఉక్తః=వేదోక్తుఁడుకాఁడని యర్థాంతరమున ఆశ్చర్యపడి) వైకుంఠధాముఁడని పేరుతోఁగూడ వాస్తవార్థమున వేదోక్తుఁడే యై కడతేర్చు కరుణాప్రభావము కల యీ వైకుంఠప్పెరుమాళ్లకు ప్రణామములు చేయుచున్నవాఁడను.

క. శ్రుతి శ్రుతపఱచెను "పరమే
శితా" యనుచుఁ దోడుతన విశిష్టత నదె వి
శ్రుతపఱచెను నిది యద్భుత
మతులదయు వికుంఠనిలయుఁ డైన హరిఁ గొలుతున్.

టి. వికుంఠనిలయుఁడు=వైకుంఠుఁడు, శ్రుతి=వేదము.

గ॥ యుక్తం చైతత్, యతో "విష్ణుః పరమః" ఇతి శ్రుతా శ్రుతిః॥

వ. ఇదియును దగినదియె "విష్ణుః పరమః" అను శ్రుతి శ్రుత మైనయదియ.

శ్లో॥ అనపాయరమో విష్ణుః కస్మాదపరమో భవేత్
యుక్తం రమాపతే రన్యే దేవా స్త్వపరమా ఇతి॥ 467

అ. అనపాయ-రమః=ఎడఁబాపులేని లక్ష్మీదేవిగలవాఁడైన, విష్ణుః=మహావిష్ణువు, కస్మాత్=ఎందువలన, అపరమః=లక్ష్మీదేవిలేనివాఁడు - పరమపురుషుఁడుకానివాఁడు, భవేత్=అగును. రమాపతేః=లక్ష్మీపతికంటె, అన్యే=ఇతరులైన, దేవాఃతు=దేవతలో, అపరమాః = లక్ష్మీదేవినుండి తొలఁగఁబడినవారు, ఇతి=అనుట, యుక్తం=సరే.

తా. "విష్ణోరేషాఽనపాయినీ" అని లక్ష్మితో అనపాయియైన యీ మహావిష్ణువు పరమపురుషుఁడయ్యును, లక్ష్మిని విడిచినవాఁడు కాఁడు. ఇతనికంటె ఇతరదేవతలు లక్ష్మీసంపన్నులు కాకున్నను, పరమపురుషులును కారు.

క. అపరముఁ డగు నెటు ? విష్ణుం
డిపుడును ననపాయరముఁడు ? నీవడుపున, యు
క్తపువిత మె ? రమాపతి కిత
రపుదైవతము లెపుడు నపరములే యనఁగా.

శార్ఙ్గపాణిస్వామివర్ణనము.

(వీరు—బ్రహ్మచేయు అశ్వమేధయజ్ఞమందు దేవతలతో వచ్చినరాక్షసులకు మర్యాదచేయనందున, వా రాదేవతలతో యుద్ధము చేయుచుండఁగఁ జూచి ఆబ్రహ్మ తనయజ్ఞమునకు భంగము సంభవించునని నారాయణుని ధ్యానింపఁగా, తాము తోడనె వచ్చి తమ శంఖచక్రాదులతోడి శార్ఙ్గధనుస్సుతో అనేక బాణము లెక్కుపెట్టి రాక్షసులను తరిమివేసి యిక్కడ ఇప్పుడును ఆరూపమున సేవ సాయించుచున్నవారు.)

కించ.— మఱియు.—

వృ॥ జాగ్రత్యేవ శిరాంసి నిత్యవచసాం సర్వోన్నతౌ శార్ఙ్గిణః
తత్ర వ్యాసపరాశరాదికృతయో దత్తాదరా వస్తుతః
యః పాదాంబు దదాతి యస్తదుపసంగృహ్ణాతి గృహ్ణాతివా
యశ్చైతచ్ఛిరసైవ తేషు పరమం జానాతి కోనాత్మవాన్॥

అ. నిత్యవచసాం=వేదములయొక్క, శిరాంసి=శిరోభాగములైన ఉపనిషత్తులు, శార్ఙ్గిణః=విష్ణువుయొక్క, సర్వోన్నతౌ=సర్వోత్తమత్వవిషయమై, జాగ్రత్యేవ=జాగరూకములైయే యున్నవి. తత్ర=ఆవిషయమందే, వ్యాసపరాశరాది కృతయః=వ్యాసులు పరాశరులు మొదలైనవారి పురాణములు, దత్తాదరాః=కలుగనిచ్చినపట్టుదల గలవి, వస్తుతః = వాస్తవముగ, యః=ఎవఁడు, పాదాంబు=పాదజలమును, దదాతి=ఇచ్చుచున్నాఁడో; యః=ఎవఁడు, తత్=ఆపాదజలమును, ఉపసంగృహ్ణాతి = చేర్చుకొనుచున్నాఁడో; యః=ఎవఁడు, ఏతచ్ఛ=ఈపాదజలమునున్, శిరసైవ=శిరస్సుతోనే, గృహ్ణాతివా=చేకొనుచున్నాఁడో; తేషు=వారిలో, పరమం = పరమపురుషునిఁగా, ఆత్మవాన్ = జ్ఞానవంతుఁడు, కః=ఎవఁడు, నజానాతి=తెలిసికోలేఁడు?

తా. ఎవని సర్వోత్తమత్వమును ఈశావాస్యాది సకలోపనిషత్తులును, భారతాది సకలపురాణములును వివరించుచున్నవో; ఎవని శ్రీపాదతీర్థమైన గంగాజలమును బ్రహ్మ కమండలములోను, శివుఁడు శిరస్సులోనుధరించెనో; అట్టియతనిఁ బురుషోత్తముఁడని, యేజ్ఞానవంతుఁడు తెలిసికొనఁడు?

వ్యాసముని—ఈయన సత్యవతీపరాశరమునులకు పుత్రుఁడై శుకమహర్షికి తండ్రియునై, వేదములను చతుర్విధములుగా విభాగించి; పదునెన్మిదిపర్వముల భారతమును,పదునెన్మిదిపురాణములను,బ్రహ్మసూత్రాది వేదాంతగ్రంథములను రచియించి;వేదవ్యాసుఁడు,కృష్ణద్వైపాయనుఁడుఅనిప్రసిద్ధపడియుండు నతఁడు.

పరాశరులు.—ఈయన వశిష్ఠపుత్రుఁడైన శక్తిపుత్రుఁడు, శుకునితండ్రియైన వ్యాసునితండ్రి, ఇతఁడు యమునానదిని పడవలో దాఁటించుచున్నదాశ

రాజకూఁతురు సత్యవతిని చూచి ఆమెను యోజనగంధిత్వ మిచ్చి ఆమెవలన సద్యో గర్భమున ఆవ్యాసునిఁ గన్నయతఁడు.

సీ. నిరవధి నిత్య మహా నిరుపమ శ్రుత్యాళి
శిరము లెవ్వనిపరాత్పరతఁ బలికె
వ్యాసపరాశర ప్రముఖులకృతు లెల్లఁ
దలఁప నెవ్వానితత్పరత మెలఁగె
నేవాఁడు తనపాద పావనపానీయ
మదె యుపాదేయ మం చర్థి నొసఁగెఁ
బరమేష్ఠి దాని నే పావన మకుటమం
దలు నించి తాను సఫలతి నెసఁగె

తే. నీశ్వరుఁడు దానిఁ గొని దాని దేధరించు
చున్నవాఁడు చూడుము? తన యుత్తమాంగ
మందె, యిందున నెవ్వాఁడ మందమహిమ
నుత్తమోత్తముఁ డని యొన్న సత్తముండు.

గీ॥ పున స్సచమత్కారమ్॥

వ. మఱిలను జమత్కారసహితంబుగ.

వృ॥ దుర్వాదినో విష్ణుపదారవిందం
దోషాపహం నానుసరంతు మోహాత్
తేషాం మతం తు స్వయ మత్ర విష్ణు
పదారవిందానుస్మృతిం విధత్తే॥ 469

అ. దుర్వాదినః=మతాంతరులైన దుర్వాదులువారు, దోషాపహం=సర్వదోషహరమైన, విష్ణుపదారవిందం=మహావిష్ణు పాదారవిందమును, మోహాత్=అజ్ఞానమువలన, నానుసరంతు=అనుసరించరు గాని ; తేషాంమతంతు=ఆదుర్వాదులమతమో, అత్ర=ఇక్కడ, స్వయం=తాముగానే, విష్ణుపదారవిందానుస్మృతిం=ఆకాశతామరసము నె అనుసరించుటను, విధత్తే=చేయుచున్నది.

తా. మతాంతరులు అజ్ఞానముచేత విష్ణుపాదారవిందము ననుసరించకపోయినను, వారిమతము ఆకాశతామరవలె అసంభవమే అగును.

తే. అవని దుర్వాదివిష్ణుపదారవింద
ములను దోషాపహములను మోహమునన
యనుసరింపఁడు, లిన్నత మనుసరించుఁ
దనుగ విష్ణుపదారవిందమును తమిని.

టి. నీటిలో నుండుతామర ఆకాశములో నుండుట అసంభవ మనుట.

శ్రీత్రివిక్రమస్వామివర్ణనము.

త్రివిక్రమస్వామి—మూఁడడుగులు గలస్వామి. విష్ణుదశావతారములలోని యైదవదైన వామనావతారము. ఈయన, యింద్రుని కలిమి త్రిలోకములను పరిహరించుకొన్న బలిచక్రవర్తివలన, ఆమూఁడులోకములను పరిగ్రహించుటకై, ఆవామనావతారమున మూఁడేయడుగులు యాచించుకొని, విశ్వరూప మెత్తుకొని త్రిలోకములను మూఁడడుగులతోనె కొలిచి తీసికొని, ఆదేవేంద్రునికిచ్చి, ఇప్పుడు నల్లే యిక్కడ ఆనీలమేఘప్పెరుమాళ్లతోను, ఆశేషాకారప్పెరుమాళ్లతోను సేవసాయించుచున్నవారు.

గ॥ ఇత్యన్యతో దృష్టిం నిక్షిప్య.

వ. అని యన్యదిక్కునకుం దనదృక్కును నునిచి.

వృ॥ సమున్తరూఢద్రుమపుష్పనిష్పత
న్మరందసంతత్యభిషిక్త ముత్తమమ్।
రవిక్రమాశుత్వనిరోధిగోపురం
త్రివిక్రమస్యాయతనం నిశామ్యతామ్॥ 470

అ. సమున్త-రూఢ-ద్రుమ-పుష్ప-నిష్పతత్ - మరందసంతతి-అభిషిక్తం = కమిాపమున-లేచిన-చెట్లయందలి-పుష్పములనుండి-పడుచున్న-మకరంద ధారలచేత ముంచఁబడినదై, ఉత్తమం = శ్రేష్ఠమై, రవి-క్రమ-అశుత్వ-నిరోధి-గోపురం=

సూర్యునియొక్క-రాకపోకలయొక్క-వేగమునకు-అడ్డమైన-గోపురములు కలది యైన, త్రివిక్రమస్య-ఆయతనం=త్రివిక్రమస్వామియొక్క-ఆలయము, నిశామ్య తాం=చూడఁబడుఁగాక.

తా. చుట్టుప్రక్కల తేనెలు కాఱు పుష్పవృక్షములును, ఆకాశము నంటు గోపురములును గలిగియుండు త్రివిక్రమస్వామిసన్నిధిని వీక్షించుము?

ఆ. తరియ విరియఁ బూయు తరువర సుమ సము
దయపతన్మరందమయము మఱియుఁ
దరణిసరణి నాపు తద్గోపురము రమిఁ
దగుత్రివిక్రమాయతనము గనుము?

గ॥ సవిస్మయ మభిధ్యాయన్॥

వ. అద్భుతసహితంబుగ నభిధ్యానంబు సేయుచు.

వృ॥ అవ్యా దాశ్రయతా మనశ్వరపదప్రాసాదనిశ్రేణికా
హార్షాదూర్ధ్వ ముదంచితస్సచరణ స్త్రైవిక్రమోనఃక్రమాత్
త్రైలోక్యార్పణత స్సితం శుభయశశ్ఛత్రం యదాసీద్బలే
ర్ద్రాఘిష్ఠో హరినీలదండఇవ య స్తద్ధారణాయోద్ధృతః॥ 471

అ. ఆశ్రయతాం=ఆశ్రయించువారికి, అనశ్వరపద-ప్రాసాద-నిశ్రేణికా=నాశరహితస్థాన మైన వైకుంఠమునకువలె-దేవాలయమునకు-నిచ్చెనవంటిదియు, హర్షాత్=సంతోషమువల్ల, ఊర్ధ్వం=పైకి, ఉదంచితః=ఎత్తఁబడినదియు, త్రైవిక్రమః=త్రివిక్రమస్వామిసంబంధ మైనదియు, యః=ఏచరణము; త్రైలోక్య-అర్పణతః=త్రిలోకములను - సమర్పించుటవలన, బలేః=బలిచక్రవర్తికి, సితం=తెల్లనైన, శుభయశః=శుభకరమైనకీర్తి, యత్ ఛత్రం = ఏగొడుగుగా, ఆసీత్=అయ్యెనో, తత్-ధారణాయ=ఆగొడుగును-ధరించుటకై, ఉద్ధృతః=పైకెత్తఁబడినదై, ద్రాఘిష్ఠః = అతిదీర్ఘమైన, హరినీలదండఇవ = ఇంద్రనీలదండమువలె, సఃచరణః= ఆవిష్ణుపాదము, నః=మమ్మును, క్రమాత్=కపటమునుండి, అవ్యాత్=రక్షించుచుగాక ?

తా. ఈ త్రివిక్రమ స్వామియొక్క ఊర్ధ్వముఖ శ్రీపాదము పరమపదమునకునలె తమకో వెలకు నిచ్చెనగాను, తమకు త్రిలోకములును దానము చేసిన బలిచక్రవర్తికీర్తి యనెడు తెల్లని ఛత్రమునకు నల్లని యింద్ర నీలవండముగాను నుండునదియై మమ్ము రక్షించుచుండునుగాక.

ఉ. నీవక కోటికిం బరము నెనఁగ నందఁగ నిచ్చు నిచ్చునే
యీవగ లేవగానె గడు నీ కని యంఘ్రి త్రివిక్రమ క్రమో
ద్భావన మప్పుడా బలి కుదారతఁ దెచ్చిన స్వచ్ఛకీర్తి ఛ
త్రావరణంబునై యింద్రమణీయదుచ్ఛితదండము నండి తాఘుమహాన్.

బలి=బలిచక్రవర్తి—ప్రహ్లాదునికి పుత్రుఁడైన విరోచనునికి పుత్రుఁడు. తాను బాణాసురుఁడు మొదలైన నూర్గురు అసురులకును తండ్రి, ఇతఁడు ఇంద్రునివంచించి త్రిలోకములు నపహరించి త్రివిక్రమావతారమున విష్ణువునకు ఆత్రిలోకములను దానమిచ్చి ఆతని మూఁడవపాదముచే నుంచఁబడిన తన శిరస్సుతో పాతాళమునకు కొనిపోఁబడి ఇప్పుడును "అశ్వత్థామా బలీ వ్యాసో హనూమాంశ్చ విభీషణః కృపః పరశురామశ్చ సప్తైతే చిరజీవినః ॥" అని చిరంజీవియై ఆత్రివిక్రమస్వామితోఁగూడ నున్నవాఁడు.

కృశానుః.—కృశానువు.—

గ॥ కిము రే? మాయావిన మేన మక్రమం త్రివిక్రమ మభివందసి?

వ. ఏమిరా? మిక్కిలి మాయలవాఁడై క్రమమును విడనాడిన యిట్టి త్రివిక్రముని నభినందించుచున్నాఁడవు?

పశ్య?—చూడుము?—

శ్లో॥ శ్రీమానపి స్వయం దైత్యాత్, కుర్వాణః కుప్రతిగ్రహమ్।
విందన్ సమహతీం పృథ్వీం, మిష్టానో త్రభిదే దదౌ॥ 473

అ. సః=ఆత్రివిక్రముఁడు, స్వయం=తాను, శ్రీమాన్ అపి=భాగ్యవంతుఁడయ్యును—లక్ష్మీవంతుఁడయ్యును, దైత్యాత్=రాక్షసునివలన—బలిచక్రవర్తివలన, కుప్రతిగ్రహం=కుత్సితదానము—భూప్రతిగ్రహణమును, కుర్వాణః సన్=చేయు

వాఁడునై, మహతీం=గొప్పదైన,పృథివీం=భూమిని,విందన్ సన్=పొందువాఁడునై, ఇష్టాం=తనకిష్టమైన యాభూమిని, గోత్రభిదే=వంశచ్ఛేదకుఁడైన వానికి—ఇంద్రునికి, దదౌ=ఇచ్చెను.

తా. ఈత్రివిక్రమస్వామి బలిచక్రవర్తివలన భూదాన మడిగి తీసికొని దేవేంద్రుని కిచ్చినవాఁడయ్యెను; ఇతఁడు తాను భాగ్యవంతుఁడైనను, తీయఁగూడని రాక్షసునివలన కుత్సితమైన దానమును తీసికొన్నదిగాక, దానిని వంశచ్ఛేదకుఁడైనవాని కిచ్చినది అక్రమమే; (అని తోఁచునట్లు చెప్పటచే ఇది వ్యాజస్తుత్యలంకారము.)

గ॥ విశిష్యాయ మకపటానాం కవీనాం నశ్లాఘనీయః॥ 474

వ. విశేషించి యితఁడు కపటులు కాని కవులకు శ్లాఘింపఁ దగువాఁడు కాఁడు.

తే॥ తాను శ్రీమానుఁడై యాతుధానువలనఁ
గుప్రతిగ్రహ మొనరిచెఁ గుమతివలనఁ
దనుగ గోత్రాభివర్ధకతను బ్రసిద్ధిఁ
గొనుచు గోత్రాభిఘాతికై గోత్ర నొసఁగె.

టీ. గోత్రాభివర్ధకతను=భూమ్యభివర్ధకత్వమందు (వంశాభివర్ధకత్వమందు) గోత్రాభిఘాతికి పర్వతచ్ఛేదకునికి-భూచ్ఛేదకునికి-(వంశచ్ఛేదకునికి) ఇంద్రునికి.

యతః.—ఎందువలన నంటేని?—

శ్లో॥ నిత్యానపాయిప్రమదోఽపి నాథో
వటూభవ న్వంచితదాతృకోఽసౌ।
కవివ్యథాకృ త్ఖలు భూసురోఽపి
భూదానవత్వం క్షమమేవ లేభే॥ 475

అ. నిత్యానపాయి ప్రమదోఽపి=ఎప్పుడును ఎడఁబాయనిభార్య-లక్ష్మి కలవాఁడయ్యును, వంచితదాతృకః=వంచింపఁబడినవాఁడై దాతయైన బలిచక్రవర్తికల

వాఁడై, కవివ్యథాకృత్=కవులకును — శుక్రునకును కష్టమును చేయువాఁడైన, అసౌ=ఈ, నాథః=త్రివిక్రమప్రభువు, భూసురోఽపి=తాను బ్రాహ్మణుఁడయ్యును, భూదానవత్వం=భూమియందు రాక్షసత్వమును- బలిచక్రవర్తి చేసిన భూదానము కలవాఁడగుటను, లేభే = పొందెను, క్షమమేవ ఖలు = ఇది సమర్థమే కదా ?

తా. ఇతఁడు తాను లక్ష్మీవంతుఁడై యైనను, వడుగుగావచ్చి దాతను వంచించి కవికిని (శుక్రునికిని) మనోవ్యథ కలిగించినదే గాక, తాను బ్రాహ్మణుఁడుగ నుండియు, భూలోకమున దానవత్వమును పొందుట గట్టితనమే?

క. అనపాయిని నీవుంతిని
గొనియును వడుగాము దాతఁ గొనకొని వంచిం
చినదె ద్విజుఁడై కవి వ్యథ
నొనరిచి భూదానవత్వ మొగిఁ దగి తనరెన్.

కవి=శుక్రుఁడు—ఇతఁడు బ్రహ్మమానసపుత్రులలోని భృగుపౌత్రుఁడు, కవిపుత్రుఁడు, అసురుల కందఱకును ఆచార్యుఁడు, ఈతఁడు బలిచక్రవర్తి విష్ణువునకు మూఁడడుగులు దానము చేయునపుడు ఆదానమునకు ఆదరోద్భేదకపాత్రమునందు మూసి ఆటంకము చేయఁగా, అపుడా వామనుఁడు పుల్లతో పొడిచి అతనిని గ్రుడ్డివానిని జేసినందున ఒంటికంటివాఁడు అయ్యెను.

విశ్వావసుః—విశ్వావసువు.—

గ॥ అభ్యుపగచ్ఛామ ఏవ భవతః ప్రౌఢగుణాకోష్ఠీకరణపాండిత్యం
ఆస్తామేవ శ్లేషచమత్కారః, ఆకర్ణయతావ దేతత్ యదా
శ్రితరక్షణాయ పద్మేక్షణః స్వమహాత్మ్యానురూప మపి
రూపమాపేదే॥ 476

అ. ప్రౌఢ-గుణ-గోష్ఠీకరణ-పాండిత్యం=ప్రౌఢమైన-గుణములను దోషములుగాఁ జేయుటయందలి-పండితత్వమును.

వ. ఇటు శ్లేష చేయుచమత్కార మటుండనీ? గుణములనుం దోషములుగఁ జేయు నీప్రౌఢపాండిత్యము నెయ్యెందును గనుచుందుముగాని; యేయది యాశ్రితులరక్షణార్థ మాపద్ధేతుఁడును దనమహిమానురూపమె కాని వామనరూపమును బ్రాపించుచున్నాఁడో? విన్నాఁడవే యాయదియు?

వృ॥ నిత్యోన్నతోఽపి నిరపాయరమాశ్రయోఽపి
దాతాపి హంత ! బహుశో మహతాం పదానామ్ ।
స్వీకృత్య వామనవపు శ్శ్రిత మింద్ర మీశః
పాతుం పదత్రితయ మత్ర బలిం బిభిక్షే॥ 477

అ. ఈశః = ఈత్రివిక్రమస్వామి, నిత్యోన్నతోఽపి = ఎల్లప్పుడు నుత్తముఁడే అయ్యును, నిరపాయరమాశ్రయోఽపి = విడుచుటయే లేనిశ్రీదేవికి స్థానమే అయ్యును, బహుశః = అనేకములై, మహతాం = గొప్పవైన, పదానాం = బ్రహ్మాదిపదములకు, దాతాపి = దాతయే అయ్యును, హంత = అయ్యో! వామనవపుః = కుఱుచశరీరమును, స్వీకృత్య = స్వీకరించి, శ్రితం = తన్నాశ్రయించిన, ఇంద్రం = దేవేంద్రుని, పాతుం = రక్షించుటకై, అత్ర = ఈభూలోకమందు, బలిం = బలిచక్రవర్తిని, పదత్రితయం = అడుగులు మూఁటిని, బిభిక్షే = భిక్షమడిగెను.

తా. ఈత్రివిక్రమస్వామి సర్వోత్తముఁడును, శ్రియఃపతియును, పరమపద బ్రహ్మపద ఇంద్రపదాదుల నిచ్చువాఁడు నయ్యును; తన్నాశ్రయించిన యింద్రునిఁ గాపాడుటకై వామనరూపము నెత్తుకొని బలిని మూఁడడుగు లడిగికొనెను.

చ. నిరతము నుత్తమోత్తమత నిక్కముగా నిరపాయలక్ష్మి,త
న్నిరతుల కున్నతోన్నతవినిశ్చలసంపద మిచ్చు నిచ్చలే
మఱి నిమహాఢ్యుఁడయ్యు,శతమన్యుని ధన్యునిఁ జేసి ప్రోచుకై
కరముకు వామనుండగుచుఁ గైకొనెఁ గోరి పదత్రయంబు బలిన్.

టి. తన్నిరతులకున్=అతనియందత్యాసక్తులకు, ఉన్నతోన్నత-వినిశ్చల-సత్పదము=ఉన్నతముకంటె ఉన్నతమై-అతిస్థిరమైన-పరమపదాది పదమును, శతమన్యున్=దేవేంద్రుని, పదత్రయిన్=అడుగుల మూఁటిని.

గ॥ పునస్సభక్తిప్రకర్షమ్॥

అత్రహి.—ఇక్కడఁ గదా?

వృ॥ త్రైవిక్రమ స్త్రిపథగాజనక స్సపాదః
పాయా త్పురస్య మరుతాం మరుతాం నిహంతా।
శంభోః స్ఫురన్మకుటభూషణదానచుంచు
రంభోనిధేః శ్వశుర మాప్తగిరో య మాహుః॥ 478

అ. త్రిపథగాజనకః=గంగను పుట్టించినదియు, మరుతాంపురస్య=దేవతల పట్టణమైన స్వర్గమునకు, మరుతాం=నిర్జలప్రదేశత్వమును, నిహంతా=పోఁగొట్టునదియు; యం=ఏపాదమును, శంభోః=ఈశ్వరునియొక్క, స్ఫురత్-మకుటభూషణ-దానచుంచుః=ప్రకాశించునట్టి-కిరీటమున కాభరణమును-ఇచ్చుటయందు సమర్థమైనదిగాను, అంభోనిధేః = సముద్రునకు, శ్వశురం = మామగాను, ఆప్తగిరః=వేదవాక్యములు, ఆహుః=చెప్పుచున్నవో ; సః=అట్టి, త్రైవిక్రమః=త్రివిక్రమస్వామిసంబంధియైన, పాదః=శ్రీపాదము, పాయాత్=రక్షించునుగాక.

తా. గంగనుపుట్టించి, స్వర్గమును జలసమృద్ధముగఁ జేసి, శివునిశిరస్సునలంకరించి, సముద్రుని అల్లునిఁగాఁ జేసికొనియున్న శ్రీత్రివిక్రమస్వామి శ్రీపాదము మిమ్ము రక్షించుచుండునుగాక?

వ. మఱల భక్తిప్రకర్షంబున.

చ. అకుటిలవేదమార్గములకై నంబుధిమామన, నంబభర్తకున్
మకుటమునన్ విభూషక మకైనన్ జెలువొందుఁగ? నెయ్యదయ్యదీ। ప్రకటిత మాత్రివిక్రమునికై పాదమె ప్రోచు మరు

త్వముఁ గా మరున్నగరికిఁ బోఁచు, గంగజనాసనంబునఁ బంబిన
కారణంబె యై.

టి. మరుత్వముఁ గా = మరుభూమి చెట్టుచామనీరును లేని నేల యగుటను, పంబిన=అతిశయించిన.

కామాక్షీ దేవీవర్ణనము.

కామాక్షీదేవి=కంచికామాక్షి— కా-మా-అక్షి= సరస్వతి-లక్ష్మి-కనులుగాఁ గలది. ఈమె మొదట పరాశక్తి యనఁబడుచు, వెనుక తాను తన ఇచ్ఛాజ్ఞాన క్రియాశక్తి చేత మహాగౌరియైయుండి ఆవెనుక ఈకాంచీపురిలో కామాక్షియ నఁబడియె. ఈమె జన్మాంతరమున దక్షప్రజాపతికి పుత్రియై దాక్షాయణి అనఁబడియు, తండ్రియజ్ఞమున తన భర్తయైన శివుని పిలువక అనమానించినందున తాను అత్యాగ్రహమున మహాకాళియై అందఱిని భయపఱుచుచు తుదకు దేహత్యాగము చేసికొని, వెనుక హిమవంతునికి మేరువుపుత్రి యైన మనోరమకు పుట్టి, పార్వతి, గౌరి, హైమవతి అనియు, ఈశ్వరునికి భార్యయై ఈశ్వరి, భవాని, శర్వాణి, రుద్రాణి అనియు, తాను సకలశుభస్వరూపిణియై సర్వమంగళ, శివ అనియు పేర్లుకలిగి, ఆయీశ్వరునియందలి ప్రేమాతిశయమున అతనికి అర్ధాంగమై తాను అర్ధనారీశ్వరి అనియుఁగాక, అతనికిని అర్ధనారీశ్వరుఁడని పేరును కలిగించిన యామె.

గ॥ ఇతి కించి దంతర మతిక్రమ్య॥ 479

అత్రహి.—ఇక్కడఁ గదా?—

వృ॥ కాంచీనగరవిభూషా, కామాక్షీ కల్పమంజరీ భజతామ్।
రక్షా సురసేనానాం, రాజతి శర్వస్య సర్వస్వమ్॥ 480

అ. భజతాం=భజియించువారికి, కల్పమంజరీ=కల్పవృక్ష పుష్పగుచ్ఛము వంటిదియు; సురసేనానాం=దేవసేనలకు, రక్షా=రక్షకమైనదియు; శర్వస్య= శంభునకు, సర్వస్వం=సకలధనస్వరూప మైనదియు; కాంచీనగరవిభూషా =

కాంచీపట్టణమున కలంకారమైనదియునైన, కామాక్షీ=కామాక్షీదేవి, రాజ
తి=రాజిల్లుచున్నది.

తా. ఈకాంచీపురమందలి కామాక్షీదేవి తన్ను భజించువారికోరిక లిచ్చుటకై కల్పవృక్షము పువ్వుల గుత్తువలెను, ఆశ్రితులకు సకలవిధధనమువలెను, అందఱికిని రక్షకముగా రంజిల్లుచున్నది.

వ. అని కొంతయంతరము యతిక్రమించి.

తే. కాంచికాకల్ప మయి భజియించు ప్రజకుఁ
కల్పభూరుహమంజరీకల్ప మగుచుఁ
గాంచఁగా నయ్యెఁ గామాక్షి కాంచనాంగి
శర్వసర్వస్వ మమరేంద్రసైన్యరక్ష.

గీ॥ నిరూప్య సవిస్మయానందం కామాక్షీ మామంత్ర్య॥ 481

వ. అని నిరూపించి విస్మయంబు నంది యానందించి యాకామాక్షిని యామంత్రించి.

వృ॥ దంతశ్రీ స్తవ దృశ్యతే యది తతః కుందం న నిందంతి కే
వక్త్రం యద్యభిలక్ష్యతే బుధజన శ్చంద్రం న సంద్రక్ష్యతే।
దృష్టే దృష్టియుగే పున ర్న వినుయా ద్బాలోపి నీలోత్పలం
సూక్తి శ్చేదనుభూయతే మధురతా కామాక్షి! కా? మాక్షికే॥

అ. కామాక్షి=ఓకామాక్షి! తవ=నీయొక్క, దంతశ్రీః=దంతకాంతి, దృశ్యతే యది=చూడఁబడునదేని, తతః=తర్వాత, కే=ఎవరు, కుందం=మొల్లమొగ్గను, ననిందంతి=నిందించరు? వక్త్రం==మొగము, అభిలక్ష్యతే యది = చూడఁబడునదేని, బుధజనః=తెలివిగలవారు, చంద్రం=చంద్రుని, నసంద్రక్ష్యతే=చూడరు; దృష్టియుగే=కంటిజంట, దృష్టే యది=చూడఁబడినదేని; బాలోపి=పసివాడైనను, నీలోత్పలం=నల్లకల్వను, పునః=మఱల, నవినుయాత్=వినుతించఁడు; సూక్తిః=మాట, అనుభూయతే చేత్==వాడుకపడునదేని, మాక్షికే=తేనెయందు, మధురతా=మాధుర్యగుణము, కా=ఎట్టిది?

తా. ఈకామాక్షీదేవి దంతములు మొల్లమొగ్గలను, మొగము చంద్రుని, కనులు నల్లకలువలను, మాట తేనియనుఁ మించియుండును.

సీ. కామాక్షి ! నీదంత కాంత కాంతులు కాంచి
నిందింప రెవ్వారు కుందములను?
వామాక్షి ! నీమోము సోముగోమును గని
యాసోము నెవ్వార లాసగొనుదు?
రబ్జాక్షి ! నీలోచనాబ్జయుగ్మముఁ జూచి
కలువలచెలువము దలఁతు రెవరు?
మత్స్యాక్షి ! నీతేఁట మాటమాదిరి గని
మధుమధురిమ నేరి మనను గోరు?

తే. నిట్టిసోయగ మేయుగ మెవరియందు
నేని యెవరేని యేమేని మేనియందు
నార ! కన్నారఁ గన్నార? కాంచనాంగి !
కాంచినావె? నీవైనను గాంతుఁ జేసి.

కృశానుః.—కృశానువు.—

గ॥ యద్యపి విద్యతే కామాక్ష్యాః సర్వాభినందనీయం సౌందర్యం
తథాపి ముధాతదితి ప్రతిభాతి॥ 483

వ. కామాక్షికి సకలాభినందనీయమైన సౌందర్యము కలిగియున్న దియేయైనను, అది కేవలము విఫలముగనే తోఁచుచున్నయది.

తథాహి.—అట్లె కదా?—

శ్లో॥ కాంతో విరూపాక్ష ఇతి ప్రతీతః
కామస్య హంతా గిరిరాజపుత్ర్యాః।
స్తంబేరమాత్య స్తనయోపి తస్యా
లంబోదరః కిం ఫల మాభిరూప్యమ్॥ 484

అ. గిరిరాజపుత్ర్యాః=ఈపార్వతియైన కామాక్షియొక్క, కాంతః=పెనిమిటి, విరూపాక్షః=విరూపములైన-అసమములైన కన్నులు కలవాఁడయి, కామస్య=కామపురుషార్థమునకును—మన్మథునకును, హంతా = నాశకుఁడును; తనయోఽపి=కొడుకును, స్తంబేరమాస్యః=ఏనుఁగుమొగమువంటిమొగము గలవాఁడయు, లంబోదరః=వ్రేలాడుకడుపు గలవాఁడును; ఇతి=అని, ప్రతీతః = ప్రసిద్ధుఁడు. తస్యాః=అట్టి ఆమెకు, అభిరూప్యం=ఇట్టి రూపాభిమానము, కింఫలం=ఏమిఫలము ?

తా. ఈకామాక్షి యెంతో యందకత్తెయైనను, మగఁడు సరియైనకనులే లేనివాఁడై యుండియు, తనకోరికనుకూడ పడఁగొట్టువాఁడై యుండుటే గాక మన్మథునిగూడ దహించినవాఁడుగాను, కొడుకు ఏనుఁగుమొగము గలవాఁడే గాక, వ్రేలాడుపొట్టయును గలవాఁడుగాను నుండఁగా, ఈమెయంద మెందుకు ఫలిత మగును ?

తే. కాంతుఁ డావిరూపాక్షుఁడు కామహంత
సుతుఁడు లంబోదరుఁడు గజాస్యుఁడును నగుట
నకట ! గిరిరాజపుత్రికి నఖిలవిధుల
రూపమునకును నిది యనురూపఫలమె?

గ॥ అనయోః ఖల్వంబికాత్ర్యంబకయో ర్దాంపత్య మననురూప మితి వ్యక్తమేతత్ ॥ 485

వ. ఈయంబికాత్ర్యంబకుల కనురూపదాంపత్యమె లే దనునది సుస్పష్టమె కదా?

వృ॥ ఇయంతు సర్వమంగళా, సతు స్మశానమందిరో;
విభాతి హైమవత్యసా, సయాతి దిక్షు భిక్షుకః ।
ఇయంతు కుంకుమాంకితా, సభస్మ రాశిరూషిత;
స్త్వరాలకుంతలాచసా, జటాభి రేష భీషణః॥ 486

అ. ఇయంతు=ఈమెయో! సర్వమంగళా=సకలశుభములును గలది, సతు=

అతఁడో? స్మశానమందిరః = సుడిగాడే ఉనికిచోటుగాఁ గలవాఁడు ; అసౌ= ఈమె, హైమవతీ=బంగారము కలదిగా - హిమవంతునికూఁతురుగా, విభాతి= ప్రకాశించుచున్నది ; సః=అతఁడు, దిక్షు=దిక్కులయందు, భిక్షుకః = బిచ్చగాఁడై, యాతి=పోవుచున్నవాఁడు ; ఇయంతు=ఈమెయో? కుంకుమాంకితా= కుంకుమచేత గుర్తింపఁబడుచున్నది; సః=అతఁడు, భస్మరాశిరూషితః=భస్మసమూహముచేత పూయఁబడినవాఁడు ; సాతు=ఆమెయో ? అరాలకుంతలా చ= వంకరలైన ముంగురులు గలదియు; ఏషః=ఇతఁడు, జటాభిః=జడలచేత, భీషణః=భయంకరుఁడు.

తా. ఈపార్వతీశ్వరులు దంపతు లయ్యును, ఒకరికొకరు విరుద్ధముగా ఆమె సర్వమంగళములతో నుండియు, ఇతఁడు స్మశానవాసియై; ఆమె యెంతో బంగారము గలిగియుండియు, ఈతఁడు బిచ్చగాఁడై; ఆమె కుంకుమ ముపూసికొని యుండియు, ఇతఁడు బసుమము పూసికొనియు; ఆమె ముంగురులతో నుండియు, ఇతఁడు జడలువేసికొనియు నున్నవారు.

ఉత్సాహ. ఈమె సర్వమంగళాఖ్య ✻ యితఁడు ప్రేతభూస్థితుం;
డీమె హైమవతియునైన ✻ నితఁడు భిక్షుకుండు; ను
మ్మీమె కుంకుమాంకితాంగ ✻ యితఁడు భస్మరూషితుం;
డీమె కుటిలకుంతలాఢ్య ✻ యితఁడు దీర్ఘజటుఁ డగున్.

టి. హేమమే హైమము అని రూపాంతరము.

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ వయస్య ! మైవంవాదీః నఖల్వప్రశస్తైరపి స్మశానవాసకృత్తివాసః ప్రభృతిభి స్సాంసిద్ధిక మభిరూపాణా మాభిరూప్య మవహీయతే॥ 487

వ. వయస్య! వాదింపకుమిట్లు, అప్రశస్తములైనను, స్మశానవాసచర్మవస్త్రాదులచేత నీతని స్వతస్సిద్ధమయిన సౌందర్యము సుందరులకుఁ గొదువ నీయదకదా?

వృ॥ నివస్తాం వా కృత్తిం, నివసతు చిరం వా పితృవనే
శివస్తావ ద్ధత్తా మహిగణ, మథాప్యేష సుభగః।
పరీతం శైవాలై రుషితమపి పంకేషు, మలినా
మలీనాం బిభ్రాణం, కిమిహ కమనీయం న కమలమ్॥ 488

అ. శివః తావత్ = ఈశ్వరుఁడో, కృత్తింవా=ఏనుఁగుతోలునైన, నివస్తాం=వస్త్రముగాఁ జేసికొనుఁగాక; పితృవనేవా = శ్మశానేవా=సుడిగాటిలోనైన, చిరం=చాలకాలము, నివసతు=వాసముసేయుఁగాక ; అహిగణం=సర్పసమూహమును,ధత్తాం=ధరించుఁగాక; అథాపి=ఐనను; ఏషః=ఇతఁడు,సుభగః=సౌభాగ్యవంతుఁడే; శైవాలైః=తీఁగపాఁచిలో,పరీతం=చుట్టఁబడినదియు, పంకేషు=అడుసులలో,ఉషితమపి=ఉండినదియైనను, మలినాం = మురికి గలిగియున్న, అలీనాం=తుమ్మెదలను, బిభ్రాణం = ధారకమైన, కమలం = తామరపూవు, ఇహ=ఈలోకమందు, కమనీయం=సొగసైనది, నకిం=కాదా?

తా. తామరపూవు క్రింద అడుసును, పైఁగ తీఁగపాఁచియును గాక, మురికి పట్టినతుమ్మెదలును ముసురుచుండునదియై యున్నను, అందఱకు నానందముకలిగించునటులనె ఈశివుఁడును ఏనుఁగుతోలే వస్త్రముగాఁగలిగి, శ్మశానములోనే వాసముచేయుచుండుటయె గాక, పాములను సొమ్ములనుగా పైనివేసికొనుచున్నను, అందఱకును ఆనందకరుఁడే !

ఉ. ఏనుఁగుతోలు తాలిచిన, కేసుడిగాట నివాస మున్న, నే
హీన మహీనపంక్తిధరియించిన,నీశ్వరుఁ డెప్పుడొప్పడుఁగా;
బానుగ నుండదే? కమలషండము పాఁచియుఁబంకముఁగా మఱి
తూనికలుఁగా వికారముగఁ గ్రోఁచిన, నీచిన నీటిపట్టులన్.

కించ.—మఱియు.—

వృ॥ రమణీయ స్సహి పురుషో, రమణీ యత్రైవ రజ్యతి విదగ్ధా।
శ్లోక స్సఏవ సుభగ, శ్చిత్తం సక్తం హి యత్ర రసికస్య॥ 489

అ. యత్ర=ఎక్కడ, రమణీ=స్త్రీ, విదగ్ధా=నేర్పరురాలై,రజ్యత్యేవ=రం

జిల్లుచు నేయున్నదో; సహిపురుషః=ఆపురుషుఁడేకదా? రమణీయః=మనోహరుఁడు; యత్ర=ఎక్కడ, రసికస్య=సాహితీసారజ్ఞునకు, చిత్తం=మనస్సు, సక్తం=ఆసక్తమైనదో; సఏవశ్లోకః=ఆశ్లోకమే,సుభగోహి=మనోహరముకదా?

తా. రసికునకు సారస్యమును జూపుశ్లోకమువలె, స్త్రీని రంజిల్లఁజేయు పురుషుఁడే మనోహరుఁడు.

ఆ. రమణి యౌవనియెడల రంజిలు, రమణీయుఁ
డట్టిపురుషుఁడే కదా? యథార్థ
ముగను బద్దె మెద్ది ముద మొదవించు న
హృదయహృదయమునకు హృద్య మదియ.

గీ॥ అవధార్యతా మత్ర తదతిమాత్రం చిత్రమ్॥ 490

వ. అవహితమతివగుమ? అందును నిది అతిమాత్రము చిత్రము!

శ్లో॥ శివాక్ష్యాలోకతఃకామో,జిత ఇత్యేవ శుశ్రుమ।
వ్యత్యాసోఽత్ర జితః కాంచ్యాం, కామాక్ష్యాలోకత శ్శివః॥

అ. కామః=మన్మథుఁడు, శివ - అక్ష్యాలోకతః=శివునియొక్క - కంటిచూపుచేత, జితః=జయింపఁబడినవాఁడు, ఇత్యేవ=అనియే, శుశ్రుమ=విన్నాము; అత్ర=ఈవిషయములో,వ్యత్యాసః=విపర్యాసము,కాంచ్యాం = ఈ కంచిలో, కామ - అక్షి - ఆలోకతః=మన్మథునియొక్క - కంటిచూపుచేత—కామాక్షి-ఆలోకతః = కామాక్షిదేవియొక్క - చూపుచేత, శివః = ఆశివుఁడు, జితః=జయింపఁబడెను.

తా. శివునికంటి మంటచేత మన్మథుఁడు జయింపఁబడెనని వింటిమి. ఇప్పుడా శివుఁడామన్మథుని కడుపుమంటచేతనే ఆకామాక్షిదేవికంటఁ గనుఁగొంటచేతనే జయింపఁబడియె ఇదేమి వ్యత్యాసమో?

క. వినుదుము వీనుల విజితునిఁ
గని కాము శివాక్షిఁ దగిలి కనులను గాంచిం
గనెదము శివునినె విజితునిఁ

గను నిదె కామాక్షిఁ దగిలి కేకనుపికట మిటన్.

అన్వయము. శివాక్షిణ దగిలి కాముణ విజితునిఁగానే వీనులచే వినుదుము. కామాక్షిణ - కామునక్షిణ దగిలి శివునినె విజితునిఁగానె కనులచేఁ గనెదము. ఇదె ఇటఁగడు వికటము.

గీ॥ పుష్కలంకిల పుత్రభాగ్యమపి పర్వతరాజకన్యాయాః॥ 491

వ. పుష్కలము కదా? పుత్రభాగ్యము సహిత మీపర్వతరాజ పుత్రికి.

ఇభనాథవక్త్రుఁడు=గజాననుఁడు.—412 వృత్తముక్రింద చూడు.

షడాననవర్ణనము.

షడాననుఁడు—ఇతఁడును పార్వతీపరమేశ్వరులపుత్రుఁడు. శివునిరేతస్సు అగ్నిమూలముగ శరవణమున విడువఁబడి కృత్తికలచే పెంపఁబడినందున అగ్నిభువు, శరవణభువు, కార్తికేయుఁడు నని చెప్పఁబడుచు; ఎప్పుడును కౌమారవయస్సులోనె యున్నందున కుమారుఁడనియు, ఆఱుముఖములతో నున్నందున షణ్ముఖుఁడనియు, అతిబాల్యమపుడె తారకాసురుని జయించినందున తారకారి అనియు, నెమలియె వాహనమైనందున మయూరవాహనుఁడనియు, శక్తియే ఆయుధమైనందున శక్తిధరుఁడనియు చెప్పఁబడుచుండు సుబ్రహ్మణ్యుఁడు.

వృ॥ కుశలీభనాథవక్త్రః, ప్రథమో హిమాద్రితనయాయాః।
పంచాస్యాత్పితు రధికః, షడాననో నందనో ద్వితీయోఽస్యాః॥

అ. హిమాద్రి తనయాయాః = హిమవత్పర్వతపుత్రి యైన యీకామాక్షి యొక్క, ప్రథమః పుత్రః = మొదటికొమారుఁడైన, భనాథవక్త్రః = నక్షత్రాధిపతియైన చంద్రునివలె మొగముగలవాఁడగు - ఇభనాథవక్త్రః = గజాననుఁడును, కుశలీ = క్షేమముగానున్నవాఁడు. అస్యాః = ఈపెయొక్క, ద్వితీయః నందనః = రెండవకొమారుఁడగు, షడాననః = షణ్ముఖుఁడు, పంచాస్యాత్ = అయిదు మొగములగల, పితుః = తండ్రికంటె, అధికః = ఎక్కువైనవాఁడు, కుశలీ = క్షేమముగా నున్నవాఁడు.

తా. ఈపార్వతికి మొదటికొడుకు విఘ్నేశ్వరుఁడు గజాననుఁడుగ నుండియు తాను చంద్రముఖిగాను, రెండవకొడుకు కుమారస్వామి అయిదుమొగములు గల తండ్రికంటె తా నాఱుమొగములుగలవాఁడుగాను క్షేమముగానుండుట అతిశయమైనపుత్రభాగ్యము కదా?

ఏలనఁగా?—

తే. కుశలి నిభ నాథముఖుఁ గనె సైనసఁగ మొదట
గౌరి మదిఁ గోరి మఱి చమత్కారిణి యయి
పంచముఖుఁ డగు జనకుని మించుకొడుకు
షణ్ముఖునిఁ గనె వెనుక నాశ్చర్యచర్య.

గ॥ ఇత్యన్వతః కించిత్పరిక్రామన్ సామోదమ్॥ 493

వ. అని నుఱింకొంతయంతరంబునకుఁ బరిక్రమించుచుం బరమప్రమదంబున.

ఏకామ్రేశ్వరవర్ణనము.

ఇ. ఏకామ్రేశ్వరుఁడు=ఏక-అమ్ర-ఈశ్వరుఁడు=వేదమెఏకమైయున్న-మామిడివృక్షముక్రింద వసించుచున్న ఈశ్వరుఁడు. ఈయన ఈ కాంచీపురమందు మొదట జ్యోతిర్లింగముగనుండి, వెనుక కామాక్షిచే పూజింపఁబడుటకై సైకతలింగమై యున్నయతఁడు.

ఇతఁడు త్రిమూర్తులలో నొకఁడై త్రినేత్రములు కలిగి తామసగుణప్రధానుఁడగుచు జగత్సంహారము చేయుచును సంధ్యలలో నటనము చేయుచునుండు నతఁడు, మఱి యితఁడు వృషభమును టెక్కెమున నుంచుకొని, నందిని వాహనముగఁ జేసికొని, చేత శూలాయుధము నుంచుకొని తలను గంగను చంద్రునిఁ బెట్టుకొని యుండునతఁడు. మఱి యితఁడు త్రిపురాసురులను జయించునపుడు భూమియే రథముగను, సూర్యచంద్రులే చక్రములుగను, వేదములు గుఱ్ఱములుగను, బ్రహ్మయే సారథిగను, మేరుపర్వతము విల్లుగను, విష్ణువె బాణముగను, సముద్రము అమ్ములపొదిగను ఐ యుండినతఁడు. మఱియు

నితఁడు దేవరాక్షసులు పాలసంద్రమున అమృతము తఱచునప్పుడు కవ్వముగా నున్న మేరుపర్వతమునకు త్రాడుగా నుంచుకొనఁబడిన వాసుకి అనుసర్పశ్రేష్ఠుఁడు తాళఁజాలక క్రక్కుకొన్న విషమును త్రాగివేసి, ఆవిషము పార్వతిచేత కంఠమందె పట్టి నిలుపఁబడినందున నిప్పుడును విషకంఠుఁడై యున్నయతఁడు.

వృ॥ శశాంకమౌలి స్సహకారమూలే
కైలాసవాసీ స ఇహావిరాసీత్
యస్యాగ్నిభూ ర్దృక్చ తనూభవశ్చ
యోషాఽపి భూషాఽపిచ నాగరాజీ॥ 494

అ. యస్య=ఎవనియొక్క, దృక్చ=నేత్రమును, తనూభవశ్చ = కొమారుఁడును, అగ్నిభూః = అగ్నిగా ప్రభవించినదో-అగ్నిలో ప్రభవించినవాఁడో, యోషాపి= స్త్రీయును, భూషాపిచ=భూషణమును, నాగరాజీ=నగరాజపుత్రియైన పార్వతియొ-సర్పముల సమూహమో; సః=అట్టి, కైలాసవాసీ=కైలాసమున వసించునట్టి, శశాంకమౌలిః=చంద్రశేఖరుఁడైన శివుఁడు, ఇహ=ఈకంచియందు, సహకారమూలే=మామిడిచెట్టుక్రింద, ఆవిరాసీత్=ఆవిర్భవించెను.

తా. అగ్నిసంభవులైన నేత్రపుత్రులును, నగరాజపుత్రియైన పార్వతియు సర్పసమూహమునైన భార్యాభూషణములునుఁ గలిగి, కైలాసమందుండువాఁడయ్యు నీయేకామ్రేశ్వరుఁ డిక్కడ నీకంచియం దీమామిడిచెట్టుక్రిందఁ నావిర్భవించియున్నవాఁడు.

తే. వాసి నావిర్భవించెఁ గైలాసవాసి
మావిక్రేవను నతఁ డిందుమౌళి, యిందు
నగ్నిభువు చూపుచూలును నగు నెవనికి
నగయునెలనాఁగ యగు నలనాగరాజి.

కృశానుః.—కృశానువు.—

గ॥ వయస్య! కిం వర్ణయసి విశ్వవిలక్షణచరిత్రం రుద్రమ్. లోకేహి-

లోచనశైత్యం సంపిపాదయిషయా యతమానాన్ జనానేవ
పశ్యామః; అయంతు పశుపతిః స్థాణురితి చ ఆహ్వాయమన్వ
ర్థయన్నిహ ఆశుశుక్షణి మక్షిణి నిక్షిప్తవాన్॥ 495

వ. వయస్యా ! వర్ణించుచున్నావేమి? నీవీ విశ్వవిలక్షణచరిత్రుఁ
డైన రుద్రుని, లోకములో లోచనములకుఁ జల్లఁదనమును
సంపాదించుకై యత్నించువారిని గాంచుచున్నాము ; ఇతఁ
డో పశుపతియనియు, స్థాణువనియుఁ దనకుఁ గలనామముల న
న్వర్థము చేయుచు నిచటఁ దనకంటిమంట నెనించుచున్నాఁడు.

టి. విశ్వవిలక్షణచరిత్రుఁడు=లోకమునకంటె విగతలక్షణమైన-లోకములో విశేషమైన-చరిత్రము కలవాఁడైన, పశుపతి=పసులకు-సకలజంతుజాలమునకును అధిపతి, స్థానువు=కొమ్మలేనిచెట్టుపంగ, లయకాలమందు కదలకయుండువాఁడు, అన్వర్థయన్=సార్థపఱచుచు, ఆశుశుక్షణిం=అగ్నిని.

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ అవధేహి తావ దభిధాస్యామి రహస్యమ్॥ 496

వ. అవహితుఁడ వగుము. ఆరహస్యము వచియించుచున్నాఁడను.

వృ॥ అంగానుషంగా మతిశీతబాధా
మిందో ర్ద్యుసింధోశ్చ తదన్వయేన
హర్తుం వహత్యగ్నిమయీం తృతీయాం
హరో? హసంతీమివ హంత ! దృష్టిమ్॥ 497

అ. హరః=ఈశ్వరుఁడు, ఇందోః=చంద్రునియొక్కయు, ద్యుసింధోశ్చ=ఆకాశగంగయొక్కయు, తదన్వయేన=ఆరెంటియొక్క సంబంధము చేత, అంగానుషంగాం = తన యంగములయందు సంబంధము గల, అతిశీతబాధాం=చలివలని యత్యంతకష్టమును, హర్తుం=హరించుటకై, తృతీయాం=మూఁడవదియైన, అగ్నిమయీం=అగ్నిస్వరూపమైన, దృష్టిం=కంటిని, హసంతీమివ=నవ్వుచున్నదానివలె, వహతి=వహించుచున్నవాఁడు-హంత=ఆశ్చర్యము

తా. ఈశివుఁడు తనతలలో చల్లనిగంగనున్ చల్లనిచంద్రబింబమునున్ ధరించినందున నేకాక, అవి యొక్కొక్కటితోడి కూడికవలనను గలుగు శీతబాధను నిలుపుకొనుటకై కుంపటి నిప్పునువలె నిప్పుకంటిని కూడ వహించెను.

తే. ఇందువలనను మఱి నభస్సింధువలన
నంగములఁ గలశైత్యానుషంగ్రమను
మాన్ప నింపుగఁ గుంపటికై మాటిక్కఁ దాల్చె
నగ్నిమయముగ మూఁడవకంటి మృడుఁడు.

కృశానుః.—కృశానువు.—

గ॥ హంత! తర్హి తుహినకిరణశకల సురసరిజ్ఝరీశిశిర శిరస్త్రిపుర
హారస్య కథ మభిషేకక్రియతా॥ 498

వ. అట్లయ్యేనేని, అయ్యో! అయ్యిందుకళలవలనను, అయ్యమరసరిజ్ఝరివలనను (వెల్లు జల్లసి) చల్లఁబాఱి చీఁదఱవడు తలకలయా కపర్దికేకరణినభిషేకమున నభిలాషము కలుగును?

తతశ్చ.—తర్వాతను.—

వృ॥ గంగాతరంగావలిభి స్సుధాంశో
స్సుధాఝరై శ్చానిశ మార్ద్రమూర్ధ్నః
ముధాభిషేకం కలయంతి శంభో
స్తృప్తాయ తోయేన దదత్యపః కే? 499

అ. గంగాతరంగావలిభిః = గంగానదియలలసమూహములచేతను, సుధాంశోః=చంద్రునియొక్క, సుధాఝరైశ్చ=అమృతమువెల్లువలచేతను, అనిశం=ఎల్లప్పుడును, ఆర్ద్రమూర్ధ్నః=తడిసినయుచ్చితల గలవాఁడైన, శంభోః=శివునికి, అభిషేకం=అభిషేకమును, ముధా=వ్యర్థముగా, కలయంతి = చేయుచున్నారు; తోయేన=నీటిచేత, తృప్తాయ = తనివిని పొందినవానికి, కే=ఎవరు, అపః=నీళ్లను, దదతి=ఇచ్చుచున్నారు?

తా. నీరు నిండియుండినవానికి మఱల నెవరు నీరు నీయనియట్లు గంగా

ప్రవాహమును, చంద్రునమృతప్రవాహమును తల నిండి యెప్పుడును తడసియుండు శివునకు అభిషేకమే చేయఁ గాదుకదా?

తే. రంగదుత్తుంగగంగాతరంగములను
వఱలు నమృతాంశు నమృతప్రవాహములను
శివున కభిషిక్తునకు నభిషేక మొందు
కనెద రెందుకు నీరతృప్తునకు నీరు.

విశ్వావసుః. —విశ్వావసువు.—

గ॥ అత్రాపి యుక్త ముత్తరం వ్యాహరామి॥ 500

వ. ఇందుకును యుక్తమగు నుత్తరమె వచియించుచున్నాను.

వృ॥ జ్వలనాకలనా ద్విషస్య పానా
ద్విషభాజాం వహనాచ్చ తప్తమూర్తేః
అనిశం త్రిదశాపగాధరస్యా
ప్యభిషేకప్రియతా హరస్య జాతా॥ 501

అ. జ్వలనఆకలనాత్=(నొసటికంటి) అగ్నియొక్క కూడికవలనను, విషస్యపానాత్=కాలకూటవిషముయొక్క పానమువలనను, విషభాజాంవహనాచ్చ=సర్పములయొక్క ఉద్వహనమువలనను, తప్తమూర్తేః=తపింపఁబడెడిశరీరముగలవాఁడై, త్రిదశాపగాధరస్యాపి=గంగనుధరించినవాఁడే యైనను; హరస్య=శివునకు, అనిశం=ఎల్లప్పుడును, అభిషేకప్రియతా=అభిషేకమందుప్రేమ, జాతా=కలిగియున్నదే.

తా. ఈశ్వరుఁడు తనతలయందు గంగయుండియు; నొసటికంట నిప్పును, గొంతున కాలకూటవిషమును, మెడను ఆవిషధరములే యైనపాములును గలిగి తపించుచుండెడి తనశరీరమునకు అభిషేకము అక్కఱ లేకయుండునా?

తే. దహనవిషవిషవహసముద్వహనములను
మిగులఁ గన క్రాఁగివేఁగిన మేనివాని

కనిశమును శశిఁ త్రిదశాపగను ధరించి
నను, శివున కభిషేకమౌనను బ్రియంబె.

కృశానుః.—కృశానువు.—

గ॥ అస్త్యేవ మఘా ప్యన్యద ప్యనుయుజ్యతే॥ 502
వ. అది యట్లుండినను, మఱియొకటియు నడుగఁబడుచున్నయది.
గ॥ కిమసౌ విహాయసం విహాయ సంతతం శంకరశిరసి గంగాత
రంగాంతః ప్రతివసతి మృగాంకః కృశాంగః॥ 503

టి. విహాయసం=ఆకాశమును, గంగాతరంగఅంతః = గంగాతరంగములమధ్య, మృగాంకః=జింకగుర్తుకలవాఁడు-చంద్రుఁడు, కృశాంగః=కృశించినఅంగముగలవాఁడు.

తే. ఏమి ? యీసోముఁ డావ్యోమ మేది యెపుడు
జటలపటలంబునను విశంకటభయంక
రంబు శంకరునిది యాశిరంబుపయిన
గాంగ మగు తరంగములఁ గృశాంగుఁ డాయె.

టి. వ్యోమము+ఏది=ఆకాశమును+విడిచి, జటలపటలంబునను=జడలసమూహములోను, విశంకటభయంకరంబు = విస్తారమైనభయమును గలుగఁజేయునది యై.

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ శ్రుణు సఖే ! తత్ర కారణమ్॥ 504
వ. చెలికాఁడా ! దానికిని గారణము వినుము.
వృ॥ శివశిరసి శీతభాను
స్సాగరసూనుత్వసూచనాయ పరమ్
అధివసతి తన్మహిమ్నా
గంగాయా జఠర మల్పతను రేషః॥ 505

అ. ఏషః=ఈ, శీతభానుః=చంద్రుఁడు, శివశిరసి=శివునిశిరస్సునందు, సాగరసూనుత్వసూచనాయ=సముద్రపుత్రత్వమును సూచించుటకై, పరం=మిక్కిలి, అల్పతనుః=స్వల్పశరీరముకలవాఁడై, తత్ మహిష్యాః=ఆసముద్రునిభార్యయైన, గంగాయాః=గంగాదేవియొక్క, జఠరం=గర్భస్థానమును, అధివసతి=చేరుచున్నవాఁడు.

తా. ఈచంద్రుఁడు ఆశివునిశిరస్సున తాను సముద్రుపుత్రుఁడని తెలిపించుకొనుటకై ఆసముద్రుభార్యయైన గంగాదేవిని తనతల్లినిగాను తోఁపించుకొనుటకునై ఆగంగాగర్భమధ్యముననే చేరియున్నవాఁడు.

క. పురహరుతల నీశీతల
కరుఁడలసాగరకుమారశీకతసూచిత మహా
కరణిని నాతనిసతి యగా
సురనదియుదరంబులో శిశుతను వసించున్.

కృశానుః.—కృశానువు —

గ॥ తథాపి లుబ్ధఏష ఫలం పేప్సుభిరనాదృత్యః॥ 506

వ. అట్లయినను, ఆదికిరాతుఁడగునితఁడు ఫలములఁ గోరువారు సమాదరింపఁదగువాఁడు కాఁడు.

తథాహి.—అది సరే.—

మేరుపర్వతము.

ఇ. సౌవర్ణభూధరము-బంగారుకొండ=మేరుపర్వతము. ఇది మహోన్నతమై బంగారుమయమై సప్తద్వీపములమధ్యనున్నదై ఒకప్పుడు హిమవత్పర్వతముతోడివివాదముతో నీకంటె నేనెహెచ్చని పెరిఁగిపెరిఁగి భూమ్యాకాశములు నిండి సూర్యచంద్రుల రశ్మియే కనఁబడకుండుటచే దేవతలు మొఱపెట్టుకోఁగా, అగస్త్యమహాముని వచ్చి దీనిఁజూచి, అది సాష్టాంగనమస్కారము చేయఁగా, నీవిట్లేయుండుము. ఇదో పోయివచ్చెదను. అని దానికాజ్ఞయిచ్చిపోయి, ఇదివఱకు

అమలయపర్వతముననే (పళ్ళనికొండలోనె) నిలిచిపోయినందున ఇదియు నిదివఱకును అట్లే నేల నణఁగియున్నయది.

వృ॥ సౌవర్ణభూధర మపి స్వకరే నిధాయ
భిక్షాం కపాలభృ దిహాటతి కృత్తివాసాః
ఆస్తామిదం స్వయమసౌ పరిగృహ్య లుబ్ధో
లక్ష్మీపతిం తమపి మార్గణయాంచకార॥ 507

అ. స్వకరే=తనచేత, సౌవర్ణభూధరమపి=బంగారుకొండను-మేరుపర్వతమును, నిధాయ=పెట్టుకొని, కృత్తివాసాః = ఏనుఁగుతోలువస్త్రమువాఁడై, కపాలభృత్=పుర్రెను చేకొన్నవాఁడునై, ఇహ=ఇక్కడ, భిక్షాం=బిచ్చమునుగూర్చి, అటతి=తిరుగుచున్నవాఁడు; ఇదం=ఇది, ఆస్తాం=ఉండనీ? అసౌ=ఇతఁడు, స్వయం=తానె, లుబ్ధః=ఆదికిరాతుఁడై-లోభియై, లక్ష్మీపతిం=సర్వైశ్వర్యసంపన్నుఁడైన లక్ష్మీపతిని, పరిగృహ్య=చేకొని, తమపి = అతనినిగూడ, మార్గణయాంచకార=బాణముగాఁ జేసికొనెను. వెదకుకొనెను.

తా. మేరువు ధనుస్సుగాను, విష్ణువు బాణముగాను గల ఇతఁడు బంగారుకొండను చేతఁ బెట్టుకొనియును; పుర్రె చేతఁ బట్టుకొని, తోలు కట్టుకొని బిచ్చమెత్తుకొనుచున్నాఁడు గాక, లోభికిరాతుఁడై సర్వైశ్వర్యసంపన్నుఁడైన విష్ణువును గనిపట్టియు, అతని వెదకుటందే యున్నాఁడు.

తే. కనకధరమున కరమునఁ గలిగి, లుబ్ధు
కేలఁ బుఱ్ఱను నేరికఁ దోలు మొలను
దాల్చి తిరియు నదుండనీ తాను శ్రీప్ర
భువును గనియును మార్గణంబున ఘటించె.

టి. మార్గణంబున=బాణమందు-వెదకుటందు, ఘటించె=ఘటిల్లఁజేసికొనె, తిరియుట్=తిరిపమెత్తును.

వృ॥ సూక్ష్మసితాంశుకలాభోఽవ్యపటో
హేమధరపదనివిష్టోఽపి ।

లుబ్ధోఽయ మయోహస్తస్తండుల
సత్త్వోఽప్యటత్యహో భిక్షామ్॥ 508

అ. అయం=ఈ, లుబ్ధః=లోభియైన-ఆదికిరాతుఁడైనశివుఁడు, సూక్ష్మ+సితాంశుక+లాభోఽపి-సితాంశు+కలాభోఽపి=సన్నమైన+తెల్లనివస్త్రముయొక్క+లాభముకలవాఁడయ్యును (సన్నమైన+చంద్రునియొక్క+కళా కాంతికలవాఁడయ్యును;) అపటః=వస్త్రహీనుఁడును-దిగంబరుఁడునై, హైమధరపద+నివిష్టోఽపి=బంగారుకలిగియుండుస్థానమందు (మేరుపర్వతస్థానమందు) ఉన్నవాఁడయ్యును; అయోహస్తః = ఇనుమువంటిశూలముతోడి+చేయి కలవాఁడునై, తండుల+సత్త్వోఽపి=బియ్యము+ఉండియు- (తండు+లసత్త్వోఽపి=నందికేశ్వరునిచేత-ప్రకాశించుట కలిగియుండియు) భిక్షాం=బిచ్చమునుగూర్చి, అటతి=తిరుగుచున్నాఁడు, అహో=వింత!

తా. చంద్రశేఖరుఁడు, దిగంబరుఁడు, మేరుపర్వతవాసి, శూలపాణి, నందికేశ్వరసేవితుఁడు, నైనయితఁడిట్లు సన్నవస్త్రముకలిగియు వస్త్రములేనివాఁడుగాను, బంగా రుండుచోట నుండియు లోభిగాను, తండులను లుండియు బిచ్చమెత్తుచున్నవాఁడు.

క. పిపులసితాంశుకలాభుఁడు
నపటుఁడు సౌవర్ణధరపదావిష్టుఁడుఁ దా
నిపుడును లుబ్ధుఁ డయఃకరుఁ
డుపతండులసత్త్వుఁ డుగ్రుఁ డూరక తిరియున్.

టి. ఉగ్రుఁడు=కోపి-శివుఁడు, ఊరక=వ్యర్థముగా - విస్తారముగా, ఉపతండులసత్త్వుఁడు = తండులసామీప్యమందె ఉనికిగలవాఁడు - సమీపమందె నందికేశ్వరునితో ప్రకాశము కలవాఁడు.

ఇ. లుబ్ధుఁడు=ఆదికిరాతుఁడు-శివుఁడు. ఇతఁడు అర్జునునితో యుద్ధముచేసి అతనికి పాశుపతాస్త్రము నిచ్చునపుడు కిరాతునివేషమును పూనియున్న యతఁడు.

గ॥ అత్యల్ప మిదముచ్యతే యచ్ఛంకరసంగా ద్గంగాయామపి జీవ
నదాయిన్యాం సంక్రాంతా తద్గతా లుబ్ధతా॥ 509

వ. శివసంగమమున గంగానది జీవనద యయ్యును, ఆశివునియం
 దలిలుబ్ధతయుం దాను జేకొనునది యయ్యె.

టి. జీవనద=జలము నిచ్చునది-బ్రదుకునిచ్చునదియు, లుబ్ధత=లోభిత్వము-ఆదికిరాతత్వము.

పశ్య.—చూడుము.—

వృ॥ముక్తాశ్రితావిష్ణుపదోదితాపి
 గాంగేయ ముత్పాద్య వసు ప్రకృష్టమ్
 ప్రాప్యాపి రత్నాకర నిత్యసంగం
 కపర్దికాశాం నజహాతి గంగా॥ 510

గంగానది— 92 వృత్తమున చూడు?

అ. ముక్త-ముక్తా - ఆశ్రితాపి = సంసారవిముక్తుల చేత - ముత్యముల చేత, ఆశ్రయింపఁబడినదియైనను; విష్ణుపద-ఉదితాపి=విష్ణుపాదమున - ఆకాశమున-పుట్టినదియయ్యును; గంగా=గంగానది, ప్రకృష్టం = విశేషించిన, గాంగేయం-స్వర్ణమయమైన - గంగాపుత్రుఁడైన, వసు=ధనమును-అష్టవసువులలో నొకఁడగు భీష్ముని, ఉత్పాద్య=పుట్టించి, రత్నాకర-నిత్యసంగం - శ్రేష్ఠవస్తువులకన్నిటికి స్థానమైనవానితో - సముద్రునితో - సదాసాంగత్యమును, ప్రాప్యాపి=పొందియు, కపర్దిక-కపర్దికా-ఆశాం=శివుని శిరస్సునందు - గుల్లలయందు-కోరికను, నజహాతి=విడువదు.

తా. ఆకాశమునఁ బుట్టి ముత్యములతోను బంగారు మొదలైనవానితోను రత్నాకరునితోను సహవాసము గలిగియుండియు, గుల్లలను గోరెడు నీగంగ యిట్లు విష్ణుపాదమునఁ బుట్టి ముక్తపురుషులతోఁ గూడి భీష్మాదులను బుట్టించి రత్నాకరసాంగత్యముతో నున్నను, ఆకపర్ది శిరస్సున నుంటయే కోరుచున్నది.

తే. విష్ణుపదమున నుదితయై కె విష్ణుపదియె
 యపుర! ముక్తావళీశ్రితకయై వసుప్ర
 ధానగాంగేయజనకయై కె తాన కోరి

ప్రమదమునఁ బాఱి రత్నాకరమును జేరి
యును గపర్ది కాశిఁ బ్రకాశకమునను విడదు.

టి. వసుప్రధాన గాంగేయజనక=ధనములలో ప్రధానమైన బంగారమును పుట్టించునది - అష్టవసువులలో ప్రధానుఁడైనభీష్ముని పుట్టించునది.

అన్యచ్చ.— మఱియొకటి.—

వృ॥ సర్వతోముఖసమృద్ధిజుషోద్య
త్పౌండరీకవనవాసనయాఽపి
యత్తయాఽప్యవధిజహ్నుమఖస్త
త్పురఘాతిచిరసంగతిదోషాత్॥ 511

అ. సర్వతోముఖ-సమృద్ధిజుషా=యజ్ఞవిశేషములయు-జలములయు-సమృద్ధిని పొందినదియైనను, ఉద్యత్-పౌండరీకవన-వాసనయాపి=ప్రబలించుచున్న-యజ్ఞవిశేషములయు - తెల్లఁదామరలయు-సమూహముంపలి - సంస్కారము-పరిమళముగలదియైనను; తయాపి=ఆగంగచేతకూడ, జహ్నుమఖః=జహ్నుముని యజ్ఞము, అవధి=నశింపఁజేయఁబడినది, యత్=ఏదియో, తత్=ఆయజ్ఞనాశము, స్మరఘాతి-చిరసంగతి-దోషాత్=దక్షయజ్ఞధ్వంసకుఁడైన శివునియొక్క, చిరకాలసాంగత్యమనెడి - దోషమువలననే.

తా. నీటి నిండికయు నిండు తెల్లఁదామరలును గలిగి, యజ్ఞవిశేషములును వాని సంస్కారములును గల్గియుండు నీగంగానదిచేతఁ గూడ ఆదక్షయజ్ఞధ్వంసకుఁడైన శివునిసాంగత్యదోషమువలననే కదా ? ఈజహ్నుమునియజ్ఞము కూడ ధ్వంసము చేయఁబడినది.

తే. సర్వతోముఖసుముఖ మఖస్వసుఖము
పౌండరీకవాసనము నకపంకధనము
నయ్యుఁ జాహ్నవీఘనము జాహ్నవసవన మె
సవననాశినవాసతిఁ సమయఁజేసె.

టి. సర్వతోముఖ-సుముఖము = యజ్ఞవిశేషములందును - జలములందును-

ప్రేమ కలది, పౌండరీక-వాసనముక్ = పౌండరీకయజ్ఞవిశేషములయు- తెల్లఁదామరలయు - సంస్కారము-పరిమళము కలదియు, అపంకధనము=అపారులే-అడుసు లేకుండుటే ధనముగాఁ గలదియు, సవననాశి-సహవసతిక్ =దక్షయజ్ఞధ్వంసకుఁడైన శివునియొక్క - సహవాసముచేత, జాహ్నవ సవనమె = జహ్నుమునిసంబంధియైన యాగమునె, సమయఁజేసె=నాశముచేసెను.

ఇ. జహ్నుముని—బుధునిపుత్రుఁడైనపురూరవునిపుత్రుఁడు అమవసువు, అతనిపుత్రుఁడైన భీమునిపుత్రుఁడు సుహోత్రుఁడు, అతనిపుత్రుఁడు ఇతఁడు; ఇతఁడు భగీరథుని ప్రార్థనమున విష్ణుపది అయిన గంగ శివునిజటాజూటమునుండి ప్రవహించివచ్చి తనఆశ్రమమును ముంచుకొనఁగా, తాను దానిఁ బానముచేసి మరల ఆభగీరథుఁడు ప్రార్థించినందున తనచెవినుండి విడిచి వచ్చినందువలననే ఈగంగయు జాహ్నవి అనఁబడియె.

పునర్విమృశ్య.—మఱి విమర్శించి.—

వృ॥ ఈశః కరస్వీకృత కాంచనాద్రిః
కుబేరమిత్రం రజతాచలస్థః
తథాపి భిక్షాటన మస్యజాతం
విధౌ శిరస్థే కుటిలే కుతశ్శ్రీః॥ 512

అ. ఈశః=ప్రభువైనశివుఁడు, కరస్వీకృతకాంచనాద్రిః=చేతఁగైకొన్న బంగారుపర్వతము కలవాఁడు, కుబేరమిత్రం=ధనాధిపుఁడైన కుబేరునికి స్నేహితుఁడు, రజతాచలస్థః=వెండికొండలో నుండువాఁడు; తథాపి=అయినను; అస్య=ఇతనికి, భిక్షాటనం=బిచ్చమునకై తిరుగుట, జాతం=కలిగినది. కుటిలే=వక్రమైన, విధౌ=దైవము - చంద్రుఁడు, శిరస్థేసతి=తలలో నుండఁగా, శ్రీః=లక్ష్మి, కుతః=ఎక్కడిది?

తా. ఈశివుఁడు తనచేత బంగారుకొండయును, ఇంట వెండికొండయును, ప్రక్క ధనాధిపతియైన కుబేరుఁడే స్నేహితుఁడుగాను ప్రభువుగానుండియు; అతనితలను వక్రమైనదైవము చంద్రుఁడుండుటవలన అతనికి లక్ష్మియెట్లునిలుచును?

తే. హరుఁడు కనకాద్రికరుఁడు నీశ్వరుఁడు తాన
శ్రీదహితుఁడును రజతాద్రిసంస్థితుఁడు నయ్యుఁ
దిరిప మేగతి యయ్యె నుస్థితిఁ దనకు
రాజె తల ద్రొక్క సిరి యెక్కనోజ యెట్లు.

టి. శ్రీద-హితుఁడు = కుబేరునకు-ప్రియుఁడు, రాజె=చంద్రుఁడె - మహాప్రభువె. (అర్థాంతరన్యాసాలంకారము).

ఇ. కాంచనాద్రి— మేరుపర్వతము— 454 వృత్తముక్రింద చూడు.

రజతాద్రి— కైలాసము— ఇది హిమవత్పర్వతమునకు వెనుకటిప్రక్క వెండిమయమై తనయందు మాణిభద్రాదిగుహ్యకులకు అధిపతి యై నవనిధులకును పతియై వసియించు కుబేరునితోడిస్నేహముతోఁ గూడ మహేశ్వరుఁడును తనకు అధిపతియై తనయందె వాసము చేయఁబడుచున్న పర్వతము.

కించ.—మఱియు.—

గ॥ ఏష విరుద్ధధర్మా కృత్తివాసాః కుత స్తోతవ్యః॥ 513

వ. ఈవిరుద్ధధర్ముఁడు పరివేష్టితకరిచర్ముఁడు పొగడఁదగువాఁ డగుట యెట్లు?

శ్రుణుతావత్ :—విను మంతయు.—

వృ॥ ధత్తే మహో మూర్ధ్ని జడౌషధీశ
జౌషర్బుధం ఫాలతలేఽంగకేషు
ఫణీంద్రమౌళిస్థమణిప్రసూతం
హరోంధకారిత్వ మథాప్యుపైతి॥ 514

అ. హరః=శివుఁడు, మూర్ధ్ని=తలయందు, జడ-ఔషధీశం=చల్లని-చంద్రసంబంధియైనదియు, ఫాలతలే=నొసట, ఔషర్బుధం=అగ్నిసంబంధియైనదియు అంగకేషు=అంగములయందు, ఫణీంద్రమౌళిస్థ-మణి-ప్రసూతం=మహాసర్పముల తలలందుండునట్టి-రత్నములవలన-పుట్టినదియునైన, మహః=తేజస్సును, ధత్తే=ధరించుచున్నాఁడు; అథాఽపి=ఇట్లుండియు, అంధకారిత్వం=చీఁకటికలుగఁ

జేయువానిగుణమును-అంధకాసురుని శత్రుపమగుణమునున్, ఉపైతి=పొందుచున్నాఁడు.

తా. ఈశివుఁడు తనతలలో చంద్రతేజస్సును, నొసటిలో అగ్నితేజసును, మెంటిలో సర్పశిరస్సులరత్నతేజమునున్ ధరించియు; తాను అంధకారియే అగుట ఆశ్చర్యము!

క. తల శీతలరుచిరోచి నొ
 సల రోచిష్కేశరోచి సకలాంగములం
 దుల ఫణిసుమణీరోచియుఁ
 గలిగియునుం దొలఁగ దంధకారిత తనకున్.

టి. శీతలరుచిరోచి=చంద్రుని తేజస్సు, రోచిష్కేశరోచి=అగ్ని తేజస్సు.

ఇ. అంధకాసురుఁడు—వీఁడు దనువంశస్థులలో నొకదానవుఁడు, శివుని చేతనే సంహరింపఁబడినవాఁడు.

అపిచ.— మఱియు.—

వృ॥ తారకారిం వహన్నంకే
 మస్తకే తారకాధిపమ్।
 అంగీకుర్వన్ సుదృశమ
 వ్యలీకాక్షో విభాత్యయమ్॥ 515

అ. అయం=ఇతఁడు, అంకే=ఒడిలో, తారకారిం=తారకాసురశత్రువైన కుమారుని, మస్తకే=తలలో, తారకాధిపం=చంద్రునిన్, వహన్=వహించుచు, సుదృశం=మంచికంటిని-పార్వతిని, అంగీకుర్వన్నపి=స్వీకరించుచున్నను; అలీకాక్షస్సన్=కపటమైన-నెత్తిని కన్నుకలవాఁడగుచు, విభాతి=విరుద్ధముగా-విశేషముగా ప్రకాశించుచున్నవాఁడు.

తా. ఈశివుఁడు ఒడిని తారకారి నుంచికొని దానికి విరుద్ధముగా తలలో తారకాధిపతి నుంచికొనుటయు; (తగినచోట మంచికన్నుంచికొని, దానికి విరుద్ధముగా) నెత్తిచోట నొక్కకన్నైన నుంచికొనుట్ల తగునా?

ఆ. తారకారి వంక కేతలమునఁ దాల్చుచుఁ
దానకాధిపతిని కెదలఁ దాల్చి
యశదృశను సుదృశను కె నంగీకరించుచు
నయిన, నళినకనయనుఁ కెడలరు నెట్లు ?

ఇ. తారకారి=కుమారస్వామి. 449 వృత్తము చూడు?

తారకాసురుఁడు—వీఁడు కశ్యపునికొడుకైన వజ్రాంగునికొడుకు, వీఁడు తపస్సుచేసి బ్రహ్మను గని ఎవరిచేతనైనను చావులేకుండు వరమడుగఁగా, పుట్టినయేడవదినములోని బాలునిచేమాత్రముగాక మఱెవరివలననైనను చావులేనివరము తీసికొని, ఏడుదినాలబాలుఁడైన ఆకుమారస్వామిచేతనె చంపఁబడినవాఁడు.

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ కిమేభి శ్శబ్దశ్లేషైః కశరణైర్దూషణై రస్యఖలు మృత్యుంజయస్య విశ్వస్తుత్య మన్యాదృశం వదాన్యత్వమ్॥ 516

వ. ఈశబ్దశ్లేషలే ముఖ్యాశ్లేషము లైనదూషణము లేల? ఈ శివునియొక్క యసదృశ మయినవదాన్యత్వము జగద్వినుత్యమె కదా?

టి. ముఖ్య-ఆశ్లేషములు = ముఖ్యముగ - కూడికకలవి, జగత్-వినుత్యము= లోకముచేత - వినుతింపఁదగినది.

ఇ. మృత్యుంజయుఁడు=శివుఁడు, ఇతఁడు తన్నుగుఱించి తపస్సుచేయుచున్నమార్కండేయమహర్షిని యముఁడు పట్టి వధించినందున, తానాఋషిని విడిపించుటకై మృత్యువనఁబడుచున్న ఆయముని తనకోపముతో కాలితో తన్ని జయించినయతఁడు. చూడు? 451 వృత్తముమీఁద.

వృ॥ దీర్ఘాయు ర్మునిసూనవే స్మదదతే దివ్యం తథాఽభీష్టదమ్
ప్రఖ్యాతాయ భగీరథాయ భగవత్పాదామృతం ప్రాదదాత్
పాపేభ్యోపిచ బాణవం త్రివదనప్రష్ఠేభ్య ఇష్టం ఫలమ్
ప్రాదాత్తస్య శివస్య భాతి జగదాహ్లాదాయ వాదాన్యకమ్॥

అ. యః=ఏశివుఁడు, మునిసూనవే=మునిపుత్రుఁడైన మార్కండేయునికై, దీర్ఘాయుః=దీర్ఘాయుస్సును, దదతేస్మ=ఇచ్చెనో; తథా=అట్లు, ప్రఖ్యాతాయ=ప్రసిద్ధుఁడైన, భగీరథాయ=భగీరథునకై, అభీష్టదం=కోరికలనిచ్చునదై, దివ్యం = అసామాన్యమైన, భగవత్పాదామృతం= విష్ణుపాదామృతమైనగంగను, ప్రాదాత్ =ఇచ్చెనో; బాణపఙ్క్తివదనప్రముఖేభ్యః=బాణాసురుఁడు-రావణుఁడు-మొదలుగాఁగల, పాపిభ్యోఽపిచ=పాపులకైకూడ, ఇష్టంఫలం=కోరినఫలమును, ప్రాదాత్ =ఇచ్చెనో; తస్యశివస్య=అట్టిశివునియొక్క, వాదాన్యకం=దాతృత్వము, జగత్ ఆహ్లాదాయ = లోకముయొక్క సంతోషమునకై, భాతి=ప్రకాశించుచున్నది.

తా. మార్కండేయునకు దీర్ఘాయువును, భగీరథునకు కోరుకొన్న విష్ణుపాదతీర్థమును, మహాపాపులగు బాణాసుర రావణాసురాదులకుఁగూడ కోరినఫలములను నిచ్చినయాశివునిదాతృత్వము లోకాహ్లాదకము కాదా?

ఉ. ఇచ్చెను దీర్ఘమాయువును నిమ్ముగ నమ్మునిపుత్రుఁ బిల్చి, తా
నిచ్చెఁ జుమీ? భగీరథున కిష్టము విష్ణుపదామృతంబు వే
నిచ్చెను బాణరావణముఖేష్టుల కిష్టము లెల్లలోకముల్
మెచ్చఁగదా? వదాన్యతకు మిక్కిలి మిక్కిలికంటి దేవరన్.

ఇ. మార్కండేయుఁడు-భృగుమహర్షి పుత్రుఁడైనమృకండుమహర్షి పుత్రుఁడు.

భగీరథుఁడు— 41వ వృత్తముక్రిందఁ జూడుమ?

బాణాసురుఁడు — వీఁడు బలిచక్రవర్తి ప్రథమపుత్రుఁడు, వేయిచేతులవాఁడు; వీఁడు తనకు తెలియక తనకూఁతురైన ఉష అనిరుద్ధుని కోరి వివాహము చేసికొనఁ దెప్పించి యుంచుకొని యుంటను విని ఆయనిరుద్ధుని కారాగృహమున నాగపాశబద్ధుని జేసినది తెలిసి, ఆ యనిరుద్ధునితాతగారైన యాశ్రీకృష్ణమూర్తి వచ్చి యుద్ధముచేసి వానిచేతులు నఱుకుచుండఁగా, శివుఁడు వచ్చి వేఁడుకొని వానిని నాల్గుచేతులుమాత్రము కలవానినిగా నిలిపికొని తనప్రమథగణమున అగ్రేసరునిగాఁ జేసికొనఁబడి యున్నవాఁడు.

పంక్తివదనుఁడు—రావణాసురుఁడు— పదితలలవాఁడు, లంకారాజు, కుంభకర్ణవిభీషణులయన్న, మండోదరిమగఁడు, శ్రీరాములచే సంహరింపఁబడినవాఁడు. (వీరు సనకసనందనాదులశాపముచే జయవిజయులు అను శ్రీమహావిష్ణుద్వారపాలకులు రావణకుంభకర్ణులుగాఁ బుట్టినవారు.)

కృశానుః.—కృశానువు.—

గ॥ తదేత దాహతం భాషితం యన్మహాదేవస్య వాదాన్యకం జగ
దాహ్లాదయతీతి॥ 518

టి. ఆహతం=కొట్టుపడినది - సరికాదు.

వ. ఎయ్యది వామదేవునివాదాన్యక మెల్లలోకముల మెప్పించు
చున్నది యన్నదియో ? అయ్యది యనృతను వైనె యున్న
యదియ.

యతః.—ఏలంటే ?—

వృ॥ దత్వా వరం దానవరాక్షసేభ్యో
విశ్వస్యచ స్వస్యచ యో విషాదమ్।
సంపాదయామాస శశాంకమౌళే
ర్దాతృత్వ మేతస్య తవైవ హృద్యమ్॥ 519

అ. యః = ఏశివుఁడు, దానవరాక్షసేభ్యః = దనుజులకును రక్కసులకును, వరం=వరమును, దత్వా=ఇచ్చి, విశ్వస్యచ=లోకమునకును, స్వస్యచ=తనకును, విషాదం=దుఃఖమును, సంపాదయామాస=కలుగఁజేసెనో, ఏతస్య=అట్టియీ, శశాంకమౌళేః=శివునియొక్క, దాతృత్వం=దానగుణము, తవఏవ=నీకే, హృద్యం=మనోహరము.

తా. దనుజులకే కాక, రక్కసులకుఁ గూడ వరములిచ్చి లోకులు కాక, తానుగూడ దుఃఖపడినట్టి యీయీశ్వరునిదానగుణము నీకు మాత్రమే మనోహరముగాని, మాకెవ్వరికిని మనోహరము కాదు.

క. దనుజులకును రాక్షసులకు

ననిశము వర మొసఁగి లోకహాని స్వహానిఁ
బొనరిచికొను నీభూతే
శునికిని గలదానగుణము కి చోద్యము నీకే.

విశ్వావసుః.— విశ్వావసువు —

గీ॥ కుటిలధిషణ ! గుణమపి దోషఇతి ఘోషయతి భవాన్ ॥ 520

వ. ఓకుటిలమతీ ! గుణమునైనను దోష మనియే ఘోషించు
చున్నావు నీవు.

తథాహి.—అది సరే.—

వృ॥ దైత్యేభ్యో న వరా నదాస్యత యది త్ర్యక్షో ముహుస్తర్హి తే
నాశక్ష్యన్భువనాని పేష్టు, ముదయం నాప్స్యద్దయా శార్ఙ్గిణః
నోదాయిష్యత మానుషాదిషు హరిర్నో సేతు గీతాదికమ్
ప్రాభంత్స్యద్భగవాన్ భవార్ణవమమీ నాలంఘయిష్యన్నరాః॥

అ. సః-త్ర్యక్షః=త్రినేత్రుఁడయిన ఆశివుఁడు, దైత్యేభ్యః=రాక్షసులకు, వరాన్=వరములను,న అదాస్యత యది=ఇయ్యనివాఁడయ్యెనేని, తర్హి=అనప్పుడు, తే దైత్యాః=ఆరాక్షసులు, ముహుః=పలుమాఱు, భువనాని=లోకములను, పేష్టుం=నశింపఁజేయుటకు, నాశక్ష్యన్=సమర్థులు కాఁజాలరు; శార్ఙ్గిణః=విష్ణువుయొక్క, దయా=కృప, ఉదయం నాప్స్యత్=పుట్టఁజాలదు, మానుషాదిషు=మానుషాదిజాతులయందు, హరిః=విష్ణువు, నోదాయిష్యత=ఆవిర్భవింపఁజాలఁడు, భగవాన్=ఆభగవంతుఁడు, సేతుగీతాదికం=సేతువు భగవద్గీత మొదలైనదానిని, నోప్రాభంత్స్యత్ = బంధింపఁజాలఁడు, అమీ=ఈ, నరాః=మనుష్యులు, భవార్ణవం=పాపసముద్రమును, నాలంఘయిష్యన్=దాఁటఁజాలరు.

తా. ఈశివుఁడు రాక్షసులు కోరిన వరా లీయనియెడల, వారు లోకులకు బాధకులు కారా? అప్పుడు విష్ణువు దయకలిగి, ఆరామకృష్ణాదులుగాను అవతరింపక పోవును; అవతరింపనియెడల ఆసేతుబంధన భగవద్గీతాదులు కలుగక పోవును; అవి లేనియెడల మన మీసంసారసముద్ర మెట్లు తరింతుము?

చ. దితిజులకై వరంబు లిడఁగోర్కె హరుఁ డాదితిపుత్రు లీజగ
త్త్రితయము పాడుసేయ బలుకోదిట్టలు కారె? తదర్థ మారమా
పతికి దయారసంబు ప్రభవంబును గాదు, రమాధినాథుఁ డ
ద్వితయత నిద్ధరిత్రి నవతీర్ణుఁడుగాఁ డలసేతుగీతముల్
వితతము గాఁగ నేర్పడవు వీఁకఁ దరింపరు లోకు లేకడన్.

కించ.—మఱియు.—

వృ॥ కంపాతరంగ శిశిరానిల డింభజాత
కంపామ్రనిష్పతితపుష్పరసాభిషక్తః
సంపాదయ త్యతులసంపద మర్థినో౽ను
కంపాసుధాంబుధి రయం పతి రంబికాయాః॥ 522

అ. కంపా-తరంగ - శిశిర-అనిలడింభ - జాత-కంప-ఆమ్ర-నిష్పతిత-పుష్ప రస-అభిషిక్తః = కంపానదియొక్క - అలలచేత - చల్లనైన - పిల్లగాలిచేత - పుట్టిన-కదలికగల - మామిడిచెట్టునుండి - జాఱిపడిన - మకరందముచేత - అభిషేకము చేయఁబడినవాఁడును, అనుకంపా-సుధా - అంబుధిః=దయ అనెడు-అమృతమునకు - సముద్రునివంటివాఁడు నైన, అంబికాయాఃపతిః = పార్వతీపతి, అర్థినః=ప్రార్థించువానికి, అతులసంపదం=సాటిలేని సంపదను, సంపాదయతి=కలుగఁజేయుచున్నాఁడు.

తా. కంపానది యలలనుండి వచ్చిన చల్లని పిల్లగాలికిఁ గదలి మామిడిపూవులనుండి జాఱి వెల్లువయైవచ్చు తేనెచేతనే అభిషేకము గలిగియుండు నీయేకామ్రేశ్వరుఁడు ప్రార్థించువారికి అత్యంతదయతో అఖిలైశ్వర్యము లిచ్చుచుండువాఁడు.

క. కంపాకల్లోలానిల
కంపితసహకార కుసుమ గంధిలకాయుం
డింపారఁగ నీహరుఁ డను
కంపానిధి సంపద లిడుఁ గడు నర్థులకున్.

కంపానది—ఇది ఈకంచి సమీపభూమిలోని అశ్వా, మంజులా, కంపా, హారిద్రా, విరజా, క్షీరా, వేగవతీ అను నీసప్తనదులలో నొకటి.

గ॥ పురీం నిరీక్ష్య సశ్లాఘం॥ 523

వ. కాంచీపురి నిరీక్షించి శ్లాఘాసహితంబుగ.

శ్లో॥ అల్పోఽపికాంచ్యా మావాసా దాసాదయతి గౌరవమ్
యత ఏతత్పురస్థాణు ర్గిరీశ ఇతి గీయతే॥ 524

అ. అల్పోఽపి=అల్పుఁడై యైనను, కాంచ్యాం=కంచిలో, ఆవాసాత్=వాసము చేయుటవలన, గౌరవం=గొప్పతనమును, ఆసాదయతి = పొందుచున్నాఁడు, యతః=ఎందువలన (అంటే?), ఏతత్ పురస్థ-అణుః=ఈ కాంచీపట్టణమం దుండెడు-అణుమాత్రవస్తువు - ఏతత్పుర-స్థాణుః ఇతి=ఈకంచియందలి-ఏకామ్రేశ్వరుఁడు అనియు, గిరీశ ఇతి=పర్వతశ్రేష్ఠ మని - కైలాసపతి యనియు, గీయతే=వ్యవహరింపఁబడుచున్నది.

తా. ఈకంచిలోని యేయణుమాత్రవస్తువైనను; కైలాసముగాను, కైలాసనాథుఁడుగాను అగుచున్నాఁడు గాన, ఇఁక నేపురుషుఁ డెంతయల్పుఁడైనను, ఈకంచియం దుండువాఁ డెంతో మహత్త్వము కలవాఁడె యగును.

ఆ. అల్పతనువుసయితి ◆ మావాసమునఁ జేసి
గౌరవంబు కాంచి ◆ కాంచి వెలయు
నేల? యనఁగఁ దనుగ ◆ నీపురస్థాణువు
పొగడఁబడుగిరీశుఁ ◆ డుగను నెగడి.

కృశానుః.—కృశానువు.—

గ॥ అనన్యాన్యధర్మవిరుద్ధస్వభావాభ్యాం దేవాభ్యా మాక్రాంతా మేనాం నగరీం విస్తౌషి॥ 525

వ. పరస్పరధర్మవిరోధిస్వభావదేవత లిద్దఱికై వడిఁ బైకొనెడియీనగరిని గొనియాడుచున్నాఁడ వేమి?

వృ॥ దేవా ద్వావధికాంచి పశ్య లసతః ప్రాచీప్రతీచ్యాశయో

స్తత్రైకః కురుతే వినాయకమధః శ్చిత్రం పురశ్చాపరః
ఏకో నిత్య మనష్టమూర్తిరితరః ఖ్యాతోఽష్టమూర్తి ర్జగ
త్యేకో వారితవాన్ గజార్తి మచిరాద్రత్యాగజార్తిం పరః॥

అ. అధికాంచి=కంచియందు, ద్వౌ=ఇద్దరు, దేవౌ=విష్ణురుద్రులు, ప్రాచీ ప్రతీచ్యాశయోః=తూర్పుపడమరదిక్కులందు, లసతః=ప్రకాశించుచున్నారు. తత్ర=వారిలో, ఏకః=ఒకఁడు, వినాయకం=పక్షినాయకుఁడైనగరుడునిన్, అధః కురుతే=క్రిందుపఱచుచున్నాఁడు - వాహనమునుగాఁ జేసికొనుచున్నాఁడు; అపరః=మఱియొకఁడు, పురః కురుతే=ముందు పెట్టుకొనుచున్నాఁడు-పుత్రునిగాఁ జేసికొనుచున్నాఁడు; ఏకః=ఒకఁడు, నిత్యం=ఎల్లప్పుడును, అనష్టమూర్తిః=అష్టమూర్తికాఁడు - నశింపఁబడనిమూర్తి కలవాఁడు, జగతి=లోకమున, ఖ్యాతః=ప్రసిద్ధుఁడై; ఇతరః=మఱొకఁడు, అష్టమూర్తిః = అష్టమూర్తులు కలవాఁడు, జగతిఖ్యాతః=లోకమున ప్రసిద్ధుఁడై; ఏకః=ఒకఁడు, గజార్తిం=గజేంద్రునిబాధను, అచిరాత్=త్వరగా, వారితవాన్=పోఁగొట్టెను; పరః=ఇతరుఁడు, అగజా-ఆర్తిం=పర్వతపుత్రియైన పార్వతిమన్మథబాధను, రత్యా=సురతముచేత, వారితవాన్=పోఁగొట్టెను. పశ్య=చూడుమీ? (క్రమవిరుద్ధాలంకార.)

తా. ఈకంచిలో తూర్పున వరదరాజులు వినాయకుని (గరుడుని) వాహనముగాఁ జేసికొని, నష్టమూర్తి కాక, గజార్తిని (గజేంద్రదుఃఖము) పోఁగొట్టినవాఁడు; పడమర ఏకామ్రేశ్వరుఁడో ఆవినాయకుని బిడ్డనుగాఁ బెట్టుకొని, అష్టమూర్తియై, అగజార్తిని-పార్వతిదుఃఖమును, పోఁగొట్టెను.

సీ. పొడుపుఁజక్కి నొకండు కై విడుపుఁజక్కి నొకండు
ధృతి నుండు, నుని కొండె కై దిక్కు వేఱు
క్రిందు నొకండును కై ముందు నొకండు వి
నాయకు నిడు నిడుకొటాయె వే ఱ
నష్టమూర్తి యొకండు కై నష్టమూర్తి యొకండు

మూర్తి వార్త యొకండ ♦ మునుపు వేఱు
అగజార్తి యొకండు ♦ నగజార్తియు నొకండూ
పాఁపుఁ, బాఁపుటొకండె ♦ గూపు వేఱు.

తే. కాంచి నెలకొన్న చెలు వున్నఁ ♦ గాంచినపుడె
కాంచఁగానగు నగుఁబాటు ♦ కాంచువారి
కేరి కేనియుఁ గాని యి ♦ దేరి కెఱుక
యేటివైరుధ్యమో కాని ♦ నేఁటిదనుక.

వినాయక, అష్టమూర్తి, అగజల ఇతిహాసము.

వినాయకుఁడు— 442 వృత్తముక్రిందఁ జూడుఁ?

అష్టమూర్తి—ఇతఁడు భవుఁడు, శర్వుఁడు, ఈశానుఁడు, పశుపతి, భీముఁడు, ఉగ్రుఁడు, మహాదేవుఁడు, రుద్రుఁడు అని యెనిమిది నామములు వరుసతో మూర్తులు గలిగియుండు మహేశ్వరుఁడు. (443 చూడుఁ!)

అగజ=పర్వతపుత్రి - పార్వతి. 432 వృత్తముక్రింద చూడుఁ?

యద్వా.—ఏదేని.—

వృ॥ కాంచీనామ్ని పురే సురేశమహితే ప్రాక్పశ్చిమోద్దేశయో
శ్చిత్రం దైవతయోశ్చిరం నివసతో రీతి ర్విరుద్ధా మిథః
ఏకో యద్ద్విజరాజమ ప్యధరయ త్యన్య స్తముత్తంసయ
త్యంఘ్రా హంత! బిభర్తి కశ్చిదపర స్స్వమూర్ధని స్వర్ధునీమ్॥

అ. సురేశమహితే=దేవేంద్రునిచే పూజింపఁబడిన, కాంచీనామ్ని పురే = కంచి అనుపేరుగలపట్టణమందు, ప్రాక్పశ్చిమోద్దేశయోః పూర్వపశ్చిమదిక్ప్రదేశములలో, నివసతోః=వసించుచున్న, దైవతయోః=దేవతలయొక్క, రీతిః= ప్రకారము, మిథః=పరస్పరము, విరుద్ధా=వ్యతిరిక్తము; చిత్రం =ఆశ్చర్యము! యత్ =ఎందువలన (అంటే) ద్విజరాజమపి=పక్షిరాజైన గరుత్మంతునిఁ, ఏకః= ఒకఁడు, అధరయతి=వాహనముగా క్రిందుపఱచుచున్నాఁడు; అన్యః = మఱి యొకఁడు, తం=అనక్షత్రరాజైనచంద్రుని, ఉత్తంసయతి = శిరోభూషణము

గాఁ జేసికొనుచున్నాఁడు; కశ్చిత్=ఒకానొకఁడు, స్వర్ధునీం=ఆకాశగంగను, స్వేఅంఘ్రౌ=తనపాదమందు, బిభర్తి=భరించుచున్నాఁడు. అపరః = మఱియొకఁడు, స్వేమూర్ధని=తనతలయందు, బిభర్తి=భరించుచున్నాఁడు. హంత =అయ్యో!

తా. ఈకంచియందు ఆతూర్పున వరదరాజులు ఆద్విజరాజునే క్రిందుపఱచుకొన్నది కాక, ఆదేవగంగనుగూడఁ గాల జవుఁకొనుచున్నవాఁడు గాని, పడమర ఏకామ్రేశ్వరుఁడో ఆద్విజరాజును తనతలయందుఁ బెట్టుకొని, ఆదేవగంగను గూడ తలయందె నిలుపుకొనుచున్నాఁడు. ఇదేమి పరస్పరవిరుద్ధమో? ఇదేమి ఆశ్చర్యమో? ఆహా! (ఇదియును క్రమ, విరుద్ధ అలంకారములు.)

తే. కాంచి నెదురెదురుగ నెదిరించి యిటుల
నుండె కానొక్కఁడొక్కఁడు కొదుంట లగుచుఁ
దలను గాలను లీలను కొదనుగఁబెట్టెఁ
బెట్టె విధుని నీసురధుని కొనట్టె చూడు?

టి. విధుని=చంద్రుని, సురధుని=గంగను; (క్రమాలంకారము.)

గ॥ ఇతి విరుద్ధదేవాక్రాంత కాంచీనగర సమాగమా ద్వారణ
ధరాధరోఽప్యేవమ్॥ 528

వ. అని విరుద్ధదేవత లాక్రమించు నీకాంచితోఁ గాంచినవారి సమాగమంబు బలంబుచే నీవారణధరాధరంబు సైతమిట్టిద యగును.

తథాహి —అట్టిది సరే.—

వృ॥ ఛేత్తా గోత్రాచ హరి
ర్మహాసవజుషో హిరణ్యగర్భస్య
భయస్య దిభసార్థయస్య
న్మాలాంచలయో శ్చ కాంతి హస్తిగిరేః॥ 529

అ. మహా-ఆసవ-సవజుషః = విశేషమైన-మద్యమును-యజ్ఞమును-పొంది

యుండువాఁడైన, హిరణ్యగర్భస్య=హిరణ్యకశిపునకు-బ్రహ్మకు, ఛేత్తా=నాశకుఁడు, గోప్తా=రక్షకుఁడును; ఇభస్య=గజమునకు, భయకృత్=భయకారియు, అభయకృత్=అభయకారియు నైన, హరిః=నరసింహస్వామియు-వరదరాజస్వామియు, హస్తిగిరేః=ఈకరిశైలముయొక్క, మూల-అంచలయోః=క్రిందను-శిఖరమునందును, చకాస్తి=ప్రకాశించుచున్నాఁడు.

తా. ఈహస్తిగిరిక్రింద మద్యపాయియైన హిరణ్యకశిపుని సంహరించినది కాక, గజములనుఁ భయపఱచునతఁడైన నరసింహస్వామియు, శిఖరమున యజ్ఞకర్తయైన బ్రహ్మను రక్షించినది కాక, గజేంద్రున కభయమిచ్చినతఁడైన వరదరాజస్వామియు ప్రకాశించుచున్నవారు.

ఇభ అభయకృత్తు = గజేంద్రున కభయము నిచ్చినవాఁడు 25 వృత్తము క్రింద చూడు ?

క. కరిగిరిదరిఁ జరి నడుగిడి
   హరి కరికి భయము నభయము నందించునుగా
   ఇరవుకొని కనకగర్భునిఁ
   గర మాసవపునిఁ గ్రుధఁ గృపఁ గ్రాఁచెఁ గాచెన్.

టి. ఆసవపుని=మద్యపాయియైన-అయజ్ఞపాలకుఁడైన, కనకగర్భునిన్=హిరణ్యకశిపుని-బ్రహ్మను, క్రుధన్=కోపముతో, కృపన్=కరుణతో క్రాఁచెన్ = తపింపఁజేసెను, కాచెన్=కాపన్-రూపాంతరములు. (క్రమాలంకారములు.)

గ॥ అయంచాపరో దోషః॥ 530

వ. మఱియు నిదియు నొకదోషముగ నున్నయది.

వృ॥ దారానుషంగంచ గదాన్వయాంచ
   త్యక్త్వా జనా యే నివసంతి కాంచ్యామ్
   దంతావళాద్రీశ్వర మాశ్రితాస్తే
   దేహాత్యయే తా నియతం భజంతే॥ 531

అ. యే-జనాః=ఏ-జనులు, దర-అనుషంగంచ=భయముతోడి-కూడికయు, గద-అన్వయంచ=రోగముతోడి-కూడికయును, త్యక్తుం = విడుచుటకై, కాంచ్యాం=కంచిలో, నివసంతి = వసించుచున్నారో; తే=వారు, దంతావళాద్రీశ్వరం=హస్తిగిరిరాజమును, ఆశ్రితాః = ఆశ్రయించినవారై, దేహక్షయే=దేహాంతమందు, తౌ=ఆ,దర - అనుషంగంచ=శంఖ-సంబంధమునున్, గదా-అన్వయంచ=గదా-సంబంధమునున్, నియతం=నియమముగా, భజంతే=పొందుచున్నారు.

తా. ఈకంచిలో వాసముచేయువారు ఏభయముగాని, ఏరోగముగాని లేకుండుటకై ఈకరిగిరి నాశ్రయించి, తమదేహాంతమందు కౌమోదకీపాంచజన్యములు ధరించి విష్ణుసాయుజ్యమును పొందుచున్నారు. (శ్లేషాలంకారము.)

ఆ. కాంచివాస మొంది కరిగిరీశ్వరుఁ గాంచి
జను లెదేది యేదికొనఁ దలంత్రు
ధరదరానుషంగ మరలేక తుదనదే
గద? గదానుషంగ మొనవఁ గాంత్రు.

టి. ఎదేది=ఏదరానుషంగ గదానుషంగములను, ఏదికొనన్=విడుచుకొనుటకై, తుదన్=అంతమందు, అదే = ఆపాంచజన్యకౌమోదకీసంబంధమును, కాంత్రు=విష్ణుసారూప్యమునకై కాంతురు.

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ సఖే! మైవం సంభాషిష్ఠాః ? యతఏకరూపధర్మదైవత మిదం
నగరమితి సమర్థ్యతే॥ 532

వ. సఖుఁడా! యీవదువున నుడువకుము? ఒకటేరూప మైనధర్మము గలయీదైవతములఁ గలయది యని యీనగరము సమర్థింపఁబడుచున్నయది.

శృణుతావత్.—విను మంతయు.—

వృ॥ ఫణిపతి నర స్ఫురతీ

భనాయకధరోత్తమాంగశోభి తనుః
భవహారసంజ్ఞా కాంచ్యోః
పూర్వాపరయోర్హి దేవతా జయతి॥ 533

అ. ఫణిపతిసరస్స్ఫురంతీ=అనంతసరస్సునందు - (సర్పరాజులమాలెలచేత) ప్రకాశించునదియు, (ఇ) భనాయకధర ఉత్తమాంగ శోభితనుః=హస్తిగిరి యొక్క-(చంద్రునిధరించిన) శిఖరమందు (శిరస్సుచేత) ప్రకాశించు శరీరము కలదియు, భవహార-సంజ్ఞా=సర్వదోషహారమైన (భవుఁడు భవహారుఁడు అనెడు) నామధేయములు గలదియునైన, దేవతా=ఏకరూపదైవము, పూర్వాపరయోః=తూర్పుపడమరలుగాఁ గల, కాంచ్యోః=విష్ణుకంచి శివకంచులయందు, జయతిహి=సర్వోత్కృష్టముగా నున్నదికదా!

తా. చిన్నకంచిలో అనంత సరస్తీరమందు హస్తిగిరిశిఖరమున సకలభవ(-దోష)హరమైన నామధేయములతో వరదరాజస్వామియు, పెద్దకంచిలో సర్పహారములను, చంద్రశేఖరమును గలిగి, భవహరాది నామధేయములతో ఏకామ్రేశ్వరుఁడును నేకరూపమైన దైవముగా జయశీలురై యున్నవారు.

ఫణిపతిసరస్సు— అనంతసరస్సు.

తే. ఫణిసరస్స్ఫురితం బిది ◆ భవరధరశి
రోభిశోభితంబు భవహా◆రాభిధంబు
నవనిఁ గాంచినఁ గాంచి పూ◆ర్వాపరంబు
లం బ్రమోదంబునన్ దైవ◆తం బెలర్చు.

టి. (ఇ) భవరధరశిరః=కరిరాజగిరిశిఖరముచేత - నక్షత్రాధిపతిని ధరించిన శిరసుచేత.

గ॥ అన్యచ్చాస్య నగరస్య భూషణమేవ నతు దూషణమ్। ఇత్య
న్యత్ర దృష్టి మాదాయ సానందమ్॥ 534

వ. మఱియేదియేని యీపట్టణమునకు భూషణమేగాని దూషణము గాదు. అని యన్యత్రను దృష్టి సారించి సానందముగ.

గ॥ అహో! ఖలు మమాద్యపచేలిమం భాగధేయమ్॥ 535

వ. అహో! ఈభాగధేయము నాపూర్వపుణ్యపరిపాకమునకు రూపధేయము కదా?

పాండవదూతప్పెరుమాళ్ వర్ణనము.

పాండవదూతప్పెరుమాళ్ — (వీరు పాండవవంశమున జనమేజయమహారాజు వైశంపాయనమునివలన భారతమంతయు విని మాపాండవుఁడై యున్నయర్జునునకు దూతయై సారథియునై యుండిన శ్రీకృష్ణమూర్తిని నేను సేవించవలెనని యపేక్షింపఁగా, ఆమునివలన ఈసత్యవ్రతక్షేత్రమం దశ్వమేధయాగమూలమున వారిసేవ అగు నన విని అతఁడట్లే చేయఁగా, అట్లే రుక్మిణీసత్యభామాసమేతుఁడై, యాశ్రీకృష్ణుఁడే యీవేదకోటివిమానమున ఇట్లు సేవ సాయించున్నతఁడు.)

వృ॥ సురయావతోపగీతః
ప్రాతః పద్మాననో మునిధ్యాతః
వ్యాసకృతౌ యః ఖ్యాతః
పాండవదూత స్సదృక్పథం నీతః॥ 536

అ. సురయావత-ఉపగీతః=దేవయువతీసమూహముచేత - స్తోత్రము చేయఁబడువాఁడును, ప్రాతః పద్మాననః = ప్రాతఃకాలపుఁదామరవలె మొగము గలవాఁడును, మునిధ్యాతః=మహర్షులచేత ధ్యానము చేయఁబడువాఁడును, యః=ఎతఁడు, వ్యాసకృతౌ=వ్యాసునిచేఁ జేయఁబడిన భారతమందు, ఖ్యాతః=ప్రఖ్యాతిపొందినవాఁడో; సపాండవదూతః = ఆపాండవదూత నామ కృష్ణుఁడు, దృక్పథం=మాదృష్టిమార్గమును, నీతః=పొందఁబడినవాఁడు.

తా. దేవాంగనల గానమందును, నారదాదిమునుల ధ్యానమందును, వ్యాసాదికృతభారతాదులందును ప్రఖ్యాతుఁడై ప్రాతఃకాల తామరసమువలె ముఖమండలము గలపాండవదూతప్పెరుమాళ్లు ఇప్పుడు మన కనులకు నానందము గలిగించుచున్నతఁడు. (అంత్యానుప్రాసాలంకారము).

క. ఖ్యాతుండు వ్యాసకృతినిం
బ్రాతఃపద్మాననుండు శ్రీ పాండవదూతుం
డాతతమునిసంధ్యాతుం
డీతఁడె కనుపడెడు సురసతీగీతుం డై.

కృశానుః.—కృశానుఁడు.—

గ॥ అనుచితకర్తాసౌ కిమర్థ మనువర్ణ్యతే॥ 537

వ. అనుచితకర్తుఁ డగునితఁ డేమిటి కనువర్ణింపఁబడుచున్నాఁడు.

పృథాభువులు = పృథాపుత్రులు. పాండవులు కుంతిభోజుని పెంపుడుకూఁతురు కుంతి అను పాండవులతల్లికి పృథ అని సొంతపేరు.

వృ॥ సకలజగతా మీశానోపి స్వయం విగతశ్రియా
మిద మనుచితం దూతో జాతో యదేష పృథాభువామ్
కి మిహ మహతాం హృద్యా ఖద్యోతపోతనికేతనే
చిర మధిపతే ర్భాసాం దాసానుదాసతయా స్థితిః॥ 538

అ. ఏషః=ఇతఁడు, స్వయం=తాను, సకలజగతాం = సమస్తలోకముల కును, ఈశానోఽపి=ప్రభు వయ్యును; విగతశ్రియాం=విడిచిపోయినసంపదలు గల, పృథాభువాం=పృథాపుత్రులైనపాండవులకు, దూతః=దూతగా, జాతః= పుట్టినవాఁడు; (అనుట) యత్=ఏదో, తత్ ఇదం=ఆయిది, అనుచితం=తగినది కాదు. భాసామధిపతేః=తేజోధిపతియైనసూర్యునికి, ఖద్యోతపోతనికేతనే = మిణుఁగురుపురుగుపిల్లలయింట, చిరం = బహుకాలము, దాసానుదాసతయా= దాసులను అనుసరించుదాసునితనముతో, స్థితిః=ఉండుట, ఇహ = ఈలోక మందు, మహతాం=గొప్పవారికి, హృద్యాకిం=మనోహరమా ? (అనుప్రాసా లంకారము).

తా. ఇతఁడు సకలలోకములకును ప్రభు వయ్యును; తాను ఐశ్వర్యమంత యుఁ దొలఁగిపోయినయాపాండవులకు దూతగా నుండుట, సూర్యుఁడు పిల్ల మిణుఁగురుపురుగులయింట దాసానుదాసుఁడై యుండుటయట్టు లున్నయది.

తే. జగదధీశుఁడు తాన శ్రీవిగతులైన
పాండవులయింటిదూత యై పాటుపడు న
నంగ, జ్యోతిరింగణమందిరాంగణమున
నినుఁడు దాసానుదాసుఁ డౌ నసఁగ నొకటె.

టి. జ్యోతిరింగణములు=మిణుఁగురుపురుగులు, శ్రీవిగతులు=ఐశ్వర్యవిహీనులు, మందిరాంగణమున=ఇంటివాకిట.

విశ్వావసుః.—విశ్వావసువు —

గ॥ పురోభాగిణా భగవద్గుణేషు దోషమనీషయా భవానేవ దూష్యతి॥ 539

న. ఓపురోభాగీ ! ఈభగవద్గుణములందలి నీదోష మనీషచే నీవే యిట దూషింపఁబడియెదవు.

శ్రూయతా మేతత్.—ఇది వినఁబడుఁ గాక.—

వృ॥ కవిత్వస్య గాంభీర్య మౌదార్య మృద్ధేః
ప్రభుత్వస్య శౌర్యం గురుత్వస్య విద్యాం
మహావంశ్యతాయా స్సదాచారపూర్తిం
మహత్త్వస్య సౌలభ్య మాకల్ప మాహుః॥ 540

అ. కవిత్వస్య=కవనమునకు, గాంభీర్యం=గంభీరగుణమును; ఋద్ధేః=సంపదకు, ఔదార్యం=ఉదారగుణమును, ప్రభుత్వస్య=ప్రభు వగుటకు, శౌర్యం=శూరగుణమును; గురుత్వస్య=గురువగుటకు, విద్యాం=విద్యను; మహావంశ్యతాయాః=గొప్పవంశమునఁ బుట్టినవానిగుణమునకు, సదాచారపూర్తిం=మంచియాచారసంపూర్ణతను, మహత్త్వస్య = గొప్పతనమునకు, సౌలభ్యం=సులభగుణమును, ఆకల్పం=ఆభరణమునుగా, ఆహుః=చెప్పుదురు.

తా. కావ్యకవనమునకు గుణాలంకార వ్యంజనాదులతోడి గాంభీర్యగుణమె ఆభరణము, సంపదకు సమయానుసారముతోడి దాతృత్వగుణమె ఆభరణము, ప్రభుత్వమునకు నిర్భీకత్వముతోడి శూరత్వగుణమె ఆభరణము; గురు వగు

టకు సర్వవిధములతోడి విద్వత్త్వగుణమె ఆభరణము, సత్కులజన్మమునకు శాస్త్రానుసారముతోడి సదాచారగుణమె ఆభరణము, మహత్త్వమునకు ఆశ్రితులకై యణఁకువతోడి సౌలభ్యగుణమె ఆభరణము అని యంద ఱందురు.

సీ. కవితకు గాంభీర్యకలనము కైవడి
ధనసమృద్ధికి దాతృతనము తరము
ప్రభుతకు శౌర్యసంప్రకటనపగిదిని
గురుతకు విద్యాభినిరతిగతిని
నభిజనమునకును నాచారమునువలె
బలిమికి బలహీనభరణమటులు
సరసవాణికిని వ్యాకరణముకరణిని
సంపాదనమునకు సద్వ్యయంబు
తే. పోలెఁ బోల నాలోకింప నాలకింప
మహినిమహిమకు సౌలభ్య మహారహంబు
ననుగుణంబనఁ గద? యదే యనువు గాఁగ
జగదధీశునికరుణయే యగణితంబు.

టీ. అదే=ఆచెప్పినదే అంతె, అనువుగాఁగన్=అనుకూలమగుటకై, అగణితంబు=లెక్కింపఁబడనిది.

గ॥ ఇత్యపాత్ర విమాన మానయన్ సానందమ్॥ 541

వ. అని మఱొక్కప్రక్కన్ విమాన మానయించుకొంచు నమందానందంబున.

శ్రీవిజయరాఘవవర్ణనము.

విజయరాఘవస్వామి—(వీరు దండకారణ్యమునుండి సీతాపహర్తయై రథముతోఁ బోవుచున్న రావణాసురునితో యుద్ధముచేసి చేసి తుదకు వానిచేతనె బాణహతుఁడై కుట్టుసురుతో రామదర్శనమునకై కనిపెట్టుకొని యున్నయా జటాయువును జూచి యంతయును విని కరుణాకటాక్షవీక్షణవిశిష్టులైనయా

శ్రీరాములు తనహస్తముతోనె యతనికి దహనసంస్కారము చేసి తోడనె యారావణాదిరాక్షసవిజయమునకై పోయి అంతయును జయించివచ్చిన యీ విజయరాఘవస్వామియే యిప్పుడు నీజటాయువుతీర్థతీరమున ఆ తిరుపగళ్కుళ్ళిలో నల్లే సేవసాయించుచున్నవారు.

వృ॥ వికచరుచిరపుండరీకషండ
 ద్యుతిమదమోచనలోచనప్రభావః
 జయతి విజయరాఘవ స్సఏష
 శ్శుచితరగృధ్రసరోవరోపకంఠే॥ 542

అ. వికచ-రుచిర - పుండరీకషండ - ద్యుతి-మద-మోచన-లోచన, ప్రభావః=వికసించినదై-సొగసైన-తెల్లఁదామరల సమూహముయొక్క-కాంతులయందలి-గర్వమును-విడిపించెడి-కన్నులయొక్క-మహత్త్వము కలవాఁడైన, సఏషః=అయీ, విజయరాఘవః=విజయరాఘవస్వామి, శుచితర-గృధ్రసరోవర-ఉపకంఠే=అతిపరిశుద్ధమైన - జటాయు సరశ్శ్రేష్ఠముయొక్క - సమీపప్రదేశమందు, జయతి=సర్వోత్కృష్టుఁడుగా నున్నతఁడు.

తా. ఈజటాయుతీర్థతీరమందు ఈవిజయరాఘవస్వామి ప్రాచి తెల్లనైన తామరలకంటె మించినకన్నులయందము గలిగియున్నయతఁడు.

ఆ. ఉనయసమయసముదితశోదరారుణమనో
 హరసరోజరుగపహారధీర
 నయనయుగళుఁ డీవిజయరాఘవుఁడు గృధ్ర
 సరసి దరసి యిందు జయముఁ జెందు.

కించ.—మఱియు.—

వృ॥ సంపాతిసోదరసరస్తటసంప్రరూఢో
 భాత్యద్భుతో విజయరాఘవపారిజాతః
 శాఖాతతే రుపరి సద్భి రుదీక్ష్యతే యో
 యస్యాధఏవ సకల స్సుమనఃప్రపంచః॥ 543

అ. సంపాతిసోదరసరస్తట - సంప్రరూఢః = సంపాతిసహోదరుఁడైన జటాయుసరస్తీరమందు-పైకి లేచినదై, యః=ఏది, శాఖాతేః= శాఖలయొక్క-వేదశాఖలయొక్క - సమూహమునకంటె, ఉపరి=పైఁగను - ఉపనిషత్తులందును, సకలః=సమస్తమైన, సుమనః-ప్రపంచః=పుష్పములయొక్క - దేవతలయొక్క-సమూహము, యస్య=దేనియొక్క, అధ ఏవ=క్రింద నే, సద్భిః=సత్పురుషులచేత, ఉదీక్ష్యతే=చూడఁబడుచున్నదో; సః అద్భుతః=అట్టి ఆశ్చర్యకరమైన, విజయరాఘవ పారిజాతః=విజయరాఘవస్వామి అనెడి పారిజాత కల్పవృక్షము, భాతి=ప్రకాశించుచున్నది.

తా. ఈజటాయు స్తీర్థతీరమందు కొమ్మలపైఁగ నుండవలయు పుష్పలు కొమ్మలక్రిందను, ఆకొమ్మలు చెట్టుపైఁగ నుండవలయు నవి చెట్టుక్రిందను నుండు లోకవిరుద్ధమైన యీపారిజాతకల్పవృక్షమువలె; ఈవిజయరాఘవస్వామి ఊర్ధ్వలోక సకలదేవతలును తనపాదాక్రాంతులై యుండఁగా, సకలోపనిషత్తులకును, ఆశ్వలాయనాపస్తంబీయాది సకల వేదశాఖలకును క్రిందులఁ గాక, శిరోభాగములందె ప్రకాశించుచుండును.

తే. తత్సరస్తీరసంప్రవృద్ధంబు విజయ
రాఘవాహ్వయపారిజాతాగమంబు
శాఖలను దానె వికసించి సకలసుమన
సులకును వికాసము స్వపాదములనె కూర్చు

టి. అగమంబు=వృక్షము, శాఖలను=కొమ్మలనెడి ఆశ్వలాయనాది వేదశాఖలందు, సుమనసులకును=పుష్పములనెడి దేవతలకును, స్వపాదములనె=తనవేళ్లనెడి పాదములందె, కూర్చున్=కలుగఁజేయును.

గ॥ పునస్సభక్తిప్రకర్షం జనానుద్దిశ్యభోభో భక్తిముక్తిప్రేప్సవ
ఇదం శృణ్వంతు భవంతః॥ 544

వ. మఱల మఱియును భక్తిఁ గాపించి జనులనుద్దేశించి ఓహో భక్తియుఁ ముక్తియుఁ గోరువారై మీరు దీని వినువారలాదురుగాక !

వృ॥ విశ్రుతాశ్రితవాత్సల్యం
వీరం విజయరాఘవమ్
నమస్కురుత యో గృధ్రం
సమస్కురుత దాహతః॥ 545

అ. యః=ఏ, విజయరాఘవః=విజయరాఘవస్వామి, గృధ్రం=జటాయువును, దాహతః=దహనముచలన, సమస్కురుత=సంస్కారము చేసెనో; తం=అట్టి, విశ్రుత-ఆశ్రిత-వాత్సల్యం = ప్రసిద్ధమైన-ఆశ్రితులయందలి-ప్రేమ, గల, వీరం=వీరుఁడైన, విజయరాఘవం=విజయరాఘవస్వామిని, నమస్కురుత=నమస్కారము చేయుఁడు.

తా. ఆశ్రితవాత్సల్యము ప్రసిద్ధమై జటాయువుకు దహనసంస్కారమును జేసిన యీవిజయరాఘవస్వామిని నమస్కారము చేయుఁడు?

క. మీరు జటాయువు శుచిసం
స్కారు నొనర్చి కృపఁ గూర్చి కడ తేర్చిన యీ
వీరు విజయరాఘవు జో
హారువు నొనరించి మించి ప్రార్థించుఁ డొగిన్.

గ॥ అత్ర గృధ్రసరస్తీరే విశ్వప్రసిద్ధా కాచి ద్వైచిత్రీ॥ 546

వ. ఇట జటాయుస్సరస్తీరప్రదేశంబున లోకప్రసిద్ధ మయిన యొకానొక వైచిత్రి కనుపట్టుచున్నది కనిపెట్టుము ?

వృ॥ తనయార్థనయా సమాగతాభి
స్తరుణీభిః పరిభర్జితాశ్చ ముద్గాః
దృఢ మంకుర మత్ర దేవశక్త్యా
నమ యాసాం పులకాంకురైః ఫలంతి॥ 547

అ. అత్ర=ఇక్కడ, తనయ-అర్థనయా=పుత్రులవిషయమై-ప్రార్థనచేత, సమాగతాభిః=వచ్చిన, తరుణీభిః=వంధ్యాస్త్రీలచేత, పరిభర్జితాః=దంచఁబడిన,

ముద్గాశ్చ=పెసలును, దేవశక్త్యా=ఈ విజయరాఘవదేవుని ప్రభావముచేత, అంకురం=మొలకై, ఆసాం=వీరియొక్క, పులకాంకురైః సమం=గగ్గురులమొలకలతోఁగూడ, దృఢం=నిస్సందేహముగా, ఫలంతి=పండుచున్నవి.

తా. ఈవిజయరాఘవక్షేత్రమందు వంధ్యాస్త్రీలుకూడ బిడ్డలప్రార్థనకై దంచిన పెసలగింజలు ఆ విజయరాఘవుల ప్రభావముచేత మొలకెత్తి ఆస్త్రీలకు పులకాంకురములతోఁగూడ పెరుగుచుండును.

తే. సుతుల నిచ్చగించుచువచ్చు సతులు తాము
వంధ్య లయినను దంచియుఁ బక్వ మయిన
పెసలు నింపెసలారి పెంపెసఁగు వారి
పులకములతోన తచ్ఛక్తి మొలక లెత్తి.

కృశానుః.—కృశానువు.—

గ॥ నిజరూపమహిమా ననురూపస్థితిరసౌ విజయరాఘవః కిమిాడ్య తే॥ 548

వ. తనరూపమహిమల కనురూపము కానియునికి గలయీవిజయరాఘవు నీవు చేకొని కొనియాడుచున్నాఁడ వేల?

వృ॥ శుకస్తుతో హంస మయూరవాహ
ముఖప్రగీతో గరుడాసనోఽసౌ
క్షీరాబ్ధితీరావసథోఽపి వాసం
కరోత్యహో? గృధ్రసరోంతికేఽస్మిన్॥ 549

టి. అసౌ=ఈవిజయరాఘవులు, క్షీరాబ్ధితీరావసథః అపి = పాలసంద్రముగట్టు వాసస్థానముగాఁ గలవాఁడయ్యును; శుక-స్తుతః=చిలుకచేత-శుక మహర్షిచేత-పొగడఁబడినవాఁడును, హంసమయూరవాహ-ముఖ-ప్రగీతః = అంచ, నెమలి, (గుఱ్ఱము గాఁగల)హంసవాహుఁడు-బ్రహ్మ-మయూరవాహుఁడు-సుబ్రహ్మణ్యుడు - మొదలైన వారి చేత పొగడఁబడినవాఁడును, గరుడాసనః = గరుడపక్షియే-గరుత్మంతుఁడే పీఠముగాఁ గలవాఁడునై, అస్మిన్=ఈ, గృ

గృధ్రసరోంతికే=గద్ద సరసుయొక్క-జటాయు తీర్థముయొక్క సమీపమందు, వాసం=ఉనికిని, కరోతి=చేయుచున్నాఁడు.

తా. గరుడపక్షి నెక్కుకొన్నవాఁడు చిలుక, అంచ, నెమలి, గుజ్జము లుగాఁ గలవారి పొగడికలతో గద్దగుంటయొద్ద నుండునట్లుగా; ఈవిజయ రాఘవస్వామి తాను క్షీరాబ్ధివాసుఁడయ్యును, గరుడవాహనముతో బ్రహ్మరుద్రబృహస్పత్య శుకమహర్ష్యాదుల స్తోత్రములతోను ఈజటాయు తటాకతీరమున వాసము సేయుచున్నవాఁడు. (ఇట శ్లేషానుప్రాణిత విరోధాభాసము.)

క. శుకగీతుఁడు హంసమయూ
   రకమూషక వాహముఖ్యకలకును బ్రగీతుం
   డికఁ గరుడాసనుఁ డాసను
   సకలశసిధిశయుఁడు గృధ్రసరసి వసించున్.

టి. సకలశనిధిశయుఁడు = అమృతకలశముతోఁ గూడుకొన్న నిధియందు-పాలసముద్రమందు శయనించువాఁడైన విజయరాఘవస్వామి.

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ త దేతద్దయాపయోనిధే రస్య భూషణ మేవ॥ 550

వ. ఆయది యీదయాపయోనిధికి భూషణమే కాని దూషణము కాదు.

వృ॥ తత్రాద్య గుత్తమపదే తమసః పరస్తా
   దస్తామయే వ్యతులసూరిభి రర్చితోపి
   అత్రావిరాస హరి రేష చిరం నరాణాం
   దృష్టిం కృతార్థయితు మేవ దృఢానుకంపః॥ 551

అ. తమసః పరస్తాత్=అజ్ఞానమునకంటె వేఱుగా, అస్త - ఆమయేపి = తొలఁగిపోయిన-సకలదోషములు గలదైన, తత్రాద్యక్=ఆయట్టి,ఉత్తమపదే= పరమపదమందు, అతులసూరిభిః=సాటిలేని సనకాది మహర్షులచేత, అర్చితోపి=అర్చింపఁబడువాఁడయ్యును; దృఢానుకంపః = దృఢమైనదయారసము కల

వాఁడైన, ఏషహరిః=ఈవిజయరాఘవస్వామి, నరాణాం=భక్తులకు, దృష్టిం=దృష్టిని, కృతార్థయితుమేవ=సఫలపఱచుటకే, అత్ర=ఇక్కడ, చిరం=బహుకాలముగ, ఆవిరాస=ఆవిర్భవించియుండెను.

తా. అజ్ఞానులకు దూరముగా అఖిలదోషపరిహారకమై యుండు నాపరమపదమందు సకల సనకాది మహర్షులచే సమర్చింపఁబడుచుండు నాస్వామియే ఈవిజయరాఘవస్వామియై ఇక్కడ సేవించు వారినేత్రములను సార్థపఱచుచున్నాఁడు.

తే. అటు తమంబునకుఁ బరంబు ◊ నయినయట్టి
యుత్తమంబయినపదంబు ◊ హత్తినట్టి
తనదు వైకుంఠమున సూరి◊వినుతుఁ డయిన
శౌరియే యిట్లు చూపట్టె ◊ భూరిదయను.

గ॥ (ఇతి దక్షిణతో విమానం ప్రస్థాపయన్ సహర్షమ్॥) 552

వ. దక్కినపుదిక్కునకున్ విమాన మానయించుకొంచున్ హర్షప్రకర్షంబున॥

క్షీరనదీవర్ణనము.

క్షీరనది=పాలేఱు—ఇదియు అశ్వాదిసప్తమహానదులలో నొకటియై చెంగల్పట్టు మధురాంతకములమధ్య పాఱెడియేఱు.

ఇయంహి.—ఇది గదా.—

వృ॥ గంగా సింధు సరస్వతీ భవహరా తుంగా పతంగాత్మజా
రంగాభ్యాశ తరంగిణీ వ దఘతత్యంగారభంగావహా
శుద్ధా రాశమనీ మనీషిజనతా రబ్ధావగాహా ముహు
ర్దుగ్ధానా మపి శుద్ధబుద్ధిజననీ దుగ్ధాపగాదృశ్యతే॥ 553

అ. గంగా...వహా=గంగ, సింధు, సరస్వతి, పాపనాశని, తుంగభద్ర, సూర్యతనయ=యమున, కావేరియువలె, పాపసమూహమనెడి, కొఱవులకు, భంగమును, కలుగఁజేయునదియు; శుక్-ధారా-శమనీ=శోకముల-సమూహ

మును-శమింపఁజేయునదియు; ముహుః = పలుమాఱు, మనీషిజనతా-ఆరబ్ధ-అవగాహా=విద్వజ్జనము చేత-ఆరంభింపఁబడిన-స్నానములుగలదియు; ముగ్ధానామపి=మూఢులకుఁగూడ, శుద్ధిబుద్ధిజననీ = సదాచారమును సద్బుద్ధియును గలిగించునదియునైన, దుగ్ధాపగా=పాలేఱు, దృశ్యతే=చూడఁబడుచున్నది.

తా. ఈపాలేఱు గంగాదినదులవలె సకలపాపములను౯ సకలశోకములను౯ కోఱువులనువలె శమనింపఁజేయుచు, జ్ఞానులకు స్నానానుకూలమై, అజ్ఞానులకు సదాచారము సద్బుద్ధియుఁ గలిగింపఁజేయుచును గనఁబడుచున్నది.

టి. రంగాభ్యాశతరంగిణీ=శ్రీరంగమున కెదురుదిక్కున నుండునది-కావేరి.

తే. తుంగ గంగయుఁబోలె నుత్తుంగభంగ
సౌరి కావేరియుంబోలె సారనీర
యగుచుఁ బాపఘ్న శోకఘ్న యగుచుఁ గనఁగఁ
బడియెఁ బాలేఱు మే లేఱుపడియె ననఁగ.

టి. తుంగ=తుంగభద్ర, ఉత్తుంగభంగ=పొడవైనఅలలు కలది, సౌరి=సూర్యతనయ-యమున, సారనీర=శ్రేష్ఠమైనజలము కలది.

కించ.—మఱియు.—

వృ॥ నుమ దుగ్ధనదీ ధనదీకృత మ
జ్జన్మానవా నవాంభోభిః
బుధజాతనుతా తనుతాం తనుతాం
తనుతాపహృద్ఘనాఘానామ్॥ 554

అ. నవ-అంభోభిః=క్రొత్తజలముచేత, ధనదీకృత-మజ్జత్-మానవా = కుబేరుఁడుగాఁ జేయఁబడిన-స్నానము సేయుచున్న-మనుష్యులుకలదియు, బుధజాత-నుతా = పెద్దలసమూహము చేత-స్తోత్రము చేయఁబడినదియు, తనుతాప-హృత్ = శరీరతాపములను-హరించునదియునైన, దుగ్ధనదీ=పాలేఱు, మమ=నాయొక్క, ఘన-అఘానాం=గొప్ప-పాపములకు, తనుతాం = క్షీణత్వమును, తనుతాం = చేయునుగాక.

తా. ఈపాలేఱు, తనలో స్నానముచేసినవారితాపత్రయము లణఁచి ధనదులను జేయునట్లే మాపాపతాపములను నైతమణఁచి మమ్ము నట్లే చేయునుగాక.

ఆ. స్వీయతోయ మోయఁగ జేయఁ దానంబుఁ దా
నేని నేని హానిఁ గూని పోని
తాప మాపి పాపతతిని బోఁజోపుఁబో
క్షీరనది నిధీశుఁ గ జేసి వాసి.

టి. ఓయన్ = మెల్లమెల్లగా, తానంబు=స్నానము, తాన్ = తాను, ఏని నేనిన్ = ఎవనినైన, పోని=విడిచిపోని, ఆపి=నిలిపి, పోఁజోపుఁబో= తొలఁగఁజేయును పో? నిధీశున్ =నవనిధిపతియైన కుబేరునిఁగా, వాసిన్ =క్రమముతో.

కృశానుః —కృశానువు.—

గ॥ భవత్వేవ మథాప్యస్యాః క్షీరతరంగిణ్యా విధినా కృతా నీరసతా॥ 555

వ. అట్లుండిన నుండనీ? ఈక్షీరనది కీనీరసత యానీరజాసనుచేతనే కలుగఁజేయఁబడియె.

వృ॥ కాలుష్యలేశవిధురా
మధురాఽపి పయోనదీ
రోచతే సాధవే యుక్తా
నోచే ల్లవణసింధునా॥ 556

టి. పయోనదీ=ఈపాలేఱు, కాలుష్యలేశవిధురా = మాలిన్యముయొక్క అణుమాత్రము నైనను విడిచినదై, మధురాపి=మధురమైనదయ్యును; లవణసింధునా=ఉప్పుసంద్రముతో, యుక్తా=కూడినది,నోచేత్ = కాదేని; సాధవే= సత్పురుషునికై, రోచతే=రుచించుచుండును.

తా. ఈనది నిర్మలమై మధురమైయును, ఉప్పుసంద్రముతోఁ గూడకున్న యెడల సత్పురుషులకందఱకును రుచియించునదియే యగును.

క. కలుషము లేశమె యయినన్

గలుగని దయి తీయఁదనము । గలిగిన దయినన్
గలియనిదే నిధిరుప్పెనఁ
గలయఁ బయోనిధి రుచించుఁ । గద ? సాధుజనున్.

టి. కలియనిదేన్=కలియకుండ నుండునదియేని, కలయన్=అంతటను.

విశ్వావసుః.—విశ్వావసువు —

గ॥ గుణమపి దోషతయా భణసి॥ 557

వ. గుణమునుగూడ దోషమునుగానే పలుకాడు చున్నాఁడవు.

యతః.—ఎందువలన.—

వృ॥క్వచన సమాగతసింధుని
ధునీజలే సాధుని స్నానమ్
పంకవిలేపం కలయతి సం
ఘటయతి ధియ మితి స్మరంతి బుధాః॥ 558

అ. సమాగత సింధుని=చేరినసముద్రము గలదియు, సాధుని=మంచిదియు నైన, ధునీజలే=ఏటినీట, క్వచన=ఎక్కడనైనను, స్నానం=స్నానము, పంక-విలేపం = పాపముయొక్క-గాని-అడుసుయొక్క-గాని నాశమును, కలయతి=చేయుచున్నది; ధియం=జ్ఞానమునున్, సంఘటయతి=కూర్చుచున్నది; ఇతి=అని, బుధాః= పెద్దలు, స్మరంతి=తలంచుచున్నారు.

తా. "సముద్రగానదీస్నానం నరాణాం శుద్ధిబుద్ధిదమ్" అనుప్రమాణము వలన, ఎక్కడనైన, అక్కడలిఁ జేరిన చక్కనియేటినీట స్నానము చేయుటయే పాపవిముక్తియు, జ్ఞానసంయుక్తియున్ గలిగించుచున్నది యని పెద్దలు చెప్పుదురు.

క. ఒకచోఁ గలసినఁ గడలిన్
సకలాఘనిదాఘములకు । శామక మయి పా
య కెసంగు నదిం గ్రుంకిన
యఖిలాత్ముల కలరు బోధ । మందురు బోద్ధల్.

టి. సకలాఘ-నిదాఘములకున్ = సమస్తదోషములనెడి వెట్టలకు, శామకమయి=శమియింపఁజేయునదియై.

గ॥ (కించి ద్దక్షిణతోఽభిక్రమ్య॥) 559

వ. కొంతయంతరంబు దక్షిణంబునకె యతిక్రమించి.

బాహానదీవర్ణనము.

వృ॥ మోహాదిదోషరహితాం తటవాసిదేహి
వ్యూహాయ కామపి మతిం మహతీం దిశంతీ
స్వాహాకరోతి దురితాని శుభప్రవాహై
ర్బాహానదీ బుధసమూహకృతావగాహా॥ 560

అ. తట-వాసి-దేహి-వ్యూహాయ=తీరమందు-వసించుచున్న-జీవులయొక్క-సమూహమునకై, మోహ-ఆది-దోష-రహితాం=మోహము-మొదలుగాఁ గల దానివలని-దోషములు లేనిదియు, మహతీం=గొప్పదియు నైన, కామపి=ఒకానొక, మతిం=జ్ఞానమును, దిశంతీ=ఇచ్చునదియై, బుధసమూహ-కృత-అవగాహా=జ్ఞానులసమూహముచేత-చేయఁబడిన-స్నానములు గలదియైన, బాహానదీ=ఈబాహానది, శుభప్రవాహైః=శుద్ధములైన వెల్లువలచేత, దురితాని=పాపములను, స్వాహాకరోతి=నాశము చేయుచున్నది.

తా. ఈబాహానది తనతీరమునందలి జీవులకు సకల మోహాది దోషహరమైనజ్ఞానము నిచ్చుచు, వారివారికి తనలోని స్నానములచేతను సకలదోషములనుఁ దనప్రవాహములతో పరిహారము చేయుచున్నది.

క. మోహవిరహితమతి స
ద్వ్యూహాన కొసఁగు దోసఁగు సమూహాని కహ
స్వాహాకారము సేయును
బాహానది కృతబుధానుభవభువనం బై.

టి. మోహాదులు=అరిషడ్వర్గములు - మోహకామక్రోధలోభమదమాత్స

ర్యములు, కృత-బుధానుభవ-భువనంబై = చేయఁబడిన-పెద్దల అనుభవముతోడి-లోకముగాని-జలముగాని గలదియై.

గ॥ అస్యాశ్శ్రోత్తరతీరే శ్రోత్రియోత్తంస నివాసయోగ్య స్స
మగ్రగుణోఽసావగ్రహార స్సం లక్ష్యతే॥ 561

వ. ఇట నిత్తటినికి నుత్తరంపుఁదీరంబున శ్రోత్రియోత్తంసులకు నివాసయోగ్యమై సమగ్రగుణాకారంబుగ నీయగ్రహారంబు కనంబడియెడి.

టి. శ్రోత్రియ-ఉత్తంసులకు = వైదికులలో-శిరోభూషణమైనవారికి, సమగ్ర గుణాకారంబుగ=సంపూర్ణమైన సద్గుణములే హారముగాఁ గలదిగా.

(ఈబాహానది సమీపమందలి కాంచీపురముచేరువ అరశాణిపాళెమున అగ్రహారము—ఈ ఆత్రేయాన్వయసంస్కృతకవి=వాసస్థానము.)

పశ్య.—చూడు.—

వృ॥ కర్ణానందకరస్ఫురన్మధుకరవ్యాహారబాహాపగా
రోధశ్శాఖిమరందతుందిలపయఃకల్యాణకుల్యావృతః
ఆత్రేయాన్వయవిద్వదధ్వరహవిర్గంధానుబంధార్పిత
క్షేమోభాత్యరశాణిపాలఇతిహి గ్రామోభిరామో భువి॥562

అ. కర్ణానందకర-స్ఫురత్-మధుకరవ్యాహార-బాహాపగారోధశ్శాఖి - మరందతుందిల-పయః-కల్యాణ-కుల్యా-ఆవృతః=చెవులకు సంతోషకరమై-ప్రకాశించుచట్టి-తుమ్మెదల ఝుంకారములతోడి - బాహానదీతీర వృక్షములయందలి - తేనెలచేత నిండియుండు-జలములచేత-శుభకరమైన-కాలువలచేత - చుట్టఁబడినదియు, ఆత్రేయాన్వయ-విద్వత్-అధ్వర- హవిః-గంధానుబంధ - అర్పితక్షేమః=ఆత్రేయ గోత్రమందలి-విద్వజ్జనులయొక్క-యజ్ఞములయందలి-పురోడాశాది హవిర్భాగములయొక్క-గంధసంబంధముచేత-కలుగఁజేయఁబడినక్షేమము గలదియునైన, అరశాణిపాల ఇతిగ్రామః=అరశాణిపాళెమనిగ్రామము, భువి=భూమియందు, అభిరామః=మనోహరమై, భాతిహిః=ప్రకాశించుచున్నది గదా?

తా. ఈ బాహానది కాలువలగట్టులలోని చెట్టుల పూవుల తేనెధారలతోను, తుమ్మెదల ఝంకారములతోను, ఇందలి ఆత్రేయగోత్రజులైన విద్వజ్జనులు చేసెడి యజ్ఞములయందలి పురోడాశ వపాదుల వాసనలతోను ఈ అరశాణిపాలె మనుగ్రామము అభిరామమై యున్నయది.

సీ. బాహానదీతీర । బహుళభూరుహముల
 కుసుమరసంబుల । కుల్య లమరి
 వినువారివీనుల । కనుమోద మొనరించు
 మధుకరంబులగాన । మహిమ కలిగి
 ఆత్రేయకులమున । నలశ్రోత్రియులు సేయు
 మఖములహోమధూ । మములు సెలఁగి
 వేదశాస్త్రాభ్యాస । వాదంబులను మేలు
 ఘోషంబులే మేలు । కొలుపుఁ లగుచు
తే. దినదినంబును నూత్న నూ । తనము గాఁగ
 జనులమనములఁ దనుపుచుఁ । జనువిశాల
 శీల మరశాణిపాలె నాఁ । జాలి మేలి
 గ్రామ మభిరామ మైనది । కంటె భువిని.

కించ.—మఱియు.—

వృ॥ సాధ్వగ్రేసరయూపేత
 స్సాకేతనగరశ్రియమ్
 అగ్రహారోవహత్యేష
 రఘునాథాభిరక్షితః॥ 563

అ. సాధు-అగ్రసర-యూప-ఇతః=సత్పురుషులలో-శ్రేష్ఠులైన ఆత్రేయులయొక్క-యజ్ఞస్తంభముల చేత-కూడినదై-సాధు-అగ్రే-సరయూ-ఉపేతః=చక్కఁగా-అగ్రభాగమును-సరయూనదితో-కూడుకొన్నదై, రఘునాథ-అభిరక్షితః=కవితంద్రిడియైన రఘునాథుని చేత-శ్రీరాముల చేత-రక్షింపఁబడినదైన,

పేమ అగ్రహారః=ఈయగ్రహారము, సాకేతనగర-శ్రియం=అయోధ్యాపట్టణము యొక్క-శోభను, వహతి=వహించుచున్నది.

తా. ఈయగ్రహారము సత్పురుషులు చేయు యజ్ఞములయూప స్తంభముల తో కూడి, కవితంత్రియైన రఘునాథ దీక్షితులు కాపాడునదియై; ఎదుట సరయూనదితో కూడి, శ్రీరాములు కాపాడునదియైన అయోధ్యాపట్టణమువలె నున్నది.

క. ఈసరికి నగ్రహారము
తా సరి రఘునాథరక్షితమ యై సిరి కి
ట్లాసరయూపేతమ యై
భాసురసాకేతనగరిపగిది నెసంగెన్.

టి. తాసరి=తానుసరి, యూపేతమ యై=యజ్ఞస్తంభములతో చేరినదియై సిరికి ఇట్లు, ఆసర=ఆశ్రయము.

గ॥ కించి ద్విమాన మున్నమయ్యా నద్యోః పార్శ్వద్వయ మవ లోక్య సశ్లాఘమ్॥ 564

వ. విమాన మించు కెగయించి శ్లాఘాసహితంబుగ నాయేఱుల యిరుతీరములనుం గనుంగొని.

వృ॥ చారుగుణై స్సన్మణిభి
ర్జుష్టా బాహానదీపయస్విన్యోః
ఉపకూల మగ్రహారా
ఉదగ్రహారా ఇవావనేర్భాంతి॥ 565

అ. చారుగుణైః=మనోహరములైన గుణములవలె దారములు గల, సన్మణిభిః=సత్పురుషులనెడు మంచిరత్నములతో, జుష్టాః=కూడినవై, బాహానదీపయస్విన్యోః=బాహానదీక్షీరనదులయొక్క, ఉపకూలం=గట్టులందు, అగ్రహారాః=అగ్రహారములు, అవనేః=భూమికి, ఉదగ్ర-హారాఇవ=ఉన్నతములైన హారములవలె, భాంతి=ప్రకాశించుచున్నవి.

తా. మంచిమాత్రములతోఁ గూర్చిన సద్రత్నములతో ఈభూమి అను స్త్రీకిఁ జేర్చిన ముత్యాలహారములవలె ఈరెండునదుల గట్టులలో సద్గుణములతోఁ గూడిన సత్పురుషులతోఁ జేరియుండు అగ్రహారములు ప్రకాశించుచున్నవి.

తే. సారగుణ సన్మణులఁ గూడి సకలజనుల
యెదకు బాహానదీపయోనదులదరుల
నగ్రహారము లించు నగ్రహార
ములుగ నిలనెలంత కటాచు ముదము వెంచు.

కృశానుః—కృశానుఁడు.—

శ్లో॥ అమూన్ గ్రామాన్ కథంకార
మగ్రహారాన్ ప్రచక్షతే
సువృత్తముక్తారహితా
య దేనా నాశ్రితాజనాః॥ 566

అ. యత్=ఎందువలన, ఏనాన్=ఈగ్రామములను, ఆశ్రితాః=ఆశ్రయించిన, జనాః=జనులు, సువృత్తముక్తారహితాః-సు=చక్కనైన, వృత్త=గుండ్రనైన, ముక్తా=ముత్తెములతో, రహితాః=లేనివారో? సువృత్త=మంచినడవడికలు కల, ముక్త=ముక్తపురుషులతో, అరహితాః=లేనివారు కానివారో? తత్=అందువలన, అమూన్=అట్టి ఈ, గ్రామాన్=గ్రామములను, అగ్రహారాన్=అగ్రహారములనుగా, కథంకారం=ఎట్లు? ప్రచక్షతే=చెప్పుచున్నారు?

తా. ఇక్కడి జనులు మంచినడవడికలు కల ముక్తపురుషులతోడఁ గూడమి లేనివారయ్యును; మంచిముత్తెములు లేనివారై యుండఁగా, ఈగ్రామములను అగ్రహారములని యెట్లు చెప్పుచున్నారు?

క॥ కని యీగ్రామంబుల నిటు
లనుదురె? బుధజనులు నగ్రహారము లనుచున్
జను లిందులఁ గలవారలు
మునుకొని కనుఁగొన సువృత్తముక్తారహితుల్.

టి. అగ్రహారములు=అగ్రమందు ముక్తాహారములువలె (గృహములు)కలవి, సువృత్తముక్తారహితులు=సద్వృత్తముల చేత విడువఁబడినవారు - బొత్తిగా లేనివారు, మునుకొని=ముందుపడి.

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ సఖే ! భవతా స్తుతిరేవ ఏషాం భంగ్యంతరేణ కృతేతి మృ
షామి తుష్యామి చ॥ 567

అ. సఖే=స్నేహితుఁడా ! భవతా=నీచేత, ఏషాం=వీరియొక్క, స్తుతిః ఏవ=స్తోత్రమే, భంగ్యంతరేణ=వేఱువిధముగా, కృతా=చేయఁబడినది. ఇతి= అని, మృష్యామి=విమర్శించుచున్నాను, తుష్యామిచ=సంతోషించుచున్నాను.

వ. సఖా ! నీచేతిస్తుతియే వ్యాజస్తుతివిధమునఁ జేయఁబడుచు
న్నయది యని విమర్శించుచున్నాను. మఱియు హర్షించు
చున్నాను.

తుండీరమండలవర్ణనము.

ఇ. తుండీరమండలము=తొండమనాడు. ఇది కంచికిని తిరుపతికిని మధ్య ప్రదేశము కాక, ఉత్తరఆర్కాడు మొదలు చెంగల్పట్టుతోను శ్రీపెరుంబూదూరుతోను దక్షిణఆర్కాడువఱకు చేరియున్న ద్రవిడదేశభాగము.

గ॥ అథ సర్వత స్తుండీరమండల మవలోకయన్ సహర్షాతిరేకమ్
వయస్య ! స్ఫుట మస్య తుండీరమండలస్య పశ్యతు భవాన్
పావనత్వం రామణీయకం చ॥ 568

వ. తర్వాత సర్వతోముఖముగఁ దుండీరమండలము నవలోకిం
చుచు నతిరేకించినహర్షంబున, చెలికాఁడ! చూడుమీ నీవీతుం
డీరమండలముపావనత్వము రమణీయత్వమున్.

వృ॥ తీరే తీరే స్ఫురతి సరితా మగ్రహారో౽గ్రభూయాన్
అగ్ర్యోవర్గో ధరణిమరుతా మగ్రహారే౽గ్రహారే

వర్గేవర్గే ధరణిమరుతాం వర్ధతే సాధుయజ్ఞో
యజ్ఞేయజ్ఞే శ్రవణసుభగః స్తోత్రశాస్త్రాదిఘోషః॥ 569

అ. అత్ర=ఇక్కడ, సరితాం=నదులయొక్క, తీరేతీరే=ప్రతిగట్టున, అగ్రహారః=అగ్రహారము, భూయాన్=విశేషముగ, స్ఫురతి=ప్రకాశించుచున్నది; అగ్రహారేఽగ్రహారే=ప్రతియగ్రహారమందును, అగ్ర్యః = శ్రేష్ఠమైన, ధరణిమరుతాం=భూసురులైన బ్రాహ్మణులయొక్క, వర్గః=సమూహము, స్ఫురతి=ప్రకాశించుచున్నది; వర్గేవర్గే=ప్రతివర్గమందును, యజ్ఞః=యజ్ఞము, సాధు=చక్కగ, వర్ధతే=వృద్ధిపొందుచున్నది; యజ్ఞే యజ్ఞే = ప్రతియజ్ఞమందును, శ్రవణసుభగః=చెవులకును మనోజ్ఞమైన, స్తోత్రశాస్త్రాదిఘోషః=స్తోత్రములు శాస్త్రములు మొదలైనవానియొక్క ఘోషము, వర్ధతే=వృద్ధిపొందుచున్నది.

తా. ఆతుండీరమండలమందు బాహానది మొదలైన నదులతీరములందు అనేకాగ్రహారములు, అందందు అతిశ్రేష్ఠమైన బ్రాహ్మణవర్గములు, అందందు జ్యోతిష్టోమాది యజ్ఞములు, అందందు శ్రోత్రానందకరమైన స్తోత్రశాస్త్రాదుల ఘోషములును వర్ధిల్లుచున్నవి.

తెరువైరాజ.

తీరా నదీతీరతీరానఁ గ్రాలుఁ హారాలువలె నగ్రహారాలు వేలు
హారాగ్రహారాగ్రహారానఁ గ్రాలుఁ సారజ్ఞసద్విప్రసంఘాలు చాలు
సారజ్ఞసద్విప్రసంఘాన సారఁ సక్రమమహాసవనాలు గ్రాలు
సారెకాసవనానసవనానఁ గ్రాలుఁ సాంతరస్తోత్రశాస్త్రాదిఘోష.

టి. హారాగ్రహారాగ్రహారాన్=హారములవంటి ప్రత్యగ్రహారమందును, చాలు=వరుసగ, సారసక్రమమహాసవనాలు=శ్రేష్ఠమైన క్రమముతోఁ గూడిన గొప్పయజ్ఞములు, గ్రాలున్=ప్రకాశించుచుండును.

కించ.—మఱియు.—

వృ॥ తుండీరమండలనివాసిషు దుగ్ధసింధు
డిండీరఖండ నిభకీర్తిషు పండితేషు

ఆప్యాయమాన మఖిలైరవిగీత మేతత్
రోచేత ధూతదురితంచరితం నకస్మై॥ 570

అ. తుండీరమండల నివాసిషు=ఈ తుండీరమండలమందు వాసముచేయు వారును, దుగ్ధసింధు డిండీరఖండ నిభకీర్తిషు=పాలసంద్రములోని నురుగు గడ్డలతో సమమైన యశముగలవారునైన, పండితేషు = విద్వాంసులయందు, ఆప్యాయమానం=తృప్తిపడునదై, అఖిలైః=సకలవిషయములచేతను, అవిగీతం= నిందింపఁబడనిదై, ధూతదురితం=తొలఁగఁద్రోయఁబడిన దోషములు గలదైన, ఏతత్ = ఈ, చరితం=నడవడి, కస్మై=ఎవనికి, నరోచేత=రుచింపఁబడదు?

తా. ఈతుండీరమండలమందలి పండితులు అతిపరిశుద్ధకీర్తి కలవారై యుండియు, వీరినడవడి వేదశాస్త్రపురాణాది విహితమై నిర్దోషమై యుండియు, ఎవరికి సంతోషకరులుకాక యున్నారు.

తే. ఔర ! తుండీరమండల మ్మధివసించి
క్షీరడిండీరమండలకీర్తి మించు
చతురపండితమండలి చరిత మెవని
కవని రుచియింప దింపుమై నఖిలవిధుల.

కృశానుః.—కృశానువు.—

గ॥ హంత ! ఏతస్మిన్నంతిమయుగేపి అధ్వరకర్త్రాచరతాం అమీషాం చరితాని కథమివ రోచేరన్ కోవిదేభ్యః॥ 571

వ. కటా! ఈకడయుగమందును నధ్వరకర్మ లాచరించువీరల చరిత లభిజ్ఞుల కెటుల రుచించు?

స్ర॥ న ఋత్విక్సంపత్తి ర్నచ కుశలతా యష్టు రనఘా
నచ ద్రవ్యం శుద్ధం నచ హృదయశుద్ధిః కలియుగే
ప్రసిద్ధిం కాంక్షంతః పరిమితధనా హంత ! కృపణా
వృథా పశ్వాలంభం విదధతి తథాపి క్షితిసురాః॥ 572

అ. కలియుగే=ఈకలియుగములో, యష్టుః=యాజకునికి, అనఘాః=నిర్దోషమైన, ఋత్విక్సంపత్తిః=మంత్రవేత్తలసమృద్ధి, న=లేదు; అనఘా=నిర్దోషమైన, కుశలతాచ=సామర్థ్యమును, న=లేదు; శుద్ధం=పరిశుద్ధమైన, ద్రవ్యంచ=హోమద్రవ్యమును, న = లేదు; హృదయశుద్ధిశ్చ = హృదయపరిశుద్ధియును, న=లేదు; తథాపి=అట్లయినను, పరిమితధనాః=అల్పద్రవ్యముకలవారై, కృపణాః=లుబ్ధులైన, క్షితిసురాః=బ్రాహ్మణులు, ప్రసిద్ధిం=ప్రఖ్యాతిని, కాంక్షంతః=కోరువారై, హంత=అయ్యో! వృథా=వ్యర్థముగా, పశ్వాలంభం=పశువధమును, విదధతి=చేయుచున్నారు.

తా. ఈకలియుగములో యజ్ఞము చేయువారికి మంత్రమంత్రార్థవేత్తలైన ఋత్విజులును లేక, తమకు యజ్ఞకర్మలయందు సామర్థ్యమునులేక, తగిన యజ్ఞసామగ్రియునులేక, తమకు మనశ్శుద్ధియునులేక, నిర్ధనులై యుండుటే కాక, లుబ్ధులునై యుండు నిక్కడి బ్రాహ్మణులు తాము దీక్షితులు, సోమయాజులు అను పేరుమాత్రమె కోరుచు, యథార్థానుష్ఠానములేక, వృథాగా మేషాదిపశువధమునే చేయుచున్నవారు.

తరల. అరుదు ఋత్విజు లోజి యాజకులెల్ల కౌశలి నీకలిన్
పరమశుద్ధ మొకింతద్రవ్య మపంకశుద్ధము చిత్త మి
ట్లరుదె యైనను గించిదర్థులు నెల్ల లుబ్ధులు నిద్ధరా
మరులు పేరఁబ్రసిద్ధికే పశుసూదనంబునె సేయుదుర్

టి. ఓజిన్=వరుసగా, కౌశలిన్=కుశలత్వమందు (అరుదు) అపంకశుద్ధము=నిర్మలమై పరిశుద్ధమైనది. కించిదర్థులు=కొంచెము ధనమువారు, పశుసూదనంబునె=మేషాదిపశుల చంపుటనే.

ఇ. ఋత్విక్కులు—వీరు అధ్వర్యులు మొదలు పదియాఱు భేదములవారు.

కించ.—మఱియు.—

వృ॥ శౌచం నాచరితుం యథావిధి కలౌ శక్తా ద్విజాః కించ తే
యః ఖల్వాచమనాప్లవాదినియమ స్తం స్మర్తు మప్యక్షమాః

క్వామీషాం పునరగ్నిహోత్రనియమః క్వేష్టే రనుష్ఠానగీః
క్వాగ్నిష్టోమముఖామఖాస్సపశుకాఃక్వత్యాఽగ్నిచిత్యాతుసా॥

అ. కించ=మఱియు, కలౌ=కలియుగమందు, తే=ఆ, ద్విజాః= బ్రాహ్మణులు, శౌచం=శౌచమును, యథావిధి=శాస్త్రప్రకారము, ఆచరితుం=ఆచరించుటకు, శక్తాః=శక్తికలవారు, న=కారు; యః=ఏది, ఆచమనస్నానాదినియమః=ఆచమనము స్నానము మొదలుగాఁగలనియమమో; తం=దానిని, స్మర్తుంఅపి = తలంపనగూడ, అక్షమాఃఖలు=శక్తులుకారుగదా? అమీషాం=ఆట్టివీరికి, అగ్నిహోత్రనియమః=హోమకర్మ, క్వ=ఎక్కడ? పునః=మఱల, ఇష్టేః=ఆయజ్ఞముయొక్క, అనుష్ఠానగీః=అనుష్ఠించుటఅనుమాట, క్వ=ఎక్కడ? సపశుకాః=పశుసహితములైన, అగ్నిష్టోమముఖాః = అగ్నిష్టోమము మొదలైన, మఖాః=యజ్ఞములు, క్వ=ఎక్కడ? సా=అట్టి, అగ్నిచిత్యాతు=స్థండిలాదికృతాగ్నిష్టోమాదియజ్ఞకర్మయో? క్వత్యా=ఎక్కడిది.

తా. ఈకలియుగపు బ్రాహ్మణులు పాదప్రక్షాళనాది శౌచమునైన శాస్త్రియుక్తముగ చేయఁదెలియరుగాని, స్నానాచమనాదులనైనఁ జేయఁదలఁపరు; ఇట్లు నిత్యనియతకర్మలు దర్శపూర్ణమాసాదుల ననుష్ఠించుట అనుమాటయేలేని వీరికి స్థండిలవిశేషములతోఁ జేయుహోమములు అగ్నిష్టోమాది యజ్ఞములును ఎక్కడఁ గలుగును?

కించ.—మఱియు.—

తరల. మఱియుశౌచమునాచరింపరుకోమానుదు ర్విధి సీకలిన్
మఱియు నాచమనంబె చేయరు మజ్జనం బెటు సేయుదుర్
మఱియు వీరికినగ్నిహోత్రము మంత్రమాత్రము లేదు వే
మఱును నిష్టియనుష్ఠితం బెటు మాన్యమన్యము లెట్టులో?

విశ్వావసుః —విశ్వావసువు.—

గ॥ స్థూలమనీష ! మృషా కిమితి భాషసే॥ 574

వ. ఓమందమనీషా! మృషాభాషణములె భాషించుచున్నా వేల?

టి. మందమనీషా=ఓమందబుద్ధీ ! మృషాభాషణములు=అబద్ధపుమాటలు.

వృ॥ శ్రేష్ఠేభ్యః ప్రతిగృహ్య విత్తముచితం సంపాద్య విద్యాః కలౌ
శ్రద్ధాలూన్ శ్రుతికల్పసూత్రచతురాన్ లబ్ధ్వా శుచీనృత్విజః
ప్రీతిం భాగవతీం ప్రకామమభిసంధాయాఽహరంతః క్రతూన్
ధీమంతో యుగమంతిమంతు కృతయంత్యంతర్ముఖాస్సంతతమ్॥

అ. ధీమంతః=బుద్ధిమంతులై, అంతర్ముఖాః=అంతరాత్మయందు ఉన్ముఖులైనవారు, శ్రేష్ఠేభ్యః=శ్రేష్ఠులైనవారివలనను, ఉచితం=తగునైన, విత్తం=ధనమును, ప్రతిగృహ్య=గ్రహించి, విద్యాః=విద్యలను, సంపాద్య=సంపాదించి, శ్రద్ధాలూన్=శ్రద్ధావంతులును, శ్రుతికల్పసూత్రచతురాన్ = వేదములందును ఋషికల్పసూత్రములందును సమర్థులును, శుచీన్=పరిశుద్ధులునైన, ఋత్విజః=ఋత్విక్కులను, లబ్ధ్వా=లభించి, భాగవతీం= భగవత్సంబంధియైన, ప్రీతిం = భక్తిని, ప్రకామం=మిక్కిలి, అభిసంధాయ=చేర్చి, కలౌ=కలియుగమందు, క్రతూన్=యజ్ఞములను, అహరంతః=దినమధ్యములందు, సంతతం= ఎల్లప్పుడును, కుర్వంతః=చేయువారై, అంతిమం=కడపటిదైన, యుగం=యుగమును, కృతయంతి=కృతయుగమునుగాఁ జేయుచున్నారు.

తా. ఇందు తత్త్వనిర్ణాయకులై పరబ్రహ్మపరాయణులైనవారు అఖిలవిద్యలను అర్థావగాహనపర్యంతము నేర్చుకొనుచు బాహ్మణశ్రేష్ఠులవలననుండియే ద్రవ్యమును అనురూపముగా చేకొనుచు, యజ్ఞములందు శ్రద్ధాళువులై ఆగమములందు, ఆశ్వలాయనాది కల్పసూత్రములందును సమర్థులై పరిశుద్ధులైన అధ్వర్యాది ఋత్విజులతోఁ గూడ భగవద్భక్తి గలవారై యెప్పుడును యజ్ఞములు చేయుచు ఈకలియుగమును ఆకృతయుగమునుగాఁ జేయుచున్నవారు.

సీ. తత్త్వనిర్ణయమున సత్త్వసంపూర్ణత
గలుగుధీమంతులు సకలజనుల
శిష్టులవలన నె యిష్టమౌ విత్తంబు

సముచితద్రవ్యము ॥ సంగ్రహించి
సకలవిద్యలశ్రుతిశ్రౌతసూత్రములఁ బ్ర
వీణుల శుచుల ఋత్విజులఁ గొంచు
బాగుగా నాభాగవతిఁ బ్రీతి భావించి
క్రతువులు గావించి ॥ క్రమము నెంచి
ఆ. అక్రమంబు లెపుడు ॥ వక్రంబు లయి మించి
కలియు కలియుగమును ॥ గాంచఁజేసి
సక్రమంబుగాను ॥ సవరింతు రిట్లు లా
కృతయుగంబుగాన ॥ కృతులు కృతుల.

(1) శ్రుతులు= వేదములు ఋగ్యజుస్సామాథర్వములు.

(2) ఋగ్వేదము—మంత్రభేద ప్రతిపాదకము, యజుర్వేదము—విధిప్ర కార ప్రతిపాదకము, సామవేదము—స్తోత్రాంతరప్రతిపాదకము, అథర్వణవేద ము—తచ్ఛాంత్యాది ప్రతిపాదకము.

(3) శ్రౌతకల్పసూత్రములు-ఆశ్వలాయనాదిఋగ్వేదవిహితకర్మసూత్రములు బోధాయన, కాత్యాయన ద్రాహ్యాయన, మాధ్యందిన, ఆపస్తంబ, కాం ఖవీయ, శౌనకీయ, జైమినీయ, భారద్వాజ, అగస్త్య, శాకల్య, అగ్నివైశ్య, సత్యాషాఢ, కౌండిన్య, కౌషీతక, హిరణ్యకేశి, వాధూల, వైఖానసములు.

భగవత్పదార్థము— "సంపత్త్యైశ్వర్యవీర్యాణి వైరాగ్యజ్ఞాన కీర్తయః ఏతేహిషడ్గుణాయైశ్చ సంపూర్ణోభగవాన్ స్మృతః" అని యీషడ్గుణములు సంపూర్ణముగా కలవాఁడు భగవంతుఁడు అందురు.

కించ.—మఱియు.—

వృ॥ అయజ్ఞార్హద్రవ్యాదయమితితు యజ్ఞాద్విరమతాం
నకల్పేత స్వాన్తైర్నను భగవదారాధన మపి
ప్రయత్నేన ద్రవ్యం శుచి కిమపి లబ్ధ్వా భగవతః
కృతం చేత్తైంకర్యం కిమితి న తదేవాధరనమమ్॥ 576

అ. వయంతు=మేమో, అయజ్ఞార్హద్రవ్యాః = యజ్ఞమునకు తగినద్రవ్యము లేనివారము, ఇతి=అని, యజ్ఞాత్=యజ్ఞమునుండి, విరమతాం=చాలింతుముగాక; స్వ+అన్నైః=సొంత+అన్నములచేత, భగవదారాధనమపి = భగవన్నివేదనముగూడ, నకర్వీత నను=చేయకుందమా? ప్రయత్నేన = ప్రయత్నముతో, శుచి=పరిశుద్ధమైన, ద్రవ్యం=ద్రవ్యమును, కిమపి=కొంచెమైనను, లబ్ధ్వా=పొంది, భగవతః=భగవంతునియొక్క, కైంకర్యం=కైంకర్యము, కృతంచేత్=చేయఁబడినదేని, తత్=ఆకైంకర్యము, అధ్వరసమమేవ=యజ్ఞముతో సమానమే, న ఇతికిం=కాదనియా?

తా. మేము యజ్ఞమునకు తగినంతద్రవ్యము లేక యజ్ఞముచేయనివారమైనను, మాసొంత అన్నముచేతనైన భగవన్నివేదనముచేయకుందుమా? ఎంతకష్టపడియైనఁ గొంతద్రవ్యమైన సంపాదించి భగవత్కైంకర్యము చేయుదుము; అదియే మాకు యజ్ఞముతో సమానము కాదా?

ఉ. పావనమర్థమున్నదియె? చాలు నవంబని త్రోవనిమ్ము తోఁ
బ్పావనమన్నమా భగవదర్పణసేయక యుందుమొక్కొ తాఁ
బావన మైన, దానినె కృపాలున కావరి కాన దాసతా
భావన నర్పణం బొనరుపన్ సరికాదె? యిదా మఖాళితోన్.

చం. యజ్ఞసంబంధమైనద్రవ్య మున్నదా? యజ్ఞముచాలును, అని ఆయజ్ఞమును త్రోసివేయనీ? మనకు రక్షకమైనయన్నము ఆభగవంతుని కర్పణచేయకుందుమా? ఆయన్నము పవిత్రమే యైనయెడల; దానినే దయాళువైన ఆహరికి ఆసతో దాస్యమందలిఅభిప్రాయముతోను సమర్పణచేయఁగా, ఆయిది ఆయజ్ఞసమూహములో సరికాదా?

ఇ. భగవత్పదార్థములు సంపత్త్యైశ్వర్యవీర్యాణి.

అపిచ.—మఱియు.—

శ్లో॥ హింసాకృత్ప్రత్యవేయా దితికథయతి యో వేదపన్థా పయాగే
పశ్వాలంభం విధత్తే యదిక ఇహ మఖే వైదిక స్వాంశయాత

హింసాత్వాభావ మేవాధ్వరపశునిహతేరాహ రామానుజార్య
స్తత్పక్షస్థోఽపి యోనప్రసజతి యజనే కస్తదన్యో గురుద్విట్॥

అ. హింసాకృత్=హింస చేయువాఁడు, ప్రత్యవేయాత్ = చెడిపోవును; ఇతి=అని, యోవేదః=ఏవేదము, కథయతి=చెప్పుచున్నదో ? ఏష ఏవ=ఆయీ వేదమే, యాగే=యజ్ఞమందు, పశ్వాలంభం = పశుహింసను, విధత్తే యది= చేయుచున్నదేవి; వైదికః=వేదవేత్త, కః=ఎవఁడు, ఇహమఖే=ఈయజ్ఞమందు, సంశయీత=సందేహపడును ? రామానుజార్యః=రామానుజాచార్యులు, అధ్వర పశునిహతేః= యజ్ఞమందలిపశువధమునకు, హింసాత్వ+అభావం ఏవ= హింస అగుటలేమినే, ఆహ=చెప్పిరి. తత్పక్షస్థోపి=వారిపక్షమందుండువాఁడైనను, యః=ఎవఁడు, యజనే=పశుసంబంధియాగమందు, నప్రసజతి=చేరఁడో ? తదన్యః=వానికంటె మఱియొకఁడు, గురుద్విట్=గురుద్వేషి, కః=ఎవఁడు ?

తా. "నహింస్యాత్సర్వభూతాని"= ఏజంతువును గాని హింసింపఁగూడదు, హింసించినవాఁడు పాపియగును; అనిచెప్పి, "అగ్నిష్టోమీయంపశుమాలభేత" యాగమందు ఛాగాదిపశుహింస చేయవచ్చును అని వేదము చెప్పుచుండఁగా; వేదవేత్తయైనవాఁడు యజ్ఞమందేల సందేహపడవలెను? యజ్ఞమాన్యులైన తెంగలైవారి యాచార్యులైన శ్రీరామానుజాచార్యులుకూడ యజ్ఞపశువధము హింసావిధముకాదని చెప్పుచుండఁగా; ఆతెంగలపక్షమువారీయజ్ఞవిషయమునఁ జేరరైరేని, వారు గురుద్వేషులు కాకపోదురా ?

సీ. ప్రాణిహింసయు చేయఁ బ్రత్యవాయము సేయు
నట్టివాఁ డేవాఁ డటంచుఁ బల్కు
నేవేద మేయెడ నావేద మాయెడ
యాగార్థపశుహింస యగు ననంగ
నావేదవేదియు నగునట్టివాఁ డెవం
డాయాగమున సంశయమును జెందు
నా రామునను జుండు నా యాగపశుహింస

హింస గాదని యానతీయుకతన
తే. నతనిమతమున నెవఁడేని నీ యాగమునఁ బ్ర
యోగమునఁ బ్రవర్తింపఁ డుద్యోగపడుచు
వాఁడు నిజముగ నిజగురూద్వాహున కెపుడు
ద్వేషి యగువాఁడె యగును దా నీ దోషి యగుచు.

ఇ. రామానుజాచార్యులు—6 సంచికలో 171 పుటవెనుకప్రక్క చూడు!

ఇదంచావధేయం.— ఇదియుఁ దెలియునదియ.—

ఇ. జైనులు—వీరు వేదవిహితధర్మములు నమ్మి ఆచరింపనివారైనను, జీవహింస అనునది రేమాత్రమైనను జేయనివారై, శ్వేతాంబరులుగాను, లేక దిగంబరులుగాను నుండువారు.

వృ॥ హింసాంతరేష్వివ మఖాశ్రితహింసనేఽపి
జైనేతరో యది జనో భజతే జుగుప్సామ్
నార్యంతరేష్వివ ననిందతి నందనానాం
నిష్పాదనం కిమనఘోఽపి నిజే కళత్రే॥ 578

అ. జైన+ఇతరః=జైనునికంటె వేరైన, జనః=మనుష్యుఁడు, హింసాంతరేష్వివ=ఇతరహింసలయందువలె, మఖాశ్రితహింసనేపి=యజ్ఞముతో చేరినహింసయందుఁగూడ, జుగుప్సాం=ఏవగింతను, భజతేయది=పొందుచున్నాఁడేయేని, నార్యంతరేష్వివ=ఇతరస్త్రీలయందువలె, అనఘః=నిర్దోషురాలైన, నిజే కళత్రేపి=తనభార్యయందుఁగూడ, నందనానాం=బిడ్డలయొక్క, నిష్పాదనం=పుట్టుకను, న నిందతి కిం=నిందింపఁడా ఏమి?

తా. జైనమతస్థులు తక్కఁ దక్కినవారైను, సకలహింసలవలె, యజ్ఞమందలిఛాగాదిహింసలోనఁగూడ సహించనివారైనయెడల; లోకములో పరస్త్రీలందువలె గాక నిర్దోషురాలైన తన స్త్రీలయందుఁగూడ బిడ్డలను కనుకొనుటను ఘటించియు నిందించుకొనుచుందురా? ఏమి?

తే. వేఱుహింసలవలె యజ్ఞవిహితహింస

జైనజనుఁడు వినా మఱిజనుఁ డెవండు
సేవగించునె? సుతుఁ గోరి కేయేరియూరి
పతులవలెఁ దనసతిని పరస్మృతిని గాంచి.

గ॥ ఇద మప్యవగంతవ్యం.—ఇదియుఁ దెలిసికొనవలయునదియు.—

వృ॥ ఋత్విగ్విశుద్ధివిరహాది విశంకయా యే
కేచిత్కలౌ జహతి నిత్య మపి క్రతుం తే
ముంచంతి గుర్వశుచితావిషయేవ కిన్ను
చక్రాంక వైష్ణవమను గ్రహణాది సర్వమ్॥ 579

అ. యే=ఎవరు; కేచిత్=కొందఱు, కలౌ=కలియుగమందు, ఋత్విక్-విశుద్ధివిరహ-ఆది-విశంకయా=ఋత్విజులయొక్క - పరిశుద్ధభావము-మొదలైనదానియందలి-సందేహముచేత, నిత్యం = ఎప్పుడును, క్రతుమపి=యజ్ఞమును గూడ, జహతి=విడుచుచున్నారో? తే=వారు, గురు-అశుచితా - విషయేన=ఆచార్యపురుషునియొక్క - పారిశుద్ధ్యాభావమందలి - సందేహవిషయముచేత, చక్రాంక-వైష్ణవమను - గ్రహణాది = చక్రాంకనమున్ - విష్ణుసంబంధియైనమంత్రమున్ -పరిగ్రహించుటమొదలైనదానిని, సర్వం=సమస్తమును, ముంచంతికిన్ను=విడుచుచున్నారా? ఏమి?

తా. కొందఱు తెంగలవారు ఈకలియుగములో అధ్వర్యాది ఋత్విజులు పరిశుద్ధులుగానున్నారో? లేదో? అని సంశయపడి యజ్ఞములను విడుచుచున్నారే యైనను; తమయాచార్యపురుషులును అపరిశుద్ధులో? కారో? అని సంశయపడి సమాశ్రయణాదిపంచసంస్కారములను గూడ విడిచిపెట్టుదురా? ఏమి?

(వైష్ణవమనువు = విష్ణుసంబంధిమంత్రము—ప్రణవము తోడిఅష్టాక్షరిమొదలైనవి.)

తే. యాజకుల పారిశుద్ధ్యము కెడలిలక
కలిఁ దొలంగిత్రు కొందఱు క్రతుగణంబు

గురు నపారిశుద్ధ్యము గాని కొనరె? తెలివరుఁ
బంచసంస్కారమును నీ ప్రపంచమునను.

ఇ. పంచసంస్కారములు = తాపః పుండ్ర స్తథా నామ మంత్రో యాగశ్చ పంచమః'' అని తాపపుండ్రనామమంత్రయాగములె.

కించ.—మఱియు.—

వృ॥ సర్వై ర్వేదైః స్మృతిగణయుతై స్సేతిహాసైః పురాణైః
శిష్టాచారై రపి నియమితా నధ్వరా న్మధ్వరాతేః
అజ్ఞాసిద్ధా నహహ జహత స్తద్విరుద్ధాని కృత్యా
న్యాతన్వంతః కతిచి దపరా నప్యమీ శిక్షయంతి॥ 580

అ. సర్వైః=సకలమైన, వేదైః = వేదములచేతను, స్మృతిగణయుతైః = స్మృతులసమూహములతోఁ గూడినవై, సేతిహాసైః=ఇతిహాసములతోఁ గూడినవైన, పురాణైః=పురాణములచేతను, శిష్టాచారైః అపి = పెద్దలనడవడులచేతనుగూడ, నియమితాన్=నియమింపఁబడినవై, మధ్వరాతేః= మధువైరియైన భగవంతునియొక్క, ఆజ్ఞాసిద్ధాన్=అనుజ్ఞ చేసిద్ధించినవైన, అధ్వరాన్=యజ్ఞములను, జహతః=విడుచుచున్నవారై, అహహ=ఆహా! తద్విరుద్ధాని=వానికివ్యతిరిక్తములైన, కృత్యాని= కార్యములను, ఆతన్వంతః= చేయువారై, అమీ=వీరు, కతిచిత్=కొందఱు, అపరాన్=ఇతరులనుగూడ, శిక్షయంతి=దిద్దుచున్నారు.

తా. వీరు శ్రుతులును, స్మృతులు, ఇతిహాసములును, పురాణములును, శిష్టాచారములును విధించియుండియు, భగవదాజ్ఞాసిద్ధము లైనను; యజ్ఞములు చేయకపోవుటే కాక, తాము అశ్రుత్యాదివిరుద్ధకార్యములను గూడఁ జేయుచు, మఱికొందఱినిగూడ దిద్ది తమయట్లె నడిపించుకొనుచున్నవారు! ఆహా!

ఆ. స్మృతిపురాణములు శ్రుతులితిహాసములు వి
శిష్టశిష్టులును వచింప వినక
తద్విరుద్ధములనె తవిలి చేయుచుఁ గొంద
ఱొరుల శిక్ష సేయుచుందు రవుర!

వేదములు=శ్రుతులు—ఇవి పౌరుషేయములు అపౌరుషేయములు అనియు బ్రహ్మకాండము కర్మకాండము అనియు రెండురెండువిధములు; వీనిని విష్ణువు కృష్ణద్వైపాయనావతారములో ఋగ్యజుస్సామాథర్వణము లని నాల్గువిధములుగా విభాగించి వేదవ్యాసు లనిపేరుపొందెను. వీని అంగములు ఆఱు అవి శిక్షా, వ్యాకరణ, ఛందో, నిరుక్తి, జ్యోతిష,కల్పములు.

స్మృతులు—ఇవి వేదార్థప్రతిపాదకములైనధర్మశాస్త్రములు. అవి మనుస్మృతి, బృహస్పతిస్మృతి, దక్ష, గౌతమ, యమ, ఆంగీరస, యాజ్ఞవల్క్య, ప్రచేత, శాతాతప, పరాశర, సంవర్త, ఔశనస, శంఖ, లిఖిత, ఆత్రేయ, విష్ణు, హారీత, ఆపస్తంబస్మృతులు అని పదునెనిమిది విధములు.

ఇతిహాసములు—ఇవి రామాయణము భారతము మొదలైన పూర్వికులవృత్తాంతములు.

పురాణములు—ఇవి సృష్టి ప్రతిసృష్టి మన్వంతరములు వంశము వంశానుచరితము అని నాలుగు విషయములు దెలుపునవి. అవి—బ్రాహ్మ, పాద్మ, వైష్ణవ, శైవ, భాగవత, నారదీయ, మార్కండేయ, ఆగ్నేయ, భవిష్యత్, బ్రహ్మవైవర్త, లైంగ, స్కాంద, వారాహ, వామన, కూర్మ, మాత్స్య, గారుడ, బ్రహ్మాండములు అని పదునెనిమిదివిధములు.

కిం బహునా.—విశేష మేల?—

వృ॥ యాగం యే బత! వైష్ణవా విజహతి చ్ఛాగచ్ఛిదాభీతితః
శిష్యక్లేశనసాధ్వసా జ్జహతు తే చక్రాంకనప్రక్రియామ్
పూర్వస్మిన్ బహుసమ్మతి ర్భగవతః ప్రీతిః ఫలం నో ధనా
న్యల్పీయోఽభిమతిః పరత్ర ఫలమ ప్యర్థాప్తి రిత్థం భిదా॥

అ. యేవైష్ణవాః=ఏవైష్ణవులు, ఛాగ-ఛిదా-భీతితః=అజహింసయందలి-భయమువలన, యాగం=యజ్ఞమును, విజహతి=విడుచుచున్నారో; తే=ఆ వెంగళవారు, బత=ఆహా! శిష్యక్లేశన-సాధ్వసాత్=శిష్యులను కష్టపెట్టుటయందలి-భయమువలన, చక్రాంకనప్రక్రియాం=చక్రాంకనముచేయుటను, జహతు=విడుతురుగాక? పూర్వస్మిన్=ముందటిదానియందు, బహుసమ్మతిః=అనేకులస

సమ్మతియు, భగవతః ప్రీతిః=భగవత్ప్రీతియు, ఫలం=ఫలము ; నో ధనాని=ధనములు ఫలము కావు, పరత్ర=వెనకటిదానియందు, అల్పీయసాం-అల్పమతీః=ఒకరిద్దఱి సమ్మతియు, అర్థ ఆప్తిః అపి = ధనప్రాప్తియు, నో ఫలం=ఫలము కాదు, ఇత్థం=ఇట్లు, భిదా=భేదము.

తా. ఈ తెంగలవారు అజమేధయాగము చేయకున్నను, శిష్యులను తపింపఁజేయవలెనని చక్రాంకనము చేయుటనైన విడిచిపెట్టుదురుగా? ఈ రెంటిలో మొదటిదానికి బహుజనసమ్మతియు భగవత్ప్రీతియు ఫలము; ధనము ఫలము కాదు. రెండవదానికి అల్పసంఖ్యాకులకైన సమ్మతియు, భగవత్ప్రీతియు, ధనప్రాప్తియును ఫలములు కావు. ఇదే తారతమ్యము.

ఉ. యాగము వైష్ణవాళి విడనాడెడి సద్గిర! యుద్ధరార్థకై
భాగము భేదమందు మతికెన్వఁగలే కల ఛాత్రతాపనో
ద్వేగితఁ జక్రముద్రణము కీ విడిన విడఁగనిమ్ము రెంటిలో
బ్రాగభిభాషితంబు బహుళప్రార్థిత మర్పిత మచ్యుతార్థ, మూ
ర్వాగభిభాషితంబొ కతిప్రార్థిత మేమతి మానవార్థమే.

టి. ఛాత్ర-తాపన-ఉద్వేగితః = శిష్యులను-చంక్రాంకనముచే తపింపఁజేయుటయందలి భయముచేత.

కృశానుః విహస్య.—కృశానుఁడు నవ్వి.—

వృతప్తాభ్యాం శంఖచక్రాభ్యాం
తాపనం ప్రాణినా మిదమ్
భాగాలంభ సమత్వేన
సాధో! కి ముపవర్ణ్యతే॥ 582

అ. ప్రాణినాం=ప్రాణులకు, తప్తాభ్యాం=అగ్నితప్తములైన, శంఖచక్రాభ్యాం=శంఖచక్రములతో, ఇదం=ఈ, తాపనం=తపింపఁజేయుట, భాగాలంభసమత్వేన=పశుహింసతో సమముగా, హే సాధో=ఓ సాధూ! కిం = ఏల? ఉపవర్ణ్యతే=వర్ణింపఁబడుచున్నది.

తా. ఓసాధూ! అందఱకును చక్రాంకనము చేయుటను యజ్ఞమునకు పశుహింస చేయుటతో సాటిగా వర్ణించుచున్నావే ఏల?

క. వాగాడంబర ముండిన
నే గూడునె పొగడ నిటుల కేనెవారికి నే
ఛాగాలంభసమంబుగఁ
దాఁ గాంచున? శంఖచక్రతాపనము గటా!

విశ్వావసుః.—విశ్వావసువు.—

గీ॥ గుణదోషతారతమ్యా నభిజ్ఞ! శృణుతావ దిదమ్॥ 583

వ. ఓగుణదోషతారతమ్యము తెలియనివాఁడా! ఇది విను.

వృ॥ ఛాగాలంభసహస్రతః క్షితిసురస్యైకస్య హింసాధికా
తస్మాద్బ్రాహ్మణతాపనం న కిమిదం తుల్యం పశోర్హింసయా
శాస్త్రాత్తప్తరథాంగధారణ మిదం శ్రేయస్కరంచే త్తదా
వేదాదేవ మఖే పశోర్విశసనం నైతేన కిం మీయతే॥ 584

అ. ఛాగాలంభసహస్రతః=పశుహింసల వేయింటికంటె, ఏకస్య=ఒక, క్షితిసురస్య=బ్రాహ్మణునియొక్క, హింస=హింసయే, అధికా=ఎక్కువైనది, తస్మాత్=అందువలన, ఇదం=ఈ, బ్రాహ్మణతాపనం=బ్రాహ్మణునికి చక్రాంకనములో తపింపఁజేయుట, పశోః=పశువుయొక్క, హింసయా = హింసతో, తుల్యం=సమానము, నకిం=కాదా? శాస్త్రాత్=శాస్త్రమువలన, ఇదం=ఈ, తప్తరథాంగధారణం=అగ్నితప్తమైన చక్రాంకనమును ధరించుట, శ్రేయస్కరంచేత్=శుభకరమైనదేని, తదా=అప్పుడు, వేదాదేవ=వేదమువలననే, మఖే=యజ్ఞమందు, పశోః=పశువుయొక్క, విశసనం=హింస, ఏతేన=దీనిచేత, కిం నమీయతే=ఏల పోల్పఁబడదు?

తా. వేలకొలఁది పశుహత్యలకంటె ఒకబ్రహ్మహత్యయే యెక్కువదోషము కలదిగానుండఁగా, ఒకబ్రాహ్మణునికి చక్రాంకనతాపము కలుగఁజేయుట ఒక పశుహత్యతో సమానముకాదా? పాంచరాత్రాగమప్రకారము చక్రాంకన

తాపము శ్రేయస్కరమైనయెడల వేదోక్తముగా యజ్ఞపశుహింసచేయుట ఆచక్రాంకనతాపము కలుగఁజేయుటతో సమానము కాదా?

ఉ. భాగసహస్రహింసను కొకక్షితిసురహింసయె మించు నన్నచో
భాగనిహింసనంబు నలక్షితిసురహింసను సాటి యౌనె? శ్రు
త్యాగతహింసభాగమునకే కారయ మేలయియీఅదొక్కొ? శా
స్త్రాగతచక్రముద్రణము కైనా శ్రితకోటికి శ్రేయ మైననే.

గీ॥ ఇత్యలం శ్రుత్యయుతవిహితసదాచరణావశ్యకతా సమర్థనేన
కరబదరాస్తిత్వసాధక ప్రమాణాంతర పరికల్పన కల్పేన॥

వ. అని తనకరంబున బదరఫలంబు కొని దానియునికికె సాధనంబుగఁ బ్రత్యక్షాన్యంబగు ప్రమాణంబు పరికల్పించుకొను నట్లే, యిట్లు పదివేలవేదంబులు విధించి సత్పురుషులు సమాచరించెడు సదాచరణంబులును సదావశ్యకంబు లని సమర్థించుట చాలు.

చెంజిపురి (తంజావూరి) వర్ణనము.

(చెంజిపురి—తంజనగరము = తంజావూరు. ఇది పూర్వము చంద్రశేఖర మహారాజాదిమ రాజపరిపాలితమై యుండి బృహదీశ్వరీదేవిసహితుఁడైన బృహదీశ్వరుని దేవాలయముతోను, వర్ణాశ్రమధర్మప్రవర్తనులైన చతుర్వర్ణములవారి మిద్దెల మేడలతోడి రాజవీథులతోను, శౌర్యసాహసధుర్యులైన రాజభటులతోను, సుందరములైన మందిరారామములతోను రాజిలుచుండు తంజమామణి రాజధాని.)

గీ॥ ఇతి కించిదనంతరం దక్షిణతో విమానమానీయ సశిరఃకంపం॥

వ. అని మఱికొంతయనంతరంబున దక్షిణపుదిక్కునకు విమానమానయించుకొని (చెంజి యను తంజనగరంబు పరికించి) తనశిరంబును బంకించి.

వృ॥ ఖంజీకృతాఖిలహృదాం రమణీమణీనామ్
మంజీరమంజుతరశింజితరంజితేన
చంజీపురీ యువగణేన చకాస్తి పూర్ణా
సంజీవితోగ్రపరివంచితపంచబాణా॥ 587

అ. ఖంజీకృతాఖిల-హృదాం=నిగర్వులనుగాఁ జేయఁబడిన అందఱియొక్క హృదయములుగల, రమణీమణీనాం= స్త్రీరత్నములయొక్క, మంజీర-మంజుతర-శింజిత-రంజితేన= అందియలయొక్క-మనోజ్ఞమైన-శబ్దభేదముచేత రంజిలుచున్న, యువగణేన=యౌవనవంతుల సమూహముచేత, పూర్ణా=నిండినదై, సంజీవిత-ఉగ్ర-పరివంచిత-పంచబాణా=బ్రదికింపఁబడినవాఁడై-శివునిచేత-భస్మముగా మోసముచేయఁబడిన-మన్మథుఁడు గలదైన, చంజీపురీ=తంజావూరు, చకాస్తి=ప్రకాశించుచున్నది.

తా. ఈతంజావూరు ఊరియందలి యందఱను నిగర్వులనుగాఁ జేయు నందముగల యౌవనవతుల కాలియందియల మ్రోఁతకును మోదము నందుచుండు యౌవనవంతులతోడఁ గూడి ఆశివునిచేత భస్మీభూతుఁడైన ఆమన్మథునిఁగూడ సజీవునిగాఁ జేయుచుఁ బ్రకాశిల్లుచున్నయది.

తే. చెంజి ఖంజీకృతాఖిలచిత్తకంజ
మంజుమంజీరశింజితరంజితయువ
యువతిజనపుంజ, సంజీవితోగ్రమథిత
మదనకదనసమంజస యెదుర మెఱసె.

కించ.—మఱియు.—

వృ॥ ఋక్సామయోశ్చ యజుషాంచ నివాసభూతాః
పూతా ద్విజాః స్మృతిపురాణకలాధురీణాః
కుర్వంతి వాస మిహ కర్కశతర్కశబ్ద
తంత్రత్రయీశిఖరసింధుతలస్పృశోఽమీ॥ 588

అ. ఋక్సామయోశ్చ=ఋగ్వేదమునకును సామవేదమునకును, యజుషాంచ

యజుర్వేదమునకును, నివాసభూతాః = వాసస్థానములై, పూతాః=పవిత్రులై, స్మృతి-పురాణ-కలా-ధురీణాః=స్మృతులయందును - పురాణములందును-కళల యందును-సమర్థులై, కర్కశ-తర్క-శబ్ద-తంత్ర-త్రయీశిఖర-సింధు-తలస్పృశః=కఠినములైన న్యాయశాస్త్రము-వ్యాకరణశాస్త్రము-మీమాంసాశాస్త్రము-వేదాంతము అనెడు-సముద్రములయొక్క-అంతర్భాగములను గూడ అంటి యుండువారైన, అమీ=ఈ, ద్విజాః=బ్రాహ్మణులు, ఇహ=ఇక్కడ, వాసం=వాసమును, కుర్వంతి=చేయుచున్నారు.

తా. ఇక్కడి బ్రాహ్మణులు త్రివేదములందును, అష్టాదశస్మృతిపురాణములందును, చతుష్షష్టికళలయందును, తర్కవ్యాకరణ మీమాంసాశాస్త్రములందును, వేదాంతములందును తుదముట్టఁ దేలినవారుగా నున్నవారు.

తే. సకలవేదవేదాంతాల సకలకళల
స్మృతిపురాణాలవ్యాకృతిశ్రుతుల మఱియుఁ
దర్కతంత్రాలఁ బారంగతప్రతిభులు
ద్విభులు లిచెంజి నుంద్రు పవిత్రు లగుచు.

చతుర్వేదములు—ఋగ్యజుస్సామాథర్వణములు. ఇవి 320-వ పుటకు వెనుక చూడుము.

పురాణములు—ఇవియు పదునెనిమిదివిధములు 320-వ పుటకు వెనుక చూడుము.

కళలు—ఇవి అఱువదినాలుగు విధములు. ఇవి ఇతిహా, సాగమ, కా, వ్యాలంకార, నాటక, సంగీత, కవిత్వ, వాచకద్యూతా వధాన, చిత్రలేఖన, మోహ నాదులు. తర్కము—న్యాయశాస్త్రము – పదార్థవిషయములను దెలిపెడి శాస్త్రము.

శబ్దశాస్త్రము=వ్యాకరణము—శబ్దలక్షణములను దెలిపెడిశాస్త్రము.

తంత్రము—మీమాంస ఇది వేదార్థప్రతిపాదకశాస్త్రము. అది బ్రహ్మకాండము, కర్మకాండము అని రెండువిధములు.

త్రయీశిఖరము—వేదాంతము. ఇది వేదార్థముల సారాంశము.

ఈపాశ్చాన, గరిడీక్రీడలును; గజతురగారూఢకౌశల,మృగపక్షి యుద్ధకౌశల

ములును, భూమహాదోహన, వేత్రలోహములును; కృషి, వాణిజ్య, పశుపాలన, మృగయాదులును, వంచన, స్వరవంచన, కాలవంచన, విద్వేష, ఉచ్చాటన, మారణ, ఆకర్షణములును, కళా, పాక, స్వర, శకున, సాముద్రిక, రత్న, మాలినీ శాస్త్రములును, ఖని, గంధ, రస, ధాతువాదములును, ఇంద్రజాల, మహేంద్రజాల, జాలవిద్యలును, జ, లాగ్ని, ఖడ్గ; వాయు, వా, గ్వాయు స్తంభనములును, మృ, ద్ఘటికా, పాదు, కాంచిన, నర, మణి, మం, త్రౌష, ధాతిమా దిసిద్ధులును, ఊవక, ర్మాహపకర్మలును అనునవియే చతుష్షష్టికళలు.

కృశానుః సహాసమ్.—కృశానుండు నవ్వుతో.—

వృ॥ నైత ద్విభాతి నగరం నగరమ్యదుర్గ
ప్రాకారసాధనదశాసు విశాం పతీనామ్
యుద్ధోన్నటద్భటశిర స్తటనిస్సృతాస్ర
స్రోతస్సహస్రభరవిస్రపలాస్థిసాంద్రమ్॥ 589

అ. విశాం=మనుష్యులకు, పతీనాం=ప్రభువులైన రాజులయొక్క, నగ-రమ్య-దుర్గ-ప్రాకార-సాధన-దశాసు=కొండలవలె-మనోహరములై, దాటఁగూడని, ప్రాకారములను-సాధించుటయనెడు - అవస్థలలో, యుద్ధ-ఉన్నటత్-భట-శిర స్తట-నిస్సృత-అస్ర స్రోతః-సహస్రభర-విస్ర-పల - అస్థి-సాంద్రం = యుద్ధములో-విజృంభించుచున్న-వీరభటులయొక్క-తలలోనుండి-జారిన-రక్త ప్రవాహములయొక్క-వేలకొలఁది యతిశయమైన అపక్వగంధములతోడి - మాంసములచేతను-ఎముకలచేతను-దట్టమైన, ఏతత్-ఈ, నగరం=తంజావూరు, నవిభాతి=ప్రకాశించదు.

తా. ఈతంజావూరురాజుల మేడలలో ప్రాకారములలో యుద్ధముచేయు వీరభటుల తలలనుండి ప్రవహించు నెత్తురును మాంసమును ఎముకలును నిండి యుండునదియై యేవగింపఁదగినదియై యున్నది.

మ. నగరం బీనగదుర్గదుర్గమతమోన్నతోద్యగ్రసాలాగ్రముల్
తగ సాధించునవస్థలం బ్రభువు లత్యంతాద్భుతం బొద్ద యు

ద్ధగతోద్యద్భటమస్తకస్థలగలద్రక్తామగంధామిష
ప్రగతాభీలపలాస్థిదుస్థితిని జూశ్పట్టున్ జుగుప్సన్ సదా.

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ వయస్య! గుణాన్వయస్య పునరస్య నగరస్య నిందాచ్ఛద్మనా
ప్రశంసామేవ భవాన్ కృతవాన్॥ 590

వ. చెలికాఁడ! నీ వీవీడు మహత్త్వసమన్విత మని నిందానిభ
మున నీదానిప్రశంసయే మఱలఁ జేయుచున్నాఁడవు.

యుతః.—ఏలంటే.—

వృ॥పురాతనానాంహి పురాంతరాణాం
ప్రశాసితాఽరోపి దిశాసు భూపాః
పురం తదేతద్వపురంత మాజౌ
హంతాభ్యుపేత్యాప్యల మర్థయంతి॥ 591

అ. దిశాసు=సకలదిక్కులలోను, పురాతనానాం=ప్రాచీనములైన, పురాంతరాణాం=వేఱువేఱుపట్టణములకు, ప్రశాసితారోఽపి=పరిపాలకులైనను, భూపాః=రాజులు, ఆజౌ = యుద్ధమందు, వపురంతం = దేహాంతమును, అభ్యుపేత్యాపి=పొందియును, తత్ ఏతత్ పురం=ఆయీపట్టణమును, అలం=బహుగా, అర్థయంతి హి=కోరుచున్నారు కదా! హంత=ఆశ్చర్యము!

తా. సకలదిక్కుల పట్టణములలోను పూర్వపురాజులు తాము తమదేహములు విడిచి కూడ ఈపట్టణమునే సకలైశ్వర్యములు కలదనికోరుచుందురు. ఆశ్చర్యము కదా!

క. హరిదంతరధరల నిరం
తర మాళింతురు పురాతనపురాంతరముల్
పరిపాలించెడి నృపు లీ
పురి సేరి శరీర మఱియుఁ గోరిఁ గోరితఱిన్.

కృశానుః.—కృశానువు.—

గ॥ నిరూపణ మభినీయ ససాధ్వసమ్ హంత చిరంతనానా మిదా
నీంతనానాంచ వసుంధరాధురంధరాణా మవారణీయోఽసా
వవివేకః॥ 592

వ. నిరూపించుట నభినయించి భయము నెంచి; అయ్యో! అపు
రాతనులు నీయధునాతనులు నయినరాజుల కీయవివేకము
పీడఁగూడనిది యై యున్నయది.

పశ్య.—చూడు.—

వృ॥ప్రాజ్యే హంత! ధనే స్థితేఽపి నృవరో రాజ్యేఽపి సత్యూర్జితే
సంభోగానుగుణా విలోచనగుణై రంభోజదంభద్రుహః
కల్యాణీ స్తరుణీ రుపేక్ష్య కరుణాహీన స్ససేన స్స్వయం
హర్తుం శత్రుధరాం చిరా దభిలషన్ మర్తుం రణే జృంభతే॥

అ. నృవరః=రాజు, ప్రాజ్యే=విస్తారమైన, ధనే=ధనము, స్థితేఽపి=ఉం
డియు, ఊర్జితే=సమృద్ధమైన, రాజ్యే=రాజ్యము, సత్యపి=ఉండియు, విలోచన
గుణైః=కనులగుణములచేత, అంభోజదంభద్రుహః = తామరల గర్వమును హ
రించువారును, సంభోగానుగుణాః=సంభోగమునకు తగినవారును, కల్యాణీః=
శుభశీలముకలవారునైన, తరుణీః=యౌవనవంతురాండ్రను, ఉపేక్ష్య=అలక్ష్య
ముచేసి, కరుణాహీనః=కనికరములేనివాఁడై, శత్రుధరాం=పగతునిభూమిని,
చిరాత్=బహుకాలముగా, అభిలషన్=కోరుచు, రణే=యుద్ధమందు, స్వ
యం=తాను, ససేనః=సేనతోఁ గూడినవాఁడై, మర్తుం = మృతిబొందుటకు,
జృంభతే=విజృంభించుచున్నాఁడు.

తా. రాజైనవాఁడు విశేషముగ ధనమును, మంచిరాజ్యలక్ష్మిని కలిగియుం
డియు, మిక్కిలియందమును, మంచినడవడియును కలిగి, సంభోగయోగ్యలైన
యౌవనవతులను కనికరమే లేక విడిచి, పగతురరాజ్యలక్ష్మిని చేకొనుటకొఱ్ఱ

యుద్ధములో సేనలతోఁగూడ తాను మృతిపొందుటకైనను రేఁగుచున్నాఁడు. ఇదేమి అవివేకము?

తే. రాజు రాజ్య మూర్జిత మైనఁ బ్రాజ్య మైన
ధనము భోగానుగుణ లైన వనరుహాక్షు
లెడలఁ బుచ్చి యుదయుం డరిపుడమి గొనఁగఁ
గోరి యని నైనఁ జనిపోవఁ గోరి పోవు.

విశ్వావసుః—విశ్వావసువు.

గ॥ విరుద్ధబుద్ధే వివేక మేవ త్వావ దవివేక మాకలయతి భవాన్॥

వ. చెలికాఁడ! నీవిటు విరుద్ధబుద్ధియె కలవాఁడవై నీవివేకము నవివేకముగాని కావించుకొను చున్నాఁడవు?

తథాహి.—అదిసరే?—

వృ॥ సంప ద్వన్యసరి జ్ఝరీ సహచరీ శంపాసమం ప్రాభవం
నార్య స్సూర్యకరావలీఢజలదచ్ఛాయాసుహృద్యౌవనాః
దేహః స్నేహవిహీనదీపసఖ ఇత్యాలోచ్య పృథ్వీశ్వరాః
ప్రాణాన్ జుహ్వతి నాకమాకలయితుంశుద్ధాహియుద్ధానలే॥

అ. పృథ్వీశ్వరాః=రాజులు, సంపత్=సంపద, వన్యసరిత్ఝరీ-సహచరీ= అడవిలోఁబుట్టిన-ఏటికాలువతో-కూడఁబుట్టినది; ప్రాభవం=ప్రభుత్వము, శం పా-సమం=మెఱుముతో-సరియైనది; నార్యః = స్త్రీలు, సూర్యకర-అవలీఢ-జలదచ్ఛాయా-సుహృత్-యౌవనాః=సూర్యకిరణముల చేత-కప్పఁబడిన- మేఘ మునీడతో-స్నేహితమైన-యౌవనముకలవారు; దేహః = శరీరము, స్నేహవి హీన-దీపసఖః=చమురులేని-దీపముతో-స్నేహముకలది; ఇతి=అని, ఆలోచ్య= ఆలోచించి, నాకం=స్వర్గమును, ఆకలయితుం=సంపాదించుటకు, యుద్ధాన లే=యుద్ధమనెడి అగ్నియందు, ప్రాణాన్=ప్రాణములను, జుహ్వతి=విడుచు చున్నారు. శుద్ధాహి=పరిశుద్ధులుకదా?

తా. రాజులు సంపదను కాటిలోని ఏటికాల్వగాను, రాజటికమును మెఱుముతీఁగగాను, స్త్రీలావణ్యమును ఎండను కప్పిన మబ్బునీడగాను, దేహమును చమురులేని దీపముగాను అనిత్యము లని నిశ్చయించి, నిత్యసుఖాస్పద మైన స్వర్గమునుకోరియే,అగ్నిలోపలె యుద్ధములో ప్రాణములనే విడుచుచున్నారు.

సీ. సర్వ మైశ్వర్య మాఝురిసహచరి యగు
నిల నిలకయ పొర్లి యెగసి పాఱెఁ
శాంభవ ప్రాబల్య మాభంగి నాతణ
ప్రభ యగు తణిక మై పరిసిపోవ
నార్యవతంసులు సూర్యమహాంశులఁ
బబ్బునుబ్బు లగుదు ర్పరుగువాఱి
దాహార్హ మైనయీ దేహ మాస్నేహము
లేక దీపమ యగుఁ దోన యవియు

తే. ననుచు నాలోచనము చేసి యతిపవిత్రు
లవనిపతు లీధరిత్రి యుద్ధానలమునఁ
దమదు ప్రాణంబులను వ్రేల్తు రమలమతులు
నాకలోకంబునకుఁగాను నాఁడు నేఁడు.

నాకము—స్వర్గము=ఇది స్వర్గమర్త్య పాతాళము లనెడిమూఁడులోకము లో దేవతలు వాసముచేయు మొదటిలోకము.

గ॥ శృణు చేమం చమత్కారమ్॥ 596

వ. ఆకర్ణించు మీవచియించువచనంబును చమత్కరించును.

వృ॥ రక్తే భటే రణముఖే రుధిరేణ తస్మిన్
రక్తా భవత్యమరయోషి దనువ్రతేవ
శూర స్సచే దతనుసాయకఖండితాంగ
స్సా వృశ్చకై రతనుసాయకఖండితాంగా॥ 597

అ. అమరయోషిత్=దేవస్త్రీ, అనువ్రతేవ=పతివ్రతవలె, రణముఖే=యుద్ధారంభమందు, తస్మిన్=ఆ, భటే=భటుఁడు, రుధిరేణ=నెత్తుటిచేత, రక్తే సతి=ఎఱ్ఱనయగుచుండఁగా, రక్తా=తాను నెఱ్ఱనిదియు-అనురాగముగలదియు, భవతి=అగుచున్నది. సః శూరః = ఆవీరభటుఁడు, అతనుసాయక-ఖండితాంగశ్చేత్=గొప్పబాణాలచేత-ఖండింపఁబడిన అవయవములు కలవాఁడయ్యేనేని, సాఽపి=ఆదేవస్త్రీయు, ఉచ్చైః=మిక్కిలి, అతనుసాయక-ఖండితాంగా=మన్మథబాణాలచేత, ఖండింపఁబడిన అవయవములు కలది, భవతి=అగుచున్నది.

తా. యుద్ధములో వీరభటుఁడైనవాఁడు రక్తముచేత ఎఱ్ఱఁబాఱఁగానె, యుద్ధవీరులను జేరుదేవస్త్రీయు పతివ్రతవలె తానును అనురక్తురాలైయే రాగిలును; ఆవీరుఁడు బాణఖండితాంగుఁడయ్యేనేని, ఈదేవస్త్రీయు మన్మథబాణఖండితాంగయే అగును.

ఉ. రక్తమునన్ భటుండు రణరంగమునన్ గదురక్తుఁడైనఁ దా
రక్తయు నౌ సురాంగన కరంబు పురంధ్రియుఁ బోలె శౌర్యసం
సక్తుఁడు వాఁడు నాయతనుసాయకఖండితదేహుఁడైన నా
సక్తయు నౌచు నాయతనుసాయకఖండితదేహ తాను నౌన్.

కించ. మఱియు—

వృ॥ దీప్తో విప్రభమాశ్రితక్షితితలం దివ్యే విమానే స్థితో
గాఢాశ్లిష్టకృపాణపాణిచ కరగ్రస్తామరస్త్రీస్తనః
తత్సందత్తనఖక్షతో బహుతరప్రత్యర్థిబాణక్షతమ్
యుద్ధాగ్నౌ హుతజీవితో నిజవపుర్వ్యోమ్నుదా వీక్షతే॥598

అ. యుద్ధాగ్నౌ=యుద్ధమనెడి యగ్నియందు, హుతజీవితః=వ్రేల్వఁబడినజీవముగలవాఁడై, దీప్తః=ప్రజ్వరిల్లువాఁడై, దివ్యే=అమానుషమైన, విమానే=దేవయానమందు, స్థితః=ఉండువాఁడై, కరగ్రస్త-అమరస్త్రీ స్తనః=చేతపట్టఁబడిన-దేవస్త్రీకుచములుకలవాఁడై, తత్ సందత్త-నఖక్షతః=దానిచేత చక్కఁగనీయఁబడిన-గోటిగీర్లుగలవాఁడైన, వీరః=ఆవీరభటుఁడు, విప్రభం = తేజోవి

హీనమై, ఆశ్రితక్షితితలం=చేరినభూప్రదేశము గలదై, గాఢ-ఆశ్లిష్ట-కృపాణ-పాణి=గట్టిగ-కౌఁగిలింపఁబడిన-ఖడ్గము-చేతియందుఁగలదై, బహుతర-ప్రత్యర్థి-బాణ-క్షతం=మీఁదుమిక్కిలి-శత్రువులయొక్క-బాణములచేత-కొట్టఁబడినదై, నిజం=తనదైన, వపుః=దేహమును, ముదా = సంతోషముతో, వీక్షతే=చూచుచున్నాఁడు.

తా. అగ్నిలోవలె యుద్ధములోఁ దగిలి వీడి లేచినజీవము గలవాఁడై దేవవిమానము నెక్కుకొని, దేవస్త్రీరొమ్ము పట్టుకొని, దాని నఖక్షతములలోఁ దగులుకొనుచుండు నా వీరభటుఁడు తేజమువీడి నేలఁబడి, చేత ఖడ్గము కలిగి, పగవానిబాణపుదెబ్బలు పడియుండు తనదేహమును సంతోషముతో చూచుచుండును.

సీ. దీప్తులు గలిగి నే దీపించువాఁడను
దీప్తి లే కిదియె దుఃఖాప్తి కలది
దివ్యమై వెలిఁగెడు నివ్యోమయాన మే
నెక్కితి క్షితిఁబడి యుక్క నిదియ
హస్తంబులను నమరీస్తనంబులను నేఁ
బూనితి నిది యసిఁ బూనెఁ గేల
సుఖదాయి తత్సురీనఖముఖక్షతుఁడ నే
విశిఖముఖక్షతి విసుకు నిదియ
తే. యనుచు నాలంబు నాలంపు టగ్నిలోన
జీవనమ్ముల నిమ్ములఁ జేరి ప్రేల్చు
వార లావీరు లాత్మీయ వపువు లాఁచి
యేచి మదమున ముదమునఁ జూచికొంద్రు.

శ్రీ దేవనాయకస్వామివర్ణనము.

(శ్రీదేవనాయకస్వామి—వీరు-తిరువింద్రపురమున గరుడనదీపినాకినీనదుల మధ్యమున చంద్రవిమానమున శ్రీవైకుంఠనాయకితో గరుడాళ్వారునకును చంద్రు

నతను ప్రత్యక్షమై తిరుమంగైయాళ్వార్ల మంగళాశాసనముతో సేవసాయించు చుండుస్వామి.)

శ్లో॥ ఇత్యత్ర విమానం సంచారయన్ పరితో దృష్ట్వా॥ 599

వ. అని మఱియొక్క ప్రక్కకుఁ విమానమును మఱల్చుకొని యంతటనుం గనుంగొని.

వృ॥ పినాకినీం పశ్య ఘనాఘనాశినీం
జలాచ్ఛ లక్ష్మీం గరుడాపగా మపి
ఇదంతటే రాజతి దేవనాయకః
పరత్ర సర్గాదివ దేవనాయకః॥ 600

అ. ఘనాఘ-నాశినీం=గొప్పపాపములను-నశింపఁజేయునదై, జలాచ్ఛ = నీటిచేతను, లక్ష్మీం=స్వల్పమైన, పినాకినీం=పినాకినీనదిని, గరుడాపగామపి = గరుడనదినిన్, పశ్య=చూడుమీ సర్గాత్=స్వర్గమునకంటె, పరత్ర ఇవ = ఆవలిదోటైన వైకుంఠమందువలె, ఇదంతటే=ఈరెండునదులగట్టున, దేవనాయ = క్రీడించుటకై, కః=ఎవఁడుమీ రాజతి=ప్రకాశించుచున్నాఁడో; దేవనాయకః= దేవకనాయకస్వామి అనెడి, సఏవ=అతఁడే, అయం=ఈవిష్ణువు.

తా. ఉత్తరమున పినాకినికి,దక్షిణమున గరుడనదికిని నడిమిగట్టున వైకుంఠమందువలె ఇక్కడ శ్రీదేవనాయకస్వామి యని యావిష్ణువె విహరించుచున్నాఁడు.

తే. కనుమీ పినాకిని నఘవినాశనిని ధునిని
గనులఁ గనుమీ ఘుజల మఱి గరుడనదిని;
దేవనాయకనామక దేవుఁ డిందు
దరిని నిరవొందుఁ బరమందు హరినిఁ బోలి.

శ్రీముష్ణక్షేత్రయజ్ఞవరాహవర్ణనము.

(శ్వేతయజ్ఞవరాహస్వామి:—పూర్వ-హిరణ్యాక్షుఁడు భూమి నెత్తుకొనిపోయి సముద్రములో దాఁచివేయఁగా, ఇంద్రాదిసురాదులు ప్రార్థింపఁ గొని

యామహావిష్ణు వీవరాహరూపముకై కొని పాతాళమునకుఁ బోయి ఆభూమి నె త్తుకొనివచ్చి యందఱినుఁ సంరక్షించుటకై యాహిరణ్యాక్షుని శిక్షించి యిక్కడనె యానరసురాదులచే యజ్ఞమందు పూజింపఁబడి, ఇప్పుడును ఈ శ్రీముష్ణక్షేత్రమున నిత్యపుష్కరిణీతీర్థతీరమందు వామనవిమానమున అంబుజవల్లితాయారుతో అశ్వత్థనారాయణులుగ ప్రత్యక్షమై సేవసాయించుచున్న ఆదివరాహప్పెరుమాళ్లు.)

గ॥ ఇతరత్ర విమానం స్పందయన్ సానందమ్॥ 601

వ. ఇవ్వలి కవ్విమాన మెలయించి యెలమియుం గాంచి.

వృ॥ అద్య ప్రత్నం ప క్తిమం నశ్చరిత్రం
దేవః ప్రీత స్సుప్రభాతా నిశా మే
శ్రీముష్ణం య న్ముష్ణదంహ స్సహస్రం
క్షేత్రం ప్రాప్తం నేత్రయోః పాత్రభావమ్॥ 602

అ. నః=మాయొక్క, ప్రత్నం=పురాతనమైన, చరిత్రం=సుకృతచరితము, అద్య=ఇప్పుడు, ప క్తిమం=ఫలితమైనది; దేవః=స్వామి, ప్రీతః=సంతోషించినవాఁడయ్యెను; నిశా=రాత్రి, మే=నాకు, సుప్రభాతా=చక్కఁగ తెల్లవాఱినది; యత్=ఎందువలన, శ్రీముష్ణం=శ్రీముష్ణము - తిరుముషిఅనెడి, క్షేత్రం=క్షేత్రము, అంహస్సహస్రం=పాపముల వేయింటిని, ముష్ణత్ = నశింపఁజేయుచున్నదో; తత్=అందువలన, నేత్రయోః=మా నేత్రములకు, పాత్రభావం=పాత్రత, ప్రాప్తం=పొందఁబడినది.

తా. మా పురాతనసుకృతము లిప్పుడె ఫలించినది; స్వామియును సుప్రసన్నుఁడయ్యెను; ఈరాత్రియును చక్కఁగ తెల్లవాఱినది; వేలకొలఁది సకలపాపములనుఁ పరిహరించునది యైన యీశ్రీముష్ణక్షేత్రము మా నేత్రములకును ఇప్పుడు పాత్రమాయెను.

తే. నాదుచరితంబు ఫలితంబు గాఁదొడంగ
నాదుదైవంబు సుప్రసన్నంబు నయ్యె

నాఁడు నిశ సుప్రభాతంబు నాఁ దనర్చె
నామనేత్రము పాత్రము నాఁ దలిర్చె
గనుల శ్రీముష్ణక్షేత్రముఁ గనినయపుడె.

అత్రహి.—ఇక్కడఁగదా!

వృ॥ వరా వరాహరూపిణీ చరాచరాంతరస్థితా
సురాసురానుసేవితా ధరాధరాఽఽదిదేవతా
సదా సదావలిస్తుతా ముదా ముదారశేవధి
ర్హితాహి తార్క్ష్యకేతనా నతానతా గతిం నయేత్ ॥ 603

అ. చరాచర-అంతర-స్థితా=జంగమస్థావరములయొక్క - అంతరములందు - ఉండునదియై, సురాసుర-అనుసేవితా=దేవరాక్షసులచేత-అనుసరించి సేవింపఁబడునదియై, ధరాధరా=భూమినిధరించినదియై, సదా=ఎల్లప్పుడును, సత్-ఆవలి-స్తుతా=సత్పురుషులయొక్క-సమూహముచేత-పొగడఁబడునదియై, ముదాం=ఆనందాతిశయములకు, ఉదార-శేవధిః=మహత్తైన-నిధియై, హితా=జగద్ధితమై, తార్క్ష్యకేతనా=గరుడధ్వజముగలదియై, నత-ఆనతా = ఆశ్రితులచేత-నమస్కరింపఁబడినదియై, వరా=సర్వోత్తమమై, వరాహరూపిణీ = ఆదివరాహరూపము కలదియైన, ఆదిదేవతా=పరమదైవము, గతిం=అపునరావృత్తిప్రాప్తిని, నయేత్=పొందించునుగాక.

తా. చరాచరవస్తువులలో అంతర్యామియు, సురాసురులు సేవకులును, భూభారము ధరించి సకల సత్పురుషులు పొగడుచుండ సకల విధానందములకును సముద్రమును, సకలలోకములకును హితకారియు, సకలభక్తులును నమస్కారములు చేయుచుండ ఆదివరాహస్వరూపము గలిగి యుండు అపరదైవము వెనుక మనకు అపునరావృత్తి మార్గము గలుగఁజేయునుగాక?

తే. వరవరాహదేవుఁడు చరాచరవిహారి
యసురసురసేవితుఁడు ధరాధరుఁడు నెపుడు

సన్నుతుఁడు తార్క్ష్యయానుఁడున్ సన్నిధానుఁ
డానతానతుఁడు గతివిరోధానుఁ డౌను.

గీ॥ శ్రీమత్కపీంద్రశ్చాత్ర కశ్చిదిత్థ మనుసంధత్తే॥ 604

వ. ఇక్కడ నొక్కఁడు శ్రీమంతులకుఁ గపులకు నేఁటి యధిపతఁ డిటు లనుసంధించుచున్నాఁడు.

వృ॥ సదావదాత నిమ్నగాతటీకుటీరవాసినీ
కటీస్ఫుటీభవత్కరా కిటీశ్వరీ పటీయసీ
రసారసాదిహోదితా రసాలసాలసంవృతే
వనేఽవనేషు దీక్షితా మయేక్షితాఽదిదేవతా॥ 605

అ. రసా-రసాత్=భూమియందలి-ప్రేమరసమువలన, ఇహ = ఇక్కడ, రసాల-సాల-సంవృతే=మామిడిచెట్లచేతను-ఏపెచెట్లచేతను-చుట్టఁబడిన, వనే=అడవియందు, ఉదితా=ఆవిర్భవించినదియై, సదా-అవదాత-నిమ్నగా-తటీ-కుటీర-వాసినీ = ఎప్పుడును-పరిశుద్ధమైన-నదియొక్క-గట్టునందలి-చిన్నమందిరమందు-వసించునదియై, కటీ-స్ఫుటీభవత్-కరా=మొలయందు-స్పష్టమగుచున్న-హస్తము కలదియై, అవనేషు=రక్షణవిషయములందు, దీక్షితా=దీక్ష వహించినదియై, పటీయసీ=మిక్కిలిసామర్థ్యము కలదియై, కిటీశ్వరీ = ఆదివరాహస్వరూపమైన, ఆదిదేవతా=పరమదైవము, మత్-ఈక్షితా=నాచే-చూడఁబడినది.

తా. ఈభూలోకమున ప్రేమచేత ఈమామిడితోఁపులో ఆవిర్భవించి ఈ పినాకినిగట్టున, నడుమున చేయుంచుకొని భక్తులను రక్షించుటకై దీక్ష వహించి ఆదివరాహస్వరూపమైన ఈ యాదివరాహస్వామి ఇప్పుడు నాచే సేవింపఁబడియెను.

తే. క్షీరతటినీతటిని నీకుటీరవసతిఁ
గటినిఘటితకరాంబుజన్ స్ఫుటితకిటిగ
రసరసంబునఁ బొడగాంచెన్ రహి రసాల
వనమునం బరదైవం బక్షణము నెంచి.

కృశానుః.—కృశానుఁడు—

వృ॥ సోఽయం హేయప్రత్యనీకోఽపి శార్ఙ్గీ
కష్టం పృథ్వీకాంక్షయాఽభూద్వరాహః
ఇత్థం సిద్ధే బ్రూహి భూలాభలోభాత్
కంకం వేషం మానుషో నేహధత్తే? 606

అ. హేయ-ప్రత్యనీకోఽపి=త్యాజ్యవిషయములకు-విరోధియైనను; సోఽయం=ఆయీ, శార్ఙ్గీ=విష్ణువు, పృథ్వీ - కాంక్షయా=భూమిని-కోరుటచేత, వరాహః=సూకరము, అభూత్=ఆయెను; కష్టం=అయ్యో! ఇత్థం = ఇట్లు, సిద్ధేసతి=సిద్ధించుచుండఁగా; ఇహ=ఈలోకమందు, మానుషః=మనుష్యుఁడు, భూలాభ-లోభాత్ = భూమిని లభించుటయందలి-పేరాశవలన, కంకం=ఏమేమి? వేషం=వేషమును, నధత్తే=ధరింపఁడు?

తా. రాగద్వేషాది హేయగుణరహితుఁడయ్యును; విష్ణువు భూలాభమందలి లోభగుణముచేత ఇట్లు వరాహము కాఁగా; ఈలోకములో మనుష్యుఁడైనవాఁడు ఇట్లు భూమిని గోరి యేమేమినీచకృత్యములు చేయఁడు?

తే. అయితను హేయతను బాయునట్టిడైనఁ
గష్ట! మచ్యుతుడే క్షితిఁ గాంక్ష చేసి
యివ్వరాహంబె యైనఁ దాకె నెవ్వఁడేని
లాభలోభానఁ జెపుమ? యేకొలాగు కాఁడు?

విశ్వావసుః.—విశ్వావసువు.—

గ॥ అనభిజ్ఞో భవాన్ భగవదవతార రహస్యస్య॥ 607

వ. నీవు భగవదవతారమున రహస్యము నెఱుఁగనివాఁడవు.

శ్రుణు? వినుము?

వృ॥ పాఠీనీయం కామఠం కైటభారిః
కైటం రూపం యాతు కాంఠీరవం వా

అన్యద్వా యత్సర్వ మప్రాకృతం త
న్నాసౌ తేష్వప్యుజ్ఝతి స్వస్వభావమ్॥ 608

అ. కైటభారిః=విష్ణువు, పాఠీనీయం=మత్స్యసంబంధియు, కామఠం = కూర్మసంబంధియు, కైటం=వరాహసంబంధియు, కాంఠీరవం వా=సింహసంబంధియునైన, రూపం=రూపమును, అన్యత్-వా=మఱి యేరూపమునైనను, యాతు=పొందునుగాక? యత్=ఎందువలన, సర్వం = సమస్తరూపమును, అప్రాకృతం=ప్రకృతిజన్యము కాదో? తత్=అందువలన, అసౌ=ఈభగవంతుఁడు, తేష్వపి=ఆసకలరూపములందును, స్వ-స్వభావం=తనదైన-మాహాత్మ్యస్వభావమును, నోజ్ఝతి=విడువఁడు.

తా. ఈభగవంతుఁడు మత్స్యకూర్మవరాహ నారసింహాద్యవతారను లెన్నియైన నెత్తును గాని, ఆ యవతారములు ప్రకృతిపరిణామ జనితములు కావు. కాఁబట్టి, అందందు తనమాహాత్మ్యమును విడుచువాఁడు కాఁడు.

తే. కలితపాఠీనము కఠోరకమఠము మఱి
పటుకిటి యకుంఠకంఠీరవమును మఱివి
రూపరూప మప్రాకృతమై మోపి కాంచి
దానదానని స్వస్వభావాన మించు.

టి. అకుంఠ=తక్కువకాని, విరూప=విశేషవిధములుగల, దానదానని = ఆయారూపమునని, పాఠీనీయం=పాఠీనసంబధి, కామఠం = కమఠసంబంధి, కైటం=కిటిసంబంధి, కాంఠీరవం=కంఠీరవసంబంధి.

ఇ. మత్స్యావతారము—పాఠీనీయం=మత్స్యసంబంధి. ఇది బ్రహ్మ నిద్రించుచుండఁగా, అతనియొద్దనుండి వేదములు దొంగిలించుకొని, సముద్రములో దాఁగుకొనియుండు సోమకాసురుని జంపి, వేదములు దెచ్చుటకై యావిష్ణు వెత్తిన యవతారము.

ఇ. కూర్మావతారము—కామఠం=కూర్మసంబంధి-ఇది రాక్షసులవలన తొందరలేకుండుటకై దేవతలకు జరామరణ నిద్రాహారాదులు నిత్యసుఖముగ నుండు

టకై యీయుద్భోయెడి దాని కమృతము తఱుమునపుడు పాలసంద్రములో మునిఁగిపోయిన మందరపర్వతము నెత్తుటకై యావిష్ణు వెత్తినయవతారము.

౩. వరాహావతారము—ఇది కల్పాంతమున సమస్తము జలమయమై భూమి మునిఁగిపోవఁగ శ్వేతవరాహరూపమై ఆభూమిని తెచ్చుటకై పాతాళమునకు పోయి తనకోఱపంటితో పెళ్లగించి యెత్తి, అప్పుడు భూలోకమువారిని బాధించుచు లోకకంటకుఁడైన హిరణ్యాక్షుని సంహరించుటకై యావిష్ణు వెత్తిన యవతారము.

౪. నరసింహావతారము—ఇది దితికశ్యపుల పుత్రులు హిరణ్యాక్ష హిరణ్యకశిపులు, హిరణ్యకశిపునికుమారుఁడు ప్రహ్లాదుఁడు, ఇతఁ డెప్పుడు నారాయణనామపారాయణుఁడై విష్ణుభక్తుఁడై యుండఁగా, ఆవిష్ణువిరోధియైన హిరణ్యకశిపుఁడు ప్రహ్లాదుని బాధించుచు విష్ణునామము విడుమనఁగా, ఆ విడువని ప్రహ్లాదుని రక్షించుటకై ఆహిరణ్యకశిపుని శిక్షించుటకై ఆమహావిష్ణు వెత్తిన యవతారము.

౫. వామనావతారము—ఇది. ఇంద్రు నోడించి బలిచక్రవర్తి యేలుకొనుచున్న త్రిలోకములను మరల నాయింద్రుని కిచ్చుటకై వామనరూపమునఁ బోయి మూఁడడుగు లడిగి మూఁడులోకములను కొల్చుకొని, ఆమహాదాతయైన బలిచక్రవర్తిని చిరంజీవిగాఁ జేసి, యీయింద్రునికి ఆమూఁడులోకము లెప్పటి యట్టు లిచ్చి కాపాడుటకై యీమహావిష్ణు వెత్తినయవతారము.

౬. పరశురామావతారము—ఇది ఇతఁడు రేణుకా జమదగ్నిమహామునుల పుత్రుఁడై తనతండ్రియొక్క హోమపశువును చంపిన కార్తవీర్యార్జున పుత్రులనుఁ వారితోఁ గూడ సర్వదుష్టరాజులనుఁ గూడ ఇరువదొక్కమాఱు తిరిగితిరిగి సంహరించుటకై యీమహావిష్ణు వెత్తిన యవతారము.

శ్రీరామావతారము—ఇది: ఇతఁడు రఘువంశమున కౌసల్యాదశరథులకు పుత్రుఁడై తండ్రివాక్యమున సీతాలక్ష్మణులతో అరణ్యవాసము చేసి వాలిసంహారము చేసి హనుమత్సుగ్రీవాదులతో పోయి రావణాదులను సంహరించి విభీషణాదులను సంరక్షించుటకై ఆమహావిష్ణు వెత్తినయవతారము.

బలరామావతారము—ఇది: ఇతఁడు యదువంశమున ఆదిశేషునియంశముచేత దేవకీ వసుదేవులకుఁ బుట్టి రోహిణిచే పెంచఁబడినవాఁడై రేవతికి పెనిమిటియై తాటిధ్వజమును నాఁగేటి ఆయుధమును, నీలాంబరమును గలిగి, పీతాంబరము గల తనతమ్ముఁడైన శ్రీకృష్ణునితోఁ గూడి దుష్టశిక్షణశిష్టరక్షణములకై యామహావిష్ణు వెత్తినయవతారము.

౯. బౌద్ధావతారము—ఇది త్రిపురాసురులు తమపురములో తామనాచారులయ్యును, అందలివైదికులనందఱను వేదవిరుద్ధాచారులనుగాఁ జేయుచు, తమపురమధ్యంబున నుండు అమృతకూపమువలని వాతస్పర్శనముననే తాము మృతియే లేక సుస్థితి కలిగి యందఱను వధియించుచున్నందున, చింతాక్రాంతుండై విష్ణుమూర్తి గోవుగాఁ బోయి ఆయమృతమునంతయు పానము చేసి, వెనుక తాను బుద్ధుఁడై సన్న్యాసివలె వచ్చి వారికై బుద్ధమతమును స్థాపించి బౌద్ధులలోఁ జేర్చి వారి దారాదులకు సరోవరస్నానక్రీడాదులసమయములలో పాతివ్రత్యాదిహితముల బోధించి, వారినందఱ ననురాగపరిపూర్ణులనుగాఁ జేసి, తా నశ్వత్థవృక్షము నావహించి, అశ్వత్థనారాయణుఁడని వారిచే పూజింపఁబడుచుండి తాను సహాయుఁడుగానుండి ఆత్రిపురాసురుల నారుద్రునిచే సంహరింపఁజేసిన యామహావిష్ణువునవతారము.

౯. కల్క్యవతారము—ఇది కలియుగాంతమందు ఈభూలోకమందలి యధర్మప్రవర్తనులను శిక్షించుటకును ధర్మప్రవర్తనులను రక్షించుటకును అశ్వముఖముతో ఆమహావిష్ణు వెత్తఁబోయెడి యవతారము.

కించ. మఱియు.—

వృ॥ కోలం భువి కోఽలం జగదాలంబ మవైతుం
స్వామీ శుభకామీ కిల? భూమీ మసురార్తామ్
వారాశిగభీరాంభసి కారాధవనేఽభి
న్యస్తామివ యస్తామివ ముస్తా ముదహార్షీత్ ॥ 609

అ. జగతః=లోకమునకు, ఆలంబం=పట్టుదలయైన, కోలం = ఆదివరాహ